https://teluguislam.net

جمعية إحياء التراث الإسلامي

مسائل الطهارة، والصلاة، و الجنائز
(بلغة التلغو)

# ప్రవక్త ముహమ్మద్ ﷺ నమాజు విధానము

## శుచి శుభ్రత మరియు అంత్యక్రియల విధానము

కూర్పు
జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ

مركز الهداية لتوعية الجاليات

https://teluguislam.net



# مسائل الطهارة، والصلاة، والجنائز

(بلغة التلغو)

في ضوء الكتاب والسنة الصحيحة


تأليف

ظفر الله خان الندوي

داعية /بجمعية إحياء التراث الإسلامي

فرع الجهراء – الكويت



جمعية إحياء التراث الإسلامي

مركز الهداية لتوعية الجاليات- فرع الجهراء – الكويت

https://teluguislam.net



Book of :Namaz & Janaez

Composition By :Zafarullah khan Nadvi

All Rights Reserved

Second Edition :2010

Price :

Copies :5000

Published by:

**Hidaya Guidance Center**
Poat Box No: 1513
Jahra 01017- Kuwait
**Tel:**24550481-24552655- 24553655
**Fax:**24558953- 24552611

Design&Typeset By :Zafarullah khan Nadvi

بسم الله الرحمن الرحيم

الحمد لله والصلاة والصلام على سيدنا ونبينا وحبيبنا رسول الله صلى الله عليه وسلم، وعلى آله وصحبه أجمعين...امابعد:

**اتْلُ مَا أُوحِيَ إِلَيْكَ مِنَ الْكِتَابِ وَأَقِمِ الصَّلَاةَ إِنَّ الصَّلَاةَ تَنْهَى عَنِ الْفَحْشَاءِ وَالْمُنْكَرِ وَلَذِكْرُ اللَّهِ أَكْبَرُ وَاللَّهُ يَعْلَمُ مَا تَصْنَعُونَ (45)**

'(ఓ ప్రవక్తా!) నీ వైపునకు పంపబడిన (వహీ చేయబడిన) గ్రంథాన్ని పారాయణం చేస్తూ ఉండు. నమాజును నెలకొల్పు. నిశ్చయంగా నమాజ్ సిగ్గుమాలినతనం నుంచి, చెడు విషయాల నుంచి ఆపుతుంది. నిశ్చయంగా అల్లాహ్ స్మరణ చాలా గొప్ప విషయం (అన్నసంగతిని మరువరాదు). మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు. (29, సూరతుల్ అన్‌కబూత్:45)

**عَنْ جَابِرِ بْنِ عَبْدِاللَّهِ قَالَ قَالَ رَسُولُ اللَّهِ –صلى الله عليه وسلم– : مَثَلُ الصَّلَوَاتِ الْخَمْسِ كَمَثَلِ نَهْرٍ جَارٍ يَمُرُّ عَلَى بَابِ أَحَدِكُمْ يَغْتَسِلُ مِنْهُ كُلَّ يَوْمٍ خَمْسَ مَرَّاتٍ (رواه مسلم).**

హ|జత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఈ విధంగా ప్రవచించారు: ''ఐదు పూటల నమాజు చేయటం మీలో ఒకరి ఇంటి ముందు నిండుగా ప్రవహిస్తున్న సెలయేటిలో ప్రతి రోజు ఐదుపూటల స్నానం చేయటం లాంటిది'' (ముస్లిం).

https://teluguislam.net


بسم الله الرحمن الرحيم

الحمد لله رب العالمين والصلاة والسلام على سيد المرسلين وعلى آله وصحبه الغرالميامين وبعد:

فإن الله سبحانه وتعالى قد بعث نبيه محمدا صلى الله عليه وسلم للإنس والجن والعربي والأعجمي والذكر والأنثى.وأوجب عليهم طاعته وإمتثال أمره قال تعالى: (**وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُونِ**) وقال تعالى: (**وَمَا آتَاكُمُ الرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَاكُمْ عَنْهُ فَانْتَهُوا**) لذا كان على المسلم عربيا كان أو أعجميا أن يفعل كما فعل النبي صلى الله عليه وسلم في عبادته (الطهارة، والصلاة، والزكاة، الحج، والصوم، والجهاد وغير ذالك).

وقد حرصت لجنة توعية الجاليات بجمعية إحياء التراث الإسلامي على نشر الدين بجميع اللغات، وقد كتب الأخ الفاضل الشيخ **ظفر الله بن بشيرخان الندوي**- وهو أحد الدعاة في جمعية إحياء التراث الإسلامي فرع الجهراء- كتابا في صفة **الطهارة، والصلاة، والجنائز** على ضوء الكتاب والسنة الصحيحة. توخى فيه الدليل ما أمكنه وكان هذا الكتاب بلغة التلغو الهندية ولعله أول من كتب في هذه الموضوع بهذه اللغة حسب علمي.

والله أسأل أن يوفقه الجميع لمايحبه ويرضاه،

غرة محرم الحرام 1331هـ

دكتور/ فرحان بن عبيد الشمري

رئيس الهيئة الإدارية

جمعية إحياء التراث الإسلامي

فرع الجهراء - الكويت

https://teluguislam.net



بسم الله الرحمن الرحيم

# ముందు మాట

ఒక వ్యక్తి జీవితమంతా ముస్లింగా ఉండాలంటే అతను ప్రతి రోజు ఐదు సమయాల నమాజు విధిగా ఆచరించాలి. నమాజును ఆచరించేవారి కొరకు ప్రళయ దినాన అది జ్యోతిగాను ధృవ పత్రముగాను ఉంటుంది. తద్వారా వారు ప్రళయ దినాన నరకం నుండి విముక్తి పొందుతారు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ''వారి తరువాత కొందరు అయోగ్యులు వారి స్థానంలో వచ్చారు. వారు నమాజును త్యజించారు. మనో వాంఛలను అనుసరించారు. కనుక వారు త్వరలోనే (ప్రళయ దినాన) గైయ్ (అనే నరకం)లో పడవేయబడుతారు'' (19, సూరతుల్ మర్యం:59).

నమాజు ఆచరించేవారి కొరకు స్వర్గం ప్రాప్తమవుతుందని అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ''తమ నమాజులను కాపాడుకునేవారు. ఇలాంటి వారు సగౌరవంగా స్వర్గవనాలలో ఉంటారు'' (70,మఆరిజ్:34-35).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు: ''ప్రళయ దినాన దాసునితో మొట్టమొదట ప్రశ్నించబడే ఆరాధన నమాజు. ఆ నమాజును సరిగ్గా పాటించినట్లయితే సాఫల్యం పొందుతాడు. అదే గనుక సరిగ్గాలేదంటే అతను నష్టపోతాడు, విఫలుడవుతాడు'' (తిర్మిజీ, సహీహ్ అల్ జామే:2020).

నరకవాసుల పాపాల గురించి స్వర్గవాసులు ప్రశ్నించే విషయాన్ని అల్లాహ్ ఇలా తెలియజేసాడు: మీరు ఎందువల్ల నరకంలో పడ్డారు? (అప్పుడు వారు ఇలా సమాధానమిస్తారు). ''మేము నమాజును స్థాపించలేదు. మేము పేదలకు అన్నదానం చేసేవారము కాము. మరియు మేము సత్యాన్ని

https://teluguislam.net



తిరస్కరించే వారితో కలిసి సత్యాన్ని తిరస్కరిస్తూ ఉండేవారము. ప్రళయ దినాన్ని అబద్ధంగా భావించాము, చివరికి మాకు మృత్యువు వచ్చేసింది''

(74,సూరతుల్ ముద్దసిర్:42-47).

నమాజును ఉద్దేశ్యపూర్వకంగా వదిలినవారు ముస్లిములు కానేకారని ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా హెచ్చరించారు: ''విశ్వాసిగల దాసునికి కుఫ్రుకు (తిరస్కారికి) మధ్య వ్యత్యాసం నమాజును పాటించకపోవడమే'' (ముస్లిం).

ప్రవక్త ముహమ్మద్ﷺ మరొకచోట ఇలా ప్రవచించారు: ''మన(విశ్వాసుల) మధ్య మరియు వారి(అవిశ్వాసుల) మధ్య ఉన్న ఒడంబడిక నమాజును పాటించడము. ఎవరైయితే దాన్ని (నమాజును) పాటించరో, వారు అవిశ్వాసానికి గురికాబడ్డారు'' (అహ్మద్, తిర్మిజీ, ఇబ్నుమాజా).

మరొక చోట ఇలా తెలియజేసారు: ''ఇస్లామే అసలైన ధర్మం. నమాజు దీని స్తంభం, దీని అత్యుత్త విలువైన స్థానం 'అల్ జిహాద్ ఫీ సబీలిల్లాహ్''

(ముస్లిం).

ప్రియమైన సోదరులారా! నమాజును జీవితంలో ఒక భాగంగా భావించి తప్పక నెరవేర్చండి. అప్పుడే ఇహపరాల సాఫల్యం పొందగలరు. ఎవరయితే ఆత్మ పరిశీలన చేసుకుంటారో, మరణానంతర జీవితం కొరకు సదాచరణా చేసుకుంటారో వారే వివేకవంతులు. మరెవరయితే తన మనసును దాని కోరికల అనుసరణకై వదిలేస్తారో, తరువాత అల్లాహ్ అనుగ్రహంపట్ల ఆశలు పెంచుకుంటారో వారే అవివేకులు.

ప్రియ పాఠకులారా! నమాజు పుస్తకాలు ఉర్దు భాషలో అనేకం ఉన్నాయి, కాని తెలుగులో చాలా తక్కువగా ఉన్నాయి. వాటిలోనూ ప్రవక్త ముహమ్మద్ﷺ ఆచరించిన ప్రార్థన విధానాన్ని తెలిపే పుస్తకాలు బహు

https://teluguislam.net



అరుదుగా ఉన్నాయి. ముస్లిములకు ప్రవక్త ముహమ్మద్ﷺ ఆదర్శం మరియు నమూనా, కాబట్టి ఆచరణలోనూ ప్రవక్త ముహమ్మద్ﷺను ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఆచరించిన విధానాన్ని అనుసరించే ప్రార్థన చేయాలి.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ''ప్రవక్తకు విధేయత చూపినవాడు అల్లాహ్‌కు విధేయత చూపినట్లే. మరెవరైతే విముఖత చూపుతారో వారిపై మేము నిన్ను కావలివానిగా చేసి పంపలేదు'' (సూరతున్ నిసా:80).

ముహమ్మద్ﷺ విధేయతకు అనుగుణంగా అనుసరించాలనీ మీ కొరకై ఈ పుస్తకాన్ని **సహీహ్ హదీసుల** ఆధారంగా రూపొందించడం జరిగింది.

**జమ్ఇయతు ఎహ్‌యాఉత్ తురాస్ అల్ ఇస్లామీ–మర్‌కజుల్ హిదాయా లితౌయితిల్ జాలియాత్** (ఇస్లాం పరిచయ సమితి) కువైట్ ఈ సంస్థ ఖుర్‌ఆన్ మరియు ప్రమాణికమైన హదీసుల వెలుగులో ఇస్లాం పరిచయాన్ని చేపట్టింది. మన తెలుగు భాషలో కూడా ఈ సంస్థ ద్వారా అనేక పుస్తకాలు మరియు కరపత్రాలు ప్రచురించబడ్డాయి. వారి సేవలను అల్లాహ్ స్వీకరించుగాక, ఆమీన్.

జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ

తిరుపతి (కువైట్)

https://teluguislam.net



# మనవి

ప్రవక్త ముహమ్మద్ﷺ చేసిన ఆరాధన విధానం ప్రకారం ఈ పుస్తకమం తయూ కూర్పు చేయడం జరిగింది. ఆయన చెప్పినట్లుగా, చేసినట్లుగా ప్రామాణికమైన హదీసుల వెలుగులో నమాజు మరియు అంత్యక్రియలు జరిపే విధానాలను, ఇంకా మృతుని మేలు కొరకై ఇతరులు చేయవలసిన పుణ్యకార్యాలను కూడా ఈ పుస్తకంలో పొందు పరిచాము. **అలాగే ఆరాధనల మరియు అంత్యక్రియల విధానాలలో అనేక 'బిద్అత్' కార్యాలను జొప్పించి పాటిస్తున్న విషయాల గురించి హెచ్చరించడం కూడా జరిగింది. కనుక ప్రజలందరూ ఈ పుస్తకంలో ఉన్న విధానాల ప్రకారం ఆచరిస్తే ప్రవక్త ముహమ్మద్ﷺ విధేయతకు అనుగుణంగా ఆచరించిన ఆరాధన విధానం అవుతుంది.**

ముస్లిం ప్రజలు విభిన్న వర్గాలకు గురికాబడినందున ప్రవక్త ముహమ్మద్ﷺ విధేయతకు దూరం కాబడుతున్నారు. మరియు ప్రామాణికమైన హదీసుల ద్వారా ప్రచురించబడిన **'సున్నత్' కార్యాలను అనుసరించకుండా, వారు నమ్ముకున్న వర్గాల ఇమాముల విధేయతను పట్టుదలగా అనుసరిస్తున్నారు. మరియు ఆరాధన పరంగా ఉన్న ముహమ్మద్ﷺ యొక్క సాంప్రదాయాల (సున్నతుల)ను అపచారాలుగా భావించి వాటిని అనుసరించడం లేదు.**

ఎవరైతే వర్గాలకు అతీతంగా నిజమైన హదీసులను ప్రవక్త ముహమ్మద్ﷺ సాంప్రదాయం (సున్నతు)గా భావించి అనుసరిస్తున్నారో, వారిని అనేక రకాలుగా తప్పు పడుతున్నారు. మరియు ఒక ప్రత్యేకమైన వర్గానికి కట్టుబడి ఉండాలని అమాయకంగా వాదిస్తున్నారు.

https://teluguislam.net


అలా వారి వాదన సరికాదనీ హజ్రత్ ముల్లా అలీ ఖారీ హనఫీ గారు తమ పుస్తకంలో **''షర్హ్ అయ్‌నుల్ ఇల్మ్, మొదటి సంపుటం పేజి నెంబరు 446'' లో** మరియు హజ్రత్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ అజీజ్ మక్కి హనఫీ **''అల్ ఖౌలుస్ సదీద్ ఫీ బాజి మసాయిలిల్ ఇజ్‌తిహాద్ వత్‌తఖ్లీద్''** అనే పుస్తకాలలో ఇలా తెలియజేసారు: **''హనఫీ, షాఫయీ, మాలికీ మరియు హంబలీ అనే వర్గాలకు ప్రజలు కట్టుబడి ఉండాలని అల్లాహ్ అజ్ఞాపించ లేదు.** కాని ప్రవక్త **ముహమ్మద్ﷺ విధేయతకు కట్టుబడి ఉండాలని అల్లాహ్ ఆదేశించాడు''** అని తెలియజేసారు.

ఇమాములందరూ కూడా ప్రవక్త ముహమ్మద్ﷺ గారి ప్రామాణికమైన హదీసులనే అనుసరించవలసిందిగా తెలియజేసారు. కనుక **హజ్రత్ ఇమామ్ అబూ హనీఫా (رحمة الله عليه) గారు ఇలా బోధించారు:**

''ఏ హదీసు సహీహ్ (నిజమైనదో) ఉందో అదే నా (నా మార్గం పద్ధతి) మజ్‌హబు'' **మరోకచోట ఇలా తెలియజేసారు:** ''నా మాట సహీహ్ హదీస్‌కు వ్యతిరేకంగా ఉంటే దానిని గోడకు విసరి కొట్టండి''

(ఇబ్నే ఆబిదీన్1/63, ఝుఖాజుల్ హమమ్:62)

అలాగే ఇమామ్ షాఫయి, అహ్మద్ బిన్ హమ్బల్, (رحمة الله عليهم) మరియు అనేక ఇమాముల, ధర్మ గురువుల ఆదేశాలు కూడా ప్రామాణికమైన హదీసుల ప్రకారమే ఆచరించవలసిందిగా ఆజ్ఞాపించారు.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: **''ఏ విధంగా నన్ను నమాజ్ చేస్తుండగా మీరు చూసారో ఆ విధంగానే నమాజ్ చేయండి''**

(బుఖారీ).

https://teluguislam.net



అందుకని ధార్మిక పండితులు (మౌల్వీలు,ఇమాములు) ప్రజలకు **ఖుర్ఆన్ మరియు సహీహ్ హదీసుల ప్రకారం ధర్మజ్ఞానం బోధించడానికి ప్రయత్నం చేయాలి.** మరియు ప్రజలు కూడా వాటినే అనుసరించాలి. అది ఆ ఇమామ్ వారి దగ్గర జాయజ్, ఇది ఈ ఇమామ్ వారి దగ్గర జాయెజ్ అని బోధిస్తూ ప్రజలను నిజమైన హదీసుల ఆచరణకు మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ విధేయతకు దూరం చెయ్యకండి. అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

**وَلْتَكُنْ مِنْكُمْ أُمَّةٌ يَدْعُونَ إِلَى الْخَيْرِ وَيَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَأُولَئِكَ هُمُ الْمُفْلِحُونَ (104) وَلا تَكُونُوا كَالَّذِينَ تَفَرَّقُوا وَاخْتَلَفُوا مِنْ بَعْدِ مَا جَاءَهُمُ الْبَيِّنَاتُ وَأُولَئِكَ لَهُمْ عَذَابٌ عَظِيمٌ .**

‘‘మేలు వైపుకు పిలిచే, మంచిని చెయ్యమని ఆజ్ఞాపించే, చెడుల నుంచి వారించే ఒక వర్గం మీలో ఉండాలి. ఈ పనిని చేసేవారే సాఫల్యాన్ని పొందుతారు.– తమ వద్దకు స్పష్టమయిన నిదర్శనాలు వచ్చేసిన తరువాత కూడా వర్గాలుగా విడిపోయి, విభేదించుకున్నవారి మాదిరిగా మీరు తయారవకండి. మహాశిక్ష ఉన్నది ఇటువంటివారి కోసమే.

(ఆలి ఇమ్రాన్: 104-105).

ఇలా ఇమాముల పేర్లపైన ముహమ్మద్ﷺ ఆచారాలను, బోధనలను కొన్ని వర్గాలకు పరిమితం చేయకూడదు. ఇలా చేయడం న్యాయం మరియు ధర్మం కూడా కాదు. అలా చేస్తే అల్లాహ్ సమక్షంలో జవాబు చెప్పుకోవలసి ఉంటుంది. కనుక ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు:

‘‘మీలో ప్రతి ఒక్కడు సంరక్షకుడే, మీ సంరక్షణలో ఉన్నవారిపట్ల మీలో ప్రతి ఒక్కరిని అడగటం జరుగుతుంది’’ (బుఖారీ, ముస్లిం).

జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ

తిరుపతి (కువైట్)

https://teluguislam.net


# విషయ సూచిక


| | పేజి |
|---|---|
| **శుచి శుభ్రత** | **17** |
| మరుగు దొడ్డికి పోయే విధానం | 18 |
| విధిగా స్నానం చేయవలసినవారు | 20 |
| వుజూ ప్రాముఖ్యత, వుజూ చేసే ఘనత | 25 |
| స్నానం మరియు వుజూ చేసే నియమాలు | 26 |
| వుజూ చేసిన తరువాత దుఆ | 29 |
| వుజూను భంగపరిచే విషయాలు | 30 |
| తయమ్ముమ్ | 31 |
| మేజోళ్లపై మసహ్ చేయటం | 32 |
| **మస్జిద్ వ్యవస్థ మరియు అజాన్** | **34** |
| కొన్ని మసీదుల ప్రత్యేకత | 36 |
| మసీదులోపలకు పోయే విధానం | 37 |
| మసీదు నుండి బయటకు వెళ్ళే దుఆ | 39 |
| **అజాన్ ప్రాముఖ్యత** | **39** |
| అజాన్ పదాలు | 40 |
| ఇఖామత్ పదాలు | 41 |
| అజాన్ విన్న తరువాత దుఆలు | 42 |
| **నమాజు నియమాలు** | **44** |

https://teluguislam.net



పేజి


| | |
|---|---|
| నమాజు వేళలు | 45 |
| నమాజు ప్రాముఖ్యత | 47 |
| మొదటి పంక్తిలో నిలబడేవారి, పంక్తిని తిన్నగా ఉంచే ఘనత | 48 |
| నమాజు చేయడానికి షరతులు | 50 |
| సుత్రా ఆవశ్యకత | 51 |
| నమాజు చేస్తున్నవారి ముందు నుండి వెళ్ళకూడదు | 52 |
| ఇమామ్ ఎంపిక | 53 |
| అంధుని ఇమామత్ | 54 |
| సామూహిక నమాజ్ ప్రాముఖ్యత | 54 |
| ఇమామ్ అనుసరణ | 55 |
| మసీదులో ఇఖామత్ తరుతవాత ఏ నమాజు చదవకూడదు | 57 |
| నమాజు ఆచరించే విధానము | 58 |
| రుకూ విధానం | 64 |
| సజ్దా విధానం | 68 |
| తషహ్హుద్ విధానం | 72 |
| నమాజు తరువాత అల్లాహ్‌ను స్మరించే 'అజ్‌కార్' | 77 |
| అల్లాహ్‌ను వేడుకునే విధానం | 83 |
| ఇమామ్ ఫర్జ్ నమాజుల తరువాత సామూహికంగా దుఆ చేయడం | 84 |
| నమాజు సంఖ్యలు | 86 |
| నమాజు ముఖ్య అంశాలు | 88 |
| స్త్రీలకు ముఖ్య హితవులు | 92 |

https://teluguislam.net


| | పేజి |
|---|---|
| **తహజ్జుద్, వితర్ నమాజు మరియు ...** | **95** |
| **తహజ్జుద్ నమాజ్** | **96** |
| **తహజ్జుద్ మరియు తరావీహ్ నమాజు** | **99** |
| లైలతుల్ ఖద్ర్ నమాజ్ | 100 |
| ఇరవై లేక ఎనిమిదని పోట్లాడకండి | 101 |
| **వితర్ నమాజ్** | **102** |
| వితర్ నమాజ్ విధానము | 102 |
| ఖునూత్ దుఆ | 104 |
| **శుక్రవారం ప్రాముఖ్యం** | **106** |
| శుక్రవారం నమాజు నియమాలు | 110 |
| జుమా నమాజు ఆచరించే వారిలో సాధారణ లోపాలు | 113 |
| **పండుగల నమాజు** | **116** |
| పండుగల నమాజ్ ఆచరించే విధానము | 118 |
| **బాటసారి నమాజు** | **122** |
| **ఇస్తేఖారా నమాజు** | **125** |
| **వర్షం కొరకై నమాజ్** | **127** |
| **తస్బీహ్ నమాజు** | **129** |
| **సూర్యచంద్రులకు గ్రహణం పట్టినప్పుడు చేసే నమాజు** | **131** |
| **జుహా లేక ఇష్రాఖ్ నమాజు** | **133** |

https://teluguislam.net


| | పేజి |
|---|---|
| **పశ్చాత్తాపం నమాజు** | 134 |
| **సజ్దా సహూ విషయాలు** | 135 |
| **వ్యాధిగ్రస్తుని నమాజు** | 137 |
| **జనాజా నమాజు** | 140 |
| **జనాయెజ్ ప్రకరణం (అంత్యక్రియలు)** | **146** |
| బాధకు గురికాబడే మరియు ఇతరులను పరామర్శించేవారి ఘనత | 147 |
| మృతునికి అంత్యక్రియలు జరిపే ఘనత | 150 |
| మృతునికి స్నాన సంస్కారం | 153 |
| మృతునికి వస్త్ర సంస్కారం | 156 |
| శ్మాశనానికి ఎత్తుకొని పోయే సంస్కారం | 157 |
| ఇతరులు రోధించడం వలన మృతుడు శిక్షింపబడుతాడు | 159 |
| ఖనన సంస్కారం | 163 |
| సమాధుల నిర్మాణం | 164 |
| సమాధుల సందర్శన | 165 |
| వితంతువు | 167 |
| మరణించిన తరువాత కూడా మనిషికి లభించే పుణ్యాలు | 169 |
| మృతుని ఫర్జ్ నమాజుల కొరత | 174 |
| శ్రాద్ధకర్మ (దివిసం) | 176 |
| ఉదయం, సాయంత్రం  పఠించవలసిన ప్రార్థనలు | 179 |
| నమాజులో పఠించుటకై ఖుర్ఆన్ నుండి కొన్ని సూరాలు | 184 |
| సులభమైన నమాజు విధానము | 188 |

https://teluguislam.net


<u>NOTE</u>: మహనీయుల పేర్ల తరువాత అరబీ భాషలో క్లుప్తమైన వివిధ వాక్యాలు ఇచ్చాము. అవి –

ﷺ ''సల్లల్లాహు అలైహి వ సల్లం'' అని చదవాలి.

عليه السلام ''అలైహిస్ సలామ్'' అని చదవాలి.

رضي الله عنه ''రజియల్లాహు అన్హు'' అని చదవాలి.

رحمة الله عليه ''రహ్మతుల్లాహ్ అలైహి'' అని చదవాలి.

# శుచి శుభ్రత

## మరియు వాటి నియమాలు

https://teluguislam.net


# శుచి శుభ్రత

నమాజు కొరకై వుజూ చేయడం (పరిశుద్ధత) విధి గావించబడింది. వుజూ చేయకుండా లేక మిడిమిడిగా వుజూ చేసి నమాజు చేస్తే ఆ నమాజు స్వీకరించబడదు.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ؓ ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''పరిశుద్ధత (వుజూ) లేనిదే ఏ నమాజు స్వీకరించబడదు. అదే విధంగా అక్రమ సంపాదనతో చేసిన దానం స్వీకరించబడదు''

(ముస్లిం).

వుజూ చేయక మునుపు మలమూత్ర విసర్జన అవసరమైతే విసర్జన పూర్తి చేసుకోవాలి, ఆ తర్వాత వుజూ చేసుకోవాలి. నమాజు తప్పిపోతుందని మలమూత్ర విసర్జన చేయకుండా తొందరపాటుగా నమాజు చేయకూడదు.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అర్ఖమ్ؓ ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''మీలో ఎవరికైన మలమూత్ర విసర్జన అవసరమైతే, అదే సమయంలో నమాజు జరుగుతుంటే, వారు ముందుగా మలమూత్ర విసర్జన చేసుకోవాలి'' (అహ్మద్, అబూదావూద్).

ఎందుకనగా మలమూత్ర విసర్జన చేయకుండా నమాజు చేసినట్లయితే నమాజులో పాటించవలసిన ఏకాగ్రత భంగమవుతుంది. అలాంటివారు నమాజు చేస్తుండగా కలతకు గురి కాబడుతారు. నమాజులో నిలబడి మూత్రానికి ఎప్పుడెప్పుడు పోవాలా అని ఆలోచనలో ఉంటారు.

ప్రవక్త ముహమ్మద్ ﷺ తమ ప్రజలకు ప్రతి చిన్నపెద్ద విషయాల గురించి తెలియజేసి ఆయన ప్రేమను ఎలాగైతే పంచారో, అలాగే ఆయన మలమూత్ర విసర్జన చేసే అతి చిన్న పద్ధతిని కూడా నేర్పారు. కనుక హజ్రత్

https://teluguislam.net


సల్మాన్ ఫార్సీ గారిని కొందరు: "మీ ప్రవక్త మీకు ప్రతి విషయాన్ని గురించి వివరించారా? అలాగే మలమూత్ర విసర్జన విధానం కూడా నేర్పించారా? అని ప్రశ్నించారు. అవును అంటూ "ఆయన మాకు మలమూత్ర విసర్జన చేసే విధానం కూడా నేర్పించారు" అని సమాధానమిచ్చారు.

## మరుగు దొడ్డికి పోయే విధానం

1) మలమూత్ర విసర్జనకు (మైదానంలో వెళ్ళితే) ప్రజలకు కనబడ కుండా దూరంగా పోవాలి (అబూదావూద్).

2) మరుగుదొడ్డిలోకి పోవుటకై దుఆ చేసుకోవాలి.

**(బిస్మిల్లాహి) 'అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినల్ ఖుబుసి వల్ ఖబాయిస్'**

**(بِسْمِ اللهِ) اَللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْخُبُثِ والخبائِثِ**

(ఓ అల్లాహ్ నేను చెడు జిన్నాతు స్త్రీపురుషుల (ఖబీస్) నుండి నీ శరణు కోరుచున్నాను) (బుఖారీ, ముస్లిం)

3) మరుగుదొడ్డి లోపలకు పోయేటప్పుడు ముందు ఎడమకాలు పెట్టి పోవాలి.

4) దుఆ పుస్తకాలు ఖురాను లేక వాటి ఆయతులు (వాక్యాలు) ఉన్న పుస్తకాలు, ఇస్లామియ కరపత్రాలు మరుగు దొడ్డిలోకి తీసుకొని పోకూడదు.

5) మలమూత్ర విసర్జనకు కూర్చుంటే ముఖం లేక వీపు ఖిబ్లా (కాబతుల్లాహ్) వైపు చేసి కూర్చోకూడదు. (ముస్లిం)

6) మలమూత్ర విసర్జనకు కూర్చుండేటప్పుడు భూమికి చేరువైనప్పుడు దుస్తులు తీయాలి. (తిర్మిజీ, అబూదావూద్)

7) మలమూత్ర విసర్జన కూర్చుని చేయాలి. కూర్చోవడం కష్టమయితే నిలబడి మలమూత్ర విసర్జన చేయవచ్చును. కాని మూత్రపు చుక్కలు వంటిపై లేక కాళ్ళపై పడకూడదు. (బుఖారీ)

8) మర్మంగాలను శుద్ధి చేసేటప్పుడు కుడి చేత్తో శుభ్రపరచడము నిషిద్ధము.

9) మలమూత్రాన్ని నీళ్ళతో కడిగి శుభ్రపరచాలి. లేక కనీసం మూడు మట్టిపెడ్డలతో శుభ్రము చేయాలి. (ముస్లిం)

10) పేడ పెడ్డలతో లేక ఎముకలతో శుభ్రం చేయకూడదు. (ముస్లిం)

11) ఎలాంటి ముఖ్యమైన కారణం లేకుండా మలమూత్ర విసర్జన చేస్తు మాట్లాడకూడదు. అలాగే సలాము చేసిన వారికి జవాబు లేక అజాన్ జవాబు మరియు అల్లాహ్ నామస్మరణ చేయకూడదు.

12) మరుగుదొడ్డి నుండి బయటకు వచ్చేటప్పుడు కుడికాలు బయట పెట్టి రావాలి. తరువాత **'గుఫ్రానక'** **غُفْرانَكَ** అని చదవాలి.

13) మలమూత్ర విసర్జన తర్వాత చేతిని సబ్బుతో లేక మట్టితో శుభ్రం చేసుకోవాలి.

14) ప్రజలు నడిచే దారిలో లేక విశ్రాంతి కొరకు ఉండే చెట్ల కింద, పుట్టలలో, రంధ్రాలలో మలమూత్ర విసర్జన చెయ్యకూడదు. (ముస్లిం)

15) మరుగు దొడ్డిలో విసర్జన తరువాత దొడ్డిని కూడా శుభ్రంగా ఉంచడం తప్పనిసరి బాధ్యతగా తీసుకోవాలి.

https://teluguislam.net


16) వుజూ మరియు స్నానం చేసే స్థలాల్లో (బాత్‌రూమ్‌లో) మూత్రం విసర్జన చేయకూడదు.

# విధిగా స్నానం చేయవలసినవారు

1, స్త్రీలకు లేక పురుషులకు నిద్రలో లేక మేలుకువలో వీర్యస్ఖలనమయితే, లేక వేరే కారాణాల వలన వీర్య స్ఖలనమయితే స్నానం తప్పక చేయాలి.

ప్రవక్త ముహమ్మద్ﷺ సతీమణి హజ్రత్ ఉమ్మే సల్మా رضي الله عنها గారు ఇలా తెలియజేసారు: ఒక రోజు ఉమ్మే సులైం رضي الله عنها గారు ప్రవక్తﷺ సమక్షంలో హాజరైయ్యారు, తర్వాత ఇలా విన్నవించారు: ‘‘ఓ ప్రవక్తా! సత్యం తెలుపడంలో అల్లాహ్ సిగ్గు పడడు. స్త్రీలకు స్వప్న స్ఖలనమయితే వారు కూడా స్నానం చెయ్యాలా? దానికి ప్రవక్త చెయ్యాలి అని బదులిచ్చారు. స్వప్న స్ఖలనమయితే లేక దుస్తులపై వీర్యం కనిపిస్తే వారు (స్త్రీలు) కూడా స్నానం విధిగా చేయాలి. (బుఖారీ, ముస్లిం)

**గమనిక:** ఒక వేళ కోరికలతో వీర్యం రానట్లయితే, అది వ్యాధి వలన వస్తుంటే వారు విధిగా స్నానం చేయనక్కరలేదు.

(నైలుల్ అవ్‌తార్, ఫిఖ్‌హుస్ సున్నా)

**అలాంటి వారు ప్రతి నమాజు కొరకు మర్మాంగాన్ని కడిగి వుజూ చేసుకోవాలి.**

2, ఎవరికైన స్వప్నస్ఖలనం అయ్యిందో, లేదో అనే అనుమానంలో ఉన్నట్లయితే అలాంటివారు తమ దుస్తులను చూసి తడిగా ఉన్నట్లయితే తప్పనిసరిగా స్నానం చేసుకోవాలి. తడిగా లేదంటే స్నానం అవసరము లేదు. ఎందుకనగా అతను అనుమానానికి గురి అయ్యాడే తప్ప వాస్తవానికి వీర్యస్ఖలనం కాలేదు.

https://teluguislam.net


3, స్వప్నస్ఖలనం గురించి పూర్తిగా తెలియదు కాని దుస్తులు తడిగా ఉన్నాయి. అలాంటివారు కూడా విధిగా స్నానం చెయ్యాలి, అలాగే దుస్తులు కూడా శుభ్రం చేసుకోవాలి.

4, పగటిపూట ఏ సమయంలోనయినా దుస్తులలో వీర్యం కనిపించినట్లయితే స్నానం చెయ్యాలి. మరియు ఆ రోజంతా చేసిన నమాజులను మరలా చదవాలి.

### లైంగిక సంభంధం వలన స్నానం చెయ్యాలి:

భార్యా భర్తలు లైంగిక సంభంధం పెట్టుకున్నట్లయితే వీర్యం వచ్చిన రాకపోయిన విధిగా స్నానం చెయ్యాలి. అల్లాహ్ ఇలా ఆదేశించాడు: ‘‘మీరు అపరిశుద్ధంగా (జునుబి)ఉంటే స్నానం చేసుకోండి’’ (మాయిదా:6).

**ఇమామ్ షాఫయి (رحمة الله عليه) ఇలా వాఖ్యానించారు:**

అపరిశుద్ధం (జునుబి అంటే; స్వప్నస్ఖలనం) లేక లైంగిక సంభంధాన్ని అంటారు. కనుక మర్మాంగాలు పరస్పరం కలిసిపోతే వీర్యస్ఖలనం జరిగినా జరగకపోయిన విధిగా స్నానం చెయ్యాలి.

**సహీహ్ బుఖారీలో** ఈ విధంగా ఒక హదీస్ ఉంది: ‘‘ఒక వ్యక్తి తన భార్యతో సంభోగించినప్పుడు మర్మాంగాలు పరస్పరం కలిసిపోతే స్నానం విధిగా చెయ్యాలి’’ మరో హదీసులో ఈ విధంగా ఉంది: ‘‘వీర్యస్ఖలనం కాకపోయిన విధిగా స్నానం చేయవలసిందే’’

## బహిష్టులు, ఋతుస్రావమయిన మహిళలు

బహిష్టులు, ఋతుస్రావం నిలిచిపోయిన మహిళలు విధిగా స్నానం చెయ్యాలి. అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు: ‘‘ఓ ప్రవక్త! నీవు వారికి ఇలా తెలుపు, అదొక అపరిశుద్ధత (హానికరమైన) స్థితి. కనుక ఋతుకాలంలో

https://teluguislam.net


భార్యలతో (సంభోగానికి) దూరంగా ఉండండి. వారు పరిశుద్ధులు కానంత వరకు వారి వద్దకు పోకండి'' (బఖరా:222).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఫాతిమా బిన్తే అబీహుబైష్ؓతో ఇలా ప్రస్తావించారు: ''బహిష్టు రోజుల లెక్క ప్రకారం ఆయా రోజుల నమాజు వదలేసి స్నానం చెయ్యండి. తరువాత నమాజు ప్రారంభించండి''(బుఖారీ, మస్లిం).

మామూలు రోజులకుపైగా రక్తం వచ్చినట్లయితే అది వ్యాధికి సంభందించింది. అలాంటివారు వుజూ చేసుకొని నమాజు చేయవచ్చును.

**ముఖ్యగమనిక:** ఋతుస్రావమయిన వారు నలభై రోజులు పూర్తి చేయవలసిన అవసరము లేదు. ఎప్పుడయితే రక్తం నిలబడిపోతుందో అప్పుడు స్నానం చేసుకొని నమాజు ప్రారంభించాలి.

**మృతదేహం:** ఏ ముస్లిమయితే చనిపోతాడో అతన్ని తప్పనిసరిగా స్నానం చేయించాలి. మరియు అల్లాహ్ మార్గంలో పోరాటం చేస్తు అమరులైన వారిని చనిపోయిన స్థితిలోనే (స్నానం లేకుండా) ఖననం చెయ్యాలి.

## ఇస్లాం స్వీకరించినవారు స్నానం చెయ్యాలి

హజ్రత్ సుమామా బిన్ ఉసాల్ؓ ఇస్లాం స్వీకరించినప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ ఆయనకు హజ్రత్ అబూ తల్హాؓ గారి తోటలోకి వెళ్ళి స్నానం చెయ్యమని ఆజ్ఞాపించారు. (అహ్మద్)

**సంభోగించిన తర్వాత స్నానం చేయు పద్ధతి:**

1) స్నానానికై సంకల్పించుకోవాలి. బాతురూమ్‌లో పోక మునుపే **'బిస్మిల్లాహ్'** بِسْمِ اللهِ చదువుకోవాలి. తరువాత అరచేతులను మూడు సార్లు కడుగాలి.

https://teluguislam.net



2) నమాజు కొరకై చేసే వుజూ విధంగానే వుజూ చెయ్యాలి. కాని కాళ్ళు కడుగరాదు.

3) చేతి వ్రేళ్ళను నీటిలో ముంచి తల వెంట్రుకల చిగుర్లను బాగా తడిసిపోయేలా నీళ్ళతో కడగాలి. అలాగే గడ్డాన్ని కూడా తడపాలి.

4) తల కుడివైపు నుండి మూడు సార్లు నీళ్ళు పోసి వీలైనంత వరకు శరీరాన్ని రుద్ది స్నానం చెయ్యాలి.

5) తరువాత స్నానం చేసిన స్తలం నుండి ప్రక్కకు జరిగి కాళ్ళు మూడు సార్లుగా కడుక్కోవాలి. ఆ తరువాత నమాజుకై వుజూ చేయాలనుకుంటే చేసుకోవచ్చు. లేదంటే స్నానం చేసేటప్పుడు చేసిన వుజూ సరిపోతుంది. (బుఖారీ, ముస్లిం)

## ముఖ్య గమనిక:

1) స్నానం చేసిన తరువాత శరీరాన్ని వస్త్రంతో తుడుచుకొనేటప్పుడు తమ చెయ్యి మర్మాంగాన్ని తగలకుండా తుడుచుకోవాలి. ఒక వేళ చెయ్యి తగిలినట్లయితే నమాజుకై మరలా వుజూ చేసుకోవాలి. ఎందుకంటే చేత్తో మర్మాంగాన్ని ఎలాంటి వస్త్రం లేకుండా తాకితే వుజూ భంగమవుతుంది.

2) స్నానానికై సంకల్పించినప్పుడు స్నానం చేయుటకు ముందు వుజూ కొరకై చదివిన **(బిస్మిల్లాహ్)** స్నానానికి కూడా అదే చాలు. ఎందుకంటే బాత్ రూమ్‌లో దుఆ పదాలు ఉచ్చరించకూడదు.

3) ఒకే సంకల్పంతో ఒకే స్నానం రెండు అవసరాలకై చేయవచ్చు. అంటే శుక్రవారము రోజున సంభోగించిన తరువాత చేసే స్నానం

మరియు శుక్రవారము రోజున ఆచారంగా చేసే స్నానం. రెండిటికి ఒకే సంకల్పము మరియు ఒకే స్నానము చాలు.

4) స్త్రీలు కూడా స్నానం పురుషులు చేసినట్లుగానే చెయ్యాలి. కాని శిరోజాల ముడిలను విప్పకుండా, శిరోజాల చిగుర్లను పూర్తిగా తడిపినట్లయితే సరిపోతుంది. బహిష్టు స్త్రీలు, ఋతుస్రావమైన స్త్రీలు స్నానం చేసిన తరువాత రక్తం దుర్వాసన రాకుండా పరిమళాన్ని పూసుకోవాలి.

5) వీర్యస్ఖలనమైతే తరువాత గోర్లు మరియు వెంట్రుకలు కత్తిరించు కోవడంలో ఎలాంటి తప్పులేదు. (బుఖారీ)

6) వీర్యస్ఖలనమైఉన్న వ్యక్తి సలాముకు జవాబు మరియు తినే త్రాగేటప్పుడు **'బిస్మిల్లాహ్' بِسْمِ اللهِ** చెప్పవచ్చును.

7) అపరిశుద్ధమైన వ్యక్తి మసీదులో కూర్చోవడం అలాగే మసీదులోపల నుండి రావడం పోవడం మంచిది కాదు. ఒక వేళ తప్పని పరిస్థితిలో నడిచిపోయినట్లయితే ఎలాంటి దోషము లేదు. అపరి శుద్ధమైన వ్యక్తి కాబతుల్లాహ్ ప్రదక్షణ చేయకూడదు.

8) ఇస్లామియ పండితులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ''అపరి శుద్ధమైన వ్యక్తి ఖుర్ఆన్ తాకడము మరియు దాన్ని పారాయణం చేయడం నిషిద్ధం''

9) భార్యా భర్తలు సంభోగించిన తరువాత స్నానం ఆలస్యంగా చెయ్యాలంటే వారు వుజూ చేసుకోవాలి. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు: ''సంభోగించిన వారు వుజూ

https://teluguislam.net


చెయ్యకుండా నిద్రపోయినట్లయితే కరుణించే దైవదూతలు వారి దగ్గరకు రారు'' (సహీహుల్ జామే సగీర్).

10) ఒక సారి సంభోగించిన తరువాత మరో సారి సంభోగించాలనుకుంటే వుజూ చేసుకున్న తర్వాతే సంభోగించాలి. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు: ''వుజూ చేసుకున్న వ్యక్తిలో నూతన ఉత్సాహం పెరుగుతుంది'' (ముస్లిం).

## వుజూ ప్రాముఖ్యత

ఖుర్ఆన్ గ్రంథంలో అల్లాహ్ ఇలా ఆదేశించాడు: ''విశ్వసించిన ప్రజలారా! మీరు నమాజు కొరకు లేచినప్పుడు మీ ముఖాలను, చేతులను మోచేతుల వరకు చక్కగా కడగాలి. తలపై చేతులతో (రాయడం) మసా చేయండి, కాళ్ళను చీలమండల వరకు కడుక్కోండి'' (మాయిదా: 6).

మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు: ''నమాజు కొరకు వుజూ తప్పనిసరి, వుజూ లేకుండా ఏ నమాజూ స్వీకరించబడదు''

(బుఖారీ, ముస్లిం).

మరొక చోట ఇలా ఆదేశించారు: ''ఎవరైతే వుజూ చేయలేదో వారు వుజూ చేసుకోనంతవరకు ఏ నమాజు అంగీకరించబడదు'' (బుఖారీ, ముస్లిం).

## వుజూ చేసే ఘనత

హజ్రత్ అబూ దర్దా రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:.. ''నా ఉమ్మత్ ప్రజలు వుజూ కారణంగా వాళ్ళ కాళ్ళు చేతులు ప్రకాశిస్తూ ఉంటాయి. వారిలా ఎవ్వరు ఉండరు.....

(అహ్మద్, సహీహ్ తర్గీబ్ వత్ తర్హీబ్: 180)

https://teluguislam.net



హజ్రత్ అబూ హురైరా ؓ కథనం; ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ‘‘ఒక ముస్లిం లేక మూమిన్ వుజూకై తమ ముఖాన్ని కడిగినట్లయితే అతని ముఖాన్నుండి చిన్నచిన్న పాపాలంతయూ ఏవైతే అతని కళ్ళతో జరిగి ఉంటాయో అవి కడుగవేయడం జరుగుతాయి. తమ చేతులను కడిగి నట్లయితే అతని చేతుల ద్వారా చేసిన పాపాలంతయూ నీటితో కడుగు తుండగా తొలిగిపోతాయి. లేక చేతి ఆఖరి చుక్కతో సహితం తొలిగి పోతాయి. తమ కాళ్ళను కడిగినట్లయితే అతనికాళ్ళ ద్వారా నడిచిపోయి చేసిన చిన్నచిన్న పాపాలంతయూ నీటితో కడుగుతుండగా తొలిగిపోతాయి. లేక కాళ్ళ ఆఖరి చుక్కతో సహితం తొలిగిపోతాయి. ఈ విధంగా అతను చేసిన చిన్న పాపాలంతయూ తొలిగిపోతాయి.’’ (ముస్లిం)

## స్నానానికై లేక వుజూకై శుభ్రమైన నీరు

స్నానానికై లేక వుజూకై నీరు పరిశుభ్రంగా ఉండాలి. అంటే ఆ నీరు శుద్ధిగా ఉంటు ఇతర వస్తువులను శుద్ధి చేసే అర్హత ఉండాలి. అది సముద్రపు నీరు, బావి నీరు, చెరువుల నీరు, బోరు నీరు అంతయు పరిశుద్ధమైన నీరు. ఆ నీరు గనుక లస్సిగానో, జూస్‌గానో, పాలుగానో ఉన్నట్లయితే వాటితో వుజూ చేయకూడదు. ఈ పానియాలు పరిశుద్ధమైనప్పటికీ వాటిలో ఇతర వస్తువులను పరిశుభ్రం చేసే అర్హత లేదు.

## మిస్వాక్ చేయడం (పండ్లు తోమడం)

వుజూ చెయ్యక ముందు మిస్వాక్ చేయడం అభిలషణీయం. ఈ పద్ధతి ప్రవక్త ముహమ్మద్ ﷺ కు అతి ప్రియమైనది.

కనుక హజ్రత్ అబూ హురైరా ؓ ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ‘‘నా అనుచర సమాజానికి కష్టమవుతుందని నేను

భావించకపోతే ప్రతి నమాజుకు ముందు మిస్వాక్ చేసుకోవాలని ఆదేశించేవాడిని'' అని అన్నారు (బుఖారీ).

హజ్రత్ ఆయిషాؓ ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మిస్వాక్ (ఆచారం) నోటిని శుద్ధపరుస్తుంది మరియు అల్లాహ్ ప్రేమను పెంచుటకై ఉత్తమమైన దారి'' (నసయి).

## సంకల్పము (నియ్యత్)

వుజూ చేయక ముందు సంకల్పము చెయ్యాలి. హజ్రత్ ఉమర్ؓ ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ﷺఇలా ప్రవచించారు: ''కర్మలు కేవలం మనో సంకల్పంపై ఆధారపడి ఉంటాయి.'' (బుఖారీ, ముస్లిం)

## తస్మియా(బిస్మిల్లాహ్)

వుజూ చేయక ముందు **'బిస్మిల్లాహ్' بِسْمِ اللهِ** అని చదవాలి. కనుక ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ఆదేశించారు: ఎవరైతే **'బిస్మల్లాహ్' بِسْمِ اللهِ** చదవరో వారి వుజూ నెరవేరదు. (తిర్మిజీ, ఇబ్నుమాజ, అబూదావూద్)

**ముఖ్యగమనిక:**

- ఒకవేళ వుజూ చేయక ముందు **'బిస్మిల్లాహ్' بِسْمِ اللهِ** చెప్పడము మరిచిపోయినట్లయితే ఎప్పుడు గుర్తు వస్తుందో అప్పుడు చెప్పాలి. బాత్‌రూమ్‌లో వుజూ చేయాలనుకుంటే లోపలకు పోకముందే సంకల్పము చేసి మరియు **'బిస్మిల్లాహ్'** చదువుకొని పోవాలి.
- రెండు చేతులను మణికట్టు వరకు మూడు సార్లు కడుగవలెను. తరువాత కుడిచేతిలో నీళ్ళు తీసుకొని మూడు సార్లు పుక్కిలించి మరియు ముక్కును ఎడమ చేతితో పట్టి చీది నీటితో శుభ్రపరచ

https://teluguislam.net



వలెను. తరువాత పూర్తి ముఖమును నోసట వెంట్రుకల నుండి గడ్డం క్రింద వరకు, కుడి చెవి నుండి ఎడమ చెవి వరకు మూడు సార్లు కడుగవలెను. అలాగే గడ్డాన్ని ఖిలాల్ చేసుకోవాలి.

- తరువాత కుడి చేతిని మోచేతితో సహా మూడు సార్లు కడుగవలెను. అలాగే ఎడమ చేతిని మోచేతితో సహా మూడు సార్లు కడుగవలెను. తరువాత తలపై మసహ్ చేయవలెను. (తడి అరచేతులతో తల ముందు భాగం నుంచి రుద్దుతూ మెడ వరకు తీసుకొని పోవలెను. అలాగే ముందుకు తీసుకొని రావలెను.)
- తరువాత చూపుడు వ్రేళ్ళతో రెండు చెవుల లోపలి భాగాన్ని తడి బ్రొటన వ్రేలుతో చెవి వెనుక భాగాన్ని మసహ్ చేయవలెను.
- ఒక సారి వ్రేళ్ళను తడి చేసుకొని తల మరియు చెవుల మసహ్ చేయలి. తడి చేత్తో తల మసహ్ చేసిన తరువాత చెవుల మసహ్ కొరకై ప్రత్యేకంగా తడుపుకోనక్కర లేదు.
- **మెడ మసహ్ చేయాలని ఆధారపూర్వకమైన హదీస్ లేదు. కాబట్టి మెడ మసహ్ చెయ్యక పోవడమే ఉత్తమం.**
- తరువాత కుడి కాలిని చీలమండల వరకు మూడు సార్లు కడుగవలెను. అలాగే ఎడమకాలిని కూడా మూడు సార్లు కడుగవలెను. వ్రేళ్ళ మధ్య భాగాల్లో ఖిలాల్ (చిటికెను వ్రేలుతో తడపాలి) చేయాలి. (బుఖారీ, ముస్లిం)

## వుజూ చేసిన తరువాత దుఆ

హజ్రత్ ఉమర్ رضي الله عنه ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ‘‘ఏ వ్యక్తి అయితే పద్ధతి ప్రకారం వుజూ చేసి తరువాత ఈ దుఆను

https://teluguislam.net



పఠించినట్లయితే అతనికై స్వర్గం యొక్క ఎనిమిది ద్వారాలు తెరువబడుతాయి. అతను తోచిన ద్వారం గుండా స్వర్గంలోనికి పోవచ్చును''

**'అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్దహు లా షరీక లహు, వ అష్హదు అన్న ముహమ్మదన్ అబద్దుహు వ రసూలుహు, అల్లాహుమ్మజ్ అల్నీ మినత్తవ్వాబీన వజ్ అల్నీ మినల్ ముత తహ్హిరీన్'.**

**أَشْهَدُ أَنْ لاّ إِلَهَ إلاَّ اللَّهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ اللَّهُمَّ اجْعَلْنِي مِنَ التَّوَّابِينَ وَاجْعَلْنِي مِنَ الْمُتَطَهِّرِينَ.**

(అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడని ఆయన ఒక్కడేననీ, ఆయనకు సాటి ఎవరూ లేరనీ, ప్రవక్త ముహమ్మద్ﷺ అల్లాహ్ దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను. ఓ అల్లాహ్ నన్ను పశ్చాత్తాప పడేవారిలోను, పరిశుభ్రత పాటించు వారిలోనూ ఉంచు) (ముస్లిం, తిర్మిజీ అబూదావూద్).

**గమనిక:** వుజూ తరువాత ఆకాశం వైపుకు చూడడము మరియు వ్రేలును పైకెత్తి సైగా చేయడము గురించి ఎలాంటి ప్రమాణికమైన హదీస్ లేదు.

ప్రతి వుజూ భాగము కడిగేటప్పుడు దుఆలు చేయుటకు ప్రవక్త ముహమ్మద్ﷺ ద్వారా ఎలాంటి ఆధారము లేదు.

ఒక సారి వుజూ చేసుకున్న తరువాత అతనికి ఆ వుజూ భంగము కానంతవరకు అదే వుజూతో అనేక సమయాల నమాజు చేయవచ్చును. హజ్రత్ బురైదాؓ ఇలా తెలియజేసారు: ప్రవక్త ముహమ్మద్ﷺ మక్కాను జయించిన రోజున ఒకే వుజూతో అనేక నమాజులు చేసారు. మోజోళ్లపై మసా చేసారు. అప్పుడు ఉమర్ؓ ప్రశ్నించారు: ''ఓ ప్రవక్త ఈ రోజు చేసిన పని మీరు ఇంతక ముందు ఎప్పుడు చేయలేదు?'' అప్పుడు ప్రవక్త

https://teluguislam.net



ముహమ్మద్ﷺ సమాధానమిస్తూ: ‘‘ఓ ఉమర్ నేను ఇది తెలిసే (ఈ విధానం మీకు తెలియాలని) చేసాను’’ (ముస్లిం).

‘‘వుజూ చేసిన తరువాత టవల్‌తో లేక రుమాల్‌తో తుడుచుకోవచ్చును’’ (తిర్మిజీ).

## వుజూను భంగపరిచే విషయాలు

**అపానవాయువు విసర్జన వలన, మలమూత్ర విసర్జన వలన, మజి రావడం (శీఘ్ర స్ఖలనం)వలన, మత్తుగా నిద్రించుట (తమ శరీరభాగాలపై ఎలాంటి కంట్రోల్ లేకుండా నిద్రపోవడము) వలన వుజూ భగ్నమవుతుంది.**

హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘రెండు కండ్లు పిరుదలకు ముడిలాంటివి, కనుక ఎవరైతే నిద్రపోతారో వారు వుజూ విధిగా చేసుకోండి’’ (అబూదవూద్,ఇబ్నుమాజా).

ఒక వేళ నిద్ర మత్తుగా లేనట్లయితే అంటే ఎక్కడయిన కూర్చున్నప్పుడు కునుకు పట్టినట్లయితే వుజూ చేయవలసిన అవసరము లేదు.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఇలా తెలియజేసారు: ‘‘ప్రవక్త ముహమ్మద్ﷺ అనుచరులు ఇషా నమాజు చదువుటకై కూర్చున్నప్పుడు వారికి కునుకు పట్టేది. తరువాత వారు వుజూ చేయకుండానే నమాజు చేసుకునేవారు’’ (ముస్లిం).

**స్పృహ కోల్పోయినందున, లేక మైకంలో ఉండినందున** వుజూ భగ్నమవుతుంది. ఎలాంటి వస్త్రము లేకుండా మర్మాంగాన్ని తాకడం వలన వుజూ భగ్నమవుతుంది. కనుక ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ఆదేశించారు: ‘‘మీలో ఎవరైతే తమ మర్మాంగాన్ని ఎలాంటి వస్త్రం లేకుండా చేత్తో తాకినట్లయితే వారు విధిగా వుజూ చేసుకోవాలి.’’ (సహీహ్ ఆల్‌జామే అస్సగీర్).

https://teluguislam.net


**ఒంటె మాంసము తినటం వలన వుజూ భగ్నమవుతుంది.** కనుక ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రశ్నించబడ్డారు: ''మేము గొర్రె మాంసము తిన్న తరువాత వుజూ చేసుకోవాలా? దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ 'మీకు ఇష్టమయితే వుజూ చేసుకోండి, ఇష్టంలేదంటే చెయ్యకండి'' అని అన్నారు. మరలా ఆ అనుచరుడు ప్రవక్త ముహమ్మద్ﷺను ఇలా ప్రశ్నించాడు: ''మేము ఒంటె మాంసము తిన్నట్లయితే వుజూ చేసుకోవాలా? దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ వుజూ చేయాలి'' అని జవాబుఇచ్చారు.

**వ్యాధివలన మూత్ర విసర్జనపై పట్టులేని వ్యక్తి** మరియు అపానవాయువు విసర్జనపై పట్టులేని వ్యక్తి ప్రతి నమాజుకు ఒక సారి వుజూ చేసుకోవాలి. అతను నమాజు చేసేటప్పుడు మూత్రం వచ్చిన రాకపోయిన, లేక అపాన వాయువు వచ్చిన రాకపోయిన నమాజుకు అంతరాయం కలగదు.

## తయమ్ముమ్

శరీరానికి నీరు హానికరమయినప్పుడు లేక నీరు దొరకని స్థితిలో, లేక నీరు ఉండికూడా దానిని ఉపయోగించే ఆవకాశము లేనప్పుడు, లేక ప్రయాణంలో నీరు లభ్యం కానందున, నీటికి బదులు మట్టితో పరిశుభ్రతను పొందే విధానాన్ని **'తయమ్ముమ్'** అంటారు.

## తయమ్ముమ్ చేయు పద్ధతి

వుజూ లేక గుసుల్ (స్నానం) కొరకై సంకల్పం చేయవలెను.

తరువాత **'బిస్మిల్లాహ్' بِسْمِ اللهِ** పఠించవలెను.

https://teluguislam.net


రెండు చేతులను శుభ్రమ్మైన మట్టిపై తట్టి ఎడమచేతిని కుడిచేతిపై తట్టి (మట్టిని దులిపి) అరచేతుల వెనుక భాగముపైనను మరియు ముఖముపై మసహ్ చేయవలెను.

**మసహ్ అంటే:** అరచేతులతో చేతులపైన ముఖముపైన మెల్లగా త్రిప్పటాన్ని అంటారు.

హజ్రత్ అమ్మార్ؓ గారిని ప్రవక్త ముహమ్మద్ﷺ తయమ్ముమ్ విధానం ఇలా నేర్పినారు: ‘‘రెండు చేతుల్ని నేల మీద తట్టి వాటి మీద ఊదారు (దుమ్ము పోవటానికి). ఆ తరువాత రెండు చేతులతో ముఖాన్ని, రెండు చేతుల్ని రుద్దుకున్నారు’’ (బుఖారీ).

**వుజూను భంగ పరిచే విషయాలే** తయమ్ముమ్‌ను కూడా భంగపరుస్తాయి. అలాగే నీరు పొందిన తరువాత తయమ్ముమ్ భంగమవుతుంది. కాని చేసిన నమాజు తిరిగి చదవనక్కర లేదు. వుజూ చేసిన తరువాత చదివే దుఆలను తయమ్ముమ్ తరువాత కూడా అదే దుఆలను చదవాలి.

## మేజోళ్ళపై మసహ్ చేయటం

మేజోళ్ళపై మసహ్ అంటే; మనిషి కాళ్ళకు మేజోళ్ళు ధరించి ఉండి ఆ కాళ్ళ పైభాగమున తడిగాఉన్న అరచేతులతో రుద్దడాన్ని మసహ్ అంటారు. మరియు ఒక వ్యక్తి వుజూ పూర్తిగా చేసుకుని కాళ్ళను నీటితో కడగకుండా మేజోళ్ళపై మసహ్ చేసుకోవడాన్ని అంటారు.

**మేజోళ్ళపై మసహ్ చేసే గడవు:** స్థానికులయితే ఒక పగలు ఒక రేయి వరకూ ఆ మేజోళ్ళపై మసహ్ చేసుకోవచ్చు. మరియు ప్రయాణికులయితే మూడు రేయింబవళ్ల వరకూ మేజోళ్ళపై మసహ్ చేసుకోవచ్చు.

https://teluguislam.net


వుజూ చేసుకొని మేజోళ్లను ధరించినప్పటి నుండి గడవు మొదలవుతుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి జుహ్ర్ నమాజు సమయంలో ధరించినట్లయితే మరసటి రోజు జుహ్ర్ నమాజు వరకు గడువు ఉంటుంది. వుజూ చేసినప్పుడెల్లా మేజోళ్లను తీయకుండా మసహ్ చేయవచ్చును. అలాగే ప్రయాణికుడు మూడు రోజుల వరకు మసహ్ చేయవచ్చును.

స్నానం కారణంగా మేజోళ్లను తీస్తే మసహ్ భంగమైపోతుంది. అలాగే గడువు ముగిసిన మరుక్షణం నుంచే మసహ్ భంగమైపోతుంది. తిరిగి వుజూ చేసుకొని మేజోళ్లను ధరించి మసహ్ పద్ధతిని పాటించవచ్చు.

ప్రవక్త ముహమ్మద్ﷺ మేజోళ్ల పైభాగానా మసహ్ చేసారు. కనుక హజ్రత్ అలీ؄ ఉల్లేఖించారు: ‘‘ఒక వేళ ధర్మం పునాదే గనక అభిప్రాయాలపై, హేతువుపై ఆధారపడి ఉంటే మేజోళ్ల పైభాగానికి బదులు క్రింది భాగానికి మసహ్ చేయడం ఎక్కువ సమంజసంగా భావించబడేది. అయితే ప్రవక్త ముహమ్మద్ﷺ తన మేజోళ్ల పైభాగాన మసహ్ చేయటం స్వయంగా నేనే చూసాను. (అబూదావూద్)

హజ్రత్ అలీ؄ ఉల్లేఖించారు: ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రయాణికుని కోసం మేజోళ్లపై మసహ్‌కై మూడు రేయింబవళ్ళను, స్థిర నివాసమున్న వానికై ఒక పగలూ ఒక రేయిని గడువుగా నిర్ధారించారు. (ముస్లిం)

**గమనిక:** చలికాలం లేక ఎండాకాలం, నీరు హాని కలిగించిన, కలిగించక పోయిన మేజోళ్లను ధరిస్తే మసహ్ పద్ధతిని పాటించవచ్చును.

చర్మంతో చేయబడ్డ మేజోళ్లపైనే మసహ్ చేయాలని కొంతమంది ధర్మ గురువుల అభిప్రాయం. కాని నిజమైన హదీసుల ప్రకారం **ప్రతి విధమైన, శుభ్రమైన, మేజోళ్లపై మసహ్ చేయవచ్చుననీ** ధర్మ గురువులు ఏకీభవించారు.

# మస్జిద్ వ్యవస్థ మరియు అజాన్

https://teluguislam.net


# మస్జిద్ వ్యవస్థ

హజ్రత్ ఉస్మాన్ؓ కథనం: ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు: ''కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం ఎవరైనా మస్జిదు నిర్మిస్తే అతని కోసం అల్లాహ్ అలాంటిదే ఒక ఇల్లు స్వర్గంలో నిర్మిస్తాడు'' (బుఖారీ, ముస్లిం).

హజ్రత్ ఆయిషాؓ ఉల్లేఖించారు: ఇండ్లల్లో (మరియు పేటల్లో) నమాజ్ చేసే స్థలాలను నిర్ధారించుకోవాలనీ, వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రవక్త ముహమ్మద్ﷺ ఆదేశించారు. (అహ్మద్, అబూదావూద్, తిర్మిజీ)

మన ఇండ్లల్లో కూడా ఏదో ఒక గదిని లేక మూల ప్రదేశాన్ని నమాజ్ కొరకు కేటాయించి దానిని ఎంతో నీటుగా ఉంచాలి. ఈ స్థలంలో ఇంటి ఆడవాళ్లు నమాజ్ చేయడంతో పాటు మగవారు కూడా సున్నత్, నఫిల్ నమాజులను ఆచరించవచ్చు. (హదీసు మకరందం:153)

హజ్రత్ అబూ ఖతాదؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మీలో ఎవరు ఎప్పుడు మస్జిద్‌లో ప్రవేశించినా కూర్చునే ముందు రెండు రకాతులు (నఫిల్) నమాజు చదవాలి''

(బుఖారీ, ముస్లిం).

హదీసులోని తాకీదును దృష్టిలో పెట్టుకొని కొంత మంది పండితులు (తహ్'యతుల్ మస్జిద్) నమాజును మక్రూహ్ వేళల్లో కూడా చేసేందుకు అనుమతించారు. అలాగే శుక్రవారం **ఖతీబ్** ప్రసంగిస్తున్నప్పటికీ మస్జిద్‌లో ప్రవేశించిన వ్యక్తి రెండు రకాతుల నమాజ్ చేసి మరీ కూర్చోవాలి.

(హదీసు మకరందం:161)

https://teluguislam.net


"మస్జిద్‌లో పోగొట్టుకున్న వస్తువులను వెతుకరాదు. ఒక వేళ ఎవరైనా వెతుకుతున్నారంటే అల్లాహ్ చిత్తమయితే ఆ వస్తువు దొరకకూడదనీ చెప్పాలి" (ముస్లిం).

"మసీదులలో వ్యాపార లావాదేవీలు, కొనుగోలు,అమ్మకాలు జరపకూడదు. ఎవరైనా అలా చేస్తే వారి వ్యాపారంలో లాభం పొందకూడదనీ చెప్పాలి"

(నసాయి, తిర్మిజీ).

"వుజూ చేసుకొని మస్జిద్‌లోనికి వెళ్ళితే ఒక చేతి వ్రేళ్ళను మరో చేతి వ్రేళ్ళలో కలపకండి" (అబూదావూద్: 562, ముస్నద్ అహ్మద్).

**పచ్చి ఉల్లివెల్లుల్లి** వంటి దుర్వాసన గల పదార్థాలు తిని మసీదులోనికి రాకూడదు. ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

"వెల్లుల్ని తిన్న వ్యక్తి దాని దుర్వాసన పోయేవరకు మసీదు దరిదాపులకు సయితం రాకూడదు" (ముస్లిం).

**బీడీలు సిగరేట్లు కాల్చి, మరియు పాన్‌పరాక్, జర్దా కిల్లీలు, హన్స్ మరియు గుట్కాలు నమిలి దుర్వాసన వెదజల్లుకుంటూ మసీదులకు రావడం కూడా నేరమే అవుతుంది. ఆ పదర్థాలన్నీ ఇస్లాం ధర్మంలో నిషేధించబడ్డాయి.**

## కొన్ని మసీదుల ప్రత్యేకత

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "మస్జిదే ఖుబా(మదీనాలో ఉన్న ఒక మసీదు)లో నమాజు ఆచరిస్తే ఉమ్రా చేసినంత పుణ్యం"

(సహీహుల్ జామే:3872, సహీహ్ ఇబ్నుమాజా:1411).

"కాబతుల్లాహ్‌లో ఒక నమాజు ఆచరిస్తే లభించే పుణ్యం ఇతర మసీదులలో లక్ష నమాజులను ఆచరించడం కంటే మేలైనది" (ఇబ్ను మాజా:1406).

https://teluguislam.net



‘‘మస్జిదే నబవీలో ఒక నమాజు ఆచరిస్తే (లభించే పుణ్యం) కాబతుల్లాహ్‌లో తప్ప, ఇతర మసీదులలో వెయ్యి నమాజులను ఆచరించడం కంటే మేలైనది’’ (ముస్లిం, ఇబ్ను మాజా:1406).

హజ్రత్ అబూ జర్ర్ؓ కథనం; మేము ప్రవక్త ముహమ్మద్ﷺ సమక్షంలో మస్జిదే నబవీ మేలైనదా? లేక మస్జిదే అఖ్సా మేలైనదా? అని సంభాషించు చుండగా అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘మస్జిదే అఖ్సాలో నాలుగు నమాజులు ఆచరిస్తే (లభించే పుణ్యం), మస్జిదే నబవీలో ఆచరించిన ఒక నమాజుతో సమానమైనది’’ (అల్ ముస్తద్‌రక్: 8553, అస్సమరుల్ ముస్‌త తాబ్ లిల్ అల్బానీ: 1/548).

**నోట్: మస్జిదే అఖ్సా** విశిష్టత గురించి అనేక హదీసులు ఉన్నాయి. కొన్ని హదీసులలో అక్కడ నమాజు ఆచరించే పుణ్యం వెయ్యి నమాజులతో సమానమనీ, మరి కొన్ని హదీసులలో యాభైవేల నమాజులతో సమానమనీ తెలుస్తుంది. కాని ఆ హదీసులన్నీ వివిధ కారణాల వలన ప్రామాణికమైనవి కావనీ ఇమామ్ నాసిరుద్దీన్ అల్బానీ(رحمة الله عليه) గారి హదీసు గ్రంథాల ద్వారా రూఢి అవుతున్నాయి.

పైన ఇవ్వబడిన హదీసు ప్రామాణికమైన హదీసుగా అల్లామా నాసిరుద్దీన్ అల్బానీ(رحمة الله عليه) గారు నిర్ధారించారు. ఆ హదీసు ప్రకారం మస్జిదే అఖ్సాలో నమాజు ఆచరించే వారికి లభ్యమయ్యే పుణ్యం 250 నమాజులకు సమానమైనదిగా తెలుస్తుంది.

## మసీదులోపలకు పోయే విధానం

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుర్రహ్మాన్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:‘‘మస్జిద్ లోపలకు పోయేటప్పుడు కుడికాలు ఉంచాలి’’ (సునన్ దారిమీ, ఇఖ్తిసార్ ఇస్లాహుల్ మసాజిద్: 1/95).

https://teluguislam.net



ప్రవక్త ముహమ్మద్ﷺ "ప్రతి విధానంలో కుడి భాగాన్ని (కుడి వైపుగా ప్రారంభించడానికి) ఇష్టపడేవారు" (బుఖారీ:1/523).

أَعُوذُ بِاللَّهِ الْعَظِيمِ وَبِوَجْهِهِ الْكَرِيمِ وَسُلْطَانِهِ الْقَدِيمِ مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ.

**"అవూజు బిల్లాహిల్ అజీమ్, వ బివజ్హిహిల్ కరీమ్, వ సుల్తానిహిల్ ఖదీమ్, మినష్షైతా నిర్రజీమ్.**

بِسْمِ اللهِ، وَالصَّلاَةُ وَالسَّلاَمُ عَلَى رَسُوْلِ اللهِ اَللَّهُمَّ افْتَحْ لِى أَبْوَابَ رَحْمَتِكَ .

**బిస్మిల్లాహి, వస్సలాతు వస్సలాము అలా రసూలిల్లాహి, అల్లాహుమ్మఫ్ తహ్లీ అబ్వాబ రహ్మతిక్"**

(శపించబడిన షైతాన్ బారి నుండి ఘనుడు, ఉదాత్తుడు, పురాతన చక్రవర్తి అయిన అల్లాహ్ శరణు కోరుతున్నాను. అల్లాహ్ పేరుతో ప్రవేశిస్తున్నాను. ప్రవక్త ముహమ్మద్ﷺపై శాంతి శుభాలు కురుయుగాక! ఓ అల్లాహ్! నా కొరకు నీ కారుణ్య ద్వారములు తెరువు)

(అబూదావూద్, సహీహ్ కలిమతుత్ తయ్యిబ్ లిల్ అల్బానీ).

**بِسْمِ اللهِ، وَالصَّلاَةُ وَالسَّلاَمُ عَلَى رَسُوْلِ اللهِ، اللَّهُمَّ اغْفِرْ لِي ذُنُوبِي، وَافْتَحْ لِي أَبْوَابَ رَحْمَتِكَ**

**"బిస్మిల్లాహి, వస్సలాతు వస్సలాము అలా రసూలిల్లాహి, అల్లాహుమ్మగ్ ఫిర్లీ జునూబి, వఫ్తహ్లీ అబ్వాబ రహ్మతిక్"** అని కూడా చదవవచ్చును.

(అల్లాహ్ పేరుతో ప్రవేశిస్తున్నాను, ప్రవక్త ముహమ్మద్ﷺపై శాంతి శుభాలు కురుయుగాక! ఓ అల్లాహ్ నా పాపాలను క్షమించు. ఓ అల్లాహ్! నా కొరకు నీ కారుణ్య ద్వారములు తెరువు)

(ముస్లిం, ఇబ్నుమాజా: 771, తిర్మిజీ:315)

**اللَّهُمَّ افْتَحْ لِي أَبْوَابَ رَحْمَتِكَ**

**లేక: "అల్లాహుమ్మఫ్ తహ్లీ అబ్వాబ రహ్మతిక్"** అని కూడా చదవవచ్చును.

https://teluguislam.net



# మసీదు నుండి బయటకు వెళ్ళే దుఆ

‘‘అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక మిన్ ఫజ్లిక్’’ اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ فَضْلِكَ.

లేక: ‘‘బిస్మిల్లాహి, వస్సలాతు వస్సలాము అలా రసూలిల్లాహి, అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక మిన్ ఫజ్లిక, అల్లాహుమ్మ ఆసిమ్నీ మినష్ షైతా నిర్రజీమ్’’ بِسْمِ اللهِ، وَالصَّلَاةُ وَالسَّلَامُ عَلَى رَسُوْلِ اللهِ ، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ فَضْلِكَ اللَّهُمَّ اعْصِمْنِي مِنْ الشَّيْطَانِ الرَّجِيمِ

(ఓ అల్లాహ్ నేను నీ దయను కోరుచున్నాను).

(అల్లాహ్ పేరుతో ప్రవేశిస్తున్నాను, ప్రవక్త ముహమ్మద్ﷺపై శాంతి శుభాలు కురుయుగాక! ఓ అల్లాహ్ నేను నీ దయను కోరుచున్నాను. ఓ అల్లాహ్ శపించబడిన శైతాన్ బారి నుండి నన్ను రక్షించు. (ఇబ్ను మాజా:1-129).

# అజాన్ ప్రాముఖ్యత

హజ్రత్ ముఆవియా బిన్ అబూ సుఫ్‌యాన్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్తుండగా నేను ఇలా విన్నాను: ‘‘అజాన్ చెప్పేవారి మెడ ప్రళయ దినాన అందరికంటే ఎత్తుకు ఉంటుంది’’ (ముస్లిం).

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీؓ ఒక వ్యక్తిని చూసి నీకు మేకలు అంటే మరియు అడవి ప్రాంతాలంటే ఎంతో ఇష్టమున్నట్టుగా ఉంది. నీవు ఒక వేళ మేకలు మేపుతుండగా లేక అడవి ప్రాంతాలలో ఉండగా (నమాజు సమయం వస్తే) అజాన్ బిగ్గరగా చెప్పు. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్తుండగా నేను ఇలా విన్నాను: ‘‘అజాన్ చెప్పేవారి కేకలను మనుషులు మరియు జిన్నులు మరే విషయాలైతే వింటాయో వారందరూ ప్రళయ దినాన అతనికై సాక్ష్యం ఇస్తారు’’ ( బుఖారీ ముస్లిం).

https://teluguislam.net



# అజాన్ పదాలు.

**అల్లాహు అక్బర్. 4సార్లు** **اللَّهُ أَكْبَرُ ، اللَّهُ أَكْبَرُ ، اللَّهُ أَكْبَرُ ، اللَّهُ أَكْبَرُ**

అల్లాహ్ ఘనత గలవాడు.

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్. 2 సార్లు**

**أَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللَّهُ أَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللَّهُ**

అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యం ఇస్తున్నాను.

**అష్దు అన్న ముహమ్మదర్ రసూలులల్లాహ్. 2 సార్లు**

**أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَسُولُ اللَّهِ أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَسُولُ اللَّهِ**

ముహమ్మద్ﷺ అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యం ఇస్తున్నాను.

**హయ్య అలస్సలాహ్ 2 సార్లు** **حَيَّ عَلَى الصَّلاةِ حَيَّ عَلَى الصَّلاةِ**

ప్రార్థన చేయటానికి రండి.

**హయ్య అలల్ ఫలాహ్. 2 సార్లు** **حَيَّ عَلَى الْفَلاحِ حَيَّ عَلَى الْفَلاحِ**

మోక్షం పొందటానికి రండి.

**అస్సలాతు ఖైరుమ్ మినన్ నౌమ్. 2 సార్లు**

(ఈ వాక్యాన్ని ఫజర్ ఆజాన్‌లో మాత్రమే చెప్పవలెను.)

**الصَّلاةُ خَيْرٌ مِنَ النَّوْمِ الصَّلاةُ خَيْرٌ مِنَ النَّوْمِ**

నిద్రకంటే ప్రార్థన చాలా మేలైనది.

**అల్లాహు అక్బర్. అల్లాహు అక్బర్.** **اللَّهُ أَكْبَرُ ، اللَّهُ أَكْبَرُ**

అల్లాహ్ ఘనత గలవాడు. అల్లాహ్ ఘనత గలవాడు.

**లా ఇలాహ ఇల్లల్లాహ్.** **لاَ إِلَهَ إِلاَّ اللَّهُ**

అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడు.

https://teluguislam.net


# ఇఖామత్

అల్లాహు అక్బర్. అల్లాహు అక్బర్.

అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్.

అష్దు అన్న ముహమ్మదర్ రసూలుల్లాహ్.

హయ్యి అలస్సలాహ్.

హయ్యి అలల్ ఫలాహ్.

ఖద్ఖామతిస్ సలాత్. ఖద్ఖామతిస్ సలాత్.

అల్లాహు అక్బర్. అల్లాహు అక్బర్.

లా ఇలాహ ఇల్లల్లాహ్. **(ఇలా ఒక్కోసారి మాత్రమే ఇఖామత్ వాక్యాలు పలకాలి**(బుఖారీ). అలాగే అజాన్‌వలే రెండేసి సార్లుకూడా పలుకవచ్చును. ఫజర్ అజాన్‌లో **'హయ్యి అలల్ ఫలాహ్'** తరువాత **'అస్సలాతు ఖైరుమ్ మినన్ నౌమ్'** అని రెండుసార్లు చెప్పవలెను. (ఇబ్ను ఖుజైమా)

అజాన్ వినునప్పుడు ముఅజ్జిన్ పలుకులనే మీరు కూడా పలుకవలెను. **'హయ్యి అలస్సలాహ్–హయ్యిఅలల్ ఫలాహ్'** అనునప్పుడు **'లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్'** అని బదులివ్వాలి. (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రబోధిస్తుండగా నేను విన్నాను అని ఇలా తెలియజేసారు: ''మీరు అజాన్ విన్నపుడు, ముఅజ్జిన్ ఏ విధంగా పలుకుతాడో ఆ విధంగా మీరు కూడా పలకండి. ఆ తరువాత **నా కొరకు దరూద్ పఠించండి.** ఎవరయినా నా కొరకు ఒకసారి దరూద్ పఠిస్తే, అల్లాహ్ వారిమీద పదిసార్లు కారుణ్య వర్షం కురిపిస్తాడు'' (ముస్లిం).

https://teluguislam.net



హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: అజాన్ విన్న తరువాత ఈ విధంగా పఠించేవారి కొరకు నా సిఫారసు అనివార్యమవుతుంది.

**اللَّهُمَّ رَبَّ هَـذه الـدَّعْوَة التَّامَّة وَالصَّلاَة الْقَائِمَة آت مُحَمَّدًا الْوَسِيلَةَ وَالْفَـضِيلَةَ وَابْعَثْـهُ مَقَامًـا مَحْمُـودًا الَّذِى وَعَدْتَهُ.**

**"అల్లాహుమ్మ రబ్బా హాజిహిద్ దావతిత్ తామ్మతి, వస్సలాతిల్ ఖాయిమతి, ఆతి ముహమ్మదనిల్ వసీలత వల్ ఫజీలత వబ్ అస్హు మఖామమ్ మహ్మూదా నిల్లజీ వఅత్తహు"**

ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణ ఆహ్వానానికి, జరగబోయే నమాజ్‌కు అధిపతి! ముహమ్మద్‌కు **'వసీలా'** మరియు ఘనతను ప్రసాదించు. నీవు ఆయనకు చేసిన వాగ్దానం ప్రకారం ఆయన్ని **'మహ్మూద్'** స్థానంపై ప్రతిష్ఠింపజెయ్యి **(బుఖారీ).**

అజాన్ విని ఎవరైతే ఈ క్రింది దుఆను పఠిస్తారో వారి పాపములు క్షమించబడుతాయి.

**أَشْهَدُ أَنْ لاَّ إِلَـهَ إِلاَّ اللَّـهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَـهُ وَأَنَّ مُحَمَّدًا عَبْـدُهُ وَرَسُـولُهُ رَضِيتُ بِاللَّه رَبًّا ، وَبِمُحَمَّدٍ رَسُولاً ، وَبِالإِسْلاَمِ دِينًا.**

**"అష్హదు అల్లా ఇలాహ ఇలల్లాహు వహ్దహు, లా షరీక లహు, వ అన్న ముహమ్మదన్ అబ్దుహు వరసూలుహు, రజీతు బిల్లాహి రబ్బన్ వబి ముహమ్మదిన్ రసూలన్ వ బిల్ ఇస్లామి దీనన్"**

అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ఆయన ఒక్కడే. ఆయనకు సహవర్తులు ఎవరూ లేరు. ఇంకా ముహమ్మద్ﷺ ఆయన దాసుడని, ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను. అల్లాహ్‌ను

https://teluguislam.net


ప్రభువుగా, ముహమ్మద్ﷺను ప్రవక్తగా, ఇస్లాంను ధర్మంగా సంతోషంతో అంగీకరిస్తున్నాను. (ముస్లిం)

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ములజ్జిన్ అజాన్ ఇవ్వడానికి, ఇమామ్ తక్బీర్ పలకడానికి ఎక్కువ హక్కుదారులు.

(సహీహ్ వ జయీఫ్ సునన్ తిర్మిజీ:202 హదీస్ హసన్).

అజాన్ ఇవ్వడానికి ములజ్జిన్ ఎక్కువ హక్కుదారుడు. ఎందుకంటే నమాజ్ వేళలను రక్షించవలసిన బాధ్యత అతనిపై ఉంది. అందుచేత వేళకు ముందుగానీ, ఆలస్యంగా గానీ అజాన్ ఇవ్వమని అతనిపై ఒత్తిడి తెచ్చే అధికారం కూడా ఎవరికి లేదు. తక్బీర్ పలికించే హక్కు ఇమామ్‌ది. అతను సంజ్ఞ చేసే వరకూ (నమాజ్ సారథ్యానికి అతడు సమాయత్తం కానంత వరకూ) ఎవరూ తక్బీర్ పలకలేరు. (హదీసు మకరందం:1/127).

హజ్రత్ అనస్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ఉపదేశించారు: ‘‘అజాన్ ఇఖామత్‌ల మధ్య (గల విరామ సమయంలో) చేసే దుఆ రద్దు చేయబడదు. (నసాయి,ఇబ్ను ఖుజైమా)

**నోట్: అజాన్** మరియు **ఇఖామత్** వాక్యాలు చెప్పక ముందు ఎలాంటి దుఆలు లేవు. కొంత మంది ముస్లిములు ఆజాన్ మరియు ఇఖామత్ వాక్యాలు చెప్పడానికి ముందు **‘దరూద్ దుఆ’** పఠిస్తారు. ఇది ఎంతమాత్రం ముహమ్మద్ﷺ సంప్రదాయం **(సున్నతు)** కాదు. అదిగాక ఇది **బిద్అత్ ఆచారంగా** పరిగణించబడుతుంది.

https://teluguislam.net


# నమాజు నియమాలు

https://teluguislam.net


# నమాజు వేళలు

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రభోదించారు: ‘‘తొలివేళలో చేసే నమాజ్ ఆచరణలన్నిటిలోకీ శ్రేష్ఠమైనది’’ (తిర్మిజీ, హాకిమ్).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:

‘‘**జుహ్ర్ నమాజు వేళ** నడినెత్తి మీద నుండి ప్రొద్దు వాలినప్పటి నుండి మొదలై **అస్ర్ నమాజు వేళ ఆరంభమయ్యే** వరకు ఉంటుంది.

**అస్ర్ వేళ** మనిషి నీడ అతని ఎత్తుకు సమానంగా పడినప్పటి నుండి మొదలవుతుంది. **అస్ర్ చివరి వేళ** సూర్యుడు పసుపుపచ్చని రంగు సంతరించుకునే వరకు ఉంటుంది.

**మగ్రిబ్ నమాజు** వేళ (సూర్యాస్తమయం అయినప్పటి నుండి మొదలై ఆకాశాన ఉన్న) ఎరుపుదనం మటుమయ్యేదాకా ఉంటుంది.

**ఇషా నమాజు వేళ** అర్థరాత్రి వరకు ఉంటుంది. **ఫజ్ర్ నమాజు వేళ** తెల్లవారుజాము నుండి మొదలై సూర్యోదయానికి ముందు వరకు ఉంటుంది’’ (ముస్లిం).

(1) **ఫజ్ర్ నమాజు:** తొలి వేళ తెల్లవారుజాము నుండి మొదలై సూర్యోదయానికి ముందు వరకు ఉంటుంది.

(2) **జుహ్ర్ నమాజు:** తొలి వేళ సూర్యుడు నడినెత్తిమీద నుండి ప్రొద్దు వాలిన వెంటనే ప్రారంభమవుతుంది. ఆఖరి వేళ మనిషి నీడ అతని ఎత్తుకు సమానంగా పడినప్పటి వరకు ఉంటుంది.

(3) **అస్ర్ నమాజు:** తొలి వేళ మనిషి నీడ అతని ఎత్తుకు సమానంగా పడినప్పటి నుండి ప్రారంభమవుతుంది. దాని ఉత్తమమైన చివరి వేళ సూర్యుడు పసుపుపచ్చని రంగును సంతరించుకునే (అంటే మనిషి నీడ

https://teluguislam.net



అతని ఎత్తుకు రెట్టింపుకు చేరుకునే) వరకు ఉంటుంది. కాని సూర్యాస్తమయం వరకూ కూడా చదవవచ్చును. నీడ రెట్టింపు అయిన తరువాత చేసే అస్ర్ నమాజ్ ఉత్తమమైన సమయం కాదు. (మరిన్ని వివరాలకు (హదీసు మకరందంలో నమాజు పుస్తకాన్ని చదవండి.)

**(4) మగ్రిబ్ నమాజు:** తొలి వేళ సూర్యాస్తమయం అయినప్పటి నుండి మొదలై ఆకాశాన ఉన్న ఎరుపుదనం చీకటిగా మారే వరకూ ఉంటుంది. ప్రవక్త ముహమ్మద్ﷺ మగ్రిబ్ చదివిన తరువాత ప్రజలు ఎరుపుదనాన్ని చాలా చక్కగా చూసేవారు. అంటే మగ్రిబ్ నమాజ్ సూర్యుడస్తమించిన వెంటనే చదివేవారు.

**(5) ఇషా నమాజు:** తొలి వేళ సూర్యా స్తమయం మటుమాయమయిన తరువాత ప్రారంభమయి అర్ధరాత్రి వరకూ ఉంటుంది. అంటే ఇషా నమాజు సమయం ఫజ్ర్ నమాజు వరకు ఉండదన్నమాట. ఎందుకంటే ఇషా నమాజు తరువాత తహజ్జుద్ నమాజు సమయం మొదలవుతుంది. తరువాత ఫజ్ర్ నమాజ్ సమయం ప్రారంభమవుతుంది.

హజ్రత్ జాబిర్ؓ ఉల్లేఖనం ప్రకారం: ప్రవక్త ముహమ్మద్ﷺ **''ఇషా నమాజు ఒక్కోసారి త్వరగా చేసేవారు, ఒక్కోసారి ఆలస్యంగా చేసేవారు.** ప్రజలందరూ వచ్చేసారని నిర్ధారణ అయితే తొందరగా నమాజ్ మొదలెట్టే వారు. ప్రజలు ఆలస్యంగా వస్తున్నారనిపిస్తే కాస్సేపు ఆగి ఇషా నమాజు చేసేవారు. అయితే ఉదయం(ఫజ్ర్)నమాజు మాత్రం ప్రవక్త ముహమ్మద్ﷺ **చీకటి అలుముకుని ఉండగానే చేసేవారు''** (బుఖారీ, ముస్లిం).

మరియు హజ్రత్ అబూ మూసాؓ చే ఇలా ఉల్లేఖించబడింది: **''ఉదయం నమాజును తొలి జాములోనే మొదలెట్టేవారు. చీకటి మూలంగా సహచరులు ఒండొకరిని అతి కష్టంమీద గుర్తుపట్టగలిగేవారు''** (ముస్లిం).

# నమాజు ప్రాముఖ్యత

ఖుర్‌ఆన్ గ్రంథంలో అల్లాహ్ ఇలా ఆదేశించాడు: '(ఓ ప్రవక్తా!) నీ వైపునకు పంపబడిన (వహీ చేయబడిన) గ్రంథాన్ని పారాయణం చేస్తూ ఉండు. నమాజును నెలకొల్పు. నిశ్చయంగా నమాజ్ సిగ్గుమాలినతనం నుంచి, చెడు విషయాల నుంచి ఆపుతుంది. నిశ్చయంగా అల్లాహ్ స్మరణ చాలా గొప్ప విషయం (అన్నసంగతిని మరువరాదు). మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు. (29, సూరతుల్ అన్‌కబూత్:45)

హ్రజత్ జాబిర్ؓ కథనం ప్రకారం. దైవ ప్రవక్తﷺ ఈ విధంగా ప్రవచించారు: ''ఐదు పూటల నమాజు చేయటం మీలో ఒకరి ఇంటి ముందు నిండుగా ప్రవహిస్తున్న సెలయేటిలో ప్రతి రోజు ఐదు పూటల స్నానం చేయటం లాంటిది'' (ముస్లిం).

హ్రజత్ అబూహురైరాؓ కథనం ప్రకారం. దైవ ప్రవక్తﷺ ఈ విధంగా ప్రవచించారు: ''ఘోరపాపాలకు పాల్పడకుండా ఉంటే ఐదు పూటల నమాజులు, ఒక జుమా( శుక్రవారం) నుండి మరో జుమా వరకు గలకాలం, వాటి మధ్య జరిగే (చిన్న చిన్న) పాపాలకు పరిహారాలు'' (ముస్లిం).

హ్రజత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ؓ **'బవాసీర్'**(మొలల వ్యాధి) కలిగి యుండిరి. అప్పుడు ఆయన దైవప్రవక్తతో నమాజు చేయు విషయమును గురించి అడిగినప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ ఈ విధంగా ప్రవచించారు: ''నిలబడి నమాజు చేయగలిగితే నిలబడి చేయి, లేక కూర్చుని చేయగలిగితే కూర్చుని చేయి, లేక పరుండి చేయగలిగితే పరుండి చేయి''

(బుఖారీ, తిర్మిజీ, ఇబ్నుమాజా)

https://teluguislam.net


అదే విధంగా చిన్న పిల్లలకు నమాజు అలవాటు కొరకై తాకీదు చేయాలని ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు: ''మీ పిల్లల వయస్సు ఏడు సంవత్సరములు దాటితే వీరిని నమాజు ఆచరించమని ఆజ్ఞాపించండి. వారి వయస్సు గనుక పది సంవత్సరములు దాటితే వారి పడకలు వేరు చేయండి'' (అబూదావూద్).

నమాజును తగురీతిలో ప్రవక్త ముహమ్మద్ﷺ విధానానికి అనుగుణంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నెరవేర్చాలి. తమకు నచ్చిన విధంగా, తమకిష్టం వచ్చినట్లు కాకి పొడుపులు పొడిచినట్లు, ఏదో విధానంలో చేసే నమాజు అసలు అది నమాజే కాదు. దాని వల్ల మనిషిలో భక్తి శ్రద్ధలు నెరవేరవు. కనుక ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు: ''ఏ ముస్లిం అయినా ఫర్జ్ నమాజ్ వేళ కాగానే చక్కగా వుజూ చేసి, ఎంతో భక్తితో, ఉత్తమ పద్ధతి లో రూకూ చేస్తే, అది అతని వెనుకటి పాపాలకు పరిహారం అవుతుంది. అయితే అతను ఘోరపాపానికి ఒడిగట్టి ఉండకూడదు. ఈ పరంపర నిత్యం కొనసాగుతూనే ఉంటుంది'' (ముస్లిం).

# మొదటి పంక్తిలో నిలబడేవారి మరియు పంక్తిని తిన్నగా ఉంచే ఘనత

ప్రవక్త ముహమ్మద్ﷺ : ''నిశ్చయంగా అల్లాహ్ మరియు ఆయన దూతలు మొదటి పంక్తిలో ఉన్నవారిపై కారుణ్యాన్ని కురిపిస్తారు' అని తెలియజేసారు. ప్రవక్త ముహమ్మద్ﷺ అనుచరుడు రెండవపంక్తిలో ఉన్నవారికి? అని ప్రశ్నించారు.

అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ 'నిశ్చయంగా అల్లాహ్ మరియు ఆయన దూతలు మొదటి పంక్తిలో ఉన్నవారిపై కారుణ్యాన్ని కురిపిస్తారు'అని అన్నారు

https://teluguislam.net


తిరిగి ప్రవక్త ముహమ్మద్ﷺ అనుచరుడు రెండవపంక్తిలో ఉన్నవారికి? అని ప్రశ్నించారు.

అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ 'రెండవ పంక్తిలో ఉన్నవారిపై కూడా'' అని అన్నారు. (సహీహ్ అత్‌తర్‌గీబ్ వత్ తర్‌హీబ్: 1/118).

హజ్రత్ జాబిర్ బిన్ సమురరజి కథనం: ప్రవక్త ముహమ్మద్ﷺ మా దగ్గరికి వచ్చి, ''దైవదూతలు తమ ప్రభువు దగ్గర ఏ విధంగా బారులు తీరి నిలబడతారో, ఆ విధంగా మీరూ నిలబడతారా?'' అని అన్నారు. అందుకు మేము దైవ ప్రవక్తా! దైవ దూతలు తమ ప్రభువు దగ్గర ఎలా బారులు తీరి నిలబడతారు? అని అడిగాం. దానికాయన, ''వారు ముందుగా తొలి పంక్తున్ని భర్తీ చేస్తారు. పోతపోసిన సీసపు గోడలాగా బాగా కలిసి నించుంటారు'' అని చెప్పారు. (ముస్లిం)

హజ్రత్ అనస్‌రజి కథనం: ఓ రోజు నమాజు కోసం ఇఖామత్ చెప్పబడింది. ఆ తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ మా వైపు తిరిగి ''పంక్తుల్ని తిన్నగా ఉంచుకోండి. పోత పోసిన సీసపు గోడ మాదిరిగా కలిసి నిలబడండి. నేను వెనుకవైపు నుండి మీ చర్యల్ని గమనిస్తూ ఉంటాను''అని చెప్పారు.

(బుఖారీ,ముస్లిం)

సహీహ్ బుఖారీలోని వేరొక ఉల్లేఖనం: ''మాలో ప్రతి ఒక్కరూ తన ప్రక్కనున్నవారి భుజానికి భుజం పాదానికి పాదం ఆనించి నించునేవారు'' అని కూడా ఉంది.

ఈ హదీసుల ద్వారా బోధపడే విషయం ఏమిటంటే – నమాజు కోసం బారులు తీరి నిలబడినప్పుడు ప్రజలు పరస్పరం భుజానికి భుజం, పాదానికి పాదం ఆనించి తిన్నగా నించోవాలి.

https://teluguislam.net


# నమాజు చేయడానికి షరతులు

1) ఇస్లాం ధర్మం స్వీకరించి ఉండాలి.
2) మతి స్థిమితం ఉండాలి.
3) శరీరం పరిశుభ్రంగా ఉండాలి.
4) దుస్తులు పరిశుభ్రంగా ఉండాలి.
5) నమాజు చేసే స్థలం పరిశుభ్రంగా ఉండాలి.
6) ఏ కారణము లేకుండా నమాజు దాని నిర్ణీత సమయానికంటే ముందు చేయరాదు.
7) మర్మంగాలను కప్పుకోవటం (షపురుషుడు తన శరీరాన్ని కప్పుకోవలసిన కనీసం హద్దు నాభి నుండి మోకాళ్ళ వరకు, మరియు స్త్రీలు మొత్తం శరీరం పరదా చేయవలసిందే, ముఖము మరియు అరచేతులు తప్ప).
8) కాబతుల్లాహ్ దిశకు తిరిగి నిలబడాలి.
9) నియ్యత్(సంకల్పం) చేయాలి.

★**తలపై టోపీ,** రుమాలు తొడగటం అభిలషణీయం. కాని అది తొడగటం తప్పనిసరి ఆచారం కాదు. కనుక తలపై టోపి ధరించేవారిని నిరాకరించ కూడదు. అలాగే ధరించనివారిని తప్పుగా భావించకూడదు. మరియు తప్పుగా మాట్లాడకూడదు. ముహమ్మద్ﷺ కాలంలో సహాబాలు టోపీ ధరించినా ధరించకపోయినా పట్టించుకొనేవారు కారు. కనుక మనం కూడ వారి అడుగుజాడల్లోనే నడవాలి. ఈ నాటికి అరబ్ దేశాలలో, మక్కా మదీనాలలో ఇదే పద్ధతినీ పాటిస్తున్నారు.

https://teluguislam.net


# సుత్రా ఆవశ్యకత

**సుత్రా అంటే;** తెర లేక అడ్డు. నమాజుకై ఆరుబయట మైదానంలో సజ్దా స్థలం ముందర కనీసం ఒక మూరెడు బల్లెం నిలబెట్టే విధానాన్ని సుత్రా అంటారు.

బల్లెంకు బదులుగా చెట్టును లేక స్థంబాన్ని, లేక ఒంటెను లేక బండను సుత్రాలా ఉంచుకోవచ్చు. ఒక వేళ ఏ వస్తువు లభ్యం కాకపోతే నేలపై ఒక రేఖ గీసుకొని దానినే సుత్రాగా భావించవచ్చు.

ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రభోదించారు: ‘‘నమాజ్ (చేసే సమయం)లో మీలో ప్రతి ఒక్కరూ సుత్రాను తప్పక నెలకొల్పుకోవాలి– అది ఒక బాణమైనా సరే!’’ (హాకిమ్: ముఖ్తసర్ సిల్‌సిలతుస్ హహీహ:2783)

సామూహికంగా నమాజు చేసేటప్పుటు ఇమాం సాహెబ్ ముందు మాత్రమే సుత్రా విధానాన్ని పాటెంచాలి.

ప్రవక్త ముహమ్మద్ﷺ పండుగ రోజు నమాజు కోసం వెళ్ళినప్పుడు ఆయన ఆజ్ఞతో ఆయన ముందు ఒక బల్లెం పాతడం జరిగేది. దాని ముందు ప్రవక్త ముహమ్మద్ﷺ నమాజు చేసేవారు. మిగిలిన వారంతా ప్రవక్త ముహమ్మద్ﷺ వెనుక ఉండేవారు’’ (బుఖారీ).

https://teluguislam.net


# నమాజు చేస్తున్నవారి ముందు నుండి వెళ్ళకూడదు

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నమాజు చేస్తున్న వ్యక్తి ముందు నుండి వెళ్తే ఎంత పాపమో తెలిసి ఉంటే మనిషి అలాంటి చర్యకు పాల్పడడానికి బదులు నలభై (సంవత్సరాలు, నెలలు, రోజుల పాటు– ఉల్లేఖకునికి ఎంత కాలమన్న విషయంలో అనుమానానికి గురిఅయ్యారు) వరకు నిలబడి ఉండటం ఎంతో మేలైనదని భావిస్తాడు'' (బుఖారీ).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఒక వ్యక్తి ఏదైనా వస్తువుని ఆసరాగా చేసుకొని నమాజు చేస్తున్నప్పుడు ఇతరులెవరైనా అతని ముందు నుంచి ప్రవేశించడానికి ప్రయత్నిస్తే అతడిని నమాజు చేస్తున్న వ్యక్తి (చేత్తో) నెట్టివేయాలి. అయినా తన వైఖరి మార్చుకోకపోతే **అతను షైతాన్ అని భావించి అతనితో పోరాడాలి''** (బుఖారీ).

సుత్రా మరియు నమాజు చేసేవాడు మధ్యన ఇతరులు ప్రవేశించినప్పుడే ఆ విధంగా చేయాలి. అలాగే మసీదులో సున్నతు లేక నఫిల్ నమాజులు చేస్తుండగా సుత్రా లేకుండా ఎన్నో పంక్తులు ఉంటాయి. కనుక ప్రతి నమాజు చేసే వ్యక్తి స్థలం తన సజ్దా స్థలం వరకు హద్దు. మసీదులలో ఆ హద్దుల బయట నుండి వెళ్ళవచ్చును. ఒక వేళ ఎవరైనా నమాజుకు నిలబడినవారి సజ్దా స్థలం లోపల నుండి వెళ్ళడానికి ప్రయత్నిస్తే నమాజు చేసే వ్యక్తి ఆ మనిషిని చేత్తో నెట్టివేయాలి. అలా నెట్టడం వలన నమాజుకు ఎలాంటి అంతరాయం ఏర్పడదు.

https://teluguislam.net



# ఇమామ్ ఎంపిక

ఇమామ్ నియామకం గురించి ఒక సూత్రాన్ని నిర్ధారించి ఎవరికి ఖుర్ఆన్ జ్ఞానం అధికంగా ఉందో, వారే ఇమామ్‌గా ఎంపిక కావాలి.

హజ్రత్ అమ్ర్ؓ గారు వయస్సులో చిన్నవారైనప్పటికి ఖుర్ఆన్ జ్ఞానం ఆయన వద్ద ఎక్కువగా ఉన్నందున ఆయన జాతి ప్రజలు ఇమామత్ బాధ్యతను అప్పగించారు. **ఇమామత్ హోదా ముఅజ్జిన్ హోదాకన్న ఉన్నతమైనది.** ఎందుకంటే ముఅజ్జిన్ మంచి కంఠం గలవాడు, హెచ్చు స్వరంతో అజాన్ ఇవ్వగలవాడై ఉంటే చాలు. కాని ఇమామ్ కావటానికి ధర్మజ్ఞానం, ధర్మావగాహన అవసరం.

హజ్రత్ అమ్ర్ బిన్ సలిమؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నమాజ్ వేళ ప్రారంభం కాగానే మీలో ఒకరు అజాన్ పిలుపు ఇవ్వాలి. మరియు ఒకరు ఖుర్ఆన్ అవగాహన అత్యధికంగా ఉన్నవారిని నమాజ్ కొరకు ఇమామ్‌గా నియమించుకోవాలి''

(బుఖారీ, అబూదావూద్, నసాయి).

హజ్రత్ ఇబ్నె మస్వూద్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఖుర్ఆన్ జ్ఞానం ఎక్కువగా ఉన్నవాడు ప్రజలకు ఇమామ్ కావాలి. ఈ అర్హతలో జనులంతా సమానులైవుంటే ప్రవక్త ముహమ్మద్ﷺ (హదీస్) ఆచరణ విధానం గురించి అవగాహన అధికంగా గలవారు ఇమామ్ కావాలి.......''(ముస్లిం).

https://teluguislam.net



# అంధుని ఇమామత్

అంధునికి ఇమామ్‌గా నియమించడము ధర్మ సమ్మతమే. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ గారు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్ؓ గారికి ఇమామ్‌గా నియమించారు. (అబూదావూద్: 595).

# సామూహిక నమాజ్ ప్రాముఖ్యత

**సామూహికంగా నమాజు చేయడం 27రెట్లు మేలైనది.**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''సాముహికంగా చేసే నమాజ్ ఒంటరిగా చేసే నమాజ్ కన్నా **ఇరవై ఏడు రెట్లు శ్రేష్ఠమయినది''** (బుఖారీ, ముస్లిం).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్ؓ ఒకసారి ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు వచ్చి, దైవ ప్రవక్తా! ''మదీనాలో పురుగులు క్రూర మృగాలు (పాములు తేళ్ళు) చాలా ఎక్కువగా ఉన్నాయి. (ఇంట్లో నమాజ్ చేసుకోవటానికి అనుమతినివ్వండి) అని మనవి చేసుకున్నారు. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ నీకు **'హయ్య అలస్సలాహ్'** మరియు **'హయ్య అలల్ ఫలాహ్'** అనే పలుకులు వినిపిస్తాయా? ఒక వేళ వినిపిస్తే మస్జిద్‌కు రా'' అని అన్నారు. (అబూదావూద్:553)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్ؓ గారు అంధులైనప్పటికీ ప్రవక్త ముహమ్మద్ﷺ సామూహిక నమాజ్ విషయమ్మై ఆయనకు ఎలాంటి రాయితీ కల్పించలేదు. దీని ద్వారా ఇస్లాంలో సామూహిక నమాజ్‌కు ఎంతటి ప్రాముఖ్యం ఉందో బోధపడుతుంది.

https://teluguislam.net



స్థానికులు, ఆరోగ్యవంతులు మస్జిద్‌కు వెళ్ళి సామూహిక నమాజ్‌లో పాల్గొనటం విధి. ఒంటరిగా నమాజ్ నెరవేరినప్పటికీ ఒక విధి అయిన సామూహిక ఆచారాన్ని విడిచి పెట్టినందుకు పాపాత్ములుగా పరిగణించ బడతారు. అని ధర్మ పండితుల అభిప్రాయం. (హదీసు కిరణాలు:2/66)

# ఇమామ్ అనుసరణ

హజ్రత్ అబూహురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఇమామ్ గారిని నియమించేది అతడ్ని అనుసరించడానికే. అందువల్ల అతను **'అల్లాహు అక్బర్'** అంటే మీరూ **అల్లాహు అక్బర్** అనండి. అతను రుకూ చేస్తే మీరూ రుకూ చేయండి. అతను **'సమిఅల్లాహు లిమన్ హమిదా'** అంటే మీరు **'రబ్బనా వలకవలకల్ హమ్ద్'** అనండి అతను సజ్దా చేస్తే మీరూ సజ్దా చేయండి. అతను కూర్చొని నమాజు చేస్తే మీరూ కూర్చొని నమాజు చేయండి'' (బుఖారీ, ముస్లిం).

హజ్రత్ అబూహురైరా رضي الله عنه కథనం;ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఇమామ్‌కు ముందు (రుకూ, సజ్దాలో) తలపైకెత్తేవాడు తన తలను అల్లాహ్, గాడిద తలగా మార్చుతాడేమోనని భయపడడా?'' లేక ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా అన్నారు: ''అతను తన రూపాన్ని అల్లాహ్ గాడిద రూపంగా మార్చుతాడేమోనని భయపడడా?'' (బుఖారీ, ముస్లిం).

**జుహ్ర్, అస్ర్,** నమాజులలో ఖుర్ఆన్ పారాయణం **ఇమామ్ గారు మెల్లగా చదవుతారు.** మరియు **మగ్రిబ్, ఇషా మొదటి** రెండు రకాతులలో **బిగ్గరగా ఇమామ్ గారు ఖుర్ఆన్ పారాయణం చేస్తారు.** తరువాతి రకాతులలో ఇమామ్ గారు మెల్లగా చదువుతారు. **ఫజ్ర్** రెండు రకాతులలో ఖుర్ఆన్ పారాయణం **ఇమామ్ గారు బిగ్గరగా పఠిస్తారు.** అలాగే సూరతుల్ ఫాతిహా

https://teluguislam.net



చివరి ఆయతు **(గైరిల్ మగ్‌జ్జూబి అలైహిం వలజ్జాల్లీన్)** బిగ్గరగా పఠిస్తే **'ఆమీన్'** అనే పదాన్ని కూడా బిగ్గరగానే అంటారు.

★హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ؓ**(గైరిల్ మగ్‌జ్జూబి అలైహిం వలజ్జాల్లీన్)** అని బిగ్గరగా **ఆమీన్** అంటే, వారి వెనుక ఉన్న ముఖ్తదీన్లు **కూడా ఆమీన్ అని హెచ్చు సర్వంతో పలికితే, మొత్తం మసీదు ప్రతిధ్వనించేది.**

(తాలీఖ్ బుఖారీ,1/270,ముసన్నిఫ్ అబ్దుర్ రజ్జాఖ్:2/96)

హజ్రత్ అబూహురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ **'గైరిల్ మగ్‌జ్జూబి అలైహిం వలజ్జాల్లీన్ '** అని పఠిస్తే **ఆమీన్ అని చెప్పేవారు. మొదటి సఫ్‌లో ఉన్నవారంతా (హెచ్చు స్వరం వల్ల) దాన్ని వినేవారు''**

(ఇబ్ను ఖుజైమా:571, ఇబ్ను హిబ్బాన్:462, బైహఖీ:2/58).

హజ్రత్ వాయిల్ బిన్ హజ్ర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ: **''గైరిల్ మగ్‌జ్జూబి అలైహిం వలజ్జాల్లీన్''** అని పఠించిన తరువాత **ఆమీన్ అని హెచ్చు స్వరంతో అన్నారు''**

(బుఖారీ ఫీ జుజ్యిల్ ఖిరాఅ, తిర్మిజీ:248, అబూదావూద్:932).

హజ్రత్ వాయిల్ బిన్ హజ్ర్ؓ 9,10 హిజ్రి శకంలో ప్రవక్త ముహమ్మద్ﷺ గారి సహవాసంలో ఉన్నవారు. మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ 11 హిజ్రీలో మరణించారు. అంటే ముహమ్మద్ﷺ గారి జీవితపు చివరి సంవత్సరం వరకు ఆమీన్ అని హెచ్చు స్వరంతోనే పలికినట్లు నిర్ధారమవుతుంది.

ఇమామ్ నమాజు ఆచరించేటప్పుడు చిన్నపిల్లలను మరియు వృద్ధులను, రోగులను దృష్టిలో ఉంచుకొని నమాజును చిన్నదిగా నెరవేర్చాలి.

(బుఖారీ, ముస్లిం)

ప్రవక్త ముహమ్మద్ﷺ నమాజు ముగించిన తరువాత తమ కుడివైపు నుండి మరలి, ప్రజల వైపుకు ముఖం చేసి కూర్చునేవారు. (ముస్లిం)

https://teluguislam.net


# మస్జిదులో ఇఖామత్ తరువాత ఏ నమాజు చదవకూడదు

హ్జ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నమాజ్ కోసం ఇఖామత్ చెప్పబడిన తరువాత ఫర్జ్ నమాజ్ తప్ప మరే నమాజూ లేదు'' (ముస్లిం:1678).

ఫజ్ర్ నమాజ్ సమయంలో ఇమామ్ ఫర్జ్ నమాజు జరుపుతుండగా కొంత మంది **ఫజ్ర్ సున్నత్** నమాజు ప్రాముఖ్యతను గుర్తించి ఇమామ్ గారు నమాజ్ ముగించే లోపు **సున్నత్ నమాజ్** చదువుతారు. ఇలా చదవడం ధర్మం కాదు. ఎందుకంటే పై హదీసులో ప్రవక్త ముహమ్మద్ﷺ ఆలా చదవడాన్ని నివారించారు.

**ఫజ్ర్ సున్నతు** చదవక ముందు మసీదులో జమాత్‌గా **ఫర్జ్ నమాజ్** జరుగుతుంటే **సున్నత్ చదవకుండా ఫర్జ్ నమాజులో కలుసుకొని** తరువాత సున్నత్ నమాజ్ చేవచ్చును.

ఒక వ్యక్తి ఫజ్ర్ నమాజ్ చదివిన తరువాత అతను రెండు రకాతుల నమాజ్ చదువుతుండగా ప్రవక్త ముహమ్మద్ﷺ చూసారు. తరువాత అతనితో: ''ఫజ్ర్ (ఫర్జ్) నమాజు రెండు రకాతులే కదా, ఇంకా రెండు రకాతులు ఎందుకు నెరవేర్చావు?'' అని ప్రశ్నించారు. దానికి అతను: **''నేను ఫర్జ్ నమాజుకు ముందు రెండు రకాతుల సున్నత్ నమాజ్ నెరవేర్చలేదు. కాబట్టి అవి ఇప్పుడు నెరవేర్చాను''** అని అన్నాడు. తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ అతనిని ఏమి అనలేదు.

(అబూదావూద్: 1267, ఇబ్ను హిబ్బాన్ 624, హాకిమ్)

# నమాజు ఆచరించే విధానము

ఒక ముస్లిము నమాజుకై సంకల్పం చేసుకున్న తరువాత పూర్తి శరీరం ఖిబ్లా (కాబతుల్లాహ్) దిశకు ఉన్నట్లు నిలబడాలి.

**సంకల్పం:** ఏ నమాజు చదువుతారో ఆ నమజు కొరకై నియ్యత్ మనసులో అనుకోవాలి.❁

తరువాత **తక్బీరేతహ్రీమా** అంటే; **'అల్లాహు అక్బర్'** అని నోటితో ఉచ్చరిస్తూ (మూగవాడు మనసులో చెప్పుకుంటే చాలు) రెండు చేతుల హస్తములు ఖిబ్లా దిశకు ఎత్తి, చేతులను భుజాల వరకూ లేక చెవుల వరకు ఎత్తాలి.

కనుక ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''మీరు నమాజుకై నిలబడినప్పుడు చక్కగా వుజూ చేసి, ఖిబ్లా దిశకు నిలబడి, **''అల్లాహు అక్బర్''** అని చెప్పాలి'' (బుఖారీ, ముస్లిం).

హ్రజత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ رضي الله عنه ఉల్లేఖినం; ప్రవక్త ముహమ్మద్ ﷺ నమాజు ప్రారంభించేటప్పుడు, రుకూ చేసేటప్పుడు, రుకూ నుండి తల పైకెత్తేటప్పుడు చేతులను భుజాల వరకు ఎత్తేవారు. (బుఖారీ, ముస్లిం)

ఇబ్ను హువైస్ ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ''తక్బీర్ **(అల్లాహు అక్బర్)** చెప్పినప్పుడు చేతులను చెవుల వరకు ఎత్తేవారు'' (ముస్లిం).

**★చెవులను తాకవలసిన అవసరం లేదు.**

---

❁నియ్యత్ కొరకు చదివే పదాలు (నేను ... ఇన్ని రకాతుల....ఈ వేళ సున్నత్ లేక ఫర్జ్ నమాజు అల్లాహ్ కొరకు కాబా గృహం వైపునకు ముఖము చేసి నమాజు చేస్తున్నాను.......) అనే పదాలు పఠించుటకు ఏ ఒక్క నిజమైన ఆధారం లేదు.

https://teluguislam.net


కొంత మంది **"అల్లాహు అక్బర్"** అంటూ ఆకాశం వైపు తమ చూపులను లేక తలను పైకి ఎత్తి చూస్తారు. ఇలా చూడటం నిషేధించబడినది. తమ చూపులను సజ్దా స్థలంపై ఉంచి నమాజు ప్రారంభించాలి.

హజ్రత్ జాబిర్ బిన్ సమురః కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: "ముస్లిం జాతి నమాజు చేస్తున్నప్పుడు తమ చూపులను ఆకాశం వైపునకు మరల్చే చేష్టకు దూరంగా ఉండాలి. లేకుంటే వారి చూపు తిరిగి రాని పరిస్థితి ఏర్పడవచ్చు" (అంటే అంధులుగా మారిపోవచ్చు).

(ముస్లిం).

తరువాత కుడి చేతితో ఎడమ చెయ్యి మణికట్టుని పట్టుకొని రెండు చేతులను రొమ్ముపై(ఛాతిపై) ఉంచాలి.

(నసాయి, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ (رحمة الله عليه) పేజీ:88)

లేక కుడి అరచేతిని ఎడమ చెయ్యి మణికట్టుపై ఉంచి రెండు చేతులను రొమ్ముపై ఉంచాలి.

వాయిల్ బిన్ హజర్ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ **"అల్లాహు అక్బర్"** చెప్పి కుడి అరచేతిని ఎడమ చెయ్యి మణికట్టుపై మరియు చెయ్యి మణికట్టు ముందు భాగంపై ఉంచారు. (అబూదావూద్, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ (رحمة الله عليه) పేజీ నెంబరు: 88)

మరోచోట; వాయిల్ బిన్ హజర్ ఉల్లేఖనం- ప్రవక్త ముహమ్మద్ ﷺ రెండు చేతులను రొమ్ముపై ఉంచేవారు. (ఇబ్ను ఖుజైమా, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ (رحمة الله عليه) పేజీ నెంబరు: 88)

చూపులను సజ్దా స్థలంపై ఉంచాలి. హజ్రత్ ఆయిషా కథనం- ప్రవక్త ముహమ్మద్ ﷺ (నమాజుకు నిలబడినప్పుడు) చూపులను సజ్దా స్థలంపైనే

https://teluguislam.net



ఉంచేవారు. (బైహఖి, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ (رحمة الله عليه) పేజీ నెంబరు: 88)

తరువాత నమాజు ఆరంభానికై (సున్నతుగా) **'సనా'** దుఆ ప్రతి నమాజు యొక్క **మొదటి రకాతులో** మాత్రమే చదవాలి.

**سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ وَتَبَارَكَ اسْمُكَ ، وَتَعَالَى جَدُّكَ وَلاَ إِلَهَ غَيْرُكَ.**

**''సుబ్హాన కల్లాహుమ్మ వ బిహమ్దిక వతబారక కస్ముక, వతఆలా జద్దుక వలా ఇలాహ గైరుక''**

(ఓ అల్లాహ్ నీకే స్తోత్రములు, పరమ పవిత్రుడగు నీ నామము అనంత శుభములు కలిగినది. నీ మహిమ చాలా ఘనమైనది, నీవు తప్ప వేరే ప్రభువు లేడు).

(అబూదావూద్, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ (رحمة الله عليه) పేజీ నెంబరు:93) లేక **ఈ దుఆ కూడా** చదవవచ్చును.

**اللَّهُمَّ بَاعِدْ بَيْنِي وَبَيْنَ خَطَايَايَ كَمَا بَاعَدْتَ بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ ، اللَّهُمَّ نَقِّنِي مِنْ خَطَايَايَ كَمَا يُنَقَّى الثَّوْبُ الأَبْيَضُ مِنَ الدَّنَسِ. اللَّهُمَّ اغْسِلْنِي مِنَ الْخَطَايَا بِالْمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ.**

**''అల్లాహుమ్మ బాయిద్ బైనీ వ బైన ఖతాయాయ కమా బాఅత్త బైనల్ మష్రిఖి వల్ మగ్రిబి, అల్లాహుమ్మ నఖ్ఖినీ మిన్ ఖతాయాయ కమాయునఖ్ఖస్ సౌబుల్ అబ్యజు మినద్దనసి. అల్లాహుమ్మగ్ సిల్నీ మినల్ ఖతాయా బిల్ మాయి వస్సల్జి వల్ బరది.**

(ఓ అల్లాహ్ నన్ను నా పాపములను తూర్పు పడమరలంత వ్యత్యాసమును ఉంచు, ఓ అల్లాహ్! నన్ను మురికి లేని తెల్ల గుడ్డ ఏ విధంగా పరిశుభ్రంగా ఉంటుందో ఆ విధంగా నా పాపములను, మంచుతోను, నీటితోను మరియు వడగండ్లతోను కడిగివేయుము). (బుఖారీ)

https://teluguislam.net



తరువాత: **అవూజుబిల్లాహి మినష్ షైతాన్ నిర్రజీమ్** – (లేక) **أَعُوذُ بِاللَّهِ مِـــنَ الـــشَّيْطَانِ الرَّجِيمِ – (أو)**

**''అవూజుబిల్లాహి మినష్ షైతా నిర్రజీమ్ మిన్ హమజిహి వ నఫఖిహి వ నఫసిహి''** **أَعُوذُ بِاللَّهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ مِنْ هَمَزِهِ وَنَفَقِهِ وَنَفَسِهِ.**

అని చదవాలి. (షైతాన్ బారి నుండి వాడి పైశాచిక ప్రేరణలనుండి, వాడి కవ్వింపు నుండి, వాడి గర్వాహంకారం నుండి సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడైన అల్లాహ్ శరణు కోరుతున్నాను)

(అబూదావూద్, నసాయి, ఇబ్నుమాజా)

ఆ తరువాత **సూరతుల్ ఫాతిహా** చదవాలి:

## సూరతుల్ ఫాతిహా

| | |
|---|---|
| **1**–బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్. | **بسم الله الرحمن الرحيم (1)** |
| 2–అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. | **الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ (2)** |
| 3–అర్రహ్మా నిర్రహీమ్. | **الرَّحْمَنِ الرَّحِيمِ (3)** |
| 4–మాలికి యౌమిద్ దీన్. | **مَالِكِ يَوْمِ الدِّينِ (4)** |
| 5–ఇయ్యాక నాబుదు వ ఇయ్యాక నస్తయీన్. | **إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ (5)** |
| 6–ఇహ్ దినస్ సిరాతల్ ముస్తఖీమ్. | **اهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ (6)** |
| 7–సిరాతల్లజీన అన్అమ్త అలైహిం, గైరిల్ మగ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్) | **صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ (7)** |

1) అపార కరుణామయుడు పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో.

https://teluguislam.net



2) ప్రశంసలు పొగడ్తలన్నీ అల్లాహ్‌కు మాత్రమే శోభిస్తాయి. ఆయన సమస్త లోకాలకు పోషకుడు.

3) అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు.

4) ప్రతి ఫల దినానికి (ప్రళయ దినానికి)యజమాని.

5) మేము నిన్నే ఆరాధిస్తున్నాము, సహాయం కోసం నిన్ను మాత్రమే అర్థిస్తున్నాము.

6) మాకు రుజు మార్గం (సన్మార్గం) చూపించు.

7) నీవు అనుగ్రహించిన మార్గం, నీ ఆగ్రహానికి గురికానివారి, అపమార్గానికి లోనుకానివారి మార్గం (చూపు).

ప్రతి రకాతులో **సూరతుల్ ఫాతిహా** చదవాలి. ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''నమాజులో **సూరతుల్ ఫాతిహా** పఠించనివారి నమాజు నెరవేరదు'' (బుఖారీ, ముస్లిం).

హజ్రత్ అబూ హురైరా ؓ కథనం; ప్రకారం ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరైతే నమాజులో **సూరయే ఫాతిహా** చదవరో, వారి నమాజు కొరవబడి యుండును'' ఈ మాటను ప్రవక్త ﷺ గారు మూడు పర్యాయాలు పలికిరి. ఆ తరువాత అతని నమాజు అసంపూర్ణమవుతుందని అన్నారు. మేము అబూ హురైరా ؓ గారితో: ''మేము ఇమాము వెనుక నమాజు చేస్తాము కదా! (అప్పుడు ఏమి చేయవలెను)'' అని ప్రశ్నించారు. దానికి అబూ హురైరా ؓ గారు ఇలా సమాధానమిచ్చారు: ''(సూరయే ఫాతెహాను) మనసులోనే చదువుకోండి'' (ముస్లిం).

**సూరతుల్ ఫాతిహా** చదవటం రానివారు కనీసం ఈ పదాలయిన నమాజులో చదవాలి:

https://teluguislam.net



**సుబ్‌హానల్లాహి, వల్ హమ్‌దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్, వలా హవ్‌లా వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి''**

**سُبْحَانَ اللَّهِ وَالْحَمْدُ لِلَّه وَلا إِلَهَ إِلاَّ اللّٰهُ وَاللَّهُ أَكْبَرُ وَلا حَوْلَ وَلا قُوَّةَ إِلاَّ بِاللَّهِ**

(అల్లాహ్ పరిశుద్ధుడు, మరియు అల్లాహ్ స్తుతింపదగినవాడు, అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవడూ లేడు. మరియు అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, అల్లాహ్ అందించిన సహాయం మరియు శక్తి తప్ప, నావద్ద ఎటువంటి శక్తి లేదు. (అబూదావూద్, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ (رحمة الله عليه) పేజీ నెంబరు: 98)

**కాని అతి త్వరగా సూరతుల్ ఫాతిహా నేర్చుకోవాలి.** సూరతుల్ ఫాతిహా పఠించిన తరువాత **ఖుర్ఆన్ నుండి కనీసం మూడు అయతులను** లేక **ఒక చిన్న సూరాను** చదవాలి. ఉదాహరణకు కొన్ని చిన్న చిన్న సూరాలు ఇక్కడ వ్రాయబడుచున్నవి ఖుర్ఆన్ పఠనం చేయలేనివారు ఈ సూరాలను కంఠస్థం చేసి చదవవచ్చును .

# సూరతుల్ కౌసర్

| | |
|---|---|
| బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్. | **بسم الله الرحمن الرحيم** |
| 1,ఇన్నా ఆతైనా కల్ కౌసర్. | **إِنَّا أَعْطَيْنَاكَ الْكَوْثَرَ (1)** |
| 2,ఫ సల్లి లి రబ్బిక వన్‌హర్. | **فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ (2)** |
| 3,ఇన్న షానిఅక హువల్ అబ్‌తర్. | **إِنَّ شَانِئَكَ هُوَ الْأَبْتَرُ (3)** |

(నిశ్చయంగా మేము నీకు కౌసర్ (సరస్సును, మరెన్నో వరాల)ను ప్రసాదించాము. కాబట్టి నువ్వు నీ ప్రభువు కోసమే నమాజు చెయ్యి, ఖుర్బానీ ఇవ్వు. ముమ్మాటికీ నీ శత్రువే నామరూపాల్లేకుండా పోయేవారు.)

https://teluguislam.net



# సూరతుల్ ఇఖ్లాస్

| | |
|---|---|
| బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్. | بسم الله الرحمن الرحيم |
| 1,ఖుల్ హువ ల్లాహు అహద్. | قُلْ هُوَ اللَّهُ أَحَدٌ (1) |
| 2, అల్లాహుస్ సమద్. | اللَّهُ الصَّمَدُ (2) |
| 3,లమ్ యలిద్ వ లమ్ యూలద్. | لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ (3) |
| 4, వలమ్ యకుల్లహు కుఫువన్ అహద్. | وَلَمْ يَكُنْ لَهُ كُفُواً أَحَدٌ (4) |

(ఓ ముహమ్మద్ﷺ!) వారికి ఇలా చెప్పు: ఆయన(అల్లాహ్) నిజమైన ఆరాధ్యుడు ఒక్కడు. అల్లాహ్ నిరపేక్షాపరుడు. (ఏ అక్కరా లేనివాడు) ఆయన (ఎవరినీ) కనలేదు. ఆయన (కూడా) ఎవరికీ పుట్టినవాడు కాడు. ఆయనకు సరిసమానుడు (పోల్చదగినవాడు) ఎవడూ లేడు.

# రుకూ విధానం

రుకూ కొరకై **అల్లాహు అక్బర్** అని పలుకుతూ రెండు చేతులను భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి రుకూ చేయాలి. రుకూ స్థితిలో వీపు మరియు తల సరిసమానంగా ఉంచాలి. రెండు చేతుల వ్రేళ్ళను విప్పి మోకాళ్ళను పట్టినట్లు ఉంచాలి.

హ్రజత్ అబూబకర్ؓ కథనం; నేను ప్రవక్త ముహమ్మద్ﷺ వెనుక నమాజు చదివాను. అప్పుడు: ‘‘ఆయన నమాజు ప్రారంభించినప్పుడు **(రఫుల్ యధైన్) చేతులు పైకెత్తారు.** మరియు రుకూ చేసేటప్పుడు **చేతులు పైకెత్తారు.** మరియు రుకూ నుండి నిలబడేటప్పుడు **చేతులు పైకెత్తారు**’’

https://teluguislam.net



అని తెలియజేసారు. (బైహఖి:2/73) ۞

---

۞హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ؓ ఉల్లేఖనం: ఆయన నమాజు ఆరంభానికి, రుకూ చేసేటప్పుడు, రుకూ నుండి నిలబడేటప్పుడు మరియు రెండు రకాతులు చేసి (మూడవ రకాతుకై) నిలబడేటప్పుడు చేతులను పైకెత్తేవారు. మరియు ఇలా చెప్పేవారు: ''ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలాగే నమాజు చేసేవారు'' (బుఖారీ).

ఇమామ్ బుఖారీ గురువుగారు హజ్రత్ అలీ బిన్ మదీనీ (رحمة الله عليه) పైన ఇవ్వబడిన హదీసు వెలుగులో ప్రతి ఒక్కరు**'రఫుల్ యద్దైన్'** చెయ్యడం తప్పనిసరిగా భావించారు.

(తల్ఖీసుల్ హబ్బైర్ 1/218, క్రొత్త ముద్రణ మరియు బుఖారీ).

పైన ఇవ్వబడిన హదీసు ప్రకారమే హజ్రత్ ఉమర్ؓ ఉల్లేఖనం ఉంది. (బైహఖి, నసబుర్ రాయా: 1/415,416) మరియు హజ్రత్ అలీؓ ఉల్లేఖనం ఉంది. (అబూదావూద్: 744) హజ్రత్ వాయిల్ బిన్ హజ్ర్ؓ ఉల్లేఖనం కూడా ఉంది. (ముస్లిం)

హజ్రత్ వాయిల్ బిన్ హజ్ర్ؓ 9,10 హిజ్రి శకంలో ప్రవక్త ముహమ్మద్ﷺ గారి సహవాసంలో ఉన్నవారు. మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ 11 హిజ్రీలో మరణించారు. అంటే ప్రవక్త ముహమ్మద్ﷺ చివరి వరకు **'రఫుల్ యద్దైన్'** చేసేవారన్నమాట.

**'రఫుల్ యద్దైన్'** చేయనివారు ఎలాంటి ఆధారం లేకుండానే ప్రవక్త ముహమ్మద్ﷺ గారు చివరి సమయాన **'రఫుల్ యద్దైన్'** చేయలేదని వాదిస్తారు. మరియు కొంత మంది ప్రజలు సహాబాలు నమాజులో

https://teluguislam.net



ప్రవక్త ముహమ్మద్ﷺ ''రుకూ ఎంత సక్రమంగా చేసేవారంటే ఆయన వీపుపైన నీళ్ళు పోస్తే నిలబడేది'' (తబ్రాని).

ప్రవక్త ముహమ్మద్ﷺ ''రెండు చేతుల వ్రేళ్ళను విప్పి (మోకాళ్ళపై) ఉంచేవారు. అలాగే సజ్దాలో చేతి వ్రేళ్ళను దగ్గరకు ఉంచేవారు''

(సహీహ్ ఇబ్ను హిబ్బాన్: 1920, దారుల్ ఖుత్ని:1/339).

---

విగ్రహాలు చంకలో పెట్టుకొని వస్తుంటే ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ఆదేశించారనీ అమాయకంగా వాదిస్తారు. అలా తమ బలహీనమైన వాదనను బలపరచుటకై సహాబాలపై నింద మోపటం వలన ఘోరమైన పాపానికి అర్హులవుతారు.

ప్రతి హదీసు గ్రంథంలోనూ ముహమ్మద్ﷺ రుకూ చేసేటప్పుడు, రుకూ నుండి నిలబడేటప్పుడు **'రఫుల్ యద్దైన్'** చేసారని స్పష్టమైన ఆధారాలున్నాయి. అలాగే సహాబాలు**'రఫుల్ యద్దైన్'**చేసేవారనీ కూడా ఆధారాలున్నాయి హజ్రత్ షాహ్ వలీ వుల్లాహ్ ముహద్దిస్ (దిల్లి) (**رحمة الله عليه**) గారు **'హుజ్జతుల్లాహిల్ బాలిగా'** రెండవ భాగంలో ''రుకూ చేసేటప్పుడు, రుకూ నుంచి లేచేటప్పుడు **'రఫుల్ యద్దైన్'** చేయడమే సరియైన రీతి అని భావించారు'.

హజ్రత్ మౌలానా అబ్దుల్ హయ్ (رحمة الله عليه) **'తాలీఖుల్ మసాజిద్'**లో మరియు **'ఫతావా దుర్రే ముఖ్తార్'**లో మరియు హజ్రత్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (رحمة الله عليه) **'గునియ్యతుత్ తాలిబీన్'**లో **'రఫుల్ యద్దైన్'** చేయడమే ఉత్తమమైన ఆచారం అని భావించారు. (మరింత వివరాలకై సలాతుర్ రసూల్ ఉర్దు పుస్తకం 132వ పేజీలో చూడండి).

https://teluguislam.net



ఆ తరువాత ఈ దుఆను చదవాలి:

‘‘సుబ్‌హాన రబ్బియల్ అజీమ్’’ سُبْحَانَ رَبِّيَ الْعَظِيمِ.

(మహోజ్వలుడయిన నా ప్రభువు పరమ పవిత్రుడు)

‘సుబ్‌హాన కల్లాహుమ్మ రబ్బనా వ బిహమ్ దిక అల్లాహుమ్మగ్ ఫిర్‌లీ’ سُبْحَانَكَ اللَّهُمَّ رَبَّنَاوَبِحَمْدِكَ اللَّهُمَّ اغْفِرْ لِى.

(ఓ అల్లాహ్ నీవు పరిశుద్ధుడవు, ఓ మా ప్రభువా! నిన్ను స్తుతిస్తున్నాను, ఓ అల్లాహ్ నన్ను క్షమించు) (బుఖారీ, ముస్లిం).

‘‘సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్‌రూహి’’ (ముస్లిం) سُبُّوحٌ قُدُّوسٌ رَبُّ الْمَلاَئِكَةِ وَالرُّوحِ.

(అల్లాహ్ అత్యంత పరిశుద్ధుడు, దైవదూతల మరియు జిబ్రయీల్ ప్రభువు).

**రుకూలో పైదుఆలలో** నుండి ఒక దుఆను కనీసం ఒక సారైనా చదవడం వాజిబ్. మూడు సార్లు లేక బేసి సంఖ్యలో అనేక సార్లు చదవడం శ్రేష్ఠమైనది తరువాత తలను ఎత్తుతూ **‘‘సమిఅల్లాహు లిమన్ హామిదహ్’’** (కీర్తించేవాని స్తోత్రాన్ని అల్లాహ్ విన్నాడు). అని పలుకుతూ చేతులను భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి నిటారుగా నిలబడాలి. (బుఖారీ, ముస్లిం)

అలా రుకూ తరువాత నిలబడటాన్ని **ఖౌమ** అని అంటారు. తరువాత :

‘‘రబ్బనా వలకల్ హమ్ద్– లేక ‘అల్లాహుమ్మ రబ్బనా వలకల్ హమ్ద్’ رَبَّنَا وَلَكَ الْحَمْدُ – اللَّهُمَّ رَبَّنَا وَلَكَ الْحَمْدُ.

లేక దీని తరువాత ఈ పదాలను:

‘మిల్‌అస్ సమావాతి వల్ అర్‌జి, వ మా బైనహుమా వ మిల్‌అ మా షీత మిన్ షైఇన్ బాదు, అహ్‌లస్ సనాయి مِلْءَ السَّمَوَاتِ وَالأَرْضِ وَمَا بَيْنَهُمَا وَمِلْءَ مَا شِئْتَ مِنْ شَيْءٍ بَعْدُ، أَهْلَ الثَّنَاءِ

https://teluguislam.net



**وَالْمَجْد ، أَحَقُّ مَا قَالَ الْعَبْدُ ، وَكُلُّنَا لَكَ عَبْدٌ اللَّهُمَّ لاَ مَانِعَ لِمَا أَعْطَيْتَ وَلاَ مُعْطِيَ لِمَا مَنَعْتَ، وَلاَ يَنْفَعُ ذَا الْجَدِّ مِنْكَ الْجَدُّ**

**వల్ మజ్‌దీ అహఖ్ఖు మా ఖాలల్ అబ్‌దు, వ కుల్లునా లక అబ్‌దున్, అల్లాహుమ్మ లా మానిఅ లిమా ఆతైత వలా మూతియ లిమా మనాత, వలా యన్‌ఫవు జల్ జద్ది మిన్కల్ జద్దు పఠించడం మంచిది.** (ఓ నాప్రభూ నీ కోసమే సమస్త స్తోత్రములు).

(ఓ అల్లాహ్! మాప్రభూ ప్రశంస కేవలం నీ కొరకే. భూమ్యాకాశాలు నిండి పోయేటంత ప్రశంస! ఆ తరువాత నీవు కోరిన ప్రతిదీ నిండిపోయేటంత ప్రశంస **(నీకు మాత్రమే శోభిస్తుంది)** ఓ ఘనతకు, మరియు పొగడ్తలకధిపతీ! దాసులు పొగిడే ప్రతి దానికి నీవు అర్హుడవు. అందరూ నీ దాసులే. ఓ అల్లాహ్! నీవు ఏది ప్రసాదించిన దాన్ని ఎవరూ అడ్డుకోజాలరు. (ఓ అల్లాహ్ నీవు ఏది అడ్డుకున్న దాన్ని ఎవరూ ప్రసాదించ లేరు. ఇంకా ఎవరి పెద్దరికం, ఐశ్వర్యం కూడా నీ శిక్ష ముందు వారికి లాభం చేకూర్చలేవు) (ముస్లిం).

## సజ్దా విధానం

అల్లాహ్ యందు భీతితో సజ్దా చేయవలెను. **''అల్లాహు అక్బర్''** అని పలుకుతూ వంగి రెండు చేతులు భూమిపై ఉంచి, తరువాత మోకాళ్ళను, నుదుటిని మరియు ముక్కును భూమిపై ఆన్చి సజ్దా చేయవలెను.

ప్రవక్త ముహమ్మద్ﷺ ''రెండు చేతులు భూమిపై ఉంచి తరువాత మోకాళ్ళను ఆన్చి సజ్దా చేసేవారు'' (ఇబ్ను ఖుజైమా, దారుల్ ఖుత్నీ, హాకిమ్)

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఏడు అవయవాలపై సజ్దా చేయాలని నాకు ఆదేశించబడినది. నొసట (నుదురు) ముక్కు, రెండు

https://teluguislam.net


హస్తములు, రెండు మోకాళ్ళు, రెండు కాలిప్రేళ్ళు. మరియు సజ్దాలో దుస్తులను, వెంట్రుకలను సర్దుకొనరాదు'' (బుఖారీ, ముస్లిం).

1, నొసట(నుదురు)2,ముక్కు3,రెండు హస్తములు 4,5 రెండు మోకాళ్ళు 6,7 రెండు కాలి ప్రేళ్ళు భూమిపై అంటినప్పుడు సజ్దా నెరవేరుతుంది. సజ్దా చేసేటప్పుడు ఏ ఒక్క అంగమును భూమిపై నుండి పైకెత్తరాదు.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నీవు సజ్దా చేసినపుడు నీ అరచేతులను నేలకు ఆనించు, మరియు మోచేతులను పైకి లేపు''(ముస్లిం)

సజ్దా చేయునప్పుడు తొడలు కడుపును తాకకుండా దూరంగా ఉండేటట్టు చేయాలి. సజ్దాలో మోకాళ్ళు విడిగా ఉండాలి. పాదాలు దగ్గరకు చేర్చి ఉండాలి. ఇలా ప్రవక్త ముహమ్మద్ﷺ చేసేవారు. (బుఖారీ, ముస్లిం)

ప్రవక్త ముహమ్మద్ﷺ ''సజ్దా చేసినపుడు తన రెండు భుజాలను తన రెండు ప్రక్కల నుండి వేరుగా ఉంచేవారు. ఆ స్థితిలో ఆయన చంకల తెలుపుదనం సయితం కనిపించేది'' (బుఖారీ, ముస్లిం).

ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రవచించారు: ''మీలో ఎవరునూ (సజ్దాకై) కుక్క కూర్చునే విధంగా కూర్చోకండి'' (ఇబ్ను ఖుజైమా, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ (رحمة الله عليه) పేజీ నెంబరు: 42).

కాని చాలా సేపువరకు సజ్దా చేయాలనుకుంటే లేక సజ్దాలో అలసిపోయి నట్లయితే చేతులు తొడలను ఆన్చి సజ్దా చేయవచ్చును.

**గమనిక:** అనారోగ్య కారణంగా సజ్దా భూమిపై చేయలేని స్థితిలో తలను భూమిపై తన శక్తికి తగ్గట్టుగా, శరీర అంగాలను వంచి నమాజు పూర్తి చేసుకోవాలి. సజ్దాలో ఈ దుఆ చదవాలి:

''సుబ్‌హాన రబ్బియల్ ఆలా'' سُبْحَانَ رَبِّيَ الأَعْلَى.

https://teluguislam.net



**سُبْحَانَكَ اللَّهُمَّ رَبَّنَا وَبِحَمْدِكَ اللَّهُمَّ اغْفِرْ لِى.**

**'సుబ్‌హాన కల్లాహుమ్మ రబ్బనా వ బిహమ్‌దిక అల్లాహుమ్మగ్ ఫిర్‌లీ'**

(ఓ అల్లాహ్ నీవు పరిశుద్ధుడవు, ఓ మా ప్రభువా! నిన్ను స్తుతిస్తున్నాను, ఓ అల్లాహ్ నన్ను క్షమించు) (బుఖారీ, ముస్లిం)

**سُبُّوحٌ قُدُّوسٌ رَبُّ الْمَلَائِكَةِ وَالرُّوحِ.**

**''సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్‌రూహి''**

(అల్లాహ్ అత్యంత పరిశుద్ధుడు, దైవదూతల మరియు జిబ్రయీల్ ప్రభువు). (ముస్లిం).

**سُبْحَانَ ذِى الْجَبَرُوتِ وَالْمَلَكُوتِ وَالْكِبْرِيَاءِ وَالْعَظَمَةِ.**

**''సుబ్‌హాన జిల్‌జబరూతి వల్ మలకూతి వల్ కిబ్‌రియాయి, వల్ అదమతి.**

(సర్వ శక్తి సంపన్నుడు, మహా ఘనుడు, మరియు గొప్పవాడు,అయిన అల్లాహ్ ఎంతో పరిశుద్ధుడు). (అబూదావూద్, నసాయి, అహ్మద్)

**اللَّهُمَّ اغْفِرْ لِى ذَنْبِى كُلَّهُ دِقَّهُ وَجِلَّهُ وَأَوَّلَهُ وَآخِرَهُ وَعَلَانِيَتَهُ وَسِرَّهُ.**

**'అల్లాహుమ్మగ్ ఫిర్లీ జఃబీ కుల్లహూ, దిఖ్‌ఖహూ, వ జిల్లహూ, వ అవ్వలహూ వ ఆఖిరహూ, వ అలానియతహూ వ సిర్రహూ**

(ఓ అల్లాహ్ నా చిన్న పెద్ద, ముందు వెనుక, గోచర అగోచర పాపాలను క్షమించుము. (ముస్లిం)

**اللَّهُمَّ أَعُوذُ بِرِضَاكَ مِنْ سَخَطِكَ وَبِمُعَافَاتِكَ مِنْ عُقُوبَتِكَ ، وَأَعُوذُ بِكَ مِنْكَ لَا أُحْصِى ثَنَاءً عَلَيْكَ أَنْتَ كَمَا أَثْنَيْتَ عَلَى نَفْسِكَ.**

**''అల్లాహుమ్మ అవూజు బి రిజాక మిన్ సఖతిక, వ బిముఆ ఫాతిక మిన్ ఉఖూబతిక, వ అవూజు బిక, మిన్‌క, లా ఉహ్‌సీ సనాఅన్ అలైక అన్‌త కమా అస్‌నైత అలా నఫ్‌సిక''**

https://teluguislam.net



(ఓ అల్లాహ్ నీ అప్రసన్నత బారి నుండి నీ ప్రసన్నత యొక్క శరణు కోరుతున్నాను. నీ శిక్షబారి నుండి నీ క్షమాపణ శరణు కోరుతున్నాను. నీ(ఆగ్రహం) నుండి నీ శరణే కోరుతున్నాను. నీవు నీ స్తోత్రం గురించి నీవు ఎలా స్తోత్రాలు ప్రకటించుకున్నావో ఆ విధంగా నేను స్తుతించలేను కూడా. (నిశ్చయంగా) నీ గురించి ఎలా స్తుతించుకున్నావో నీవు అంతటివాడివే.

(ముస్లిం, సహీహుల్ జామే:1280)

సజ్దాలో పై దుఆలలో నుండి ఒక దుఆను కనీసం ఒక సారైన చదవడం వాజిబ్. మూడు సార్లు లేక అనేక సార్లు బేసి సంఖ్యలో చదవడం శ్రేష్టమైనది

## ★రుకూ మరియు సజ్దాలో ఖుర్ఆన్ పారాయణం చేయకూడదు.

ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘ప్రజలారా! వినండి నేను రుకూలో, సజ్దాలో ఖుర్ఆన్ పారాయణం చేయడాన్ని వారించబడింది. కనుక రుకూలో మీ ప్రభువు ఔన్నత్యాన్ని కొనియాడండి. సజ్దాలో దుఆ చేసేందుకు ప్రయత్నించండి – తద్వారా మీ దుఆ స్వీకరించబడవచ్చు’’ (ముస్లిం).

తరువాత సజ్దా నుండి తల పైకెత్తుతూ **‘‘అల్లాహు అక్బర్’’** అంటూ నిటారుగా కూర్చోవాలి. ఆ కూర్చునే విధానం – కుడి పాదాన్ని వ్రేళ్ళపై నిలబెట్టి ఎడమ పాదాన్ని పరిచి దానిపై కూర్చోవాలి.

కూర్చొనీ చేతులను తొడలపై ఉంచి చేతుల వ్రేళ్ళు మోకాళ్ళకు అందినట్లు ఉంచాలి. కుడి చెయ్యిని కుడి కాలుపై ఎడమ చెయ్యిని ఎడమ కాలుపై మోకాళ్ళను పట్టేటట్టు ఉంచాలి. ఆ తరువాత:

**‘రబ్బిగ్ ఫిర్‌లీ, రబ్బిగ్ ఫిర్‌లీ’** లేక **‘అల్లాహుమ్మగ్ ఫిర్లీ, వర్ హమ్నీ, వహ్‌దినీ, వజ్ బుర్నీ, వ ఆఫినీ, వర్‌జుఖ్నీ, వర్‌ఫానీ’** అని చదవాలి.

**رَبِّ اغْفِرْ لِي، رَبِّ اغْفِرْ لِي – اَللّٰهُمَّ اغْفِرْ لِي وَارْحَمْنِي وَاهْدِنِي ، وَاجْبُرْنِي وَعَافِنِي وارزُقْنِي وَارْفَعْنِي.**

https://teluguislam.net



(ఓ అల్లాహ్! నన్ను క్షమించు, కనికరించు, నాకు సన్మార్గాన్ని ప్రసాదించు. నా ఋణ భారాన్ని తొలగించు, నాకు స్వస్థతను ఉపాధిని, ఉన్నతిని ప్రసాదించు. (తిర్మిజీ:1–90,ఇబ్ను మాజా:1–148, బుఖారీ, ముస్లిం)

**తరువాత రెండవ సజ్దా కూడా మొదటి సజ్దావలే చేయవలెను.**

రెండవ సజ్దా నుండి **''అల్లాహు అక్బర్''** అంటూ పైకిలేచి మొదటి సజ్దాలో కూర్చున్న విధంగానే కూర్చొనీ❀ తరువాత రెండు చేతులు భూమిపై (బలంగా) ఆన్చి, **రెండవ రకాతుకై** నిలబడాలి. ప్రవక్త ముహమ్మద్ﷺ రెండు చేతులు భూమిపై (బలంగా) ఆన్చి, రెండవ రకాతుకై నిలబడేవారు. (అబూదావూద్, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ (رحمة الله عليه) పేజీ నెంబరు: 153).

రెండవ రకాతు మొదటి రకాతు విధంగానే పూర్తి చేయాలి.కాని **'సనాదుఆ'** చదవకుండా **'సూరతుల్ ఫాతిహా'**తో ప్రారంభించాలి. తరువాత మరొక సూరా కూడా చదవాలి. తరువాత రుకూ మరియు రెండు సజ్దాలు మొదటి రకాతులో చేసినట్లే చేసి **'తషహ్హుద్'**లో కూర్చోవాలి.

## తషహ్హుద్ (ఖాయిదా) విధానం

కుడి పాదాన్ని వ్రేళ్ళపై నిలబెట్టి ఎడమ పాదాన్ని పరిచి దానిపై కూర్చోవాలి. కూర్చొనీ చేతులను తొడలపై ఉంచి, చేతుల వ్రేళ్ళు మోకాళ్ళకు అందినట్లు ఉంచాలి. కుడి చెయ్యిని కుడి కాలుపై ఎడమ చెయ్యిని, ఎడమ కాలుపై

---

❀సజ్దా నుండి లేచి ఒక్క క్షణం కూర్చోవాలి. తరువాత రెండవ రకాతు కొరకై నిలబడాలి. కాని కొంత మంది ప్రజలు రెండవ సజ్దా నుండి నేరుగా నిలబడిపోతారు.అలా చేయడం వలన నమాజు ఏకాగ్రత భంగమవుతుంది.

https://teluguislam.net


మోకాళ్ళను పట్టేటట్టు ఉంచాలి. కుడి చెయ్యి చివరి రెండు వ్రేళ్ళు ముడుచుకొని పెద్ద వ్రేలును గుండ్రంగా చేసి, బొటన వ్రేలు చివరి రేఖపై ఉంచి, చూపుడు వ్రేలును కదలిస్తూ **'తషహ్హుద్'** దుఆలు పఠించాలి.

లేక నాలుగు వ్రేళ్ళను ముడుచుకొని చూపుడు వ్రేలును పైకెత్తి కదిలిస్తూ, దానిని చూస్తూ **'తషహ్హుద్'** దుఆలు పఠించాలి. (ముస్లిం, నసాయి)

ఇలా కూర్చునే విధానాన్ని **'తషహ్హుద్'** లేక **'ఖాయిదా'** అని కూడా అంటారు. తరువాత ఈ క్రింది దుఆను చదవాలి:

**التَّحيَّاتُ للَّه وَالصَّلَوَاتُ وَالطَّيِّبَاتُ اَلسَّلامُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللَّــهِ وَبَرَكَاتُهُ.**

**అత్త హియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు, అస్సలాము అలైక అయ్యుహన్ నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహు.**

**السَّلامُ عَلَيْنَا وَعَلَى عبَاد اللَّه الصَّالحِينَ أَشْهَدُ أَنْ لاَّ إِلَهَ إِلاَّ اللَّهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.**

**అస్సలాము అలైనా వఅలా ఇబాదిల్లాహిస్ సాలిహీన, అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు, వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు.**

(స్తుతిస్తోత్రాలు, ఆరాధనలు, పవిత్రత అల్లాహ్‌కు మాత్రమే చెందుతాయి. ఓ ప్రవక్త! అల్లాహ్ కారుణ్యం, శుభాలు, శాంతి మీపై కురుయుగాక, ఇంకా మీపైనా మరియు సద్వర్తనులైన దాసులపైనా శాంతి సమాధానాలు కురిపించుగాక. అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరనీ సాక్ష్యమిస్తున్నాను. మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ అల్లాహ్ దాసుడు, ప్రవక్తయని నేను సాక్ష్యమిస్తున్నాను). (బుఖారీ, ముస్లిం)

https://teluguislam.net


# నమాజులో రెండవ ఖాయిదా కూర్చొనే విధానము

**జుహ్ర్, అస్ర్, మగ్‌రిబ్, ఇషా** నమాజులలో రెండు రకాతుల నమాజు చేసి **'తషహ్హుద్'లో** పై చెప్పబడిన విధంగానే కూర్చొనీ దుఆ పఠించిన తరువాత మూడవ రకాతు కొరకు **''అల్లాహు అక్బర్''** అంటూ రెండు చేతులు భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి కట్టుకొని నిలబడాలి. మూడవ రకాతు, నాల్గవ రకాతులో **'సూరతుల్ ఫాతిహా'** మాత్రమే పఠించి మొదటి రెండు రకాతులవలే పూర్తి చేసుకొని రెండువ **'తషహ్హుద్'లో** కూర్చోవాలి. దీనిని **''తషహ్హుదే తవర్రుక్'** అంటారు.

ఈ **'తషహ్హుద్'లో** కూడా పై చెప్పబడిన విధంగానే కూర్చోవాలి. కాని **''కుడి కాలిని నిలబెట్టి ఎడమ కాలిని కుడికాలు క్రిందినుండి బయటకు తీసి పిరుదలను నేలపై ఉంచి కూర్చోవాలి''** (బుఖారీ).

**గమనిక: మగ్రిబ్ నమాజు మూడు రకాతులు.** అంటే రెండు రకాతులు చేసి **తషహ్హుద్‌లో** కూర్చున్న తరువాత ఒక రకాతు నెరవేర్చి రెండవ **'తషహ్హుద్'లో** కూర్చోవాలి.

నమాజు ముగించే ఖాయిదాలో (అది రెండవ రకాతు ఖాయిదా అయినా లేక నాలుగవ రకాతు ఖాయిదా) **'అత్తహియాతు'** దుఆ చదివిన తరువాత ఈ క్రింది దుఆల సహితం చదవాలి.

## దరూద్ దుఆ

**اللَّهُمَّ صَلِّ عَلَى مُحَمَّد**
**وَعَلَى آلِ مُحَمَّد كَمَاصَلَّيْتَ**
**عَلَى إِبْرَاهِيمَ وَعَلَى آلِ إِبْرَاهِيمَ**

**అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్,**
**వ అలా ఆలి ముహమ్మదిన్, కమా సల్లైతా**
**అలా ఇబ్రాహీమ,వ అలా ఆలి ఇబ్రాహీమ**

https://teluguislam.net


إِنَّكَ حَمِيدٌ مَّجِيدٌ.

ఇన్నక హమీదుమ్ మజీద్.

اللَّهُمَّ بَارِكْ عَلَى مُحَمَّد وَعَلَى آلِ مُحَمَّد كَمَابَارَكْتَ عَلَى إِبْرَاهِيمَ وَعَلَى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَّجِيدٌ.

అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్, కమా బారక్త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.

(ఓ అల్లాహ్ నీవు ముహమ్మద్ﷺ మరియు ముహమ్మద్ﷺ వారి సంతానంపై శాంతిని కురిపించు. ఎలాగైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం వారి సంతానంపై శాంతిని కురిపించావో!నిస్సందేహంగా నీవే సమస్త స్తోత్రములు మరియు గొప్ప ఘనతలు కలిగినవాడవు.

ఓ అల్లాహ్ నీవు ముహమ్మద్ﷺ మరియు ముహమ్మద్ﷺ వారి సంతానాన్ని శుభాలతో అనుగ్రహించు. ఎలాగైతే ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం వారి సంతానాన్ని శుభాలతో అనుగ్రహించావో! నిస్సందేహంగా నీవే సమస్త స్తోత్రములు మరియు గొప్ప ఘనతలు కలిగినవాడవు) (బుఖారీ).

اللَّهُمَّ إِنِّى أَعُوذُ بِكَ مِنْ عَذَابِ جَهَنَّمَ ، وَمِنْ عَذَابِ الْقَبْرِ ، وَمِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَات ، وَمِنْ فِتْنَةِ الْمَسِيحِ الدَّجَّالِ

అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ అజాబి జహన్నమ, వ మిన్ అజాబిల్ ఖబ్రి, వ మిన్ ఫిత్నతిల్ మహ్యాయా వల్ మమాతి, వ మిన్ ఫిత్నతిల్ మసీహిద్ దజ్జాలి.

(ఓ అల్లాహ్ నేను నరక శిక్ష నుండి, గోరి (సమాధి) శిక్ష నుండి, జీవనమరణాల శిక్ష నుండి, మసీహిద్దజ్జాల్ ఉపద్రవము నుండి నీ శరణు కోరుతున్నాను) (ముస్లిం).

اللَّهُمَّ إِنِّي ظَلَمْتُ نَفْسِي ظُلْمًا كَثِيرًا ، وَلاَ

అల్లాహుమ్మ ఇన్నీ జలమ్తు నఫ్సీ జుల్మన్ కసీరన్, వలా

https://teluguislam.net



| | |
|---|---|
| **يَغْفِرُ الذُّنُوبَ إِلاَّ أَنْتَ ، فَاغْفِرْ لِي مَغْفِرَةً مِنْ عِنْدِك، وَارْحَمْنِي إِنَّكَ أَنْتَ الْغَفُورُ الرَّحِيمُ.** | **యగ్‌ఫిరుజ్ జునూబ ఇల్లా అన్‌త ఫగ్‌ఫిర్లీ మగ్‌ఫిరతన్ మిన్ ఇన్‌దిక వర్‌హమ్‌నీ ఇన్నక అన్‌తల్ గఫూరుర్ రహీమ్.** |

(ఓఅల్లాహ్ చాలా ఎక్కువగా నా ఆత్మకు నేనే అన్యాయం చేసుకున్నాను. నీవు తప్ప నా పాపములను క్షమించేవాడెవ్వడూ లేడు. నీ ప్రత్యేక క్షమాపణ గుణంతో కనికరించేవాడవు నీవే. నన్ను క్షమించు. నన్ను కరుణించు. నిశ్చయంగా నీవే అందరికంటే ఎక్కువగా క్షమించేవాడవు, కనికరించేవాడవు). (ముస్లిం)

| | |
|---|---|
| **اَللَّهُمَّ اغْفِرِ لِي مَا قَدَّمْتُ وَمَا أَخَّرْتُ وَمَا أَسَرَرْتُ، وَمَا أَعْلَنْتُ وَمَا أَسْرَفْتُ وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّي . وَأَنْتَ الْمُقَدِّمُ وَ أَنْتَ الْمُؤَخِّرُ، لاَ إِلهَ إِلاَّ أَنْتَ.** | **అల్లాహుమ్మగ్ ఫిర్‌లీ, మా ఖద్దమ్‌తు, వమా అఖ్‌ఖర్‌తు, వమా అస్ రర్‌తు వమా ఆలన్‌తు, వమా అస్‌రఫ్‌తు. వమా అన్‌త ఆలము బిహి మిన్నీ. అన్‌తల్ ముఖద్దిము, వ అన్‌తల్ ముఅఖ్ఖిరు, లా ఇలాహ ఇల్లా అన్‌త.** |

(ఓ అల్లాహ్! నేను ముందు,వెనుక, రహస్యంగా, బహిరంగంగా, హద్దుమీరి చేసిన పాపాలన్నిటిని క్షమించు. ఇంకా నీకు తెలిసిన నా పాపములన్నిటిని క్షమించు. మొదటివాడవు నీవే, కడపటివాడవూ నీవే. నీవు తప్ప మరెవ్వడు ఆరాధ్యుడు లేడు) (ముస్లిం).

**సలామ్ తిరగబోయే 'తషహ్హుద్'లో** దరూద్ దుఆ పఠించిన తరువాత పైన ఇవ్వబడిన మూడు దుఆలు సయితం చదవవచ్చును. లేక ఒక దుఆను చదివిన చాలు.

పైన ఇవ్వబడిన దుఆలను మొదటి ఖాయిదాలో మరియు రెండవ ఖాయిదాలో చదవడం (సున్నత్) సాంప్రదాయమే.

(నసాయి:1163, అబూదావూద్:1481)

https://teluguislam.net


కాని కొంత మంది ప్రజలు: **మొదటి ఖాయిదాలో 'దరూద్ దుఆ'** చదివితే **'సజ్దాసహూ'** చెయ్యాలని భావిస్తారు. అలా సజ్దాసహూ చేయవలసిన అక్కర లేదు. అలాగే **దానిలో అత్తహియాతు దుఆ** పఠించిన సరిపోతుంది.

★**సలామ్ తిరగబోయే తషహ్హుద్‌లో** సలామ్ తిరగక ముందు పైన ఇవ్వబడిన దుఆలతో సహా మరికొన్ని **మస్‌నూన్ దుఆలు** పఠించాలంటే పఠించవచ్చును. ఆ పిమ్మట **''అస్సలాము అలైకుం వరహమతుల్లాహ్''** اَلسَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللهِ పలుకుతూ తలను కుడివైపు త్రిప్పవలెను. అలాగే **''అస్సలాము అలైకుం వ రహమతుల్లాహ్''** اَلسَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللهِ పలుకుతూ తలను ఎడమ వైపు త్రిప్పవలెను.

## నమాజు తరువాత అల్లాహ్‌ను స్మరించే 'అజ్‌కార్'

హజ్రత్ సౌబాన్ కథనం: ప్రవక్త ముహమ్మద్ﷺ (ఫర్జ్) నమాజు ముగించిన వెంటనే (ప్రజల వైపు) తిరిగి (మూడు సార్లు):

**''అసతగ్‌ఫిరుల్లాహ్, అసతగ్‌ఫిరుల్లాహ్, అస్‌తగ్ ఫిరుల్లాహ్''.** **اسْتَغْفِرَ اللَّهَ، اسْتَغْفِرَ اللَّهَ، اسْتَغْفِرَ اللَّهَ.**

(ఓ అల్లాహ్ నన్ను క్షమించు) అని చదివి, తరువాత: (ఒకసారి)

**'అల్లాహుమ్మ అన్తస్ సలాము వ మిన్కస్ సలాము తబారక్‌త యా జల్ జలాలి వల్ ఇక్‌రామ్'** **اللَّهُمَّ أَنْتَ السَّلَامُ ،وَمِنْكَ السَّلَامُ ، تَبَارَكْتَ يَا ذَا الْجَلَالِ وَالإِكْرَامِ.**

అని పఠించేవారు. (ఓ అల్లాహ్ శాంతినిచ్చేవాడివి నీవే, నీ దగ్గరే శాంతి ప్రాప్తిస్తుంది,ఓ వైభవోపేత, గౌరవోన్నతుడా! సకల శుభాలు కలవాడవు నీవే) (ముస్లిం).

https://teluguislam.net


لاَ إِلَهَ إِلاَّ اللَّهُ وَحْـدَهُ لاَ شَرِيكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَـهُ الْحَمْدُوَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ .لاَ حَوْلَ وَلاَ قُوَّةَ إِلاَّ بِاللَّهِ لاَ إِلَهَ إِلاَّ اللَّـهُ وَلاَ نَعْبُـدُ إِلاَّ إِيَّـاهُ لَـهُ النِّعْمَةُ وَلَهُ الْفَضْلُ وَلَـهُ الثَّنَاءُ الْحَـسَنُ لاَ إِلَـهَ إِلاَّ اللَّهُ مُخْلِصِينَ لَهُ الدِّينَ وَلَوْ كَرِهَ الْكَافِرُونَ.

“లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, వహువ అలా కుల్లి షైయిన్ ఖదీర్, లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి, లా ఇలాహ ఇల్లల్లాహు, వలా నఅ్‌బుదు ఇల్లా ఇయ్యాహు, లహున్ నిఅ్‌మతు వలహుల్ ఫజ్‌లు, వలహుస్ సనావుల్ హసను, లా ఇలాహ ఇల్లల్లాహు ముఖ్‌లిసీన లహుద్దీన, వలవ్ కరిహల్ కాఫిరూన్.

(అల్లాహ్ తప్ప వేరే దైవము లేడు, ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాలు ఆధిపత్యములు ఆయనవే. సర్వ స్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే ప్రతి వస్తువుపై అధికారం కలవాడు. అల్లాహ్ ప్రసాదించిన శక్తి సామర్థ్యాలు తప్ప మరేది లేదు. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. ఆయన్ని తప్ప మరెవ్వరినీ ఆరాధించము. అనుగ్రహాలు ఆయనవే. కృపావరములు ఆయనవే. మంచి పొగడ్తలు ఆయనకే సొంతం. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. చిత్తశుద్ధితో మా ఆరాధనలను ఆయనకే అంకితం చేస్తాము. తిరస్కారులు అది ఎంతగా సహించరానిదైనా సరే) (ముస్లిం)

హజ్రత్ అబూ హురైరా ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: “ఎవరయితే ప్రతి నమాజు తరువాత:

https://teluguislam.net



| | |
|---|---|
| 33సార్లు **'సుబ్‌హానల్లాహ్'** అనీ, | **33 سُبْحَانَ اللهِ** |
| 33సార్లు **'అల్‌హమ్దులిల్లాహ్'** అనీ, | **33 اَلْحَمْدُ لِلّٰه ،** |
| 33సార్లు **'అల్లాహు అక్బర్'** అనీ, | **33 اللهُ أَكْبَرُ.** |
| ఆ తర్వాత వందసంఖ్యను పూర్తి చేయుటకు: **''లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలా కుల్లి షైయిన్ ఖదీర్ ''** | **لاَ إِلَهَ إِلاَّ اللّٰهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ لَهُ الْمَلَكُ وَلَهُ الْحَمْدُ ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ.** |

అని పఠిస్తారో, వారి తప్పులన్నీ మన్నించబడుతాయి. అవి సముద్రపు నురుగుకు సమానంగా ఉన్నాసరే'' (ముస్లిం).

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ: 'నా చేతిని పట్టుకొని' ఇలా ప్రవచించారు: ఓ ముఆజ్ అల్లాహ్ సాక్షిగా! 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' ఆయన కూడా నేను 'మిమ్మల్ని ప్రేమిస్తున్నాను' అని అన్నారు. తరువాత ప్రవక్త గారు: 'నీవు నన్ను ప్రేమిస్తుంటే, నీవు ప్రతి నమాజు తరువాత ఇలా పఠించవలసిందిగా బోధిస్తున్నాను:

| | |
|---|---|
| **''రబ్బి అయిన్నీ అలా జిక్‌రిక వ షుక్‌రిక వ హుస్ని ఇబాదతిక''** | **رَبِّ أَعِنِّي عَلَى ذِكْرِكَ وشُكْرِكَ وحُسْنِ عِبَادَتِكَ.** |

అని అన్నారు. (నసాయి:1226, అబూదావూద్:1522)

హజ్రత్ ముగైరా బిన్ షోబాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రతి నమాజు తరువాత ఇలా పఠించేవారు:

| | |
|---|---|
| **''లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, వహువ అలా కుల్లి** | **لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيْكَ لَه لَه المُلكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ** |

https://teluguislam.net



**شَيءٍ قَدِيْر، اَللّٰهُمَّ لاَمَانِعَ لِمَا أَعْطَيتَ وَلاَ مُعْطِيَ لِمَا مَنعْتَ وَلاَ يَنْفَعُ ذَاالجَدِّ مِنْكَ الجَدُّ.**

**షైయిన్ ఖదీర్, అల్లాహుమ్మ లా మానిఅ లిమా ఆతైత వలా ముఅ్తియ లిమా మనఅ్త వలా యన్ఫవు జల్ జద్ది మిన్కల్ జద్దు''**

(అల్లాహ్ తప్ప వేరే దైవము లేడు, ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాలు ఆధిపత్యములు ఆయనవే. సర్వ స్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే ప్రతి వస్తువుపై అధికారం కలవాడు. ఓ అల్లాహ్ నీవు ఎవరికైన ప్రసాదిస్తే దానిని నివారించేవారు ఎవరూ లేరు, నీ కృపే లేకపోతే కృషి చేయువాని కృషికి ప్రతి ఫలము ఏమియు లేదు) (బుఖారీ, ముస్లిం).

**اللّٰهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ الْجُبْنِ وَأَعُوذُ بِكَ مِنَ الْبُخْلِ وَأَعُوذُ بِكَ مِنْ أَنْ أُرَدَّ إِلَى أَرْذَلِ الْعُمُرِ وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الدُّنْيَا وَعَذَابِ الْقَبْرِ.**

**''అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినల్ జుబ్ని, వ అవూజు బిక మినల్ బుఖ్లి, వ అవూజు బిక మిన్ అన్ ఉరద్ద ఇలా అర్‌జలిల్ ఉమురి, వ అవూజు బిక మిన్ ఫిత్‌నతిద్ దున్‌యా వ అజాబిల్ ఖబ్రి''**

(ఓ అల్లాహ్ పిరికతనం నుండి నీ శరణు కోరుతున్నాను. ఓ అల్లాహ్ పిసినారితనం నుండి నీ శరణు కోరుతున్నాను. అధిక వృధాప్యం నుండి నీ శరణు కోరుతున్నాను. ఇహలోకపు ఉపద్రవము నుండి, మరియు గోరి (సమాధి) శిక్ష నుండి నీ శరణు కోరుతున్నాను. (బుఖారీ).

హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ నాతో: ''ప్రతి నమాజు తరువాత **ముఅవ్వజతైన్** పఠించమనీ'' ఆదేశించారు.

(అబూదావూద్:1523, హాకిమ్)

https://teluguislam.net


ముఅవ్వజతైన్ అంటే: క్రింద ఇవ్వబడే మూడు సూరాలు:

بسم الله الرحمن الرحيم

قُلْ هُوَ اللَّهُ أَحَدٌ (1) اللَّهُ الصَّمَدُ (2) لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ (3) وَلَمْ يَكُنْ لَهُ كُفُواً أَحَدٌ (4)

ఖుల్ హువల్లాహు అహద్, అల్లాహుస్ సమద్, లమ్ యలిద్, వలమ్ యూలద్ వలమ్ యకుల్లహు కుఫువన్ అహద్.

بسم الله الرحمن الرحيم

قُلْ أَعُوذُ بِرَبِّ الْفَلَقِ (1) مِنْ شَرِّ مَا خَلَقَ (2) وَمِنْ شَرِّ غَاسِقٍ إِذَا وَقَبَ (3) وَمِنْ شَرِّ النَّفَّاثَاتِ فِي الْعُقَدِ (4) وَمِنْ شَرِّ حَاسِدٍ إِذَا حَسَدَ (5)

ఖుల్ అవూజు బిరబ్బిల్ ఫలఖ్, మిన్ షర్రి మా ఖలఖ్, వ మిన్ షర్రి గాసిఖిన్ ఇజా వఖబ్, వ మిన్ షర్రిన్ నఫ్ఫాసాతి ఫిల్ ఉఖద్,

వ మిన్ షర్రి హాసిదిన్ ఇజా హసద్.

بسم الله الرحمن الرحيم

قُلْ أَعُوذُ بِرَبِّ النَّاسِ (1) مَلِكِ النَّاسِ (2) إِلَهِ النَّاسِ (3) مِنْ شَرِّ الْوَسْوَاسِ الْخَنَّاسِ (4) الَّذِي يُوَسْوِسُ فِي صُدُورِ النَّاسِ (5) مِنَ الْجِنَّةِ وَالنَّاسِ (6)

ఖుల్ అవూజు బిరబ్బిన్నాస్, మలికిన్నాస్, ఇలాహిన్నాస్, మిన్ షర్రిల్ వస్వాసిల్ ఖన్నాస్, అల్లజీ యువస్విసు ఫీ సుదూ రిన్నాస్.

మినల్ జిన్నతి వన్నాస్.

హజ్రత్ అబూ ఉమామా ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ చెప్తుండగా నేను ఇలా విన్నాను: ''ఎవరయితే ప్రతి (ఫర్జ్) నమాజు తరువాత **'ఆయతుల్ కుర్సీ'** పఠిస్తారో, వారిని స్వర్గంలోకి ప్రవేశించుటకు మరణం తప్ప ఏది ఆపలేదు. (నసాయి, సహీహ్ అత్తర్గీబ్ వత్ తర్హీబ్:1595)

https://teluguislam.net



# ఆయతుల్ కుర్సీ

اَللّـــهُ لاَ إِلَــــهَ إِلاَّ هُـــوَ
الْحَيُّ الْقَيُّــومُ لاَ تَأْخُــذُهُ
سِنَةٌ وَّلاَ نَوْمٌ لَّهُ مَـــا فِــي
السَّمَاوَاتِ وَمَـــافِي الأَرْضِ
مَن ذَا الَّذِي يَشْفَعُ عِنْدَهُ إِلاَّ
بِإِذْنِهِ يَعْلَمُ مَا بَيْنَ أَيْـــدِيهِمْ
وَمَا خَلْفَهُمْ وَلاَ يُحِيطُـــونَ
بِشَيْءٍ مِّنْ عِلْمِهِ إِلاَّ بِمَا شَاءَ
وَسِعَ كُرْسِيُّهُ الـــسَّمَاوَاتِ
وَالأَرْضَ وَلاَ يَؤُودُهُ حِفْظُهُمَا
وَهُوَ الْعَلِيُّ الْعَظِيمُ.

‘‘అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్
హయ్యుల్ ఖయ్యూమ్, లా తఅ్ఖుజుహూ
సినతువ్ వలా నౌముల్ లహూ మా ఫిస్
సమావాతి వ మా ఫిల్ అర్జి,
మన్ జల్లజీ యష్ఫవు ఇందహు ఇల్లా
బి ఇజ్నిహి యఅ్లము మా బైన అయ్దీహిం
వమా ఖల్ఫహుం వలా యుహీతూన
బిషైయిమ్ మిన్ ఇల్మిహి ఇల్లా బిమా షాఅ
వసిఅ కుర్సియ్యుహుస్ సమావాతి వల్
అర్జ, వలా యవూదుహు హిఫ్జుహుమా
వహువల్ అలియ్యుల్ అజీమ్’’

(సూరతుల్ బఖరా: 255)

**పైన ఇవ్వబడిన సూరాలకు అర్థం ఖుర్ఆన్‌లో చూడండి.**

నమాజు ముగించిన తరువాత ప్రతి ఒక్కరు పఠించవలసిన అనేక అల్లాహ్ నామస్మరణలు మరియు దుఆలు ఉన్నాయి. మనమంతా అదే విధానంలో అల్లాహ్ నామస్మరణ చేయుటకై ప్రయత్నించాలి.

మరిన్ని దుఆల కొరకు తెలుగు భాషలో ప్రామాణికమైన దుఆల పుస్తకం **‘హిస్నుల్ ముస్లిం’** అనే పేరుతో ఉంది. దానిని కూడా చదవండి.

https://teluguislam.net


# అల్లాహ్‌ను వేడుకునే విధానం

మనం అల్లాహ్‌ను ప్రార్థించాలంటే దానికి ఒక విధానం ఉంది. అది కూడా ప్రవక్త ముహమ్మద్ﷺ నేర్పారు: ''మీలో ఎవరైనా నమాజు చేసి (ఆ తర్వాత దుఆ చేయాలనుకుంటే) ముందు **అల్లాహ్ నామాన్ని స్తుతించాలి**. తర్వాత అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ﷺపై **'దరూద్‌దుఆ'** పఠించాలి. తర్వాత తమకిష్టమొచ్చింది ప్రార్థించుకోవాలి'' (అబూదావూద్, తిర్మిజీ).

అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ''మీరు మీ ప్రభువును కడు దీనంగా వేడుకోండి. **గోప్యంగా కూడా విన్నవించుకోండి.** హద్దు మీరిపోయేవారిని ఆయన సుదరామూ ఇష్టపడడు. సంస్కరణ జరిగిన తరువాత భూమిపై కల్లోలాన్ని సృష్టించకండి. **భయపడుతూ, ఆశపడుతూ** అల్లాహ్‌ను ఆరాధించండి. నిస్సందేహంగా అల్లాహ్ కారుణ్యం సజ్జనులకు చాలా దగ్గరే'' (సూరతుల్ ఆరాఫ్:55-56).

కనుక అల్లాహ్‌ను కడు దీనాతి దీనంగా, ఆర్ద్రంగా వేడుకోవాలి. లోలోపలే మెల్లగా మొరపెట్టుకోవాలి. మరియు హదీసులో ఇలా ఉంది: ''ప్రజలారా! మీ స్వయం పట్ల మృదువుగా వ్యవహరించండి (అంటే మెల్లగా వేడుకోండి) మీరు ఎవరిని మొరపెట్టుకుంటున్నారో ఆయన చెవిటివాడు కాదు, కనిపెట్టనివాడు కూడా కాదు. ఆయన మీ మొరలను ఆలకించేవాడు, మీకు అతి చెరువలో ఉన్నవాడు'' (బుఖారీ, ముస్లిం).

మనిషి అల్లాహ్ ఆగ్రహానికి ఎంతగా భయపడాలో, అల్లాహ్ అనుగ్రహాల పట్ల అంతే ఆశాభావం కలిగి ఉండాలి. ఉత్తమ రీతిలో అల్లాహ్‌ను మొరపెట్టుకునేవారు అల్లాహ్ దృష్టిలో ఉత్తములు. నిశ్చయంగా అల్లాహ్ కారుణ్యం సత్కార్యాన్ని ఉత్తమ రీతిలో నెరవేర్చేవారికి సమీపంలో ఉంటుంది.

https://teluguislam.net


ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రభోదించారు: మీలో ఎవరూ కూడా **''ఓ అల్లాహ్! నీకు ఇష్టముంటే నన్ను క్షమించు, నీవు తలచుకుంటే నన్ను కరుణించు''** అని అనరాదు. అలా కాకుండా **నమ్మకంగా ప్రార్థించాలి.** ఎందుకంటే ఆయన్ని బలవంతపెట్టే వాడెవడూ లేడు (బుఖారీ, ముస్లిం).

**నీవు తలుచుకుంటే, లేక నీకు ఇష్టముంటే, లేక నీవు అనుకుంటే అనే నిర్లక్ష్య పదాలతో** అల్లాహ్‌ను వేడుకోకూడదు. మరియు అది గౌరవ పద్ధతి కూడా కాదు. మనిషి కోరుకున్న మొరలను అల్లాహ్ వాటిని తీర్చాలనుకుంటే ఒక్క క్షణంలో తీర్చగలుగుతాడు. అల్లాహ్‌కు ఏ కార్యము కష్టమైనది కాదు.

దుఆ చేసే సమయంలో మనిషి మితి మీరకూడదు. అంటే దుఆ సమంజసంగా, సహేతుకంగా ఉండాలి. అసంభమైన, అపసవ్యమైన విషయాలను అర్థించకూడదు.

## ఇమామ్ ఫర్జ్ నమాజుల తరువాత సామూహికంగా దుఆ చేయడం

ఫర్జ్ నమాజుల తరువాత సామూహికంగా ఇమామ్ గారితో కలసి వేడుకోవడం ఖుర్ఆన్ హదీసులలో ఎక్కడ లేదు. ప్రవక్త ముహమ్మద్ﷺ మదీనాలో పది సంవత్సరముల వరకు సామూహికంగా నమాజు చదివించారు, అయిన ఒక్క సహాబీ ద్వారా కూడా సామూహికంగా ప్రవక్తﷺ గారు దుఆ చేసారనీ ఉల్లేఖించబడలేదు.

ఎలాగైతే ఇప్పుడు మనం సామూహికంగా దుఆ చేస్తున్నామో అలా చేస్తే పైన వివరించబడిన నమాజు తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ద్వారా సున్నతుగా పఠించవలసిన **'అజ్‌కార్'** ప్రతి నమాజు తరువాత చదవగలుగుతామా? ఒక వేళ మనం చదివితే ఇమామ్ గారితో కలిసి దుఆ చేయగలుగుతామా?

https://teluguislam.net


సామూహికంగా దుఆ చేయడం ప్రారంభించింది ఎందుకంటే? దుఆ చేయడం రానటివంటివారు ఇలాగైనా నేర్చుకుంటారేమో అన్న ఆశతో ప్రారంభించామనీ కొందరు వాదిస్తారు. ఇలా వారి వాదన సరికాదు. ఎందుకంటే? దాని కారణంగా ప్రజలు ప్రతి నమాజు తరువాత సున్నతు ప్రకారం **'అజ్కార్'** పఠించే మహా భాగ్యాన్ని కోల్పోయారు. చివరికి ఇమామ్ మొరపెట్టుకునే కొన్ని పదాలపై**'ఆమీన్'**అనే పదంతో సరిపెట్టుకుంటున్నారు. **ఇమామ్ ఇబ్ను తైమియా, ఇమామ్ ఇబ్ను ఖయ్యూమ్, ఇమామ్ ఇబ్ను హజర్** (**رحمة الله عليهم**) గారు మరియు ఇతర ధర్మ పండితులు:

'ఫర్జ్ నమాజుల తరువాత ఇమామ్ సామూహికంగా దుఆ చేయడాన్ని తిరస్కరించారు. మరియు **దానిని బిద్ఆత్** అని పరిగణించారు'.

ఫర్జ్ నమాజ్ తరువాత **'అజ్కార్'** స్మరించిన తరువాత ఎవరికి వారు చేతులెత్తి దుఆ చేసుకోవాలంటే చేసుకోవచ్చును.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''దుఆ కూడ (ప్రార్థించటం అసలైన) అల్లాహ్ ఆరాధన'' (తిర్మిజీ:2969, అబూదావూద్: 1481)

https://teluguislam.net



# నమాజు సంఖ్యలు

| నమాజు | ఫర్జ్‌కు ముందు సున్నతులు | ఫర్జ్ రకాతులు | ఫర్జ్ తర్వాత సున్నతులు |
|---|---|---|---|
| ఫజ్ర్ | 2 | 2 | – |
| జుహ్ర్ | 2+2 | 4 | 2 |
| అస్ర్ | – | 4 | – |
| మగ్రిబ్ | – | 3 | 2 |
| ఇషా | | 4 | 2 |

ఒక ముస్లిము ఫర్జ్ నమాజులతో సహా 12 రకాతులు సున్నతు నమాజులను చదివినట్లయితే అల్లాహ్ అతని కొరకు స్వర్గంలో ఒక భవనాన్ని నిర్మిస్తాడు.

**(వీటిని సున్నతే ముఅక్కదా అంటారు).** (తిర్మిజీ).

హజ్రత్ ఆయిషా رضي الله عنها కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ: ''జుహ్ర్‌కు ముందు నాలుగు రకాతులను ఉదయానికి (ఫజ్ర్‌కు)ముందు రెండు రకాతులను ఎన్నడూ వదలిపెట్టేవారు కాదు'' (బుఖారీ).

అస్ర్ సమయంలో ఫర్జ్ నమాజుకు ముందు 4 రకాతులు. మగ్రిబ్ సమయంలో ఫర్జ్ నమాజుకు ముందు 2 రకాతులు. మరియు ఇషా సమయంలో ఫర్జ్ నమాజుకు ముందు 4 రకాతులు. సున్నతే ముఅక్కదా పరిధిలోకి రావు. అయితే ఈ నమాజులను కూడా చదవడం ఎంతో అభిలషణీయం (ముస్తహబ్).

https://teluguislam.net



**సున్నత్ లేక నఫిల్ నమాజ్** నాలుగు రాకాతులు కలిపి నెరవేర్చడం కంటే రెండేసి రకాతులుగా నెరవేర్చడం ఉత్తమమైనది.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''రాత్రి మరియు పగలు (సున్నత్ లేక నఫిల్) నమాజ్ రెండేసి రాకాతులు. (అబూదవూద్: 1295, ఇబ్ను మాజా:1322)

**నఫిల్ నమాజులు:** అల్లాహ్ సామీప్యం పొందడానికి ఒక ముస్లిం ఆశక్తితో తమ మనస్ఫూర్తిగా చేసే నమాజును నఫిల్ (అదనపు) నమాజు అంటారు. కనుక ఇవి ఫర్జ్ నమాజులకు ముందుగాని, వెనుకగానీ చదవాలంటే చదవవచ్చును. లేక ఏ సమయంలోనయినా చదవవచ్చును. కాని ప్రతి ఫర్జ్ నమాజు ముందు లేక తరువాత కొన్ని ప్రత్యేకమైన నఫిల్ నమాజులు చదవాలనీ ఎలాంటి ఆధారాలు లేవు.

**కూర్చుని చదివే నమాజ్:** ఫర్జ్ నమాజ్ లేక నఫిల్ నమాజ్ నిలబడి నెరవేర్చలేనివారు కూర్చుని నమాజు నెరవేర్చడం ధర్మ సమ్మతమే. మరియు నమాజు చేస్తూ అలసిపోతే కూర్చుని నమాజ్ చేయవచ్చును. లేక అస్వస్థతకు గురికాబడితే వారికి ఎలా అనుకూలమైతే అలా నెరవేర్చవచ్చును.

కాని కొంత మంది ముస్లిం ప్రజలు కూర్చుని నెరవేర్చే ప్రత్యేకమైన నఫిల్ నమాజులు ఉన్నాయంటూ యువకులు, చిన్న పిల్లలు, వృద్ధులు అందరూ కూర్చుని కొన్ని నఫిల్ నమాజులు నెరవేర్చుతారు. అలా కూర్చుని నెరవేర్చే ప్రత్యేకమైన నఫిల్ నమాజులు అంటూ లేవు. కనుక ప్రతి విధమైన నఫిల్ నమాజులు నిలబడి నెరవేర్చడమే ఉత్తమమైన ఆచారం.

https://teluguislam.net



# నమాజు ముఖ్య అంశాలు

## నమాజులో విధిగా పాఠించవలసిన అంశాలు

1) సంకల్పం

2) ఖియామ్(నిలబడే శక్తి కలిగినవారు నిలబడి నమాజు నెరవేర్చాలి).

3) తక్బీరే తహ్రీమా (నమాజు ఆరంభానికి 'అల్లాహు అక్బర్' అని అనటం).

**గమనిక:** ఇమామ్ గారు రుకూ చేస్తుండగా ఇతరులు ఆ రుకూ స్థితిలో కలిసినప్పుడు తక్బీరే తహ్రీమా రుకూ కొరకై తక్బీర్ పలికి రుకూలో కలుసు కుంటారు. అలా చేస్తే వారి నమాజు నెరవేరదు. కాని తక్బీరే తహ్రీమా కొరకై **'అల్లాహు అక్బర్'** అని తరువాత రుకూ కొరకై రెండవసారి **'అల్లాహు అక్బర్'** అని రుకూలో కలుసుకుంటే నమాజు నెరవేరుతుంది.

4) 'సూరతుల్ ఫాతిహా' చదవటం.

5) సక్రమంగా రుకూ చేయటం.

6) రుకూ తరువాత ఖౌమా చేయటం.

7) తాదీల్ (ఖియామ్, రుకూ సజ్దా, మొదలైన అంశాలన్నింటినీ సరిసమానంగా నెరవేర్చటం).

8) ఏడు అవయువాలను భూమిపై ఆన్చి సజ్దా చేయటం.

9) సజ్దా స్థితి నుండి పైకి లేవటం.

10) రెండు సజ్దాల మధ్య **(రబ్బిగ్ఫిర్లీ'రబ్బిగ్ఫిర్లీ)** అంటూ కూర్చోవటం.

11) నమాజును ప్రశాంతంగా నెరవేర్చటం.

12) సలామ్ చేసే తషహ్హుద్‌లో (దుఆలు చదువుతూ) కూర్చోవటం.

13) తషహ్హుద్ చివరిన రెండువైపుల **'సలాము'** చేస్తూ తలను త్రిప్పటం.

https://teluguislam.net


14) నమాజు విధుల క్రమాన్ని పాటించటం. (వరుసగా నమాజు నియమాలు పాటించటం).

**గమనిక:** వీటిలో ఏ ఒక్క అంశాన్ని వదలేసిన నమాజు పూర్తికాదు. తిరిగి మొత్తం నమాజును సక్రమంగా నెరవేర్చాలి.

## నమాజులో కచ్చితంగా (వాజిబాత్) పాటించవలసిన అంశాలు

1) నమాజుకు సంభందించిన తక్బీర్లన్నీ (ఒక స్థితి నుంచి మరొక స్థితికి బదిలీ అయ్యేటప్పుడు పలికే తక్బీర్లు) పలకటం.

2) రుకూలో **'సుబ్హాన రబ్బియల్ అజీమ్'** అని చదివే దుఆ.

3) రుకూ తరువాత **'సమిఅల్లాహ్ లిమన్ హమిదహ్'** పఠించే దుఆ.

4) నమాజు చేస్తున్న ప్రతి ఒక్కరు **'రబ్బనా వ లకల్ హమ్ద్'** చెప్పటం.

5) సజ్దా స్థితిలో **'సుబ్హాన రబ్బియల్ ఆలా'** అని చదివే దుఆ.

6) రెండు సజ్దాల మధ్య **'రబ్బిగ్ ఫిర్లీ, రబ్బిగ్ ఫిర్లీ'** అని చదవటం.

7) మొదటి తషహ్హుద్‌లో కూర్చోవటం. (మూడు లేక నాలుగు రకాతుల నమాజులోని రెండవ రకాతు చివరిలో కూర్చోవటం.)

8) మొదటి ఖాయిదాలో **'అత్తహియ్యాతు.........'** దుఆ చదవటం.

**గమనిక:** వాజిబాతులలోని ఏ ఒక్క వాజిబ్ అంశం తప్పినా, సజ్దా సహూ చేయాలి.

## నమాజులోని సున్నత్ అంశాలు

1) చేతులను భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తడం క్రింది ఇవ్వబడే 4 సందర్భాల్లో సున్నత్ ఆచారం.

1) తక్బీరే తహ్రీమా 2) రుకూ కొరకై 3) రుకూ నుండి పైకి లేచినప్పుడు 4) మొదటి ఖాయిదా తరువాత మూడవ రకాతుకై లెచినప్పుడు.

2) చేతులు కట్టుకొని ఛాతిపై ఉంచటం.

https://teluguislam.net



3) సనా దుఆ చదవటం.

4) **'అవూజు బిల్లాహి మినష్ షైతాన్ నిర్రజీమ్'** చదవటం.

5) **'బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్'** చదవటం.

6) మొదటి రెండు రకాతులో **'సూరతుల్ ఫాతిహా'** తరువాత కనీసం మూడు ఖుర్ఆన్ ఆయతులను చదవటం.

7) సూరతుల్ ఫాతిహా చివరిన **'ఆమీన్'** అని అనటం.

8) సజ్దా చేయుటకు భూమిపై చేతులను అన్చి తరువాత మోకాళ్ళను ఆన్చి సజ్దా చేయటం.

9) **జల్సా ఇస్తెరాహా:** ప్రతి రకాతులో రెండు సజ్దాల తరువాత నిలబడక ముందు ఒక్క క్షణానికై కూర్చోవటం.

10) తషహ్హుద్ విధానం ప్రకారం కూర్చోవటం.

11) చూపుడు వ్రేలును కదలిస్తూ తషహ్హుద్ దుఆలు చదవటం.

12) చివరి తషహ్హుద్‌లో **దరూద్‌దుఆ** తరువాత ఇతర దుఆలు చదవటం.

13) ఫరాయిజ్ (విధి) నమాజుల తరువాత చదివే మస్నూన్ ఆజ్కార్లు.

## నమాజులో చేయరాని (మక్రూహ్) అంశాలు

1) నమాజులో ఆకాశం వైపు చూడటం.

2) నడుం మీద చేతులు పెట్టటం.

3) నమాజులో దిక్కులు చూడటం.

4) చేతులను దుప్పటి లోపల ఉంచుకొని, లేక దుప్పటిని పూర్తిగా చుట్టుకొని చేతులు బయటకు తీయకుండా రుకూ సజ్దాలు చేయటం.

5) ముఖమును వస్త్రముతో చుట్టుకొని నమాజు చదవటం.

https://teluguislam.net



6) అన్నం వడ్డించిన తరువాత అన్నం తినకుండా నమాజు చదవటం.
7) మల మూత్ర విసర్జన అనివార్యమైనప్పుడు విసర్జన చేయకుండా నమాజు చదవటం.
8) నిద్ర అనివార్యమైనప్పుడు నిద్రపోకుండా నమాజు చేయటం.
9) రుకూలో లేక సజ్దాలో ఖుర్ఆన్ పారాయణం చేయటం.
10) పురుషులు లేక స్త్రీలు నమాజు చేసేవారి ఎదురుగా ముఖా ముఖిగా కూర్చోవటం.

## నమాజును భంగపరిచే అంశాలు

1) నమాజు చేస్తూ తినడం లేక త్రాగటం వల్లా.
2) నమాజు చేస్తూ మాట్లాడటం వల్లా.
3) నమాజులో విధిగా పాటించవలసిన అంశాన్ని వదలటం వల్లా.
4) మర్మంగాల నుండి వస్త్రాలు తొలిగిపోవటం వల్లా.
5) ఇమామ్ కంటే ముందు **తక్బీరే తహ్రీమా** చెప్పటం వల్లా.
6) ఇమామ్ కంటే ముందు నమాజు అంశాలను పాటించటం వల్లా.
7) జోరుగా నవ్వటం వల్లా.

★ భంగమయిన నమాజు నెరవేరదు. కాబట్టి ఆ నమాజును పూర్తిగా సక్రమంగా మరలా నెరవేర్చాలి.

https://teluguislam.net



# స్త్రీలకు ముఖ్య హితవులు

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: స్త్రీ తమ ఇంటి వరండాలో నమాజు నెరవేర్చడంకంటే తమ ఇంటిలోపల నమాజ్ నెరవేర్చడం ఉత్తమమైనది. మరియు తమ ఇంటి లోపల నమాజ్ నెరవేర్చడం కంటే ఇంట్లోఉన్న గదిలో నమాజ్ నెరవేర్చడం ఉత్తమమైనది. (అబూదావూద్:570)

ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ఆదేశించారు: ‘‘మీ మహిళలు మసీద్‌కు పోవాలనీ అనుమతి కోరితే నిరాకరించకండి’’ (బుఖారీ, ముస్లిం)

అలాగే ప్రవక్త ముహమ్మద్ ﷺ ద్వారా మహిళలు పండుగల నమాజు కొరకు **ఈద్‌గాహ్** వెళ్ళాలనే తాకీదు కూడా ఉంది.

ప్రవక్త ముహమ్మద్ ﷺ హదీసుల వెలుగులో చూస్తే స్త్రీలు కూడా మసీదుకు వెళ్ళవచ్చు అని తెలుస్తుంది. కాని అనేక మంది ధర్మ గురువులు ప్రస్తుత కాలం మహిళల గుణాలను చూసి మహిళలు మసీదుకు ఐదు సార్లు రావడం పోవడం మంచిది కాదనీ అభిప్రాయపడుతున్నారు. మరియు కొంతమంది గురువులు ప్రస్తుత కాలాన్ని దృష్టిలో పెట్టుకొని స్త్రీలు మసీదుకే పోకూడదనీ నిరాకరిస్తున్నారు.

కాని ప్రవక్త ముహమ్మద్ ﷺ గారు మహిళలకు మసీదుకు వెళ్ళే అనుమతి ఇచ్చినందువల్లా ఇతరులు వారిని నిరాకరించే హక్కు లేదని భావించి, వారికి ఐదు సమయాలు మసీదుకు పోయి నమాజు నెరవేర్చే సౌకర్యాన్ని ఏర్పాటు చెయ్యకపోయినా **శుక్రవారం మరియు పండుగల రోజు** మహిళల కొరకు ప్రత్యేకమైన పరదా ఏర్పాట్లు చేసి మసీదులకు వెళ్ళే సౌకర్యం చెయ్యాలనీ అనేక ధర్మ గురువుల అభిప్రాయం.

https://teluguislam.net


ఎందుకంటే? ఆ రోజుల్లో మహిళలు కూడా జుమా మరియు పండుగల ప్రాముఖ్యతను పొందుతారు. మరియు ప్రసంగాలు విని తమ ధర్మాన్ని మరియు విశ్వాసాన్ని మెరుగు పరుచుకుంటారు. అందుకనే **అరబ్ దేశాలలో ఈ నాటికి స్త్రీల కొరకు పురుషుల మసీదు ప్రక్కనే మసీదులను నిర్మించే లేక నమాజ్ చేసుకునే సౌకర్యాన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.**

స్త్రీలు మాత్రమే సాముహికంగా నమాజు చదవాలంటే దానికి ఆధారం హజ్రత్ ఉమ్మె వరఖా ﵂ ఉల్లేఖనం ఇలా ఉంది: ప్రవక్త ముహమ్మద్ ﷺ ఆమెను తమ ఇంటివారిని (స్త్రీలను) ఇమామ్‌గా నిలబడి నమాజ్ నెరవేర్చమనీ ఆజ్ఞాపించారు. (అబూదావూద్: 592, ఇబ్ను ఖుజైమా: 1626)

హజ్రత్ ఉమ్మె సల్మా ﵂ మరియు హజ్రత్ ఆయిషా ﵂ స్త్రీల ఇమామత్ మొదటి పంక్తి మధ్యలో నిలబడి నెరవేర్చేవారు. (ఇబ్ను అబీషైబహ్:2/89)

ఖుర్ఆన్ పారాయణం బిగ్గరగా చేయవచ్చును, కాని పురుషులకు వినపడకూడదు.

ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: **''ఏ విధంగా నన్ను నమాజ్ చేస్తుండగా మీరు చూసారో ఆ విధంగానే నమాజ్ చేయండి''** (బుఖారీ).

అంటే; ప్రవక్త ముహమ్మద్ ﷺ నమాజు ఆచరించినట్లుగానే స్త్రీ, పురుషు లందరూ ఆచరించాలి. స్త్రీ పురుషుల నమాజు యొక్క ఖియామ్, రుకూ, సజ్దా, మరియు తషహ్హుద్ (ఖాయిదా) నమాజు యొక్క ప్రతి ఆచారం అంటే నమాజు ఆరంభం నుండి నమాజు చివరిదాకా ప్రవక్త ముహమ్మద్ ﷺ ఆచరించిన విధంగానే ఉండాలి.

కాని కొందరు మహిళలు తమ నమాజు విధానంలో అనేక తప్పులకు గురికాబడుతున్నారు. అది ప్రవక్త ముహమ్మద్ ﷺ నమాజు విధానానికి వ్యతిరేకమైనది. **ఆ తప్పులలో కొన్ని ఇలా ఉన్నాయి:**

https://teluguislam.net



1) స్త్రీలు ఖియామ్‌లో పాదాలను దగ్గరకు కలిపి నిలబడడము.

2) తక్బీర్ **''అల్లాహు అక్బర్''** దుప్పటిలోపలి నుంచే చేతులను సరిగ్గా పైకి ఎత్తకుండా చేతులు కట్టడము.

3) రుకూ పద్ధతిని సక్రమంగా పాటించకపోవడము. మరియు మోకాళ్ళపై చేతులను సక్రమంగా ఉంచకపోవడము. అంటే; రుకూలో వీపును మరియు తలను ఎంత సక్రమంగా వంచాలో అంత వంచరన్నమాట. హ(జత్ అబూ మస్‌వూద్ అన్సారి ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''మనిషి నమాజు చేస్తుండగా అతను రుకూ మరియు సజ్దాలో తన వీపును చక్కగా చేయని పక్షంలో అతని నమాజు స్వీకరించబడదు.

(అబూదావూద్:855, తిర్మిజీ:265)

4) సజ్దాలో కుడి ప్రక్కకు లేక అడ్డంగా పడిపోయి సజ్దా చేయడము. మరియు చేతులు, కడుపు, తొడలు కలిపి కుక్క కూర్చునే విధంగా సజ్దా చేయడము. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ ﷺ గారు: **''కుక్క కూర్చునే విధంగా సజ్దా చేయడాన్ని నిషేధించారు''**

(బుఖారీ, ముస్లిం).

5) ఖాయిదాలో పాదాలు కుడి ప్రక్కకు అడ్డంగా పెట్టి ఎడమ ప్రక్కకు వంగి కూర్చోవడము.

6) భూమితో పరదా చేయాలనే భావంతో ప్రతి నమాజును కూర్చొని ఆచరించడము.

7) స్రీల కొరకు ప్రత్యేకించబడిన మసీదులలో లేక ఈద్‌గాహ్‌లో నమాజు చేయడం పాపంగా భావించడము.

8) స్త్రీలు పరిమళాన్ని పూసుకొని మసీదుకు లేక ఈద్‌గాహ్‌కు వెళ్ళడము.

https://teluguislam.net


# తహజ్జుద్, వితర్ నమాజు మరియు ఇతర సందర్భాలలో నెరవేర్చే నమాజులు

https://teluguislam.net



# తహజ్జుద్ నమాజ్

**సమయం:** ఇషా నమాజు తరువాత నుండి ఫజ్ర్ నమాజ్ వరకూ తహజ్జుద్ సమయం. కాని **రాత్రి చివరి భాగంలో తహజ్జుద్ నమాజు నెరవేర్చడం ఉత్తమమైన సమయం.** ప్రవక్త ముహమ్మద్ﷺ రాత్రి చివరి సమయంలో **తహజ్జుద్ నమాజ్** నెరవేర్చేవారు.

హజ్రత్ ఆయిషాؓకథనం; ముహమ్మద్ﷺరాత్రి తొలిభాగంలో నిద్రపోయి **రాత్రి చివరి జామున** మేల్కొని నమాజు నెరవేర్చేవారు. (బుఖారీ, ముస్లిం)

రాత్రి చివరి గడియలో అల్లాహ్ ఆరాధనలో నిలబడటం సాధారణ విషయం కాదు. ఇది మనసుకు కఠినమైన పరీక్ష. దీనివల్ల మనసు అదుపులోకి వస్తుంది. మనో వాంఛలకు కళ్లెం పడుతుంది. ఆ సమయంలో మాట సూటిగా వెలువడుతుంది. హృదయాంతరాళంలో నుంచి వెలువడే ప్రతి విన్నపం అల్లాహ్ వద్ద స్వీకరించబడుతుంది. ఆ సమయంలో మనిషి నోటి నుంచి వచ్చే ప్రతి మాటతో హృదయం సమన్వయం చెందుతుంది. అందుకే తహజ్జుద్ నమాజులో మనిషి అనిర్వచనీయమైన అనుభూతికి లోనవుతాడు.

తహజ్జుద్ నమాజ్ నెరవేర్చి **ఫజ్ర్ నమాజ్** నెరవేర్చకుండా నిద్రపోవడం మంచిది కాదు. ఎందుకంటే? **తహజ్జుద్ నమాజ్ నఫిల్ నమాజ్**గా అంగీకారమైనది. **కాని ఫజ్ర్ నమాజ్ విధి గావించబడిన ముఖ్యమైన నమాజ్ అన్న విషయం గుర్తు పెట్టుకోవాలి.**

రాత్రివేళ మేలుకొని **తహజ్జుద్ నమాజ్** చేసి తిరిగి నిద్రపోతే ఫజ్ర్ నమాజ్ తప్పి పోతుందనే భయంఉంటే ఫజ్ర్ నమాజ్ వరకు నిద్రపోకుండా మేల్కొనే

https://teluguislam.net


ఉండాలి. లేదంటే తహజ్జుద్ నమాజ్ కొరకు మేల్కోకుండా ఫజ్ర్ నమాజు కొరకై మేలుకొని ఫజ్ర్ నమాజు మాత్రమే నెరవేర్చాలి. ఎందుకంటే తహజ్జుద్ నమాజ్ నెరవేర్చి **ఫజ్ర్ నమాజ్ ఖజా చేస్తే ఎలాంటి పుణ్యం లభించదు.**

**తహజ్జుద్ నమాజు రకాతుల సంఖ్య:** ప్రవక్త ముహమ్మద్ﷺ ఎల్లప్పుడు ఎనిమిది రకాతులు తహజ్జుద్ నమాజ్ నెరవేర్చేవారు. ముస్లిం జాతి ప్రజలు తమ శక్తి మేరకు రెండు రకాతులు లేక నాలుగు రకాతులు లేక ఆరు రకాతులు లేక ఎనిమిది రకాతులుగా తహజ్జుద్ నమాజ్ నెరవేర్చవచ్చును. అయితే ఎవరయినా ముహమ్మద్ﷺ వారి సాంప్రదాయాన్ని అనుసరిస్తూ ఎనిమిది రకాతుల తహజ్జుద్ నమాజు చేయగలిగితే అది ఎంతో ఉత్తమమైనది.

ప్రవక్త ముహమ్మద్ﷺ గారిని తహజ్జుద్ నమాజ్ గురించి అడిగినప్పుడు ఆయన ఇలా సెలవిచ్చారు: ‘‘రాత్రిపూట నమాజు, రెండేసి రకాతుల చొప్పున నెరవేర్చాలి. (చివరిగా) ఒక రాకాతు విత్ర్ నమాజు నెరవేర్చాలి.

(బుఖారీ, ముస్లిం)

ప్రవక్త ముహమ్మద్ﷺ రాత్రి నమాజులో (ఖుర్ఆన్ పారాయణం) బిగ్గరగా చేసేవారు, మరియు మెల్లగా కూడా చేసేవారు. (తిర్మీజి, ఇబ్నుమాజా).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇంట్లో నఫిల్ నమాజ్ నెరవేర్చేటప్పుడు (ఖుర్ఆన్) పారాయణ శబ్ధం వినపడేది. (అబూదావూద్1327).

హజ్రత్ అబూహురైరా కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రభోదించారు: ‘‘ఫర్జ్ నమాజుల తరువాత అత్యంత శ్రేష్ఠమయిన నమాజ్ రాత్రిపూట నెరవేర్చే **(తహజ్జుద్)** నమాజు’’ (ముస్లిం).

హజ్రత్ ముగైరా ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ **(తహజ్జుద్)** నమాజ్‌లో నిలబడేవారు దాని కారణంగా ఆయన పాదాలపై వాపు వచ్చేది. ఒకవ్యక్తి

https://teluguislam.net


ప్రవక్తﷺ గారిని 'ఓ ప్రవక్తా! మీరు ఎందుకు ఇంత కష్ట పడుతున్నారు. మీ ముందు, వెనుకటి పాపాలు క్షమించబడ్డాయి కదా!' అని అడిగాడు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ **'నేను అల్లాహ్‌కు కృతజ్ఞుడైన దాసుణ్ణి కాకూడదా?'** అని అనేవారు. (బుఖారీ)

హజ్రత్ జాబిర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నిశ్చయంగా రాత్రివేళ ఒక ఘడియ ఉంది. ఎవరైనా ముస్లిం వ్యక్తి ఆ ఘడియను పొంది ఆ సమయంలో అల్లాహ్‌ని ఇహపరాల వ్యవహారాలకు సంభందించి ఏదయినా మంచిని కోరుకుంటే అల్లాహ్ తప్పకుండా అతనికి ప్రసాదిస్తాడు. అలా ప్రతి రాత్రి జరుగుతుంది'' (ముస్లిం).

హజ్రత్ అబూహురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: **''అల్లాహ్ ఆ వ్యక్తిని కరుణించుగాక** ఏ వ్యక్తి అయితే రాత్రివేళ నిద్రలేచి నమాజు నెరవేర్చి, అలాగే తన భార్యను కూడా నిద్రనుండి మేల్కొలుపు తాడు. అయినా ఆమే మేల్కొవడానికి నిరాకరిస్తే, ఆమే ముఖంపై నీటి (చుక్కలు) చల్లి లేపటానికి ప్రయత్నిస్తాడు. మరియు **''అల్లాహ్ ఆ స్త్రీని కరుణించుగాక** ఏ స్త్రీ అయితే రాత్రివేళ నిద్రలేచి నమాజు నెరవేర్చి, అలాగే తన భర్తను కూడా నిద్రనుండి మేల్కొలుపుతుంది. అయినా అతను మేల్కొవడానికి నిరాకరిస్తే, అతని ముఖంపై నీటి (చుక్కలు) చల్లి లేపటానికి ప్రయత్నిస్తుంది. (సహీహ్ అబూదావూద్:1181)

https://teluguislam.net


# తహజ్జుద్ మరియు తరావీహ్ నమాజు

**తహజ్జుద్ మరియు తరావీహ్ ఒకే నమాజు పేరు.** రమాజాన్ నెలలో తప్ప ఇతర నెలల్లో అర్థరాత్రి నెరవేర్చే నమాజును **'తహజ్జుద్ నమాజ్'** అంటారు. మరియు రమజాన్ నెలలో ఇషా నమాజు తరువాత నెరవేర్చే నమాజును **తరావీహ్ నమాజ్** లేక **ఖియాముల్ లైల్** అని కూడా అంటారు.

హ్రజత్ అబూ హురైరా ﵁ కథనం ప్రకారం– ప్రవక్త ముహమ్మద్ ﷺ ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే విశ్వాసంతో, పుణ్యఫలపేక్షతో రమజాన్ నెలలో నిలబడతాడో (రాత్రి పూట నమాజ్ చేస్తాడో) అతని వెనుకటి పాపాలన్నీ మన్నించబడతాయి. (బుఖారీ, ముస్లిం)

రమజాన్ నెలలో ప్రజల సౌలభ్యం కోసం మరియు ప్రతి ఒక్కరూ తహజ్జుద్ పుణ్యాన్ని పొందుతారన్న ఉద్దేశ్యంతో ఇషా నమాజు తరువాత **తరావీహ్ నమాజ్ లేక ఖియాముల్ లైల్** అనే పేరుతో నెరవేర్చడం జరుగుతున్నది.

హ్రజత్ ఆయిషా ﵂ కథనం ప్రకారం: ప్రవక్త ముహమ్మద్ ﷺ రాత్రి వేళ **పదమూడు** రకాతులు నమాజ్ చేసేవారు. **ఆ పదమూడు** రకాతులలో (**ఒక రకాతు**) వితర్, ఫజర్ వేళకు సంబంధించిన రెండు రకాతుల సున్నత్ నమాజు కూడా చేరి ఉన్నాయి. (బుఖారీ)

హ్రజత్ అబూసల్మా బిన్ అబ్దుర్ రహ్మాన్ ﵀ కథనం; నేను హ్రజత్ ఆయిషా ﵂ గారిని ప్రవక్త ముహమ్మద్ ﷺ **రమజాన్ నెలలో ఎన్ని రకాతులు చదివేవారు?** అని ప్రశ్నించాను. దానికి వారు ఇలా సమాధానమిచ్చారు: ''రమాజాన్ మాసంలో అయినా ఇతర మాసాలలో అయినా ప్రవక్త ముహమ్మద్ ﷺ **పదకొండు రకాతులకు మించి** (తహజ్జుద్ లేక తరావీహ్)

https://teluguislam.net



**నమాజు చేసేవారు కారు.** మొదట నాలుగు రకాతులు చదవుతారు. ఈ నాలుగు రకాతుల నమాజు ఎంతో సుందరంగా సుదీర్ఘంగా వర్ణనాతీతంగా ఉంటుంది. దాని తరువాత మరో నాలుగు రకాతులు నమాజు చేస్తారు. ఇవికూడా ఎంతో సుందరంగా సుదీర్ఘంగా వర్ణనాతీతంగా ఉంటాయి. ఆ తరువాత మరో మూడు రకాతులు చదవుతారు'' నేను ప్రవక్త ముహమ్మద్ﷺను ఉద్దేశించి **'మీరు వితర్ నమాజు చేయడానికి ముందు నిద్రపోతారా'** అని అడిగాను. అందుకాయన: ఓ ఆయిషా **'నా కళ్ళు తప్పకుండా నిద్రిస్తాయి, కాని నా హృదయం మాత్రం (మేల్కొనే ఉంటుంది) ఎన్నటికీ నిద్రపోదు'** అని అన్నారు. (బుఖారీ)

# లైలతుల్ ఖద్ర్ నమాజ్

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే విశ్వాసంతో పుణ్యం లభించాలన్న ఉద్దేశ్యంతో ఘనమయిన రేయిలో నమాజు చేస్తూ నిలబడ్డారో (అల్లాహ్ ఆరాధన చేశారో) వారి వెనుకటి పాపాలన్నీ మన్నించబడతాయి. (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ ఆయిషా رضي الله عنها కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఈ విధంగా ప్రవచించారు: **''ఘనమైన రేయిని మీరు రమజాన్ మాసపు చివరి దశకంలో బేసి రాత్రుల్లో అన్వేషించండి''** (బుఖారీ).

ఆ రోజు రాత్రి ఇలా వేడుకోవాలి:

**''اللَّهُمَّ إِنَّكَ عَفُوٌّ تُحِبُّ الْعَفْوَ فَاعْفُ عَنِّي''**

**''అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్ తుహిబ్బుల్ అఫ్వ ఫాఫు అన్నీ''**

(అల్లాహ్! నీవు అమితంగా మన్నించేవాడవు. మన్నింపును ఇష్టపడుతావు. కనుక నన్ను మన్నించు.) అని చదవాలి. (తిర్మిజీ)

https://teluguislam.net


# ఇరవై లేక ఎనిమిదని పోట్లాడకండి

**తరావీహ్ నమాజ్** ప్రవక్త ముహమ్మద్ﷺ ఆచారం ప్రకారం మరియు నిజమైన హదీసుల వెలుగులో **'తరావీహ్ నమాజ్'** ఎనిమిది రకాతులే సున్నత్.

**తరావీహ్ నమాజును** ప్రవక్త ముహమ్మద్ﷺ సామూహికంగా రమజాన్ మాసం 23వ, 25వ, 27వ రోజు రాత్రుల్లో చేయించారు. ఆ తరువాత **హజ్రత్ ఉమర్ؓ తన ఖిలాఫత్ కాలంలో దానిని సామూహికంగా నెరవేర్చే పద్ధతిని పునరుద్ధరించారు.** మరియు హజ్రత్ కాబ్ؓ మరియు హజ్రత్ తమీమ్‌దారీؓలను ఇమాములుగా నియమించి **పదకొండు రకాతులు నమాజ్ చేయించమనీ** హజ్రత్ ఉమర్ؓ ఆదేశించారు.

(మోతా ఇమామ్ మాలిక్ 1/155, మరియు సహ్హాహు అల్బానీ)

మరి కొన్ని ఉల్లేఖనాల ద్వారా హజ్రత్ ఉమర్ؓ కాలంలో ప్రజలు 20, 36, 40 ఇలా వివిధ సంఖ్యలో కూడా **తరావీహ్ నమాజ్** చేసేవారని తెలుస్తుంది.

(హదీసు కిరణాలు–రియాజుస్సాలిహీన్:163–164)

ఎనిమిది రకాతులకంటే ఎక్కువగా నమాజ్ నెరవేర్చడం నఫిల్‌గా భావించడం జరిగింది. కాని సున్నతు లేక ముస్తహబు అనటానికి ఎలాంటి నిజమైన హదీసు ఆధారాలు లేవు. కనుక ఎనిమిది రకాతులు నెరవేర్చేవారి నమాజ్ ప్రవక్త ముహమ్మద్ﷺ సున్నతుగా భావించబడింది. దానికంటే ఎక్కువగా నెరవేర్చేవారి నమాజ్ నఫిల్‌గా భావించబడింది. కాని ప్రవక్త ముహమ్మద్ﷺ సున్నతుగా అంగీకరించబడదు.

https://teluguislam.net


# వితర్ నమాజ్

వితర్ నమాజ్ నెరవేర్చడం ప్రతి ముస్లిం కర్తవ్యం. ఇది ఇషా నమాజు చదివిన తరువాత ఫజ్ర్ నమాజుకు ముందుగా చదవవలెను. వితర్ రకాతుల సంఖ్య 5, లేక 3, లేక 1 (అబూదవూద్,నసాయీ,ఇబ్నుమాజా).

# వితర్ నమాజు విధానము

హజ్రత్ అబూ అయ్యూబ్ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ‘‘వితర్ నమాజును ప్రతి ముస్లిం బాధ్యతగా నెరవేర్చాలి. ఎవరైతే ఐదు రకాతులు చదవాలనుకుంటున్నారో వారు ఐదు చదవండి. మరియు ఎవరైతే మూడు రకాతులు చదవాలనుకుంటున్నారో వారు మూడు చదవండి. మరియు ఒక రకాతు చదవాలనుకున్నవారు ఒక రకాతు వితర్ నమాజు చదవండి’’ (అబూదావూద్, నసాయి,ఇబ్నుమాజా, హాకిమ్, ఇబ్ను హబ్బాన్:670).

1, **ఒక రకాతు నమాజు:** ఈ నమాజులో **సనాదుఆ** చదివిన తరువాత **సూరతుల్ ఫాతిహా** మరియు మరొక సూరా చదివిన తరావాత రుకూ చెయ్యక ముందు **దుఆయే ఖునూత్** చదవలెను. **దుఆయే ఖునూత్** రుకూ చేయక ముందు చదవడం ఉత్తమం. అలాగే రూకూ చేసిన తరువాత కూడ **ఖునూత్ దుఆ** చదవవచ్చును. ఆ తరువాత సజ్దాలు చేసి **ఖాయిదా దుఆలు** పఠించి రెండు వైపుల సలాము చేసి నమాజు ముగించాలి.

3, **మూడు రకాతుల నమాజు:** ఈ నమాజు రెండు రకాతులు చదివిన తరువాత **ఖాయిదాలో కూర్చోకుండా మూడవ రకాతు కొరకు నిలబడి**

https://teluguislam.net


**రుకూ చేయక ముందు లేక రుకూ చేసిన తరువాత దుఆయే ఖునూత్ చదివిన** తరువాత సజ్దాలు చేసి ఖాయిదా దుఆలు పఠించి సలాము చేయవలెను.

**మరొక విధానం ప్రకారం:** రెండు రకాతులు చదివి ఖాయిదాలో కూర్చొని దుఆలు పఠించిన తరువాత, రెండు వైపుల సలాము చేసి నమాజు ముగించి, ఒక రకాతు పైన చెప్పబడిన విధంగానే చదవాలి. మూడు రకాతులు చదివే నమాజు విధానంలో **ఉత్తమమైన వితర్ నమాజు విధానం ఇదే.**

**5, ఐదు రకాతుల నమాజు:** ఈ నమాజు ఆఖరి రకాతులో మాత్రమే ఖాయిదాలో కూర్చోవలెను. రెండు రకాతులు మరియు నాలుగు రకాతులు చేసిన తరువాత ఖాయిదాలో కూర్చోకూడదు. ఐదవ రకాతులో రుకూకు ముందు లేక రుకూ చేసిన తరువాత **ఖునూత్ దుఆ** చదవవలెను.

(బుఖారీ, ముస్లిం, హాకిమ్)

ముహమ్మద్ﷺ ఇలా ఆదేశించారు: ''వితర్ నమాజు మగ్రిబ్ నమాజు లాగ చదవకండి'' (ఇబ్ను హిబ్బాన్, దారుల్ ఖుత్ని, హాకిమ్)

అంటే: మూడు రకాతుల నమాజు రెండు ఖాయిదాలు కూర్చొని ఒకే సలాముతో చదవకూడదు.

వితర్ నమాజులో సూరతుల్ ఫాతిహా తరువాత మొదటి రకాతులో **''సబ్బిహిస్మ రబ్బికల్ ఆలా''** సూరా, రెండవ రకాతులో **''ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్''** సూరా, మూడవ రకాతులో **''ఖుల్ హుల్లాహు అహద్''** సూరాలను ప్రవక్త ముహమ్మద్ﷺ చదివేవారు.

(బైహఖి, హాకిమ్, ఇబ్ను హిబ్బాన్:675)

https://teluguislam.net



# ఖునూత్ దుఆ

హ(జత్ హసన్ బిన్ అలీ(రజి) ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ﷺ వితర్ నమాజులో ఖునూత్ పదాలను చదవమనీ ఇలా నాకు నేర్పారు:

اللّٰهُمَّ اهْدِنِى فِيمَنْ هَدَيْتَ وَعَافِنِى فِيمَنْ عَافَيْتَ ، وَتَوَلَّنِى فِيمَنْ تَوَلَّيْتَ ،وَبَارِكْ لِى فِيمَا أَعْطَيْتَ ، وَقِنِى شَرَّ مَا قَضَيْتَ ، فَإِنَّكَ تَقْضِى وَلاَ يُقْضَى عَلَيْكَ ، وَإِنَّهُ لاَ يَذِلُّ مَنْ وَالَيْتَ وَلاَ يَعِزُّ مَنْ عَادَيْتَ ،تَبَارَكْتَ رَبَّنَا وَتَعَالَيْتَ .

''అల్లాహుమ్మహ్‌దినీ ఫీమన్ హదైత, వ ఆఫినీ ఫీమన్ ఆఫైత, వ వతల్లనీ ఫీమన్ తవల్లైత, వ బారిక్‌లీ ఫీమా ఆతైత. వ ఖినీ షర్ర మాఖజైత, ఫ ఇన్నక తఖ్‌జీ వలా యుఖ్‌జా అలైక, వ ఇన్నహు లా యజిల్లు మన్ వాలైత, వలా యఇజ్జు మన్ ఆదైత, తబారక్‌త రబ్బనా వతఆలైత.''

(ఓ అల్లాహ్ నీవు ఎవరికైయితే సన్మార్గాన్ని చూపావో వారిలో నన్ను చేర్చు, నీవు ఆరోగ్యం సుఖాలు ప్రసాదించిన వారిలో నన్ను చేర్చు, ఎవరికైతే నీవు సంరక్షకునిగా ఉన్నావో వారితో పాటు నాకూ సంరక్షకునిగా ఉండు. నీవు ప్రసాదించిన దానిలో నాకు శుభాన్ని కలుగజేయి. నీ నిర్ణయాల కీడు నుండి నన్ను కాపాడు. ఎందుకంటే నిర్ణయించేవాడివి నీవే, నీకు వ్యతిరేకంగా ఏ నిర్ణయము జరుగదు. నీవు ఎవరి సంరక్షకుడివో వాడు ఎన్నటికీ అవమానించబడడు. మరియు నీకు ఎవరు శత్రువో వారు ఎన్నటికీ గౌరవం పొందలేరు. ఓ ప్రభువా! నీవు శుభ ప్రదమైనవాడవు, సర్వోన్నతుడవు. సర్వశుభాలు నీకే చెందును). (ఇబ్నె ఖుజైమ, నసాయీ, తిర్మిజీ, బైహఖి).

https://teluguislam.net



اللَّهُمَّ إِيَّاكَ نَعْبُدُ ، وَلَكَ نُصَلِّي وَنَسْجُدُ ، وَإِلَيْكَ نَسْعَى وَنَحْفِدُ ، نَرْجُو رَحْمَتَكَ وَنَخْشَى عَذَابَكَ الْجِدَّ ، إِنَّ عَذَابَكَ بِالْكَافِرِينَ مُلْحَقٌ.

అల్లాహుమ్మ ఇయ్యాక నాబుదు వలక నుసల్లి, వనస్‌జుదు వ ఇలైక నస్‌ఆ, వ నహ్‌ఫిదు, నర్‌జూ రహ్‌మతక, వ నఖ్‌షా అజాబకల్ జిద్ద, ఇన్న అజాబక బిల్ కాఫిరీన ముల్‌హఖ్.

اللَّهُمَّ إِنَّا نَسْتَعِينُكَ وَنَسْتَغْفِرُكَ ، وَنُثْنِي عَلَيْكَ الْخَيْرَ وَنُؤْمِنُ بِكَ ، وَنَخْضَعُ لَكَ، وَنَخْلَعُ مَنْ يَكْفُرُكَ.

అల్లాహుమ్మ ఇన్నా నస్తయీనుక, వ నస్తగ్‌ఫిరుక, వనుస్ని అలైకల్ ఖైర, వ నూ'మిను బిక, వ నఖ్‌జవు లక, వనఖ్‌లవు మయ్ యక్‌ఫురుక.

(ఓ అల్లాహ్! నిన్నే ఆరాధిస్తున్నాము. నీ ప్రసన్నత కొరకే నమాజు, సజ్దా చేస్తున్నాము. నీ కరుణ వైపే పరుగిడుతున్నాము. నీ దాస్యానికై హజరవు తున్నాము. నీ కారుణ్యాన్నే ఆశిస్తున్నాము. నీ శిక్షకు భయపడుతున్నాము. నిస్సందేహంగా నీ శిక్షకు అర్హులు తిరస్కారులే. ఓ అల్లాహ్! మేము సహాయానికై నిన్నే ఆర్థిసున్నాము. మన్నింపుకై నిన్నే వేడుకుంటున్నాము. ఉత్తమమైన రీతిలో నిన్నే కీర్తిస్తున్నాము. నీ పట్ల కృతఘ్నుత చూపము. మేము నిన్నే విశ్వసిస్తున్నాము. నీ సమక్షంలో మా అశక్తను వ్యక్తపరుస్తు న్నాము. నిన్ను తిరస్కరించేవారిని మేము కూడా తిరస్కరిస్తున్నాము).❁

(సునన్‌కుబ్రా, బైహఖీ, ఇర్వావుల్‌గలీల్:2:171)

వితర్ నమాజ్ ముగించిన తరువాత **''సుబ్‌హానల్ మలికిల్ ఖుద్దూస్''** అని మూడు సార్లు పలుకవలెను. (నసాయి)

★వితర్ నమాజ్‌లో **ఖునూత్ దుఆ మరిచిపోతే** సజ్దా సహూ చేయనక్కర లేదు.

---

❁ పైన ఇవ్వబడిన దుఆ పదాలు హ్రజత్ ఉమర్ؓ గారు పఠించేవారు. ఆ పదాలను ప్రవక్త ముహమ్మద్ﷺ పఠించినట్లు హదీసు గ్రంథాలలో ఆధారాలు లేవు. మరియు హదీసు గ్రంథాలలో ఆ దుఆ పదాలు ఈ విధంగానే ఉన్నాయి. ఇతర పుస్తకాలలో విభిన్న పదాలతో, విభిన్న విధాలుగా కూడా వ్రాయబడి ఉన్నాయి.

https://teluguislam.net


# శుక్రవారం ప్రాముఖ్యం

విశ్వాసులు సామూహికంగా ఆరాధనలు ఆచరించాలని అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా సెలవిచ్చాడు: ''ఓ విశ్వాసులారా! శుక్రవారం నమాజుకు పిలువబడినప్పుడు మీరు అల్లాహ్ నామమును స్మరించడానికి పరుగెత్తండి'' (సూరతుల్ జుమా:9).

**ఇక్కడ పరుగెత్తడం అంటే** నమాజుకై త్వరపడటం అని అర్థం. పరుగెత్తడం అంటే కాళ్ళతో జోరుగా పరుగులు తీయటం అని అర్థం కాదు. ఎందుకనగా నమాజుకు పరుగెత్తుతూ రావటం నిషిద్ధం. సహీహ్ బుఖారీ హదీసులో ప్రవక్త ముహమ్మద్ﷺ ఆదేశం మేరకు హుందాగా, సౌమ్యంగా నమాజుకు రావాలని తాకీదు చేయబడింది.

అల్లామా ఇబ్నుల్ ఖయ్యూమ్(رحمة الله عليه) ఇలా ఉల్లేఖించారు: ''నెలల్లో రమజాన్ నెలకు ప్రత్యేకత ఉన్నట్లే శుక్రవారానికి ఓ ప్రత్యేకత ఉంది. అలాగే రమజాను నెలలో ఓ ఘనమైన శుభరాత్రి ఉన్నట్లే ఈ దినములో కూడా శుభ ఘడియ ఒకటి ఉంది'' (జాదుల్ మఆద్:1/398).

ముస్లిం సమాజానికి అల్లాహ్ ప్రసాదించిన అనేక వరాలలో శుక్రవారం కూడా ఒకటి. ఇది ఎంతో శ్రేష్ఠమైనది. ముస్లిములకు అల్లాహ్ ఆ రోజును ప్రత్యేక ప్రార్థనాదినంగా చేశాడు. ఈ ప్రత్యేక దినం యూదులకు, క్రైస్తవులకు లభించ లేదు.

హజ్రత్ అబూ హురైరాرضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మా కంటే ముందువున్న యావత్తు అనుచర సమాజాలకు ఎంతో శ్రేష్ఠమైన శుక్రవారం రోజు లభించలేదు. శనివారం యూదులకు

https://teluguislam.net



లభించింది. ఆదివారం క్రైస్తవులకు లభించింది. తరువాత అల్లాహ్ మనల్ని సృష్టించాడు, శుక్రవారాన్ని ప్రసాదించాడు. ఇలా శుక్రవారం, శనివారం, ఆదివారం వరుసగా చేసాడు. ప్రళయ దినాన వారు మనకంటే వెనుక ఉంటారు. కాని ప్రపంచంలో మనం యూవత్తు అనుచర సమాజాలకంటే వెనుక వచ్చాము. అయితే ప్రళయ దినాన యావత్తు అనుచర సమాజాలలో మొట్టమొదట మనకే తీర్పు జరుగుతుంది. (ముస్లిం)

హ్జ్రత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''సూర్యుడు ఉదయించిన రోజుల్లో అన్నిటికంటే శ్రేష్ఠమైనది అది శుక్రవారం రోజు. శుక్రవారం రోజే అదం ﷺ గారు సృష్టించబడ్డారు. శుక్రవారం రోజే ఆయన స్వర్గానికి ప్రవేశింపబడ్డారు. శుక్రవారం రోజే స్వర్గం నుండి వెలికితీయబడ్డారు. మరియు శుక్రవారం రోజే ప్రళయం కూడా రానున్నది'' (ముస్లిం).

హ్జ్రత్ అబూ సయీద్ ఖుద్రీ ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరయితే శుక్రవారం రోజు **'సూరతుల్ కహఫ్'** పఠిస్తారో వారి కొరకై వచ్చే శుక్రవారం వరకు కాంతి ప్రసాదించబడుతుంది. అది వారిని ప్రకాశ వంతంగా ఉంచుతుంది'' (హాకిమ్ సహీహ్ అల్బాని).

హ్జ్రత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''నిశ్చయంగా శుక్రవారం రోజున ఒక ఘడియ ఉన్నది ఆ ఘడియలో ఎవరైనా ముస్లిం నమాజు స్థితిలో అల్లాహ్‌ని ఏదైనా వేడుకుంటే అల్లాహ్ అతని కోరికను కచ్చితంగా తీరుస్తాడు. ప్రవక్త ముహమ్మద్ ﷺ ఈ సంగతి చెబుతూ ఆ ఘడియ అతి స్వల్పంగా ఉంటుందనీ చేత్తో సైగ చేసారు'' (బుఖారీ, ముస్లిం).

https://teluguislam.net



అల్లామా ఇబ్నుల్ ఖయ్యూమ్ (رحمة الله عليه) ఆ ఘడియను సహీహ్ హదీసుల వెలుగులో పరిశీలించి రెండు సమయాలను స్పష్టం చేసారు.

**(1) ఆ శుభ ఘడియ:** ''ఇమాము ప్రసంగానికై వేదికపై కూర్చునప్పటి నుంచి నమాజ్ ముగిసే వరకు మధ్యకాలంలో ఉంటుంది'' (ముస్లిం).

**(2) ఆ శుభ ఘడియ:** అస్ర్ మరియు మగ్రిబ్ నమాజుల మధ్యకాలంలో ఉంటుంది. (జాదుల్ మఆద్:1/389-390)

హజ్రత్ సల్మాన్ ఫార్సీؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఒక వ్యక్తి శుక్రవారం రోజు స్నానం చేసి, వీలైనంత వరకు శుచి శుభ్రతను పాటించి, నూనె రాసుకొని లేక తన ఇంట్లో ఉన్న పరిమళాన్ని పూసుకొని, ఆ తర్వాత(మసీదుకు) వెళ్ళి,(అక్కడ) ఏ ఇద్దరి మధ్యనుంచి కూడా తోసుకొని వెళ్ళకుండా, (మీకంటే ముందుగా కూర్చున్నవారిని అటూఇటూ జరిపి కూర్చోడానికి ప్రయత్నం చేయకూడదు. ఎక్కడ ఖాళి స్థలం ఉంటే అక్కడే కూర్చోవాలి). తన అదృష్టంలో వ్రాసిఉన్న నమాజు చేసుకొని, ఆ తర్వాత ఇమాము ప్రసంగిస్తే నిశబ్ధముగా కూర్చుంటే, ఆ శుక్రవారం నుండి మరొక శుక్రవారం వరకు అతనివల్ల జరిగే పాపాలు మన్నించ బడతాయి''

(బుఖారీ).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఒక్క శుక్రవారం తప్ప ప్రతి రోజు నరకాగ్ని రగిలించబడుతుంది'' (జాదుల్ మఆద్:1/387).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఏ ముస్లిముకయితే శుక్రవారం రాత్రి లేక పగలు మరణం సంభవిస్తుందో వారిని అల్లాహ్ సమాధి శిక్షకు గురికానివ్వడు''

(తిర్మిజీ, అహ్మద్, సహీహుల్ జామే:5773).

https://teluguislam.net


ప్రవక్త ముహమ్మద్ﷺ తన వేదికపై నిలబడి ఈ విధంగా ప్రవచించారు: ‘‘ప్రజలు జుమా నమాజుకు ఎగనామం పెట్టడాన్ని మానుకోవాలి. లేకపోతే అల్లాహ్ వారి హృదయాలకు సీలు వేసేస్తాడు. ఫలితంగా వారు తప్పకుండా నిర్లక్ష్యం వహించేవారిలో చేరిపోతారు’’ (ముస్లిం).

మరొక హదీసులో ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘ఎవరైయితే సోమరితనంతో మూడు జుమా నమాజులను వదిలేస్తారో, వారి హృదయాలపై కుఫ్ర్ (అవిశ్వాసం) సీలు వేయడం జరుగుతుంది’’ (అబూదావూద్).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ﷺ ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ﷺ జుమా నమాజు పాటించనివారి పట్ల ఇలా హెచ్చరించారు: ‘‘నా స్థానంలో మరోవ్యక్తిని నమాజు చదివించమని అదేశించి, దాని తర్వాత ఎవరు జుమా నమాజుకు రాకుండా (ఇంట్లో) ఉంటారో, వారిని వారి ఇండ్లతో సహా దహనం చేయాలని అనిపిస్తొంది’’ (ముస్లిం).

పైన హదీసుల ద్వారా శుక్రవారం మరియు శుక్రవారం నమాజు ఎంతో ప్రాముఖ్యమైనదిగా తెలియజేయబడింది. శుక్రవారం నియమాలను పాటించినవారు అనేకమైన శుభాలను పొందుతారు. మరియు సోమరి తనంగా వదలివేసినవారి విశ్వాసానికే ఎంతో ప్రమాదమన్న విషయం స్పష్టమైనది.

https://teluguislam.net


# శుక్రవారం నమాజు నియమాలు

యుక్త వయస్సుకు చేరుకున్న ప్రతి ముస్లిం పురుషునిపై జుమా నమాజు విధి గావించబడింది.

బానిసలు, స్త్రీలు, పిల్లలు మరియు బాటసారులు, వ్యాధిగ్రస్తులపై జుమా నమాజు విధి గావించబడలేదు. వీరిలో చదవాలను కున్నవారు జుమా నమాజు చదవడం శ్రేష్ఠమైనది. (అష్ షర్హుల్ ముమత్తే: 5-7-24)

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు: ‘‘నిశ్చయంగా జుమా నమాజుకు వచ్చేవారు తలంటు స్నానం చేస్తే అది ఎంతో శుభకరమైనది’’ (బుఖారీ).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘జుమా రోజు నాకై అత్యధికముగా **దరూద్ దుఆ** చదవండి. మీ దరూద్ నా వద్దకు చేర్చబడుతుంది’’ (అబూదావూద్, ఇబ్నుమాజా).

హజ్రత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ శుక్రవారం ఫజర్ నమాజులో **‘సూరతు సజ్దా’** మరియు **‘సూరతు దహర్’** పఠించేవారు. (బుఖారీ)

ప్రవక్త ముహమ్మద్ﷺ శుక్రవారం నమాజులో **‘సూరతుల్ జుమా’** మరియు **‘సూరతల్ మునాఫిఖూన్’** పఠించేవారు. లేక **‘సూరతుల్ ఆలా’** మరియు **‘సూరతుల్ గాషియా’** పఠించేవారు (ముస్లిం).

శుక్రవారం నమాజు కొరకు త్వరగా మసీదుకు పోవడం వలన ఎక్కువగా పుణ్యాలు లభిస్తాయని ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు.

https://teluguislam.net


హజ్రత్ అబూహురైరా రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''శుక్రవారం అల్లాహ్ దూతలు మసీదు గుమ్మం వద్ద నిలబడి ముందుగా వచ్చేవారి పేర్లను నమోదు చేస్తారు. ఎవరైతే మొట్టమొదట జుమా నమాజుకు వస్తారో, వారికి ఒక ఒంటె బలి ఇచ్చినంత పుణ్యం లభిస్తుంది. ఆ తరువాత వచ్చేవారికి ఒక ఆవు బలి ఇచ్చినంత పుణ్యం లభిస్తుంది. ఆ తరువాత వచ్చేవారికి ఒక పొట్టేలు బలి ఇచ్చినంత పుణ్యం లభిస్తుంది. ఆ తరువాత వచ్చేవారికి ఒక కోడి బలి ఇచ్చినంత పుణ్యం లభిస్తుంది. ఆ తరువాత వచ్చేవారికి ఒక కోడి గ్రుడ్డును దానం చేసినంత పుణ్యం లభిస్తుంది. ఇమాము ప్రసంగ పీఠముపై కూర్చున్న వెంటనే దైవదూతలు (పుణ్యాలు లేక పేర్లు) నమోదు చేసే పుస్తకాలను మూసివేసి ప్రసంగం వినటానికి (మసీదులోకి) వచ్చి కూర్చుంటారు'' (బుఖారీ, ముస్లిం).

**(అంటే ప్రసంగ వేదికపై ఇమామ్ ఎక్కిన తరువాత వచ్చేవారి పేర్లను జుమా నమాజుకు హాజరయ్యారని ఆ పుస్తకాలలో అల్లాహ్ దూతలు నమోదు చెయ్యరన్న విషయం స్పష్టమవుతుంది).**

ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''స్థానికుడు శుక్రవారం నమాజుకు ముందు ప్రయాణం చేయకూడదు'' (జాదుల్ మఆద్:1-382).

ప్రవక్త ముహమ్మద్ ﷺ ''జుమా నమాజు సూర్యుడు నడి నెత్తిమీద నుండి వాలే సమయంలో ఆచరించేవారు'' (బుఖారీ).

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం. ''ఒక సారి ప్రవక్త ముహమ్మద్ ﷺ ఉపన్యాసం చేయుచుండిరి అంతలో సులైక్ గత్ఫాని గారు వచ్చి కూర్చున్నారు'' అప్పుడు ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ఆదేశించారు: ''ఓ సులైక్! లేచి ముక్తసరిగా రెండు రకాతులు నమాజు చేయి'' దాని తరువాత ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''మీరు జుమా

నమాజుకు వచ్చినప్పుడు ఇమాం ఉపన్యాసమిస్తుంటే రెండు (తహ్యతుల్ మసీద్) రకాతులు నమాజ్ తప్పక చేసుకోవాలి'' (ముస్లిం).

రెండు ప్రసంగాల మధ్య ఇమామ్ కూర్చున్న సమయంలో **'దుఆ'** మరియు **'ఇస్‌తెగ్ఫార్'** చేయవచ్చును.

**జుమానమాజు తరువాత సున్నత్ నమాజ్:** ముహమ్మద్ﷺ ''జుమా నమాజు తరువాత రెండు రకాతులు (తమ ఇంట్లో) నెరవేర్చేవారు'' (బుఖారీ).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ఆదేశించారు: ''మీలో ఎవరయినా జుమా నమాజ్ చేస్తే, ఆ తరువాత నాలుగు రకాతులు చదవండి'' (ముస్లిం).

★ఇంట్లో చదివితే రెండు రకాతులు మసీదులో చదివతే నాలుగు రకాతలు చదవాలని **ఇమామ్ ఇస్హాఖ్ (رحمة الله عليه)** గారు తెలియజేసారు.

(అల్ హదాయిఖ్ లిఇబ్నుల్ జౌజి: 2/183).

హ్రజత్ అబూ హురైరా కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రత్యేకంగా జుమా రాత్రికి తహజ్జుద్ నమాజు చేయరాదు. అలాగే ప్రత్యేకంగా శుక్రవారం ఉపవాసం ఉండకూడదు. ఒక వేళ శుక్రవారం ఉపవాసం ఉండాలనుకుంటే శుక్రవారం ముందు రోజుగాని లేక తరువాత రోజుగాని ఉపవాసం ఉండవలెను'' (ముస్లిం).

అంటే అలవాటు ప్రకారం మిగతా రోజులలో కూడా తహజ్జుద్ నమాజు పాటించి నట్లయితే జుమా రాత్రి కూడా తహజ్జుద్ నమాజు పాటించవచ్చును.

హ్రజత్ అబూహురైరా కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''జుమా ప్రసంగం జరిగేటప్పుడు తోటి సహోదరునితో నిశబ్దముగా ఉండమని వారించినచో అతను కూడా వృధాగా మాట్లాడిన వాడవుతాడు'' (బుఖారీ, ముస్లిం).

**అంటే ప్రసంగం జరిగేటప్పుడు కచ్చితంగా నిశబ్దాన్ని పాటించాలి.**

https://teluguislam.net


ప్రవక్త ముహమ్మద్ﷺ జుమా ప్రసంగం చేసారు. అప్పుడు ఆయన తలపై నల్లటి పాగా (పగడి) ఉన్నది'' (ముస్లిం)

ముహమ్మద్ﷺ ఇలా ఆదేశించారు: ''జుమా నమాజు కొరకై ప్రత్యేకమైన దుస్తులు ధరించే స్థామత ఉంటే ధరించండి''(ఇబ్ను మాజా, ఇబ్ను హిబ్బాన్)

# జుమా నమాజు ఆచరించేవారిలో సాధారణ లోపాలు

జుమా అజాన్ తరువాత కూడా వ్యాపారాలు మరియు ఇతర కార్యాలలో నిమగ్నమై ఉండటం.

జుమా నమాజుకు స్నానం చేయక పోవడం మరియు మసీదుకు ఆలస్యంగా పోవడం. ఇంకా పరిశుభ్రమైన దుస్తులు ధరించక పోవడము.

శుక్రవారం అర్ధరాత్రి వరకు నిద్ర మేల్కొని ఫజ్ర్ నమాజును పాటించక పోవడము లేక ఆలస్యంగా ఫజ్ర్ నమాజు చదవడం ధర్మ సమ్మతం కాదు.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''అల్లాహ్ వద్ద అన్నిటికంటే శ్రేష్ఠమైన నమాజు శుక్రవారం సాముహికంగా చదివే ఫజ్ర్ నమాజ్''

(అహాదీస్ సహీహ:1566).

జుమా ప్రసంగం జరుగుతున్నప్పుడు కూర్చొనుటకు ఇతరులను లేపి వారి స్థలంలో కూర్చోవడం నిషిద్ధం. కాని ఇద్దరి మధ్య సర్దుబాటు చేసుకొని కూర్చునే స్థలం పొందవచ్చును.

కనుక ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''జుమా నమాజుకు వచ్చినవారు స్థలం పొందటానికి ఏ సోదరిడినైనా అతని చోటు నుండి లేపకుండా కొంచెం జరిగి స్థలం ఇవ్వమని చెప్పవచ్చును'' (ముస్లిం).

https://teluguislam.net



కొందరు ఇమాములు రెండు ప్రసంగాలు చేస్తారు. ఒకటి మెమ్బరు ప్రక్కన నిలబడి ప్రాంతీయ భాషలో, మరొకటి మెమ్బరుపైన నిలబడి అరబీ భాషలో ప్రసంగిస్తారు. ఈ రెండు ప్రసంగాల మధ్య ప్రజలకు నఫిల్ లేక సున్నత్ నమాజుకై ప్రత్యేకంగా సమయాన్ని కేటాయిస్తారు.

అలా చేయడం సున్నత్ సంప్రదాయానికి విరుద్ధం మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ విధానానికి వ్యతిరేకమైనది. ఎందుకంటే ముహమ్మద్ﷺ నమాజుకు ముందు ప్రసంగానికై సమావేశం కాకూడదని ఇలా హెచ్చరించారు: ''జుమా రోజు మసీదులో నమాజుకు ముందు సమావేశం కాకూడదు'' (నసాయి, ఇబ్ను మాజా).

హజ్రత్ ముఆజ్ బిన్ జుహనీ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ గారు: ''ప్రసంగం జరుగుతున్నప్పుడు మోకాళ్ళు పొట్టకు ఆన్చి కూర్చోవటాన్ని వారించారు'' (అబూదావూద్, తిర్మిజీ).

జుమా ప్రసంగం వేదికపై కూర్చుని చేయకూడదు. ఎదుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ ''జుమా ప్రసంగం వేదికపై నిలబడి చేసేవారు'' (ముస్లిం).

జుమా నమాజు చదివిన తరువాత కొందరు జుహ్రా నాలుగు రకాతులు చదువుతారు. దీనిని **ఇహ్తియాతే జుహ్రా అంటారు**. ఇలా చేయడం ధర్మం కాదు, ఇది బిద్అత్ ఆచారమవుతుంది.

జుమా నమాజ్ సామూహికంగా చదవాలి. సాముహికంగా జుమా నమాజు **తప్పిపోయిన స్థితిలో జుహ్రా నాలుగు** రకాతులు చదవాలి.

శుక్రవారం స్త్రీలు తమ ఇండ్లలో జుహ్రా రెండు రకాతులు చదవకూడదు. మసీదులో ఇమామ్ సామూహికంగా నెరవేర్చే నమాజులో కలిసి చేస్తే రెండు

https://teluguislam.net


రకాతులు చెయ్యాలి. లేదంటే మామూలుగా **జుహ్ర్ నమాజు నాలుగు** రకాతులు చదవాలి.

కొందరు అమాయకంగా శుక్రవారం పరిశుభ్రతను పాటించే ఉద్దేశ్యముతో గడ్డాన్ని గొరిగించుకుంటారు. కాని ఇది ఎంత మాత్రం పుణ్యకార్యం కాదు. అయితే ఎల్లప్పుడు గడ్డాన్ని ఉంచుకోవటమే ధర్మ సమ్మతము.

కొంత మంది ముస్లిములు ఫాతిహాల (అర్పణలు) కొరకు గురువారం మరియు శుక్రవారం రోజులను ఎదురు చూస్తూ ఉంటారు. పుణ్యాత్ముల సమాధుల (దర్గాల) వద్దకు జియారత్ పేరున పోయి భయభక్తితో ఫాతిహాలు, మొక్కుబడులు, దుఆలు, ప్రదక్షణలు ఎంతో విశ్వాసంగా ఆచరిస్తారు. మరియు తమ ఇండ్లల్లో,అంగళ్ళలో కూడా ఫాతిహాలు చేస్తారు. ఇలాంటి ఆచారాలు చేయడం ధర్మంగానే భావిస్తారు. కాని అలా చేయడం ఎంతమాత్రం ధర్మ సమ్మతం కాదు. సమాధుల వద్ద లేక దర్గాల వద్ద అలా చేయడం **షిర్క్ మరియు బిద్అత్** ఆచారాలుగా ధర్మ గురువులు ఏకీభవించారు. మరియు అల్లాహ్ ఇలా హెచ్చరించాడు:

“తనను భాగస్వామ్యం (షిర్క్) కల్పించటాన్ని అల్లాహ్ ఎట్టి పరిస్థితిలోనూ క్షమించడు. షిర్క్ మినహా తాను కోరినవారి మిగిలిన పాపాలను క్షమిస్తాడు. అల్లాహ్‌కు సహవర్తులుగా ఇతరులను నిలబెట్టినవాడు మార్గభ్రష్టతలో చాలా దూరం వెళ్ళి పోయాడు” (అన్‌నిసా:116).

అలాంటి **షిర్క్ కార్యాలు** చేసేవారు తమ సమయాన్ని, ధనాన్ని, తమ కృషిని వృధా చేస్తున్నారు. మరియు పరలోక విజయాన్ని, సాఫల్యాన్ని చేజేతులారా నాశనం చేసుకుంటున్నారు. అల్లాహ్ మనందరికి సత్యమైన ధర్మజ్ఞానం ప్రసాదించి, రుజు మార్గం ప్రసాదించుగాక, ఆమీన్.

https://teluguislam.net


# పండుగల నమాజు

రమజాన్ మరియు బక్రీద్ పండుగల నమాజు విధిగా నిర్ణయించబడింది. నిశ్చయంగా ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రతి పండుగ రోజున నమాజు చేసేవారు స్త్రీ పురుషులు ప్రతి ఒక్కరికి పండుగ నమాజు వాజిబు. పండుగ రోజు స్నానం చేయడం మన శక్తిని బట్టి మంచి దుస్తులు ధరించడం సున్నతుగా భావించడం జరిగింది.

ప్రవక్త ముహమ్మద్ﷺ తెల్ల దుస్తులు ధరించేవారు. తెల్ల దుస్తులంటే చాలా ఇష్టపడేవారు. మరియు సువాసనలో అన్నిటికంటే మంచి సువాసన పూసుకునేవారు. అలాగే యమని అబాయా తొడగేవారు'' (తబ్రాని).

రమజాన్ పండుగ నమాజుకు బయలుదేరక ముందు అల్పాహారం చేయడం సున్నతు. బక్రీద్ పండుగ నమాజు తరువాత అల్పాహారం చేయడం సున్నతు. (సహీహుల్ జామే:4845, ఇబ్నుమాజా)

బక్రీద్ పండుగ నమాజుకు రమజాన్ పండుగ నమాజుకు బయలు దేరేటప్పుడు బిగ్గరగా తక్బీర్ చెబుతూ ఈద్‌గాహ్ చేరుకోవాలి.

అరఫా రోజు ఫజర్ నమాజు నుండి అయ్యాముత్ తష్‌రీఖ్ (బక్రీద్ నెల 9,10,11,12,13) రోజుల్లో తక్బీర్ పదాలు పఠిస్తూ ఉండాలి.

**''అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహు అల్లాహ్ అక్బర్, అల్లాహు అక్బర్ వ లిల్లాహిల్ హమ్ద్''.**

అలాగే బక్రీద్ నాలుగు (10,11,12,13)రోజులలో ఖుర్బాని ఇవ్వవచ్చును. (సహీహుల్ జామే :5004, ఇర్వావుల్ గలీల్:654).

బక్రీద్ పండుగ రోజు తరువాత మూడు రోజులు ఖుర్బానీ చెయ్యవచ్చును. కాని పండుగ (జుల్‌హజ్10వ) రోజు ఖుర్బానీ చెయ్యడం ఉత్తమమైనది.

https://teluguislam.net



అయ్యాముత్ తష్రీఖ్ అంటే జిల్‌హజ్ నెల 11,12,13, రోజులు ఖుర్బానీ రోజులే. జిల్‌హజ్ 13వ రోజు సూర్యాస్థమయం వరకూ ఖుర్బానీ చెయ్యవచ్చును.

ఖుర్బానీ ఇవ్వదలుచుకున్నవారు తమ చేతులతోనే ఖుర్బానీ జంతువును జబహ్ చెయ్యడం మంచిది. అలాగే స్త్రీలు కూడా తమ ఖుర్బానీ జంతువును జబహ్ చెయ్యవచ్చును. లేక ఇతరుల ద్వారా జబహ్ చెయ్యించడం కూడా ధర్మమే.

పండుగ నమాజు తరువాత ఒక మంచి ధారుగల కత్తిని తీసుకొని **'ఖుర్బానీ దుఆ'** పఠించి జంతువును జబహ్ చేయాలి. తరువాత ఆ మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగాన్ని బీదవారికి, మరొక భాగాన్ని బంధువులకు పంచాలి. మూడవ భాగాన్ని తమ సొంతానికై ఉంచుకోవాలి.

ఖుర్బానీ దుఆ: **''ఇన్నీ వజ్జహ్‌తు వజ్‌హియ లిల్లజీ ఫతరస్ సమావాతి వల్ అర్జా, హనీఫఃవ్ వమా అనా మినల్ ముష్‌రికీన్, ఇన్న సలాతి వ నుసుకీ వ మహ్‌యా వమమాతీ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్, లా షరీక లహూ వ బిజాలిక ఉమిర్‌తు వ అనా అవ్వలుల్ ముస్లీమీన్. అల్లాహుమ్మ మిన్‌క వ లక అన్ ......**ఖుర్బానీ ఎవరిపేరుతో ఇవ్వబడుతుందో వారి పేరు పేర్కొని **బస్మిల్లాహి అల్లాహు అక్బర్** అని జబహ్ చెయ్యాలి.

రమజాన్ పండుగ నమాజుకు బయలదేరక ముందు **'ఫిత్రా దానం'** చెల్లించాలి. బక్రీద్ పండుగ నమాజుకు తరువాత ఖుర్బాని ఇవ్వాలి.

(బుఖారీ, ముస్లిం)

**ఫిత్రా దానం** చెల్లించే స్థోమత కలిగిన ప్రతి ముస్లిం విధిగా **ఫిత్రా దానం** చెల్లించాలి. ఇంట్లో ఉన్నవారి ప్రతి వ్యక్తికి బదులు ఒక 'సా' (2.500 కి.గ్రి)

https://teluguislam.net



హిజాజి ధాన్యాలు (బియ్యం లేక గోదుమలు లేదా మనం నిరంతరాయంగా వాడుకునే ధాన్యం) దానంగా ఇవ్వాలి. (అహ్మద్)

ముస్లిం సమాజానికి చెందిన బీదవారికి మాత్రమే **ఫిత్రా దానం** ఇవ్వాలి. **అది ధాన్యం రూపంలో** దానం చెయ్యడం ఉత్తమమైన ఆచారం.

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ؃ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ గారు: ''ప్రతి పండుగ నమాజు ఆచరించుటకై **ఈద్‌గాహ్** వెళ్ళేవారు''

(బుఖారీ, ముస్లిం).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్؃ ఉల్లేఖించారు: ''ప్రవక్త ముహమ్మద్ﷺ పండుగ నమాజుకు కాలి నడన వెళ్ళేవారు'' (సహీహుల్ జామే:4710).

ప్రవక్త ముహమ్మద్ﷺ **ఈద్‌గాహ్‌కు** చిన్నారి పాపలను, యువతులను, వయసు మీరిన స్త్రీలను మరియు ఎవరి దగ్గరనైతే దౌని (స్కార్ఫ్) లేదో, వారు తమ సహోదరి వద్దనుండి దౌని తీసుకొని **ఈద్‌గాహ్** పోవాలని ఆజ్ఞాపించారు. దీని ఉద్దేశ్యం ఏమంటే? **స్త్రీలుకూడా ముస్లిం సమూహంలో వారి దుఆ పొందగలరనీ.** దీనికి ఆధారంగా ఒక హదీసులో ఉమ్మే అతియ్యా ؃ ఉల్లేఖించారు: ''పురటి స్త్రీలు, బహిష్టు స్త్రీలు, పరదాలో ఉన్న మహిళలు నమాజ్ నెరవేర్చుటకై **ఈద్‌గాహ్** పోవాలని, ముస్లిం పురుషులతో పాటు దుఆలో పాల్గొనాలనీ మాకు ఆజ్ఞాపించారు. కాని బహిష్టుస్త్రీలు మాత్రం నమాజు నుండి తప్పుకోవాలనీ ఆదేశించారు''✿ (బుఖారీ, ముస్లిం).

**పండుగ నమాజుకు ముందు** ఎలాంటి నఫిల్ నమాజు నెరవేర్చకూడదు. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ؃ ఉల్లేఖించారు: ప్రవక్త ముహమ్మద్ﷺ

---

✿స్త్రీల కొరకు ఈద్‌గాహ్‌లో నమాజు చేసే సౌకర్యం లేదంటే వారు ఈద్‌గాహ్ పోకూడదు. మరియు తమ ఇండ్లలో పండుగ నమాజు చేయనక్కరలేదు.

https://teluguislam.net


పండుగ నమాజుకు ముందు (నఫిల్) నమాజు నెరవేర్చలేదు. కాని పండుగ నమాజు తరువాత ఇంటికి వచ్చి రెండు రకాతులు (నఫిల్) చదివేవారు. (బుఖారీ, ముస్లిం)

**పండుగ నమాజుకై అజాన్ లేక ఇఖామత్ చెప్పకూడదు.** హ|జత్ జాబిర్ బిన్ సముర రజియల్లాహు అన్హు కథనం; నేను ప్రవక్త ముహమ్మద్ ﷺ గారితో పండుగ నమాజు ఒక సారి రెండు సార్లు కాదు ఎన్నోసార్లు అజాన్ మరియు ఇఖామత్ లేకుండానే చదివాను. (ముస్లిం)

**పండుగల నమాజు సమయం:** హ|జత్ జున్దుబ్ రజియల్లాహు అన్హు కథనం ప్రకారం: ''ప్రవక్త ముహమ్మద్ ﷺ సూర్యుడు ఉదయించిన తరువాత ఈటె నీడ దాని ఎత్తుకు రెండింతలు అయిన తరువాత రమజాన్ నమాజు చదివేవారు. మరియు సూర్యుడు ఉదయించిన తరువాత ఈటె నీడ దాని ఎత్తుకు సమానంగా అయిన తరువాత బక్రీద్ నమాజు చదివేవారు''

ఇమామ్ షౌకాని (**رحمة الله عليه**) గారు ఇలా తెలియజేసారు. ''ఈ హదీసు పండుగ నమాజు సమయాల హదీసులలో చాలా ప్రామాణికమైన హదీస్‌గా భావించారు''✿ (ఫిఖ్‌హుస్ సున్నా:1/279).

పండుగ రోజు పిల్లలు దఫ్ వాయించి ధర్మ పద్ధతిలో మంచి గీతాలు మరియు ఇతర ఆటలతో ఖుషీ చేయవచ్చును. (బుఖారీ)

పండుగల రోజు ఇతరులతో కలసినప్పుడు **''తఖబ్బలల్లాహు మిన్నా వ మిన్కా''** అని చెప్పవలెను. (మా పుణ్యాలు మీ పుణ్య కార్యాలను అల్లాహ్ స్వీకరించుగాక) (తమాముల్ మిన్నా లిల్ అల్బాని:1/356)

---

✿అరబ్ దేశాలలో ఈద్ నమాజ్ సున్నత్ సమయం ప్రకారం నెరవేర్చుచున్నారు. కాని మన దేశాలలో ఈద్ నమాజ్ చాలా ఆలస్యంగా నెరవేర్చే అలవాటుకు గురికాబడ్డరు. ఇది ఎంత మాత్రం సున్నత్ పద్ధతి కాదు.

https://teluguislam.net



# పండుగల నమాజ్ ఆచరించే విధానము

1) కాబతుల్లాహ్ దిశకు తిరిగి నిలబడాలి.
2) నమాజు కొరకై నియ్యత్ మనసులో అనుకోవాలి.
3) తరువాత పంక్తుల్ని తిన్నగా ఉంచుకోవాలి. పోత పోసిన సీసపు గోడ మాదిరిగా కలిసి నిలబడాలి. (బుఖారీ, ముస్లిం)
4) తక్బీర్ (అల్లాహు అక్బర్) చెప్పినప్పుడు చెవుల వరకు చేతులను ఎత్తాలి. (ముస్లిం) చెవులను తాకవలసిన అక్కర లేదు.

ఆ తరువాత కుడి చేతితో ఎడమ చెయ్యి మణికట్టుని పట్టుకొని రెండు చేతులను రొమ్ముపై(ఛాతిపై) ఉంచాలి. (నసాయి, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ (رحمة الله عليه) పేజీ: 88)

5) చూపులను సజ్దా స్థలంపై ఉంచాలి. (బైహఖి, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ (رحمة الله عليه) పేజీ నెంబరు: 88)
6) తరువాత నమాజు ఆరంభానికై (సున్నతుగా) ఒక దుఆ చదవాలి. **''సుబ్‌హాన కల్లాహుమ్మ వబిహమ్‌దిక వతబారకస్‌ముక, వతఆలా జద్దుక వలా ఇలాహ గైరుక''** (అబూదావూద్, సహీహ్ సిఫతుస్ సలాతున్ నబీ, లిల్ అల్బానీ(رحمة الله عليه) పేజీ నెంబరు: 93)
7) తరువాత 7సార్లు తక్బీర్‌లు **(అల్లాహు అక్బర్)**నిదానంగా చెప్పాలి. (తిర్మిజీ, అబూదావూద్)

ప్రతి తక్బీర్‌కు చేతులను భూజాల వరకు లేక చెవుల వరకు ఎత్తాలి.

8) తరువాత ఇమామ్ బిగ్గరగా **సూరతుల్ ఫాతిహా** చదవాలి. ఇమామ్ వెనుక ఉన్నవారు (ముఖ్తదీలు) మెల్లగా చదవాలి. ఆ తరువాత ఇమామ్ వేరొక సూరా చదవాలి. ఇమామ్ వెనుక ఉన్నవారు

https://teluguislam.net



నిశబ్దంగా వినాలి. **సూరతుల్ ఫాతిహా** మినహా ఇతర సూరాలు ముఖ్తదీలు చదవకూడదు.

9) తరువాత రుకూ సజ్దాలు చేసి రెండవ రకాతుకై **అల్లాహు అక్బర్** అని నిలబడి సూరాలు పఠించక ముందు ఐదు సార్లు తక్బీర్లు నిదానంగా చెప్పి ప్రతి తక్బీర్‌కు చేతులను భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి ఛాతిపై కట్టుకోవాలి. ( అబూదావూద్)

10) పండుగ నమాజు మొదటి రకాతులో **ఫాతిహా సూరా** చదివిన తరువాత **'ఖాఫ్ వల్ ఖుర్ఆనిల్ మజీద్'** సూరా మరియు రెండవ రకాతులో ఫాతిహా సూరా చదివిన తరువాత **'ఇఖ్తరబతిస్ సాఅతు వన్ షఖ్ఖల్ ఖమర్'** సూరా చదవాలి. (ముస్లిం)

లేక పండుగ నమాజు మొదటి రకాతులో **ఫాతిహా సూరా** చదివిన తరువాత **'సబ్బిహిస్మ రబ్బికల్ ఆలా'** సూరా మరియు రెండవ రకాతులో **ఫాతిహా సూరా** చదివిన తరువాత **'హల్ అతాక హదీసుల్ గాషియా'** సూరా చదవాలి. (ఇర్వావుల్ గలీల్: 644)

11) ఆ తరువాత ప్రసంగించడం సున్నతు. ప్రవక్త ముహమ్మద్ﷺ హజ్రత్ అబూబకర్ؓ, మరియు హజ్రత్ ఉమర్ؓ పండుగ నమాజు చేసిన తరువాత ప్రసంగించేవారు. (బుఖారీ, ముస్లిం)

12) పండుగ ప్రసంగం మెమ్బర్ (వేదిక)పై ఎక్కి ప్రసంగించకూడదు. (బుఖారీ, ముస్లిం)

అంటే ఈద్‌గాహ్‌లో మెమ్బర్ తీసుకొపోవడం లేక అక్కడ మెమ్బర్‌గా కట్టించి దానిపై ఎక్కి ప్రసంగం చేయకూడదు. మామూలుగా నిలబడి ప్రసంగించాలి.

https://teluguislam.net



# బాటసారి నమాజు

మనిషి తన ఇంటి నుండి ప్రయాణ సంకల్పంతో బయలుదేరినప్పటి నుండి ఒక నిర్ణీత సమయం వరకు బాటసారిగానే పరగణించబడతాడు. పట్టణ పొలిమేర్లను దాటినప్పటి నుండి తిరిగి ఇంటికి వచ్చేవరకు ప్రయాణికుడే. ఈ మధ్య కాలంలో అతడు **'ఖసర్ నమాజు'** చేయవచ్చును.

- ప్రయాణికుని నిరీక్షణ గడవు 3 రోజులని, కొందరు 15 రోజులని, మరి కొందరు 19 రోజులని అంటారు. కాని 'సహీహ్ బుఖారీ' ఉల్లేఖనం ప్రకారం, 19 రోజుల వరకు బాటసారిగా ఉంటాడని స్పష్టమవుతుంది. కనుక **'ఖసర్ నమాజు'** 19రోజుల వరకు చేయవచ్చును.

(మరిన్ని వివరాలకై హదీసు మకరందం: 1/271 పేజిలో చూడండి).

- 19 రోజులకు పైగా ప్రయాణించాలనుకుంటే అతను మొదటి రోజు నుండే పూర్తి నమాజు ఆచరించాలి. (అతను బాటసారి పరిధిలోకి రాడు) (బుఖారీ)
- 19రోజుల లోపే ప్రయాణం ముగించుకొనిరావాలన్న వ్యక్తి 19రోజులకు పైగా ఈ రోజు లేక రేపు అనే సందిగ్ధావస్థకులోనై ఉన్నట్లయితే అతను అక్కడ ఉన్నంత కాలం **'ఖసర్'** నమాజు చదవవచ్చును. (బైహఖీ3/152)
- 75-80 (కి.మీ)కు పైగా ప్రయాణం చేయాలనుకుంటే నమాజు **'ఖసర్'** చేయాలి. దానికంటే తక్కువ ప్రయాణమైతే **'ఖసర్'**

https://teluguislam.net



చేయకూడదు. (మోఅతా1/293) దీనిపట్ల అత్యధికమైన ధర్మ గురువులు ఏకీభవించారు.

- ప్రయాణం ప్రారంభించి తొమ్మిది మైళ్ళు గడిచిన తరువాత **'ఖసర్ నమాజు'** చదవడం మొదలపెట్టవచ్చు. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ మదీనా నుండి మక్కా కొరకై ప్రయాణించినప్పుడు మదీనాలో జుహ్ర్ నమాజ్ నెరవేర్చి **'జుల్‌హులైఫా'లో అస్ర్ నమాజ్ ఖసర్ చేసారు.** (ముస్లిం)
- ప్రయాణ స్థితిలో **జుహ్ర్** నమాజ్, **అస్ర్** నమాజ్, **ఇషా** నమాజ్ నాలుగు రకాతులు సగం చదవాలి. అంటే **రెండు రకాతులు** చదవాలి. (ముస్లిం) (ఈ విధానాన్ని **'ఖసర్ నమాజ్'** అంటారు).
- **ఫజ్ర్ నమాజు** మరియు **మగ్రిబ్ నమాజ్** పూర్తిగా చదవాలి. వీటిలో **'ఖసర్'** లేదు.
- ప్రయాణ వస్థలో **జుహ్ర్, అస్ర్** లేక **అస్ర్, జుహ్ర్** నమాజులను ఒకే సమయంలో అలాగే **మగ్రిబ్, ఇషా** లేక **ఇషా, మగ్రిబ్** నమాజులను ఒకే సమయంలో చేయవచ్చును. (అబూదావూద్, ఇబ్ను హిబ్బాన్)
- ప్రయాణ వస్థలో ఒకే సమయంలో రెండు నమాజులు చదివేటప్పుడు **ఒక ఆజాన్** మరియు **రెండు ఇఖామత్‌లు** చెప్పి నమాజు చదవాలి. (ముస్లిం)
- ప్రయాణ వస్థలో సున్నతు మరియు నఫిల్ నమాజులు చేయనక్కర లేదు. (బుఖారీ).

https://teluguislam.net



- ప్రయాణంలో ప్రవక్త ముహమ్మద్ﷺ తమ సవారిపై వితర్ నమాజు చదివేవారు. (బుఖారీ, ముస్లిం).
- ప్రయాణ వస్థలో లేనప్పటికి మరియు ఎవరి భయం లేక వర్షం లేనప్పటికి కొన్ని సందర్బాల్లో రెండు సమయాల నమాజు ఖసర్ చేయకుండా ఒకే సమయంలో నెరవేర్చవచ్చును.

హజ్రత్ ఇబ్ను అబ్బాస్ؓ కథనం: నేనొకసారి ప్రవక్త ముహమ్మద్ﷺతో కలసి మదీనాలో ఎలాంటి భయం, మరియు వర్షం లేనప్పటికీ **జుహ్రా, అస్ర్** వేళకు చెందిన పూర్తి నమాజు మరియు **మగ్రిబ్, ఇషా** వేళలకు చెందిన పూర్తి నమాజు కలిపి (జమా) చేసాము. (బుఖారీ, ముస్లిం).

https://teluguislam.net



# ఇస్తేఖారా నమాజు

## (మంచి నిర్ణయాన్ని ఆశిస్తూ చేసే నమాజు)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ﷺ కథనం ప్రకారం: ప్రవక్త ముహమ్మద్ﷺ మాకు ప్రతి పనికి **'ఇస్తేఖారా దుఆ'** (శుభాలను కోరే ప్రార్థన) నేర్పేవారు. ఎలాగైతే ఖుర్ఆన్ సూరాను నేర్పుతారో.

మీరు ఏ పనినైనా చేయాలనుకుంటే 'ఫర్జ్' నమాజులో తప్ప ఇతర నఫిల్ నమాజు రెండు రకాతులు చదివి ఇలా పఠించాలి.

**اللَّهُمَّ إِنِّي أَسْتَخِيرُكَ بِعِلْمِكَ وَأَسْتَقْدِرُكَ بِقُدْرَتِكَ وَأَسْأَلُكَ مِنْ فَضْلِكَ الْعَظِيمِ فَإِنَّكَ تَقْدِرُ وَلا أَقْدِرُ وَتَعْلَمُ وَلا أَعْلَمُ وَأَنْتَ عَلَّامُ الْغُيُوبِ ، اللَّهُمَّ إِنْ كُنْتَ تَعْلَمُ هَذَا الأَمْرَ خَيْرٌ لِي فِي دِينِي وَمَعَاشِي وَعَاقِبَةِ أَمْرِي فَاقْدُرْهُ لِي وَيَسِّرْهُ لِي ثُمَّ بَارِكْ لِي فِيهِ وَإِنْ كُنْتَ تَعْلَمُ أَنَّ هَذَا الأَمْرَ شَرٌّ لِي فِي دِينِي وَمَعَاشِي وَعَاقِبَةِ أَمْرِي فَاصْرِفْهُ عَنِّي وَاصْرِفْنِي عَنْهُ وَاقْدُرْ لِي الْخَيْرَ حَيْثُ كَانَ ثُمَّ أَرْضِنِي بِهِ.**

''అల్లాహుమ్మ ఇన్నీ అస్‌తఖీరుక బి ఇల్మిక వఅస్‌తఖ్ దిరుక బి ఖుద్‌రతిక, వ అస్‌అలుక మిన్ ఫజ్లికల్ అజీమి. ఫ ఇన్నక తఖ్‌దిరు, వలా అఖ్‌దిరు వ తాలము,వలా ఆలము, వ అన్‌త అల్లాముల్ గుయూబ్. అల్లాహుమ్మ ఇన్ కున్‌త తాలము అన్న హాజల్ అమ్ర (తమ అవసరాన్ని గురించి విన్నవించాలి) ఖైరన్ లీ ఫీ దీనీ, వ మఆషీ, వ ఆఖిబతి అమ్‌రీ – ఫఖ్‌దుర్‌హు లీ, వ యస్‌సిర్‌హు లీ, సుమ్మ బారిక్ లీ ఫీహి, వ ఇన్ కున్‌త తా'లము అన్న హాజల్ అమ్‌ర షర్‌రున్ లీ, ఫీ దీనీ వ మఆషీ, వ ఆఖిబతి అమ్‌రీ, ఫస్‌రిఫ్‌హు అన్నీ, వస్‌రిఫ్‌నీ అన్‌హు, వఖ్‌దుర్ లియల్ ఖైర, హైసు కాన, సుమ్మ అర్‌జినీ బిహీ''

https://teluguislam.net


(ఓ అల్లాహ్ ! నేను నీ జ్ఞానం ద్వారా, నీ నుండి మేలు కోరుతున్నాను. నీ శక్తి ద్వారా నాకు శక్తిని ప్రసాదించు. నీ మహా అనుగ్రహాన్ని కోరుతున్నాను. నిశ్చయంగా నీకే శక్తి ఉంది. నాకు ఎలాంటి శక్తి లేదు. నీకు అంతా తెలుసు నాకు ఏమీ తెలియదు. ఆగోచర జ్ఞానం కలవాడవు నీవే. ఓ అల్లాహ్! ఈ పని (దేనిని గురించి ఇస్తేఖారా చేస్తున్నారో దానిని ప్రస్తావించాలి)ధార్మికంగా సామాజికంగా, సంపాదనంగా, మోక్షపరంగా, నా కొరకు మేలైనదైతే నాకై నిశ్చయించు. దానిని నా కొరకు ప్రసాదించు. ఓ అల్లాహ్! ఈ పని ధార్మికంగా, సంపాదనపరంగా, మోక్షపరంగా కీడైనదైతే దాన్నుండి నాకు నా నుండి దాన్ని దూరంగా ఉంచు. ఎక్కడున్నా సరే నాకు మేలును ప్రసాదించు. దాని ద్వారా నాకు సంతృప్తిని ప్రసాదించు). (బుఖారీ)

ఎవరైతే తమ ప్రభువు నుంచి శుభాలు కోరుకుంటూ విశ్వాసులైన ముస్లిములను కూడా సంప్రదించి తన పని గురించి పూర్తి విచారణ జరిపి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాడో, అతను ఎన్నడూ వ్యాకులతకు లోనుకాడు. ఎందుకంటే అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ‘ఓ ప్రవక్తా! కార్య నిర్వహణలో వారిని సంప్రదిస్తూ ఉండు ఏదైనా పని గురించి తుది నిర్ణయానికి వచ్చినప్పుడు, అల్లాహ్‌పై భారం మోపు. నిశ్చయంగా అల్లాహ్ తనను నమ్ముకున్న వారిని ప్రేమిస్తాడు’ (సూరతు ఆలి ఇమ్రాన్: 159).

https://teluguislam.net



# వర్షం కొరకై నమాజ్

వర్షాలు కురవక పోవటం వలన లేక కరువు ఏర్పడినప్పుడు, వర్షాలు లేకుండా ప్రజలు నిరాశ చెందినప్పుడు, వర్షం కొరకై అల్లాహ్‌ను ప్రార్థించే విధానాన్ని **'సలాతుల్ ఇస్తిస్కా'** అంటారు.

ప్రవక్త ముహమ్మద్ﷺ విధానం ప్రకారం: పట్టణం లేక గ్రామం ప్రజలు పాతబట్టలు లేక చినిగిన దుస్తులు ధరించాలి. తరువాత సూర్యుడు ఉదయించిన వెంటనే పండుగ నమాజు తరహాలో పట్టణ పొలిమేరల, బహిరంగ ప్రదేశంలో సమావేశమవ్వాలి. అక్కడ ప్రసంగించుటకు మెమ్బరు కూడా ఉంచాలి. సూర్యుడు ఒకఈటె ఎత్తుకు చేరుకునప్పుడు మెమ్బరుపైకి ఎక్కి ఇలా చదవాలి:

**الْحَمْدُ لِلَّــهِ رَبِّ الْعَــالَمِينَ الرَّحْمَنِ الرَّحِيمِ مَلك يَــوْمِ الدِّينِ لاَ إِلَهَ إِلاَّ اللَّــهُ يَفْعَــلُ مَا يُرِيدُ.**

**'అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మా నిర్రహీమ్. మాలికి యవ్ మిద్దీన్.లా ఇలాహ ఇల్లల్లాహు యఫ్అలు మా యురీద్.**

**اللَّهُمَّ أَنْتَ اللَّــهُ لاَ إِلَــهَ إِلاَّ أَنْتَ. أَنْتَ الْغَنِــيُّ وَنَحْــنُ الْفُقَرَاءُ أَنْزِلْ عَلَيْنَــا الْغَيْــثَ وَاجْعَلْ مَا أَنْزَلْتَ لَنَــا قُــوَّةً وَبَلاَغًا إِلَى حِينٍ.**

**అల్లాహుమ్మ అన్తల్లాహు లా ఇలాహ ఇల్లా అన్త. అన్తల్ గనియ్యు వ నహ్నుల్ ఫుఖరావు. అన్ జిల్ అలైనల్ గైస. వజ్అల్ మా అన్‌జల్‌త లనా ఖువ్వతన్ వ బలాగన్ ఇలా హీన్'**

(అల్లాహ్ మాత్రమే స్తుతింపదగినవాడు, ఆయన సకల లోకాలకు ప్రభువు, అనంతకరుణామయుడు,అపారకృపాశీలుడు, ప్రతిఫలదినానికి యజమాని

https://teluguislam.net



అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. అతను తలచుకున్నదంతా చేయ గలడు. ఓ అల్లాహ్! నీవు ఒక్కడివే. నీవు తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. నీవు నిరపేక్షాపరుడవు. మేము (నిస్సహాయులము) అసమర్థులము. మాపై వర్షాన్ని కురిపించు, ఆ వర్షం వల్ల మాకు ఒక కాలంపాటు బలాన్ని, లాభాన్ని ప్రసాదించు) (అబూదావూద్).

ఈ నమాజుకు వచ్చేవారు మరియు ఇమామ్‌గారు తమపై ఉన్న దుప్పటిని తిరగేసి కప్పుకుని ప్రార్థించాలి.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఓ సారి వర్షం కోసం అల్లాహ్‌ను ప్రార్థించినపుడు తమ దుప్పటిని తిరగేసి కప్పుకున్నారు. (బుఖారీ)

తరువాత ఇమామ్ గారు మరియు నమాజుకు వచ్చిన ప్రజలు చేతులు బాగా పైకెత్తాలి. కాని చేతులు తమ తలకంటే పైకి ఎత్తకూడదు. అరచేతుల ముందు భాగాన్ని వెనక్కు తిప్పాలి.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ؓ కథనం: "ప్రవక్త ముహమ్మద్ﷺ వర్షం కోసం ప్రార్థన చేసేటప్పుడు తప్ప, మరే సందర్భంలోనూ ప్రార్థన చేసేటప్పుడు చేతులు పైకెత్తేవారు కాదు. వర్షం కోసం ప్రార్థన చేసేటప్పుడు ఆయన తన చేతుల్ని చంకలోని తెలుపుదనం కన్పించేటంతగా పైకి ఎత్తేవారు" (బుఖారీ).

ఖిబ్లా వైపు తిరిగి అల్లాహ్ సమక్షంలో తమ నిస్సహాయతను వెల్లడించాలి. భయభక్తితో, ఆవేదనతో, కుమిలిపోతూ అల్లాహ్‌ను వేడుకోవాలి. ఆ వేడుకునే పదాలు ఇలా ఉన్నాయి.

**اللَّهُمَّ اسْقِنَا غَيْثًا مُغِيثًا مَرِيًّا مَرِيعًا نَافِعًا غَيْرَ ضَارٍّ عَاجِلاً غَيْرَ آجِلٍ.اللَّهُمَّ اسْقِ**

**'అల్లాహుమ్మస్ ఖినా గైసన్ ముగీసన్, మరియ్యన్ మరీఆ. నాఫిఅన్ గైర జార్రిన్ ఆజిలన్ గైర ఆజిలిన్. అల్లాహుమ్మస్ ఖీ**

https://teluguislam.net



| | |
|---|---|
| **ఇబాదక వ బహాయిమక, వన్ షుర్ రహ్మతక వ అహ్యీ బలదకల్ మయ్యిత'** | **عِبَادَكَ وَبَهَائِمَكَ وَانْشُرْ رَحْمَتَكَ وَأَحْيِ بَلَدَكَ الْمَيِّتَ.** |

(ఓ అల్లాహ్ ఆలస్యం లేకుండా తక్షణమే లాభాన్నిచ్చే, నష్టంలేని పచ్చటి పైర్లను పచ్చుగా పండించే వర్షాన్ని కురిపించు. ఓ అల్లాహ్ నీ దాసులకు, జంతువులకు నీళ్ళు ప్రసాదించు. నీ కారుణ్యాన్ని కురిపించు. మరణించిన ఈ సీమను బ్రతికించు) (అబూదావూద్).

ఆ తరువాత ఇమామ్ ప్రజల వైపు తిరిగి మెమ్బరు నుండి దిగి వారందరికి బిగ్గరగా రెండు రకాతుల నమాజ్ చేయించాలి. (అబూదావూద్)

ఈ నమాజుకై అజాన్ లేక ఇఖామత్ లేదు. ఈ నమాజులో **'ఫాతిహా సూర'** చదివిన తరువాత **'సబ్బిహిస్మా రబ్బికల్ ఆలా'** మరియు రెండవ రకాతులో **'ఫాతెహా సూర'** తరువాత **'హల్ అతాక హదీసుల్ గాషియ'** చదవాలి.

# తస్బీహ్ నమాజు

ప్రవక్త ముహమ్మద్ﷺ హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ؓ గారికి ఇలా బోధించారు: ''ఓ బాబాయి మీకు ఓ ప్రార్థన నేర్పుతాను దాని వలన మీరు ముందు వెనుక చేసిన పాపాలను, క్రొత్త పాత పాపాలను, తెలిసీ తెలియక చేసిన పాపాలను, చిన్న పెద్ద పాపాలను, రహస్యంగా బహిరంగంగా చేసిన పాపాలన్నిటినీ అల్లాహ్ క్షమిస్తాడు.

## నమాజు విధానం

1) కాబతుల్లాహ్ దిశకు తిరిగి నిలబడాలి.
2) నాలుగు రకాతులు 2+2 రెండు రెండుగా చదవాలి.
3) నమాజు కొరకై నియ్యత్ మనసులో అనుకోవాలి.

https://teluguislam.net



4) తరువాత **సూరతుల్ ఫాతిహా** చదవాలి. ఆ తరువాత వేరొక సూరా చదవాలి. ఆ తరువాత అలాగే నిలబడి 15 సార్లు:

**''సుబ్‌హానల్లాహి, వల్ హమ్‌దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్''** **سُبْحَانَ اللَّه وَالْحَمْدُ للَّه وَلا إِلَهَ إِلاَّ اللهُ وَاللَّهُ أَكْبَرُ**

అని చదవాలి.

తరువాత రుకూ చేసి (రుకూ దుఆలు చదివిన తరువాత) **''సుబ్‌హానల్లాహి, వల్ హమ్‌దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్''** పది సార్లు చదవాలి. తరువాత రుకూ నుండి లేచి నిలబడి తిరిగి అవే పదాలను పదిసార్లు చదవాలి.

తరువాత మొదటి సజ్దాలో (సజ్దా దుఆలు చదివిన తరువాత) **పది సార్లు,** తరువాత సజ్దా నుండి లేచి కూర్చుని **పది సార్లు,** తరువాత రెండవ సజ్దాలో **పది సార్లు,** సజ్దా నుండి లేచి కూర్చుని **పది సార్లు: ''సుబ్‌హానల్లాహి, వల్ హమ్‌దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్''** అని (ఒక రకతులో 75 సార్లుగా) చదవాలి.

రెండవ రకాతు మొదటి రకాతువలే చదవాలి. తరువాత ఖాయిదా దుఆలు చదివి రెండు వైపుల సలాము చేసి నమాజు ముగించి తరువాత అదే విధంగా రెండు రకాతులు చదవాలి.

ఓ బాబాయి! మీరు ఈ నమాజును ప్రతి రోజు, లేదా ప్రతి వారానికి, లేదా ప్రతి నెలకు, లేదా ప్రతి సంవత్సరమునకు ఒకసారి చదవగలిగితే చదువుకోండి. లేదా జీవితంలో కనీసం ఒక సారైనా చదవండి.

(అబూదావూద్:1297, ఇబ్నుమాజా:1387).

★తస్బీహ్ నమాజు సామూహికంగా నెరవేర్చుటకు ఆధారాలు లేవు.

https://teluguislam.net



# సూర్య చంద్రులకు గ్రహణం పట్టినప్పుడు చేసే నమాజు

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఒకరి జీవన్మరణాల కారణంగా సూర్యచంద్రులకు గ్రహణాలు పట్టదు. సూర్యచంద్రులిద్దరూ అల్లాహ్ సూచనలలో రెండు గొప్ప నిదర్శనాలు మాత్రమే. ఒక వేళ వాటికి గ్రహణం పట్టినట్లయితే అల్లాహ్‌ను ప్రార్థించండి. ఆయన మహిమ ఔన్నత్యాలను కీర్తించండి. నమాజు చేయండి'' (ముస్లిం).

సూర్యచంద్రులకు గ్రహణాలు పట్టినట్లయితే గ్రహణం వదలే వరకు ప్రజలు మసీదులలో సమూహికంగా రెండు రకాతులు నమాజు నెరవేర్చాలి.

## నమాజు విధానం

ఈ నమాజులో చాలా సేపటిదాక ఖుర్ఆన్ పఠనం చేయాలి. ఒక్కొక్క రకాతులో చాలా సేపటిదాక రెండేసి రుకూలు చేయాలి. ఈ నమాజు చేయుటకు ప్రజలను పిలుపునివ్వాలి. కాని **అజాన్ లేక ఇఖామత్ చెప్పకూడదు.**

1) కాబతుల్లాహ్ దిశకు తిరిగి నిలబడాలి.
2) నమజు కొరకై నియ్యత్ మనసులో అనుకోవాలి.
3) తరువాత ఇమామ్ బిగ్గరగా సూరతుల్ ఫాతిహా చదవాలి. ఇమామ్ వెనుక ఉన్నవారు (ముఖ్తదీలు) మెల్లగా చదవాలి.

https://teluguislam.net



4) ఆ తరువాత ఇమామ్ వేరొక సూరా చాలా సేపటిదాక పఠించాలి. తరువాత రుకూ చేయాలి, ఆ రుకూ కూడా చాలా సేపు వరకు చేయాలి.

5) ఆ తరువాత రుకూ నుండి లేచి మొదటి సారి ఖుర్ఆన్ పఠిస్తూ నిలబడినట్లు మరోసారి కొంచెం తక్కువసేపు వరకు నిలబడి ఖుర్ఆన్ పఠించాలి.

6) తరువాత మరలా రుకూ చేయాలి. మొదటి రుకూకన్నా కొంచెం తక్కువసేపు వరకు రుకూ చేయాలి.

7) ఆపై రుకూ నుండి లేచి చాలా సేపు వరకు సజ్దాలు చేయాలి.

8) ఆ తరువాత రెండవ రకాతు కూడా మొదటి రకాతువలే చేయాలి.

9) తరువాత ఖాయిదాలో కూర్చొని, దుఆలు చదివి, ఇరుప్రక్కల సలాము చేసి నమాజు ముగించాలి. (బుఖారీ, ముస్లిం)

10) ప్రతి రకాతులో మూడు లేక నాలుగు ఎక్కువ రుకూల ద్వారా నమాజు చేయవచ్చును. (ముస్లిం)

11) సూర్యుని లేక చంద్రుని గ్రహణం విడిపోయేదాక ప్రసంగించాలి. (అబూదావూద్).

12) మసీదులలో పరదా సౌకర్యం గనుక ఉంటే స్త్రీలు కూడా నమాజు చదవాలి. (ముస్లిం)

https://teluguislam.net


# జుహా లేక ఇష్రాఖ్ నమాజు

## (సూర్యుడు ఉదయించిన తరువాత నమాజు)

సూర్యుడు ఉదయించిన తరువాత ఆ సూర్యుడు నీడ ఒక ఈటకుపైగా ఎత్తుకు చేరినప్పటి నుండి సూర్యుడు నడినెత్తి మీద నుండి వాలే మధ్య సమయంలో చదివే నమాజును **జుహా నమాజు, లేక ఇష్రాఖ్ నమాజు, లేక అవ్వాబీన్ నమాజు** అంటారు.

చాలా మంది ప్రజలు **'సలాతుల్ అవ్వాబీన్'** విషయంలో అపార్థానికి లోనై ఉన్నారు. సాధారణంగా ప్రజలు మగ్రిబ్ నమాజు తరువాత ఆరు రకాతుల నఫిల్ నమాజ్ చేయటాన్ని **సలాతుల్ అవ్వాబీన్**గా భావిస్తారు. ఒక బలహీన (జయీఫ్) హదీసు కారణంగా ఈ ఆచారం వెలుగులోకి వచ్చింది.

ప్రమాణికమైన హదీసులో **జుహానమాజునే అవ్వాబీన్ నమాజు**గా పేర్కొనటం జరిగింది. కనుక **సలాతుల్ అవ్వాబీన్** పేరుతో ప్రత్యేక నమాజ్ ఏమీ లేదు.

హజ్రత్ జైద్ బిన్ అర్ఖమ్ؓ కథనం ప్రకారం: కొంత మంది జుహా నమాజ్ చేస్తుండగా చూసి తాను ఇలా అన్నారు: ''జాగ్రత్త! ఈ నమాజును ఇప్పుడు కాకుండా వేరే సమయంలో చేయటం ఉత్తమం అన్న సంగతి వీరికి బాగా తెలుసు. నిస్సందేహంగా దైవప్రవక్తﷺ ఇలా ప్రవచించారు:(పాపాల నుండి) మరలేవారి (అవ్వాబీన్‌ల) నమాజు, ఎండ తీవ్రతకు గున్న ఒంటెల కాళ్ళు కాలినప్పుడు చేయబడుతుంది'' (ముస్లిం, హదీసు కిరణాలు:1144).

హజ్రత్ అబూ జర్ర్ కథనం ప్రకారం: ప్రవక్త ముహమ్మద్ﷺ ఈ విధంగా ప్రవచించారు: ''మీలోని ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ ఉదయం తన ఒక్కొక్క కీలుకు బదులుగా సదఖా (దానం) ఇచ్చుకోవలసి ఉంటుంది. (అయితే)

https://teluguislam.net


ప్రతిసారి **'సుబ్‌హానల్లాహ్'** అని పలకటం సదఖాగా పరిగణించబడుతుంది. ప్రతిసారి **'అల్‌హమ్దు లిల్లాహ్'** అని అనటం కూడా సదఖయే. ప్రతిసారి **'లా ఇలాహ ఇల్లాల్లాహ్'** అని అనటమూ సదఖాయే. ప్రతిసారి **'అల్లాహు అక్బర్'** అని అనటం కూడా సదఖాయే. మంచిని గురించి ఆదేశించటం, చెడు నుండి ఆపటం కూడా సదఖాయే. ఎవరైనా వీటన్నిటికీ బదులుగా **జుహా వేళ రెండు రకాతుల నమాజ్** చేసినా సరిపోతుంది''

(ముస్లిం, హదీసు కిరణాలు:1141).

మరియు సహీహ్ ముస్లిం ఆధారంగా జుహా నమాజు సంఖ్య 2,4,8, రకాతులుగా ప్రవక్త ముహమ్మద్ﷺ చదివినట్లు రూఢి అవుతుంది.

## పశ్చాతాపం (తౌబా)నమాజు

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఏ వ్యక్తి అయితే పాపానికి గురికాబడిన తరువాత వుజూ చేసుకొని పోయి (రెండు రకాతుల) నమాజ్ నెరవేర్చి, పశ్చాత్తాప పడి, అల్లాహ్ వద్ద మన్నింపు కోరితే అతని పాపాలన్నీ క్షమించబడతాయి'' (తిర్మిజీ:406, ఇబ్నుమాజా:1395).

**<u>ముఖ్య గమనిక:</u> షబే మేరాజ్ నమాజ్ మరియు షబేబరాత్ నమాజ్**

ప్రవక్త ముహమ్మద్ﷺ లేక సహాబాలు ఆచరించినట్లు ఒక్క హదీసు సహితం నిజమైనది లేదు. కనుక ఆ నమాజుల గురించి వచ్చిన విధానాలు కూడా కల్పితాలు మాత్రమే. ఆ రెండు రాత్రుల్లో లేక పగలు చేసే ఏ ఒక్క కార్యానికి ఆధారాలు లేవు. కనుక అది ఇస్లాం ధర్మంలో **కొత్తగా జొప్పించబడిన బిద్‌అత్ కార్యాలు.**

https://teluguislam.net



# సజ్దా సహూ విషయాలు

నమాజు చేసే వారి నమాజు విధానంలో తక్కువ లేక ఎక్కువ రకాతులు చదివినప్పుడు లేక రకాతు సంఖ్యలో అనుమానం కలిగినప్పుడు లేక ఫర్జ్ విధానాన్ని మరిచిపోతే ఆ కొరతను పూర్తి చేసి సజ్దా సహూ చేయవలెను. చేయని పక్షంలో నమాజు తిరిగి పూర్తి చేయవలెను.

రెండు రకాతులు చదివిన వ్యక్తి ఖాయిదా (తషహ్హుద్)లో కూర్చోడం మరిచిపోయి, మూడవ రకాతు కొరకై పూర్తిగా నిలబడిపోతే, తిరిగి ఖాయిదాలో కూర్చోకుండా నమాజును పూర్తి చేసి, ఆపై ఆఖరి ఖాయిదాను పూర్తిచేసి, సజ్దాసహూ చేయవలెను. ఒక వేళ పూర్తిగా నిలబడక ముందు జ్ఞాపకం వచ్చినట్లయితే ఆదే ఖాయిదాలో కూర్చోవలెను. సజ్దాసహూ చేయవలసిన అవసరం లేదు. (అబూదావూద్)

**అనుమానం:** ఒక వ్యక్తి రెండు రకాతులు చేసానా! లేక ఒక రాకాతు చేసానా! అనే అనుమానంలో పడిపోతే అలాంటి వ్యక్తి ఒక రకాతుగా నిర్ధారించి, రెండవ రకాతును పూర్తి చేయాలి. మరియు ఎవరైనా మూడు రకాతులు చేసానా! లేక రెండు రకాతులు చేసానా! అనే అనుమానంలో పడిపోతే, అలాంటివారు రెండు రకాతులుగా నిర్ధారించి మూడవ రకాతును పూర్తి చేయాలి. అలా అతను తన నమాజును పూర్తిగా చదివి, ఆ తరువాత సలాము చేయక ముందు రెండు సజ్దా సహూ చేయాలి.

(తిర్మిజీ, ఇబ్నమాజా:1209)

ఖాయిదా దుఆలు చదివిన తరువాత సలాముకు ముందు లేక సలాము తరువాత రెండు సహూ సజ్దాలు చేయవలెను. **ఈ సజ్దాలో కూడ మామూలు సజ్దా దుఆలు చదవాలి.** సజ్దయే సహూ తరువాత తిరిగి **'తషహ్హుద్ దుఆలు'** పఠించుటకై కూర్చోవలసిన అవసరం లేదు.

https://teluguislam.net


ఒకవేళ సలాం చేసిన తరువాత నమాజులో ఏదైన కొరత జరిగినట్లయితే, దాని గురించి ఇతరులు తెలిపినట్లయితే, ఆ జరిగిన కొరతను పూర్తిచేసి రెండు వైపుల సలాము చేయాలి. తరువాత రెండు సహూ సజ్దాలు చేసి రెండు వైపుల సలాము చేయాలి. ఆ తరువాత ఆ కొరత గురించి మాట్లాడినందుకు పూర్తి నమాజు తిరిగి చదవనక్కర లేదు.

హ్రజత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ؓ కథనం; ఒక రోజు ప్రవక్త ముహమ్మద్ﷺ అస్ర్ నమాజు మూడు రకాతులు చదివి సలాము చేసారు. తరువాత తమ ఇంటికి వెళ్ళిపోయారు. అంతలో హ్రజత్ కిర్బాఖ్ؓ గారు ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు పోయి (ఒక రకాతు) మరిచిపోయిన విషయాన్ని తెలియజేసారు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ వెంటనే ప్రజల వద్దకు పోయి కిర్బాఖ్ؓ చెప్పేది నిజమేనా?అని ప్రశ్నించారు. ప్రవక్త అనుచరులు హ్రజత్ కిర్బాఖ్ؓ చెప్పేది నిజమేనని ధృవీకరించారు. తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఒక రాకాతు నమాజు చేసి, (తషహ్హుద్ దుఆలు పఠించి, రెండు వైపుల) సలాము చేసి, ఆ తరువాత రెండు సజ్దాలు చేసి సలాము చేసారు. (ముస్లిం)

ఒకవేళ చాలా ఆలస్యంగా నమాజులో జరిగిన కొరత జ్ఞాపకం వస్తే, ఆ నమాజును తిరిగి పూర్తిగా చదవాలి. అప్పుడు సజ్దా సహూ చేయనక్కర లేదు.

గమనిక: 'సజ్దాయే సహూ' చేయడానికి కొందరు **'తషహ్హుద్ దుఆలు'** చదివిన తరువాత ఒకవైపు సలామ్ తిరిగి మరలా **తషహ్హుద్ దుఆలు** చదువుతారు. ఇలా రెండు సార్లు **తషహ్హుద్ దుఆలు** చదవనక్కర లేదు. అలా చేయడం ముహమ్మద్ﷺ (సున్నత్) విధానానికి వ్యతిరేకమైనది.

# వ్యాధిగ్రస్తుని నమాజు

## శుచి శుభ్రత:

1, వ్యాధిగ్రస్తుడు స్నానానికై లేక వుజూ చేయుటకై నీటిని ఉపయోగిస్తే హానిచేకూర్చదు అనుకుంటే, నీటి ద్వారనే శుద్ధిని పాటించాలి. లేక చల్లని నీటికి బదులుగా వేడి నీళ్ళను ఉపయోగిస్తే హాని చేకూరదు అనుకుంటే, వేడి నీళ్ళ ద్వారా శుద్ధిని పాటించాలి. ఒక వేళ ఆ రెండు రకాల నీళ్ళ నుండి ఎలాంటి నీటిని ఉపయోగించినా రోగం మరింత ముదిరే అవకాశం ఉంటే **తయమ్ముమ్** చేసుకోవాలి.

2, వ్యాధివలన మూత్ర విసర్జనపై పట్టులేని వ్యక్తి మరియు అపానవాయువు విసర్జనపై పట్టులేని వ్యక్తి ప్రతి నమాజుకు ఒక సారి వుజూ చేసుకోవాలి. అతను నమాజు చేసేటప్పుడు మూత్రం వచ్చిన రాకపోయిన, లేక అపానవాయువు వచ్చిన రాకపోయిన నమాజుకు అంతరాయం కలగదు.

3, వ్యాధిగ్రస్తుడు కదిలే స్థితిలో లేనప్పుడు మరియు అతనికి **వుజూ** చేయించేవారు లేక **తయమ్ముమ్** చేయించేవారు కూడా లేరు, మరియు అతని శరీరము, అతని పడక మలినమ్మై ఉంది, మరియు వాటిని శుద్ధి చేసుకొనే స్థితిలో అతను లేడు. మరియు నమాజు సమయం కూడా దాటిపోయే అవకాశం ఉంది, అలాంటప్పుడు అతను ఉన్న స్థితిలోనే నమాజు నెరవేర్చాలి. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ‘‘కావున మీరు మీ శక్తి మేరకు అల్లాహ్ యందు భయభక్తులు కలిగిఉండి, ఆయనకు విధేయులై ఉండండి’’ (సూరతుత్ తగాబున్:16). (సలాతుల్ మరీజ్, ఫాతావా అబ్దుల్లాహ్ బిన్ బాజ్).

https://teluguislam.net


4, తమ శరీర గాయాలపై కట్లు ఉంటే, ఆ కట్లను విప్పకుండా వాటిపై మసహ్ చేసి, మిగితా వుజూ భాగాలను నీటితో కడగాలి. ఆ కట్లపై రక్తపు మరకలు కనిపించిన వుజూ భంగము కాదు.

## నమాజు విధానము:

**సంకల్పం:** ఏ నమాజు చదువుతారో ఆ నమాజు కొరకై **నియ్యత్** మనసులో అనుకోవాలి.

తరువాత **''అల్లాహు అక్బర్''** అని నోటితో ఉచ్చరిస్తూ లేక మనసులో చెప్పుకొని చేతులను తన శక్తిమేరకు పైకెత్తుతూ లేదా కళ్ళతో సైగచేస్తూ నమాజు నెరవేర్చాలి.

నమాజు నిలబడి చేయ్యాలి. నిలబడలేని స్థితిలో కూర్చొని, కూర్చోలేని స్థితిలో కుడిప్రక్కకు వాలి ఖిబ్లా దిశకు ముఖం ఉన్నట్లు నమాజు నెరవేర్చాలి. లేదా వెల్లికిలా పడుకొని (ఉన్న స్థితిలోనే కళ్ళతో సైగ చేస్తూ) నమాజు నెరవేర్చాలి.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇమ్రాన్ బిన్ హుసైన్رضي الله عنه గారికి ఇలా ఆదేశించారు: ''నమాజు నిలబడి నెరవేర్చు. నిలబడలేని స్థితిలో కూర్చొని, కూర్చోలేని స్థితిలో కుడిప్రక్కకు వాలి నమాజు నెరవేర్చు''(బుఖారీ). మరియు నసాయి హదీసు గ్రంథంలో మరొక ఆదేశం కూడా ఇలా ఉంది. ''లేదా వెల్లికిలా పడుకొని నమాజు నెరవేర్చాలి''.

ఎవరైనా నమాజులో **ఖియామ్** నిలబడి నెరవేర్చే శక్తి ఉంటే, **ఖియామ్** నిలబడే చేయ్యాలి. మరియు రుకూ, సజ్దాలు కూర్చొని నెరవేర్చవచ్చును.

https://teluguislam.net



ఎవరైనా సజ్దా మరియు రుకూ వంగి నెరవేర్చలేరో, వారు తమ శక్తికొద్దీ రుకూ కొరకై తలను కొద్దిగా వంచి, సజ్దా కొరకై మరింత ఎక్కువగా వంచి నమాజును నెరవేర్చాలి.

ఎవరైనా కదిలే స్థితిలో లేరు, కాని మతి స్థిమితం ఉంది, అలాంటివారు **నమాజు యొక్క సంకల్పం చేసి మనసులోనే నమాజు విధానాలను సైగ చేసుకుంటూ నెరవేర్చాలి.**

ఎవరైనా మత్తుగా నిద్రపోయినందున నమాజులు తప్పిపోయి ఉంటే, మేల్కొన్న తరువాత తప్పి పోయిన నమాజులను వరుసగా (జుహ్ర్ తరువాత అస్ర్, తరువాత మగ్రిబ్, ఆ తరువాత ఇషా) నెరవేర్చాలి.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ‘‘ఎవరైనా నమాజు చేయకుండా నిద్రపోతే, లేక మరుపుకు లోనయితే జ్ఞాపకం రాగానే దాన్ని నెరవేర్చాలి. అదే దీని పరిహారం’’ (బుఖారీ, ముస్లిం).

ఎవరైనా వ్యాధి కారణంగా ప్రతి నమాజు దాని సమయమున నెరవేర్చలేని పక్షంలో రెండు సమయాల నమాజు **జుహ్ర్,అస్ర్,** లేక **అస్ర్,జుహ్ర్** నమాజులను ఒకే సమయంలో, అలాగే **మగ్రిబ్, ఇషా** లేక **ఇషా, మగ్రిబ్** నమాజులను ఒకే సమయంలో నెరవేర్చవచ్చును. కాని ఫజ్ర్ నమాజును మాత్రం దాని సమయంలోనే నెరవేర్చాలి.

https://teluguislam.net



# జనాజా నమాజు

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అబ్బాస్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఏ ముస్లిం వ్యక్తి ఆయినా చనిపోయినప్పుడు అల్లాహ్‌తో పాటు ఇతరుల్ని భాగస్వాములుగా నిలబెట్టని (షిర్క్‌చేయని) నలభై మంది గనక అతని జనాజా నమాజ్‌లో పాల్గొంటే, అల్లాహ్ అతని విషయంలో వారందరి సిఫారసునూ ఆమోదిస్తాడు'' (ముస్లిం)

# నమాజు విధానం

1) స్నానం చేయించిన తరువాత జనాజా నమాజు చదివేటప్పుడు శవపేటిక తల భాగాన్ని ఉత్తర దిశగా మరియు కాళ్ళ భాగాన్ని దక్షిణ దిశగా ఉంచాలి.

2) నమాజు చేయువారు వుజూ చేసుకోవాలి.

3) జనాజా నమాజు చేయువారు బేసి సంఖ్యలో (అంటే 3,5,7గా) పంక్తులు నిలబడాలి. (అబూదవూద్, తిర్మిజీ)

4) పురుషుని శవపేటిక తల ఎదురుగా నిలబడాలి. మరియు స్త్రీల శవపేటిక మధ్యన నిలబడాలి. (అబూదవూద్, తిర్మిజీ)

5) జనాజా నమాజు సంకల్పం చేసి **'అల్లాహు అక్బర్'** చెప్పి చేతులను భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి రొమ్ముపై ఉంచుకొని **'సూరతుల్ ఫాతిహా'** చదవాలి. (బుఖారీ, రియాజుస్ సాలిహీన్)

హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ బిన్ అవ్ఫ్ؓ తెలియజేసారు. నేను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్‌అబ్బాస్ؓ వెనుక జనాజా నమాజు చదివాను. ఆ నమాజులో (బిగ్గరగా) **సూరతుల్ ఫాతిహా** పఠించారు. తరువాత ఆయన ఇలా

https://teluguislam.net



అన్నారు: ''నిశ్చయంగా ఇలా **(సూరతుల్ ఫాతిహా)** చదవడం సున్నతు అన్న విషయం మీకు తెలియాలనే చేసాను'' అని అన్నారు. (బుఖారీ)

మరొక ఉల్లేఖనం ప్రకారం: ''సూరతుల్ ఫాతిహా తరువాత మరొక సూరా కూడా పఠించాలి'' (నసాయి)

6) ఆ తరువాత **'అల్లాహు అక్బర్'** అని చేతులు భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి రొమ్ముపై ఉంచుకొని **'దరూద్ దుఆ'** చదవాలి. (సహీహ్ అహ్కాముల్ జనాయిజ్ లిల్అల్బానీ:79)

7) ఆ తరువాత **'అల్లాహు అక్బర్'** అని చేతులు భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి రొమ్ముపై ఉంచుకొని **'జనాజా నమాజ్ దుఆలను'** చదవాలి.(ముస్లిం, అబూదావూద్, ఇబ్నుమాజా)

8) ఆ తరువాత **'అల్లాహు అక్బర్'** అని చేతులు భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి రొమ్ముపై ఉంచుకొని **'అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహ్'** అంటూ కుడివైపు తలను త్రిప్పుతూ నమాజు ముగించాలి.

## జనాజా నమాజు దుఆ

**اللَّهُمَّ اغْفِرْ لِحَيِّنَاوَمَيِّتِنَـــا وَشَاهِدِنَا وَغَائِبِنَا وَصَغِيرِنَا وَكَبِيرِنَا وَذَكَرِنَا وَأُنْثَانَـــا، اللَّهُمَّ مَنْ أَحْيَيْتَـــهُ مِنَّـــا فَأَحْيِه عَلَى الإِسْلاَمِ وَمَنْ تَوَفَّيْتَهُ مِنَّا فَتَوَفَّهُ عَلَـــى الإِيمَانِ .اللَّهُمَّ لاَ تَحْرِمْنَا أَجْرَهُ وَلاَ تُضِلَّنَا بَعْدَهُ .**

అల్లాహుమ్మగ్ ఫిర్ లి హయ్యినా, వ మయ్యితినా, వ షాహిదినా, వ గాయిబినా, వ సగీరినా, వ కబీరినా, వ జకరినా, వ ఉన్సానా. అల్లాహుమ్మ మన్ అహ్యయ్తహూ మిన్నా ఫ అహ్యిహీ అలల్ ఇస్లామి. వ మన్ తవఫ్ఫైతహూ మిన్నా ఫత వఫ్ఫహూ అలల్ ఈమాని. అల్లాహుమ్మ లా తహ్రిమ్నా అజ్రహూ, వలా తుజిల్లనా బఅ్దహూ.

https://teluguislam.net


(ఓ అల్లాహ్ మాలో బ్రతికున్నవారిని, మరణించిన వారిని, ఇక్కడున్నవారిని, లేనివారిని, పిల్లలను, పెద్దలను, పురుషులను మా స్త్రీలను, క్షమించు. ఓ అల్లాహ్! మాలో ఎవరినయితే సజీవంగా ఉంచినావో వారిని ఇస్లాం ధర్మంపై సజీవంగా ఉంచు. మాలో ఎవరికయితే మరణాన్ని ప్రసాదిస్తావో, వారికి విశ్వాస (ఈమాన్)స్థితిలో మరణాన్ని ప్రసాదించు. ఓ అల్లాహ్! మమ్మల్ని దాని పుణ్యాల నుండి దూరం చేయకు, ఆ తరువాత మమ్మల్ని మార్గభ్రష్టులుగా కూడా చేయకు) (ఇబ్నుమాజా1/251, అహ్మద్).

**اللَّهُمَّ اغْفِرْ لَهُ وَارْحَمْهُ وَعَافِه وَاعْفُ عَنْهُ وَأَكْرِمْ نُزُلَهُ وَوَسِّعْ مُدْخَلَهُ وَاغْسِلْهُ بِالْمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ وَنَقِّه مِنَ الْخَطَايَا كَمَا يُنَقَّى الثَّوْبُ الأَبْيَضُ مِنَ الدَّنَسِ. وَأَبْدِلْهُ دَارًا خَيْرًا مِنْ دَارِه وَأَهْلاً خَيْرًا مِنْ أَهْلِه وَزَوْجًا خَيْرًا مِنْ زَوْجِه وَأَدْخِلْهُ الْجَنَّةَ وَ أَعِذْهُ مِنْ عَذَابِ الْقَبْرِ (وَمِنْ عَذَابِ النَّارِ) .**

అల్లాహుమ్మగ్ ఫిర్ లహూ, వర్హమ్హు, వ ఆఫిహి, వఅ్ఫు అన్హు, వ అక్రిమ్ నుజులహు, వ వస్సిఅ్ ముద్ఖలహు, వగ్సిల్హు బిల్మాయి, వస్ సల్జి, వల్ బరది. వ నఖ్ఖిహి మినల్ ఖతాయా కమా యునఖ్ఖస్ సౌబుల్ అబ్యజు మినద్ దనసి. వ అబ్దిల్హు దారన్ ఖైరన్ మిన్ దారిహీ, వ అహ్లన్ ఖైరన్ మిన్ అహ్లిహి, వ జవ్జన్ ఖైరన్ మిన్ జవ్జిహీ, వఅద్ఖిల్హుల్ జన్నత, వ అయిజ్హు మిన్ అజాబిల్ ఖబ్రి (వ మిన్ అజాబిన్ నారి).

(ఓ అల్లాహ్! ఇతన్ని క్షమించు, ఇతనిపై దయ చూపు. ఇతనికి సుఖాన్ని ప్రసాదించు, ఇతన్ని మన్నించు, ఇతనికి అతిధిగా ఆదరించు, ఇతను చేరుకునే (సమాధిని) స్థలాన్ని విశాలపరచు. ఇతన్ని నీటితో, మంచుతో, మరియు వడగళ్ళతో కడిగి, తెల్లని వస్త్రాన్ని మురికి లేకుండా శుభ్రం

https://teluguislam.net



చేసినట్లుగా పాపాల నుండి పరిశుభ్రం చెయ్యి. ఇతనికి ఇహలోకపు ఇల్లుకన్నా మంచి ఇల్లునూ, ఇహలోకపు పరిహారంకంటే ఉత్తమ పరిహారాన్నీ, ఇహలోకపు ఇల్లాలికన్నా మంచి ఇల్లాలిని ఇవ్వు. ఇతన్ని స్వర్గంలోకి ప్రవేశింపజెయ్యి. సమాధి శిక్షనుండి (నరక శిక్షనుండి)కాపాడు) (ముస్లిం).

**اللَّهُمَّ إِنَّ فُلَانَ بْـــنَ فُلَـــان فِي ذِمَّتِكَ وَحَبْلِ جِوَارِكَ فَقِهِ مِنْ فِتْنَةِ الْقَبْرِ وَعَذَابِ النَّارِ وَأَنْتَ أَهْلُ الْوَفَاءِ وَالْحَمْدِ اللَّهُمَّ فَاغْفِرْ لَـــهُ وَارْحَمْـــهُ إِنَّكَ أَنْتَ الْغَفُورُ الرَّحِيمُ.**

**అల్లాహుమ్మ ఇన్న ఫులాన్ బిన్ ఫులానిన్ ఫీ జిమ్మతిక వ హబ్లి జివారిక, ఫఖిహి మిన్ ఫిత్‌నతిల్ ఖబ్రి, వ అజాబిన్ నారి, వ అన్త అహ్‌లులు వఫాయి, వల్ హమ్‌ది, అల్లాహుమ్మ ఫగ్‌ఫిర్‌లహు, వర్‌హమ్‌హు, ఇన్నక అన్తల్ గఫూరుర్ రహీమ్.**

ఓ అల్లాహ్! ఫలానా వ్యక్తి కుమారుడు నీ రక్షణలో, నీ చెంత ఉన్నాడు. నీవు అతన్ని సమాధి యాతన నుండి, అగ్ని శిక్ష నుండి కాపాడు. నీవు వాగ్దానాన్ని నెరవేర్చేవాడవు. మరియు స్తుతింపదగినవాడవు.

ఓ అల్లాహ్! ఇతన్ని మన్నించు. ఇతని మీద దయచూపు. నిస్సందేహంగా నీవు అమితంగా మన్నించేవాడవు. అత్యధికంగా కరుణించేవాడవు.

(అబూదావూద్: 3202, ఇబ్నుమాజా: 1499)

**اَللَّهُمَّ عَبْدُكَ وَ ابْنُ أَمَتِـــكَ احْتَاجَ إِلَى رَحْمَتِكَ وَ أَنْتَ غَنِيٌّ عَنْ عَذَابِـــهِ إِنْ كَـــانَ مُحْسِنًا فَزِدْ فِيْ حَـــسَانَتِه وَ إِنْ كَانَ مُسِيْئًا فَتجَاوَزْ عَنْهُ**

**అల్లాహుమ్మ అబ్దుక వ ఇబ్ను అమతిక, ఇహ్‌తాజ ఇలా రహ్‌మతిక, వ అన్‌త గనియ్యున్ అన్ అజాబిహి, ఇన్ కాన ముహ్‌సినన్ ఫ జిద్ ఫీ హసనాతిహి, వ ఇన్ కాన ముసీఅన్ ఫత జావజ్ అన్‌హు.**

https://teluguislam.net



(ఓ అల్లాహ్! నేను నీ దాసుడను, నీ దాసి కుమారుడను, నీ కారుణ్యం అవసరమైనవాడిని, నీవు ఇతన్ని శిక్షించకపోవడము నీ నిరపేక్షాతనము. ఇతను సజ్జనుడైతే ఇతని పుణ్యాలలో వృద్ధి నొసగు. ఇతను పాపాత్ముడైతే ఇతనిని క్షమించు) (హాకిమ్:1/359, అహ్కాముల్ జనాయిజ్: 1/125).

## పిల్లలకై జనాజా నమాజు దుఆ

اَللّٰهُمَّ اجْعَلْهُ فَرَطاً وَذُخْراً لِوَالِدَيْه، وَشَفِيْعاً مُجَاباً.

**అల్లాహుమ్మజ్ అల్హు ఫరతన్, వ జుఖ్రన్ లి వాలిదైహి, వ షఫీఅన్ ముజాబన్.**

اَللّٰهُمَّ ثَقِّلْ بِهِ مَوَازِيْنَهُمَا وَأَعْظِمْ بِهِ أُجُوْرَهُمَا، وَأَلْحِقْهُ بِصَالِحِ الْمُؤْمِنِيْنَ وَقِهِ بِرَحْمَتِكَ عَذَابَ الْجَحِيْمِ

**అల్లాహుమ్మ సఖ్ఖిల్ బిహీ మవాజీనహుమా వ ఆజిమ్ బిహి ఉజూరహుమా, వ అల్హిఖ్హు బి సాలిహిల్ మూమినీన, వ ఖిహీ బిరహ్మాతిక అజాబల్ జహీమ్.**

اَللّٰهُمَّ اجْعَلْهُ لَنَا فَرَطاً ، وَسَلَفاً وَأَجْراً.

**అల్లాహుమ్మజ్ అల్హు లనా ఫరతన్, వ సలఫన్ వ అజ్రన్.**

(ఓ అల్లాహ్! ఇతన్ని ముందుగా వెళ్ళి తమ తల్లిదండ్రుల కొరకు అతిథి ఏర్పాట్లు చేసేవాడిగా,పుణ్యనిధిగా, స్వీకార యోగ్యమైన సిఫారసు చేసేవానిగా చేయుము. ఓ అల్లాహ్! ఇతని ద్వారా వారి పుణ్యాల తూకాన్ని బరువుగా చెయ్యి. మరియు ఇతని ద్వారా వారి పుణ్యాలను పెంచు, ఇంకా ఇతన్ని పుణ్య విశ్వాసులైన వారిలో చేర్చు. ఓ అల్లాహ్! నీ దయతో ఇతన్ని నరక శిక్షనుండి కాపాడు). (ముసన్నఫ్ ఇబ్ను అబూ షేబా:6/106, మజ్మూఅతు ఫాతవా బిన్‌బాజ్:3/298)

(ఓ అల్లాహ్! ఇతన్ని ముందుగా వెళ్ళి తమ తల్లిదండ్రుల కొరకు అతిథి ఏర్పాట్లు చేసేవాడిగా పుణ్యఫలం కలవాడిగా ముందుండి నడిపేవాడిగా చేయుము) (బుఖారీ).

https://teluguislam.net



**జనాజా నమాజు** తరువాత శవము తల వద్ద నిలిచి **సూరతు లఖ్మాన్** మొదటి ఐదు ఆయతులను **'అలీఫ్ లామ్ మీమ్'** నుండి **'ముఫ్లిహూన్'** వరకు పఠించడం, తరువాత కాళ్ళ వద్ద నిలబడి **'ఆమనర్ రసూలు'** అనే **సూరతుల్ బఖరా** చివరి ఆయతులు పఠించడం. లేక **ఖుర్ఆన్ ప్రత్యేకమైన సూరాలను** మృతుని కొరకై పఠించడం ప్రవక్త ముహమ్మద్ﷺ మరియు సహాబాల ఆచారం కాదు. కనుక ఇది కూడా **బిద్అత్** ఆచారంగానే భావించబడింది.

## ముఖ్య గమనిక:

మృతుడు చనిపోయిన తరువాత అన్నిటికంటే ముందు అతని ఋణాన్ని తీర్చాలి. తరువాత అతను చేసిన వీలునామా(వసీయత్)ను నెరవేర్చాలి. అలాగే మృతుని శ్రేయస్సు కొరకై అల్లాహ్‌ను వేడుకుంటూ ఉండాలి. మరియు అతని శ్రేయస్సు కొరకై ధర్మ పరంగా అనుమతించబడిన మంచి కార్యాలను చేయాలి. **(169వ పేజి నుండి 175వ పేజి వరకు చూడండి).** మృతుడు వదిలిపెట్టిన ధనంలో ఇస్లామియ నియమాల ప్రకారం వారసులు భాగాలు పంచుకోవాలి. ఇందులో ఒకరి హక్కును మరొకరు కాజేస్తే మరణానంతరం అల్లాహ్ వద్ద కఠిన శిక్షలు తప్పవు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

''మరియు ఎవడైతే, అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు అవిధేయుడై ఆయన నియమాలను ఉల్లంఘిస్తాడో! అలాంటి వాడు నరకాగ్నిలోకి త్రోయబడతాడు, అందులో అతడు శాశ్వతంగా ఉంటాడు. మరియు అతనికి అవమానకరమైన శిక్ష ఉంటుంది'' (సూరతున్ నిసా:14).

https://teluguislam.net



# జనాయెజ్ ప్రకరణం

https://teluguislam.net



# జనాయెజ్ ప్రకరణం (అంత్యక్రియలు)

## బాధకు గురికాబడే మరియు ఇతరులను పరామర్శించేవారి ఘనత

హజ్రత్ అబూ జర్ర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మంచి పనిని ఏమాత్రం హీనంగా భావించకు. నీ సోదరుడిని చిరు నవ్వుతో కలుసుకోవడం కూడా పుణ్యకార్యమైనది'' (ముస్లిం).

హజ్రత్ సౌబాన్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఒక ముస్లింను పరామర్శించటానికి వెళ్ళి తిరిగి వచ్చేవరకూ అతను స్వర్గంలో తాజా పండ్లను ఏరినట్లు'' (ముస్లిం).

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీؓ అబూహురైరాؓ కథనం ప్రకారం. ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ముస్లింకు ఏ విధమైన ఆపద వచ్చినా, బాధ కలిగినా, ఆందోళన కలిగినా, దుఃఖం కలిగినా, చివరికి ముల్లు గుచ్చుకున్నా సరే దాన్ని అల్లాహ్ అతనికై పాప పరిహారంగా చేస్తాడు'' (బుఖారీ).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరికైతే అల్లాహ్ మేలు చెయ్యాలనుకుంటున్నాడో అతనికి బాధలతో పరీక్షిస్తాడు'' (బుఖారీ).

ఒక సారి ఒక నల్లటి మహిళ ప్రవక్త ముహమ్మద్ﷺ సన్నిధికి వచ్చి ''నాకు మూర్ఛ వస్తూ ఉంటుంది. అప్పుడు నా ఒంటి మీద బట్టలు కూడా తొలిగిపోతాయి. అందుచేత నా కోసం అల్లాహ్‌ను ప్రార్థించండి'' అని మనవి చేసుకున్నది. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ సమాధానమిస్తూ ''నీవు తలిస్తే (ఈ బాధపట్ల) సహనం వహించవచ్చు. ఆ సహనానికి బదులుగా నీకు స్వర్గం లభిస్తుంది. ఇక నీవు కోరినట్లయితే నేను నీ కోసం నీ బాధ

https://teluguislam.net


దూరం కావాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తాను'' అని అన్నారు. దానికామె 'సరే నేను సహనం వహిస్తాను' అని అన్నది. ఆ తరువాత కాస్సేపటికి 'కాని నా ఒంటి మీద బట్టలు తొలిగిపోతాయి. ఇవి తొలిగిపోకుండా ఉండేందుకు (అయినా) అల్లాహ్‌ను ప్రార్థించండి' అని అన్నది. ప్రవక్త ముహమ్మద్ﷺ ఆ ప్రకారం ఆమె కోసం ప్రార్థన చేసారు. (బుఖారీ)

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరైతే ఉరి వేసుకొని చనిపోతాడో అతను నరకంలో ఉరి వేసుకొనే శిక్షను అనుభవిస్తాడు. ఎవరైతే కత్తితో పొడుచుకొని చనిపోతాడో అతను నరకంలో కత్తితో పొడుచుకొనే శిక్షను అనుభవిస్తాడు'' (బుఖారీ).

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రతి ముస్లింపై సాటి ముస్లింకు ఆరు బాధ్యతలున్నాయి. అప్పుడు అక్కడున్నవారు అవి ఏవి? అని అడగ్గా; ఆయన ఈ విధంగా బోధించారు:

1) ముస్లిం సోదరుడిని కలిస్తే అతనికి సలాం చెయ్యి.
2) అతను విందుకు ఆహ్వానిస్తే ఆహ్వానాన్ని స్వీకరించు.
3) అతను ఉపన్యాసం చెయ్యమని కోరితే ఉపన్యాసం చెయ్యాలి.
4) అతను తుమ్మి **''అల్ హమ్దులిల్లాహ్''** అంటే, నీవు దానికి **'యర్‌హముకల్లాహ్'** అని బదులివ్వు(ఆ తరువాత జవాబుకు ప్రతి జవాబుగా: **యహ్‌దీకుముల్లాహు వ యుస్‌లిహ్ బాలకుమ్** అని చెప్పాలి).
5) అతను వ్యాధిగ్రస్తుడయితే వెళ్ళి పరామర్శించు.
6) అతను చనిపోతే అతని జనాజాకు (నమాజుకు మరియు శ్మశానానికి) తోడుగా వెళ్ళు'' (ముస్లిం).

https://teluguislam.net



హజ్రత్ ఇబ్నె అబ్బాస్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరైతే వ్యాధిగ్రస్తుణ్ణి పరామర్శించటానికి పోయి, అతని తల దగ్గర కూర్చొని ఏడు సార్లు:

**أَسْأَلُ اللهَ الْعَظِيْمَ رَبَّ الْعَرْشِ الْعَظِيْمِ أَنْ يَّشْفِيَكَ.**

**'అస్ అలుల్లాహల్ అజీమ, రబ్బల్ అర్షిల్ అజీమి అయ్ యష్ఫియక'**

(నేను స్వస్థత చేకూర్చమనీ మహోన్నత సింహాసనానికి సర్వోన్నతుడైన అల్లాహ్‌ను ఆర్థిస్తున్నాను).

అని చదివినట్లయితే (ఆ వ్యాధి) అతనికి మరణం కాకపోతే, అల్లాహ్ అతనికి ఆ వ్యాధి నుండి స్వస్థత చేకూర్చుతాడు''

(అబూదావూద్, తిర్మిజీ, ఇబ్ను హిబ్బాన్, హాకిమ్).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మరణం పొందాలని ఆశించకండి. ఒక వేళ మీరు పుణ్యాత్ములుగా ఉంటే మరింత అధికంగా పుణ్యకార్యాలు చేయవచ్చు. ఒక వేళ పాపాత్ములుగా ఉంటే పశ్చాతాపం చెంది అల్లాహ్ వద్ద క్షమాపణ కోరి ప్రేమను పొందవచ్చు'' (బుఖారీ).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఒక పల్లెవాసిని పరామర్శించి ఇలా పఠించారు:

**لاَ بَأْسَ طَهُورٌ إِنْ شَاءَ اللَّهُ.**

**'లా బాస తహూరున్ ఇన్షా అల్లాహ్'**

(మీరేమి చింతించకండి. అల్లాహ్ అనుగ్రహిస్తే ఈ వ్యాధి (మిమ్మల్ని పాపాల నుండి) ప్రక్షాళనం చేస్తుంది (బుఖారీ).

హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ؓ ఒక సారి తనకు ఒంట్లో నొప్పిగా ఉందని ప్రవక్త ముహమ్మద్ﷺగారికి చేప్పారు. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ నొప్పిగా ఉన్నచోట చెయ్యిపెట్టి మూడుసార్లు **'బిస్మిల్లాహ్'** అని, ఏడు సార్లు:

https://teluguislam.net



| | |
|---|---|
| **‘అవూజు బిఇజ్జ తిల్లాహి వ ఖుద్‌రతిహి మిన్ షర్రి మా అజిదు వ ఉహాజిరు’** | **أَعُوْذُ بعزَّة الله وَ قُدْرَتِه مِنْ شَرِّ مَا أَجِدُ وَ أَحَاذِرُ** |

అని పఠించమని ఉపదేశించారు. (ముస్లిం)

హ్రజత్ అబూ సయీద్ ఖుద్రీؓ కథనం; అల్లాహ్ దూత జిబ్రయీల్ؑ ప్రవక్త ముహమ్మద్ﷺదగ్గరకు వచ్చి ‘‘ఓ ముహమ్మద్ﷺ మీరు అనారోగ్యంగా ఉన్నారా?అని పరామర్శించారు. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ అవునన్నారు. అప్పుడు జిబ్రయీల్ؑ ఆయన కోసం ఈ విధంగా ప్రార్థించారు:

| | |
|---|---|
| **‘బిస్మిల్లాహి అర్‌ఖీక మిన్ కుల్లి షైయిన్ యూజీక, మిన్ షర్రి కుల్లి నఫ్సిన్ అవ్ ఐనిన్ హాసిదిన్ అల్లాహు యష్ఫీక, బిస్మిల్లాహి అర్‌ఖీక’** | **بِسْمِ اللَّهِ أَرْقِيكَ مِنْ كُلِّ شَيْءٍ يُؤْذِيكَ مِنْ شَرِّ كُلِّ نَفْسٍ أَوْعَيْنٍ حَاسد اَللَّهُ يَشْفِيكَ بِسْمِ اللَّهِ أَرْقِيكَ.** |

(అల్లాహ్ పేరుతో మీపై ఊదుతున్నాను. అన్ని రకాల బాధల నుండి, ప్రతి ప్రాణి కీడు నుండి, అసూయాపరుని దిష్టి నుండి, అల్లాహ్ మీకు ఉపశమనాన్ని ప్రసాదించుగాక!అల్లాహ్ పేరుతోనే మీపై ఊదుతున్నాను) (ముస్లిం).

**మరణం సమీపించిన వారికి కలిమా పఠించమని ప్రోత్సాహించాలి.**

హ్రజత్ ముఆజ్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: తన జీవితపు తుది పలుకు **‘లా ఇలాహ ఇల్లల్లాహు’** అయిన వ్యక్తి స్వర్గానికి వెళ్తాడు. (అబూదావూద్:3116, హాకిమ్)

ఎవరైనా ఆప్తమిత్రులు చనిపోతే వారి నుదుటిని ముద్దుపెట్టవచ్చు. ఎందుకంటే హ్రజత్ అబూబకర్ؓగారు ముహమ్మద్ﷺ మరణించినప్పుడు ఆయన నుదుటిపై ముద్దు పెట్టారు. (బుఖారీ)

https://teluguislam.net



# మృతునికి అంత్యక్రియలు జరిపే ఘనత

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరయిన మృతుని అంత్యక్రియల్లో పాల్గొని నమాజ్ ముగిసేవరకు జనాజా వెంట ఉంటే, అతనికి ఒక **ఖీరాతు పుణ్యం** లభిస్తుంది. ఎవరయినా ఖనన సంస్కారాలు ముగిసేవరకూ జనాజా వెంట ఉంటే, అతనికి రెండు **ఖీరాతుల పుణ్యం** లభిస్తుంది. **'రెండు ఖీరాతు లంటే ఎంత?'** అని ఎవరో అడగ్గా, దానికి ప్రవక్త ముహమ్మద్ ﷺ **'రెండు పర్వతాల అంత'** అని సమాధానమిచ్చారు'' (బుఖారీ, ముస్లిం).

హజ్రత్ అబూ రాఫే అస్లమ్ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరైతే మృతునికి స్నానం చేయించి, అతని లోపాలును బహిర్గితం చెయ్యకుండా ఉంటే, నలభై సార్లు అల్లాహ్ వారిని క్షమిస్తాడు.

మరియు ఎవరైతే గోరిని త్రవ్వి దానిలో ఖననం చేస్తాడో, అతనికి ప్రళయం వరకూ ఒక గృహంలో ఆశ్రయమిచ్చినంత పుణ్యం లభ్యమవుతుంది.

మరియు ఎవరైతే శవ వస్త్రాలను తొడిగిస్తాడో, అతనికి ప్రళయ దినాన అల్లాహ్ సుతిమెత్తని మరియు దళసరి పట్టు వస్త్రాలను తొడగిస్తాడు''

(హాకిమ్, బైహఖి, అహ్కాముల్ జనాయిజ్ లిల్ అల్బాని: 30)

మృతుని భౌతికకాయానికి శారీరక లోపాలేమయినఉన్నా స్నానం చేయించే టప్పుడు వారికి కనబడితే, లేదా మరణంవల్ల అతని రూపురేఖల్లో ఏమయినా మార్పులు ఏర్పడితే వాటిని ఇతరుల ముందు బయటపెట్ట రాదు.

# శవం కనురెప్పలు మూసేటప్పుడు ప్రార్థన

ప్రవక్త ముహమ్మద్ﷺ హ్రజత్ అబూ సల్మాؓ (మరణవార్త విని ఆయన) ఇంటికి వచ్చారు. అప్పటికి అబూసల్మాؓ కళ్ళు బిగుసుకు పోయాయి. ప్రవక్త ముహమ్మద్ﷺ ఆయన కనురెప్పలు మూసి,''ప్రాణం పోయేటప్పుడు కళ్ళు దాన్ని వెంబడిస్తాయి'' అని అన్నారు. ఆ మాట వినగానే అబూ సల్మాؓ ఇంటివారు గొల్లుమన్నారు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ﷺ (వారిని సముదాయిస్తూ) ''మీరు చెప్పే మాటలకు అల్లాహ్ దూతలు 'ఆమీన్' అని అంటుంటారు. కనుక మీ మృతుల విషయంలో మంచి మాటలే పలకండి'' అని అన్నారు. తర్వాత ఆయన అబూ సల్మాؓ కొరకు ఈ విధంగా ప్రార్థించారు:

| | |
|---|---|
| **అల్లాహుమ్మగ్ ఫిర్ ... వర్ఫా దరజతహు ఫిల్ మహ్దియ్యీన, వఖ్లుఫ్హు ఫీ అఖిబిహి ఫిల్ గాబిరీన, వగ్ఫిర్ లనా వలహూ, యా రబ్బల్ ఆలమీన.** | **اللَّهُمَّ اغْفِرْ ...وَارْفَعْ دَرَجَتَهُ فِي الْمَهْدِيِّينَ، وَاخْلُفْهُ فِي عَقبه فِي الْغَابِرِينَ وَاغْفِرْ لَنَا وَلَهُ يَا رَبَّ الْعَالَمِينَ .** |
| **అల్లాహుమ్మఫ్ సహ్ లహూ ఫీ ఖబ్రిహి, వ నవ్విర్ లహు ఫీహి.** | **اللَّهُمَّ افْسَحْ لَهُ فِي قَبْرِهِ ، وَنَوِّرْ لَهُ فِيهِ.** |

ఓ అల్లాహ్! (అని మరణించిన వారి పేరు చెప్పి) ఫలానవారిని క్షమించు. మోక్ష మార్గాల్లో అతని స్థానాన్ని పెంచు. అతనిపై ఆధారపడిన వారికి నీవే సంరక్షకుడివి. ఓ సకలలోకాలకు ప్రభువా! మమ్మల్ని, అతన్ని క్షమించు. అతని కొరకై అతని సమాధిని విశాలవంతం, ప్రకాశ వంతంగా చేయుము.

(ముస్లిం)

# మృతునికి స్నాన సంస్కారం

హ౯జత్ ఉమ్మే అతియా(ర) కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఒక కుమార్తె చనిపోయినపుడు ఆయన మా దగ్గరికి వచ్చి ఇలా చెప్పారు: ''ఆమె (స్నానం కొరకు) నీటిలో రేగాకులు వేసి మూడు లేక అయిదు సార్లు లేదా అవసరమనుకుంటే అంతకంటే ఎక్కువ సార్లు స్నానం చేయించండి. చివరి సారి కర్పూరం కలపాలి'' లేక 'కొంచెం కర్పూరం కలపాలి' ఆ తరువాత 'స్నానం చేయించాక నాకు కబురు చేయండి' అని ఆయన అన్నారు.

మేము (శవానికి స్నానం చేయించి) ఆయనకు కబురు చేసాము. ఆయన (వచ్చి) మాకు తన లుంగీ ఇస్తూ, 'ఈ వస్త్రాన్ని ఆమె దేహానికి తాకే విధంగా చుట్టండి' అని చెప్పారు. (బఖారీ)

మరియు హ౯జత్ హఫ్సా(ర) హదీసు ప్రకారం: 'ఆమెను బేసి సంఖ్యలో స్నానం చేయించండి' అని ప్రవక్త ముహమ్మద్ﷺ అన్నారు. ఉమ్మే అతియా(ర) హదీసు ప్రకారం: 'ఆయన మూడు లేక అయిదు లేక ఏడు సార్లు స్నానం చేయించండి' అని అన్నారు. అదీగాక 'కుడివైపు నుండి ప్రారంభించండి. మొదట వుజూ చేయవలసిన అవయవాలను కడగండి' అని ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్పినట్లు కూడా ఈ హదీసులో ఉంది. పోతే హ౯జత్ ఉమ్మే అతియా తాము ఆమె శిరోజాలు దువ్వి వాటిని మూడు పాయలుగా చేసామని (జడలుగా అల్లామని) కూడా తెలిపారు.

(బుఖారీ, ముస్లిం).

ప్రవక్త ముహమ్మద్ﷺ హ౯జత్ ఆయిషా(ర) గారితో: ''....ఒక వేళ నాకంటే ముందు నీకు మరణం జరిగితే: **'నేను నీకు స్నాన సంస్కారం, వస్త్రా**

https://teluguislam.net



**సంస్కారం జరుపుతాను.** తరువాత జనాజా నమాజు చేస్తాను. మరియు నీ ఖనన సంస్కారం జరుపుతాను'' అని అన్నారు. (ఇబ్నుమాజా:1465)

స్త్రీలకు స్త్రీలు మాత్రమే, పురుషులకు పురుషులు మాత్రమే శవస్నానం జరపాలి. **కాని భర్త భార్యకు, భార్య భర్తకు శవ స్నానం జరపవచ్చును.** (అబూదావూద్: 3143) అలాగే ఏడు సంవత్సరాలకు లోపు ఉన్న పాపకు లేక బాబుకు స్త్రీలు లేక పురుషులు స్నానం జరపవచ్చును.

హజ్రత్ అలీؓ కథనం ప్రకారం: ప్రవక్త ముహమ్మద్ﷺ గారికి; 'నేను స్నానం చేయించాను. అప్పుడు ఆయన కడుపులో (మలమూత్రం) 'శవానికి ఉన్నట్లు' ఏమైన ఉన్నదా అని చూసాను. కాని అలాంటిదేమి కనపడలేదు. ఎందుకంటే ఆయన బ్రతికుండినా, మరణించినా ఎంతో పరిశుద్ధులు. (హాకిమ్, బైహఖీ, కతాబుల్ జనాయిజ్ లిల్ అల్బానీ: 100)

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరైతే శవాన్ని స్నానం చేయించాడో, అతను కూడా స్నానం చేసుకోవాలి. మరియు ఎవరైతే శవపేటికను ఎత్తుకొని పోయాడో, అతను వుజూ చేసుకోవాలి''❁ (అబూదావూద్: 3163).

---

❁మనిషి మరణించిన వెంటనే అతని కళ్ళు, నోరు తెరుచుకొని ఉంటే మూసివేయాలి. కాళ్ళను, చేతులను, అతని శరీరాన్ని సక్కగా చేసి, అతను తొడిగిన బట్టలను తొలిగించి, అతనిపై ఒక చాదరు కప్పండి. శవం శరీరంలో ఆభరణాలు, తాయిత్తులు లేక ఇతర మూఢ విశ్వాస దారాలు ఉంటే తొలగించండి.

స్నానం కొరకై నీళ్ళలో రేగు ఆకులు కలిపి వేడి చేసుకోవాలి. స్నానం చేయించే స్థలం నలువైపుల నుండి తెర(పరదా) ఉండాలి. మరియు పైన కప్పు కూడా ఉంటే ఇంకా మంచిది. తరువాత ఆ శవాన్ని ఒక పాలము

https://teluguislam.net



(బల్ల)పై పండబెట్టి స్నానం జరపాలి. ఆ పాలము యొక్క తల భాగము కొంచెం ఎత్తుగా ఉండాలి. ఎందుకంటే అతన్ని కొంచెం పైకిలేపి కడుపులో ఉన్న మలమూత్రం శుభ్రం చేయుటకు అనుకూలమవుతుంది.

స్నానం చేయించేవారు తమ ఎడమ చేతికి ఒక శుభ్రమైన గుడ్డపేలిక చుట్టుకొని ఆ చేత్తో **చక్కగా రుద్దుతూ స్నానం చేయించాలి.** స్నానం జరుపుటకు ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తుల సహాయం తీసుకోవచ్చును.

శవం మోకాళ్ళ నుండి నాభి వరకు ఒక చాదరు కప్పి స్నానం జరపాలి. మర్మంగాలపై చూపు వాలకుండా జాగ్రత్త పడాలి.

ఒక వ్యక్తి శవానికి గాయాలు లేక ఇతర కట్లు ఉంటే జాగ్రత్తగా వాటిపై మసహ్ చేయాలి. వాటిని విప్పి తిరిగి కట్టడంలో ఎలాంటి బాధ లేదనుకుంటే, దూదితో వాటిని శుభ్రం చేసి తిరిగి కట్లు కట్టాలి. అలా చేయలేని స్థితిలో కట్లు విప్పే ప్రయత్నం చేయకూడదు.

ఒక వేళ శవం కాలిపోయినట్లయితే లేక అతని అవయవాలు తునకలు తునకలుగా ఉన్నట్లయితే స్నానం జరిపే స్థితిలో లేనప్పుడు **తయమ్ముమ్ జరపాలి.**

శవం కడుపు మీద చేయి వుంచి నడుము వరకు మెల్లగా లేవనెత్తాలి. తరువాత కడుపులో ఉన్న మలమూత్రం శుభ్రం చేయుటకు కడుపును మెల్లగా అదమాలి. వెలికి వచ్చిన మల మూత్రాన్ని నీళ్ళు పోసి ఎడమ చేతితో శుభ్రం చేయాలి. ఇలా రెండు మూడు సార్లు చేస్తే కడుపులో ఉన్న మలమూత్రం వెలికి వచ్చేస్తుంది. ఆ తరువాత ముక్కు, నోరు మరియు చెవులను వీలైనంత శుభ్రం చేయాలి.

https://teluguislam.net


# మృతునికి వస్త్ర సంస్కారం.

హజ్రత్ ఆయిషాؓ కథనం:- ప్రవక్త ముహమ్మద్ﷺ (భౌతికకాయం)కు యమన్ దేశంలోని సహూల్ ప్రాంతంలో తయారయిన మూడు తెల్లటి వస్త్రాలలో చుట్టడం జరిగింది. ఆయన (భౌతికకాయం)కు చుట్టిన వస్త్రాలలో చొక్కాగాని, తలపాగా గాని లేవు.❁ (బుఖారీ)

---

తరువాత **'బిస్మిల్లాహ్'** పఠించి తల మసహ్ మరియు కాళ్ళను మినహా నమాజు కొరకై ఎలా వుజూ చేస్తామో అలా వుజూ చేయించాలి. ప్రతి అవయవాన్ని కుడివైపు నుండి కడగటం ప్రారంభించాలి.

తరువాత సబ్బుతో రుద్ది పూర్తి శరీరాన్ని మూడు సార్లు లేక అయిదు సార్లు నీళ్ళుపోసి స్నానం చేయించాలి. చివరిసారి నీళ్ళు పోసేటప్పుడు ఆ నీళ్ళలో కర్పూరం కలుపుకోవాలి. తరువాత తల మసహ్ చేసి, కాళ్ళను కడగాలి. తరువాత శవాన్ని శుభ్రమైన గుడ్డతో తుడవాలి. ఆ తరువాత శవ వస్త్రాలు ధరింపజేయాలి.

<u>**గమనిక:**</u> కొంత మంది గురువులు స్నానం ప్రారంభించిన తరువాత అనేక రకాల దుఆ పదాలు పఠిస్తూ స్నానం చేయిస్తారు. ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా దుఆలు పఠించినట్లు, లేక దుఆలు పఠించమని ఆదేశించినట్లు ఆధారాలు లేవు. అలాంటి పదాలు చదవకపోవడమే అభిలషణీయం.

❁**చాలా మంది ధర్మగురువుల అభిప్రాయం ప్రకారం:** 'స్త్రీల భౌతిక కాయానికి మూడు వస్త్రాలతో పాటు, ఇంకా రెండు వస్త్రాలు వాడుతారు. అంటే తలపై మరియు రొమ్ముపై కప్పుటకు వాడుతారు.

స్త్రీల భౌతికకాయానికి ఐదు లేక పురుషుల భౌతికకాయానికి మూడు వస్త్రాలు లభించకపోతే, ఒక్క వస్త్రంలోనే చుట్టి ఖననం చేయవచ్చును. అవి కూడా లభ్యం కాకపోతే, అతను ధరించే శుభ్రమైన వస్త్రాలలో చుట్టి ఖననం చేయవచ్చును.

https://teluguislam.net


ఆ తరువాత శవంపై లేక శవ పేటికపై ఒక దుప్పటి కప్పాలి:

ప్రవక్త ముహమ్మద్ﷺ ఆయన భౌతికకాయంపై యమన్‌లో తయారయిన ఒక ఆకుపచ్చని దుప్పటి కప్పారు. (బుఖారీ)

శవ వస్త్రాలపై **ఖుర్‌ఆన్ ఆయతులు లేక కలిమయే షహాదత్** వంటి పదాలు వ్రాయకూడదు. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ లేక సహాబాల వస్త్రాలపై ఇలా వ్రాసినట్లు ఆధారాలు లేవు. పైగా ఇది **ఒక బిద్‌అత్** ఆచారం.

## శ్మశానానికి ఎత్తుకొని పోయే సంస్కారం.

శవాన్ని శవపేటికలో ముందు కాళ్ళభగాన్ని వంచుతూ తల భాగాన్ని దించి పెట్టాలి. తరువాత శవపేటికను తలవైపు నుండి ఎత్తుకొని నడవాలి. ప్రజలందరు శవ పేటిక కాళ్ళవైపున నడుచుకుంటూ పోవాలి. శవ పేటిక తీసుకొని పోయేటప్పుడు కూర్చున్నవారు నిలబడాలి. శవయాత్ర వెళ్ళిపోయిన తరువాత కూర్చోవచ్చును. అలాగే సవారిపై ఉంటే సవారి మీదనుండి దిగి నడిచి పోవాలి. లేదా శవయాత్ర వెనుక చిట్టచివరిగా సవారిపై పోవచ్చును. స్త్రీలు శవపేటిక వెంట (శ్మశానానికి) వెళ్ళడం నిషిద్ధం.

శవపేటికను తీసుకొపోయేటప్పుడు దాని వెనుక నడవడమే ఉత్తమం. కాని నలువైపుల నుండి కూడా నడిచిపోవచ్చును. కనుక ఒక హదీసులో ఇలా ఉంది: ''సవారి చేసే వ్యక్తి శవానికి వెనుక ఉండాలి. నడిచేవారు శవపేటిక దగ్గర నుంచి ముందు లేక వెనుక కుడివైపు లేక ఎడమవైపు నుండి నడిచిపోవచ్చును''

(అబూదావూద్:3180, అహ్కాముల్ జనాయిజ్ లిల్ అల్బానీ: 50).

https://teluguislam.net



ప్రవక్త ముహమ్మద్ﷺ శవపేటికతో నడుస్తుండగా ఆయన వద్దకు సవారి చెయ్యమని ఒక జంతువును తీసుకురావడం జరిగింది. దానిపై సవారి చేయుటకు ఆయన నిరాకరించారు. (ఖననం పూర్తి చేసుకున్న తరువాత) తిరిగి వచ్చేటప్పుడు (మరలా) జంతువును తీసుకొరావడం జరిగింది. అప్పుడు ఆయన దానిపై సవారి చేసారు. కొంత మంది దీని గురించి అడిగారు. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''అల్లాహ్ దూతలు (శవ పేటికతో) నడుస్తున్నారు. వారు నడుస్తుండగా నేను ఎలా సవారిపై ఎక్కి వచ్చేది! వారు వెళ్ళిపోయిన తరువాత నేను సవారిపై ఎక్కినాను'' (అబూదావూద్:3179, అహ్కాముల్ జనాయిజ్ లిల్ అల్బానీ: 52).

అంటే శవ పేటిక వెంట పోయేటప్పుడు నడిచి వెళ్ళడం గొప్ప ఆచారం. తిరిగి వచ్చేటప్పుడు నడిచి రావచ్చును లేక వాహనంపై కూడా రావచ్చును.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ఆదేశించారు: ''మీరు శవయాత్ర వస్తుండగా చూస్తే నిలబడండి. అది ముందుకు వెళ్ళిపోయే వరకు అలాగే నిలబడండి.

(బుఖారీ, ముస్లిం)

హజ్రత్ ఉమ్మె అతియాؓ కథనం; ''మమ్మల్ని (స్త్రీలను) జనాజాల (శవపేటికల) వెంట (శ్మశానానికి) వెళ్ళకుండా వారించటం జరిగేది. అయితే ఈ విషయంలో మరీ అంత తీవ్రవైఖరి అవలంభించేవారు కాదు''

(బుఖారీ).

https://teluguislam.net


జనాజా మోసుకుని వెళ్ళేటపపుప్పుడు **ఖుర్ఆన్ పఠనం** లేక **కలియయే షహాదత్** పఠించడం ధర్మ ఆచారం కాదు. అని ధర్మ గురువులందరు ఏకీభవించారు. (మజ్మూఅల్ ఫతావా:24/293) ❁

## ఇతరులు రోధించడం వలన మృతుడు శిక్షింపబడుతాడు.

హజ్రత్ ఇబ్ను ఉమర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''చనిపోయినవాని గురించి రోదించేవారి కారణంగా సమాధిలో యాతనకు గురిచేయటం జరుగుతుంది'' (బుఖారీ ముస్లిం).

హజ్రత్ ఇబ్ను ఉమర్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మృతుడు తన సమాధిలో శిక్షకు గురికాబడుతాడు. అతని కోసం (బంధువులు) రోదించడం వలన'' (ముస్లిం).

**ముఖ్య గమనిక:** బంధువుల్లో ఎవరైనా మరణిస్తే ప్రళయాన్ని సృష్టించేలా గొడవచేయటం, పెడబొబ్బలు పెట్టటం, బట్టలు చించుకోవటం, రొమ్ముపై బాదుకోవటం, జడలు విప్పి తాండవమాడటం నిషిద్ధం. బంధువులు చనిపోయినప్పుడు ఏడుపు రావటం సహజం. కాని– బిగ్గరగా – ఏడవటం

---

❁శవాన్ని శశ్మానానికి తీసుకుపోయేటప్పుడు **ఫాతిహాలు** పఠిస్తారు. మరియు గోధుములు, ఉప్పు శ్మశానానికి తీసుకుపోతారు. లేక ఇంటి వద్ద దాన్ని సదఖాగా పంచిపెట్టే ఆచారాలు నిర్వహిస్తారు. అలాంటి కార్యాలకు ఖుర్ఆన్ హదీసుల ద్వారా ఆధారాలు లేవు. ముహమ్మద్ﷺ మరియు ఆయన సహబాలు కూడా ఇలా చేసేవారు కారు. మరియు ఇలాంటి అధర్మమైన కార్యాలను మానుకోవడంలో అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రేమ పొందగలిగే అవకాశముంది.

https://teluguislam.net



మాత్రం ధర్మ సమ్మతం కాదు. శోకంతో కళ్లగుండా కన్నీరు రావటం కూడా సహజమే. ముహమ్మద్ﷺ కుమారుడు హజ్రత్ ఇబ్రహీంؓ చనిపోయిన సందర్భంగా ఆయన కళ్లల్లో నుంచి కన్నీరు ప్రవహించ సాగింది. ప్రవక్త ముహమ్మద్ﷺ తమరు కూడా ఏడుస్తున్నారా?'' అని హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ؓ ఆశ్చర్యం వెలిబుచ్చాగా, 'ఇది అసహనంతో కూడిన ఏడుపు కాదు సుమా! అనురాగంతో, వాత్సల్యంతో ఉబికివస్తున్న కన్నీళ్లు మాత్రమే'' అని ఆయన సమాధానమిచ్చారు'' (బుఖారీ).

## మరణించిన వ్యక్తి ఇంటికి పోయి చేసేదుఆ

**إنَّ لله مَا أَخذَ ولَهُ مَا أَعْطَى وكُلُّ شَيءٍ عِنْدَهُ بأَجَلٍ مُسَمًّى فَلْتَصْبِرْ وَلْتَحْتَسِبْ.**

**'ఇన్నా లిల్లాహి మా అఖజ వ లహు మా ఆ'తా వ కుల్లు షైయిన్ ఇన్‌దహు బి అజలిమ్ ముసమ్మ, ఫల్ తస్బిర్ , వల్ తహ్‌తసిబ్'.**

(నిశ్చయంగా అల్లాహ్ వెనక్కి తీసుకుంది ఆయనదే, తాను ప్రసాదించినది ఆయనదే, ప్రతి వస్తుకూ ఆయన ఒక గడువు నిర్ణయించి ఉన్నాడు. కనుక మీరు ఓర్పు పుణ్య ఫలపేక్షతో ఉండండి) (బుఖారీ, ముస్లిం).

https://teluguislam.net



# ఖనన సంస్కారం.

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మృతదేహాన్ని (శ్మశానానికి) తీసుకెళ్ళడంలో తొందర చేయండి. ఎందుకంటే మృతుడు పుణ్యాత్ముడయిఉంటే అతడ్ని మీరు సత్పర్యవసానం వైపుకు తీసుకెళ్తున్నారన్నమాట. ఒక వేళ అతను పాపాత్ముడయిఉంటే అతనొక చెడుమయం. దాన్ని మీరు భుజాలనుండి దించి వేయడానికి వెళ్తున్నారన్నమాట. (అందువల్ల మృతదేహాన్ని ఎంత త్వరగా శ్మశానానికి చేర్చితే అంత మంచిది). (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ؓ కథనం ప్రకారం. **మేము మూడు సమయాలలో నమాజు చేయడాన్ని, మృతుని అంత్యక్రియలు జరపటాన్ని ప్రవక్త ముహమ్మద్ﷺ వారించేవారు:**

**మొదటిది:** ''సూర్యోదయం అయ్యేవేళ. అది పైకెక్కేవరకూ.

**రెండవది:** నడినెత్తిమీదకొచ్చిన సూర్యుడు వాలేవారకూ.

**మూడవది:** సూర్యాస్తమయం అయ్యేవేళ. అది అస్తమించేవరకూ''

(ముస్లిం).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''గోరిని లోతుకు తవ్వండి, మరియు దాన్ని నున్నగా మరియు శుద్ధంగా ఉంచండి'' (తిర్మిజీ).

తరువాత శవాన్ని కాళ్ళ వైపు నుండి సమాధిలోకి దింపాలి.

(అబూదావూద్, బైహఖి).

**శవాన్ని గోరిలో దింపేటప్పుడు** ఇలా చదవాలి. بِسْمِ اللَّهِ وَعَلَى مِلَّةِ رَسُولِ اللَّهِ

**'బిస్మిల్లాహి వ అలా మిల్లతి రసూలిల్లాహి'** (అబూదావూద్, హాకిమ్).

https://teluguislam.net


సమాధిలో మృతునిని తన కుడి భుజంపై పండబెట్టి, ముఖం ఖిబ్లావైపుకు ఉన్నట్లు ఉంచాలి.

హజ్రత్ సఅద్ బిన్ అబూవఖ్ఖాస్ؓ ఇలా ఆదేశించారు: (నేను చనిపోయిన తరువాత) 'నా కోసం సమాధిలో చంక **(లహద్)** మాదిరిగా ప్రక్కనుంచి జాగా తీయండి. మరియు పచ్చి ఇటుకలు సున్నం పర్చండి. ఎలాగైతే ప్రవక్త ముహమ్మద్ﷺ గారి (సమాధి)కి చేయబడిందో' అని అన్నారు. (ముస్లిం).

## లహద్ సమాధి అంటే?

**(బగ్లీ సమాధి)** సమాధి లోపల కుడివైపు డొక్క మాదిరిగా చంక తరహాలో గోరిని త్రవ్వటం. తరువాత ఆ చంకలా ఉండే గుంతలో శవాన్ని ఉంచి, ఆ శవంపై మట్టి పడకుండా పచ్చి ఇటుకలు లేక నాప రాళ్ళను వంకరగా పేర్చే పద్ధతిని **లహద్ సమాధి** అంటారు. ప్రవక్త ముహమ్మద్ﷺ గారికి ఈ విధానం అతి ఇష్టమైనది. అలాగే ఆయన కొరకు **లహద్ గోరి** (బగ్లీ సమాధి) త్రవ్వటం జరిగింది.

## షఖ్ సమాధి అంటే?

**(సందోఖి(పెట్టి లాంటి) సమాధి)** సమాధిలో **బగ్లీ** తీయకుండా సాధారణంగా గుంత త్రవ్వుతారు. ఈ విధానం కూడా అనుమతించబడింది.

సమాధి త్రవ్వేటప్పుడు ఒక వేళ ఇతర శవాల ఎముకలు వెలువడితే వాటిని తెంపడంగాని లేక విరగ్గొట్టడంగాని చేయకూడదు. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఒక బ్రతికున్న మనిషి ఎముకను విరగ్గొట్టడం ఎంత పాపమో ఒక మృతుని ఎముకను విరగ్గొట్టడం కూడా అంతే పాపం'' (అబూదావూద్, ఇబ్నుమాజా).

https://teluguislam.net



కొంత మంది ప్రజలు శ్మశానం నుండి బయటకు వచ్చి లేక సమాధి దగ్గర నుండి నలభై అడుగుల దూరంగా వచ్చి దుఆ లేక ఫతెహాలు చేస్తారు. అలా చేయడం ప్రవక్త ముహమ్మద్ﷺ పద్ధతి కాదు. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ ఆదేశం మేరకు ఖనన సంస్కారం. జరిగిన తరువాత సమాధి దగ్గర నిలబడి దుఆ చేయమనీ ఆదేశించారు.

హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ మృతుని ఖనన సంస్కారాలు ముగిసిన తరువాత అతని సమాధి దగ్గర నిలబడి 'మీ సోదరుని మన్నింపు కోసం ప్రార్థించండి. ఇప్పుడతన్ని విచారించటం జరుగుతుంది. కనుక మీరు అతనికి (విశ్వాస) స్థిరత్వం లభించాలని కోరుకోండి' అని ఆదేశించేవారు. ❁(అబూదావూద్: 3211)

సమాధి వద్ద **ఫాతిహాలు, ఖుర్ఆన్ లేక సూరయే యాసీన్** చదవడం ధర్మ పద్ధతి కాదు. ఇలాంటి ఆచారాలు ప్రవక్త ముహమ్మద్ﷺ అనుచరులు ఎన్నడూ చేయలేదు. **అలాంటి పనులు మనం చేస్తే బిద్అత్ ఆచారాలుగా భావించ బడుతాయి.**

(జాదుల్ మఆద్:1/522-527, కితాబుల్ జనాయిజ్ లిల్ అల్బానీ:325).

---

❁సమాధి దగ్గర నిలబడి దుఆ చేయడం మాత్రమే ప్రవక్త ముహమ్మద్ﷺ ఆదేశం. అంటే ప్రతి ఒక్కరు మృతుని కొరకు దుఆ చేయడం ధర్మ పద్ధతి. గురువుగారు దుఆ చేస్తూవుంటే ఇతరులు సామూహికంగా ఆమీన్ చెప్పడం కూడా ధర్మం కాదు. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺ అక్కడ ఉన్నవారిని దుఆ చేయమని ఆదేశించారు. కాని కలిసి దుఆ చేస్దామనీ అనలేదు.

https://teluguislam.net


# సమాధుల నిర్మాణం

ప్రవక్త ముహమ్మద్ﷺ 'సమాధి ఒంటె గోపురంలా చేయబడ్డది' (బుఖారీ). మరియు ఆ సమాధి ఎత్తు నేలకు **ఒక జేనెడు** మాత్రమే ఉంచబడింది.

(బైహఖీ).

హజ్రత్ జాబిర్ ఉల్లేఖనం ప్రకారం; ప్రవక్త ముహమ్మద్ﷺ: ''సమాధిని పటిష్టవంతం చేయడాన్ని, దానిపై కూర్చోవటాన్ని, దానిపై కట్టడం నిర్మించడాన్ని నిషేధించారు'' (ముస్లిం).

హజ్రత్ అలీ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ: నాతో ఇలా అన్నారు: ''ప్రతి విగ్రహాన్ని (ఫోటును) పగలగొట్టు మరియు ప్రతి ఎత్తుగా ఉన్న సమాధిని (నేలకు) సమానంగా చెయ్యి'' (ముస్లిం).

ప్రవక్త ముహమ్మద్ﷺ సమాధులపై (పేర్లను లేక ఇతర వాక్యాలను) ముద్రించటాన్ని నిషేధించారు. (అబూదావూద్:3225, హాకిమ్:1/370)

సమాధిని పక్కాగా నిర్మించటం ఒక వృధా ప్రయాస మాత్రమే. దానివల్ల మరణించిన వారికి ఎలాంటి ప్రయోజనం దక్కదు. అదీగాక సమాధిని ఆ విధంగా గౌరవించటం, ఆరాధించడం ఒక ముస్లింని షిర్క్ వైపుకు గొనిపోతుంది. సమాధుల మీద గుంబద్‌లు, గోపురాలు నిర్మించటం కూడా అలాంటిదే. పోతే సమాధుల మీద కూర్చోవటం వాటిలో ఉండే మనుషుల గౌరవానికి విరుద్ధం.

అలాగే కొందరు శవపేటికపై పూలతో అలంకరిస్తారు. ఇంకా సమాధిపై కూడా పూలు వేస్తారు. ఇలా పూలు వేయడం ప్రవక్త ముహమ్మద్ﷺ పద్ధతి కాదు. ఇలాంటి ఆచారాలకు దూరంగా ఉండటమే ఉత్తమమైన ధర్మ పద్ధతి.

https://teluguislam.net



# సమాధుల సందర్శనం

ప్రవక్త ముహమ్మద్ﷺ శ్మశానానికి సందర్శిస్తే ఇలా చదివేవారు:

**اَلسَّلَامُ عَلٰى أَهْلِ الدِّيَارِ مِنَ الْمُؤْمِنِيْنَ وَالْمُسْلِمِيْنَ وَ يَرْحَمُ اللّٰهُ الْمُسْتَقْدِمِيْنَ مِنَّا وَالْمُسْتَأْخِرِيْنَ وَإِنَّا إِنْ شَاءَ اللّٰهُ بِكُمْ لَاحِقُوْنَ.**

**''అస్సలాము అలా అహ్‌లిద్ దియారి మినల్ మూమినీన, వల్ ముస్లిమీన, వ యర్‌హముల్లా హుల్ ముస్‌తఖ్‌దిమీన మిన్నా వల్ ముస్‌తఅ్‌ఖిరీన, వ ఇన్నా ఇన్‌షా అల్లాహు బికుమ్ లాహిఖూన''**

(ఓ ఈ గృహవాసులైన విశ్వాసులారా! ముస్లిములారా! మీపై శాంతి కలుగుగాక, మరియు మాకంటే ముందుగా పోయినవారిని, మా తరువాత పోయేవారిని అల్లాహ్ కరుణించుగాక. అల్లాహ్ చిత్తమైతే మేము కూడా మీతో (దగ్గరలోనే) కలుస్తాము) (ముస్లిం).

ప్రవక్త ముహమ్మద్ﷺ **సమాధులపై కూర్చునేవారి మరియు వాటిమీద నడిచేవారి గురించి హెచ్చరిస్తూ ఇలా అన్నారు:** ''మీలో ఎవరైనా సమాధిపై కూర్చోవడం (నడవడం)కంటే, అగ్నిపై కూర్చొని అతని బట్టలు కాలిపోయి చర్మాన్ని అంటుకున్న మేలేననీ అనిపిస్తుంది'' (ముస్లిం, అబూదావూద్).

హజ్రత్ బురైద బిన్ హుసైబ్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నేను మీకు సమాధులను సందర్శించరాదని చెప్పి ఉన్నాను. కాని ఇక నుంచి మీరు వాటిని సందర్శించండి (ఎందుకంటే) సమాధుల సందర్శనం పరలోకాన్ని జ్ఞప్తికి తెస్తుంది'' (ముస్లిం, ఇబ్నుమాజా).

ఈ హదీసు ద్వారా 'మనిషిలో పరలోక చింతనను కలిగించి, తనలో భయభక్తిని పెంపొందించి, మరియు చనిపోయినవారి మన్నింపుకై వేడుకోవటానికి ప్రవక్త ముహమ్మద్ﷺ అనుమతిని ప్రసాదించారనే

విషయం తెలుస్తుంది. వారి గురించి దుఆ చేయాలని ఖుర్‌ఆన్‌లో కూడా అల్లాహ్ ఇలా తెలియజేసాడు: వారి (చనిపోయిన) తరువాత వచ్చినవారు వారిలా వేడుకుంటారు:''మా ప్రభూ! మమ్మల్ని క్షమించు. మాకన్నా ముందు విశ్వసించిన మా సోదరులను కూడా క్షమించు. విశ్వాసుల యెడల మా హృదయాలలో ఎలాంటి ద్వేషభావాన్నీ కలిగించకు. మాప్రభూ! నిశ్చయంగా నీవు మృదు స్వభావం కలిగినవాడవు, కనికరించేవాడవు''

(సుర్రతుల్ హష్ర్:10).

కాని కొంత మంది ప్రజలు సమాధుల సందర్శనం అంటే; సమాధుల వద్ద లేక దర్గాల వద్ద ఉరుసుల పేరుతో బాజా భజంత్రీలు, ఖవ్వాలి, ఇతర ఆటపాటలు చేయటానికి, మొక్కుకోవటానికి, మొరపెట్టుకోవటానికి, అర్పణాలు మరియు ఇతర అధర్మ ఆచారాలు చేయటానికి వెళ్ళు తుంటారు. ఇలాంటి ఉద్దేశ్యంతో మరియు ఆచారాలతో సందర్శించటం ఎంత మాత్రం ధర్మ పద్ధతి కాదు. అలా చేసేవారు అల్లాహ్‌తో క్షమాపణ కోరి తమ ఆచారాలను ప్రవక్త ముహమ్మద్ﷺ సున్నతులకు అనుగుణంగా సరిదిద్దుకోవాలి. లేదంటే పరలోకంలో నష్టపోతారు, విఫలులవుతారు.

దర్గాల నిర్మాణం మరియు వాటి సందర్శనం అక్కడ చేసే ఏ ఒక్క ఆచారానికి ఎలాంటి ఆధారాలు లేవు. **కస్మూర్ దర్గా, అజ్మీర్ దర్గా** మరియు **ఇతర దేశవిదేశాలలో ఉన్న దర్గాలకు ప్రయాణించడం అనేది నిషిద్ధం.** పైగా వాటిని ప్రత్యేకంగా సందర్శించే అనుమతి కూడా లేదు. ఎందుకంటే?

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మీరు మూడు మసీదులకు తప్ప మరేచోటుకు (ఆరాధన భావంతో) ప్రయాణం చేయకండి.

**ఒకటి; కాబతుల్లాహ్, రెండు; మస్జిదే నబవి, మూడు; మస్జిదే అఖ్సా, (బైతుల్ ముఖద్దస్)''** (బుఖారీ, ముస్లిం).

https://teluguislam.net



# వితంతువు

అల్లాహ్ ఖుర్‌ఆన్ గ్రంథంలో ఇలా తెలియజేసాడు: ‘‘మీలో ఎవరయినా మరణించి, వారు భార్యలను వదిలిపోతే అటువంటి స్త్రీలు నాలుగు మాసాల పది రోజుల వరకూ తమనుతాము గడువు(ఇద్దత్)లో ఆపుకోవాలి’’ (సూరతుల్ బఖరా:234).

హజ్రత్ జైనబ్ బిన్తె జహష్ؓ గారి సోదరుడు మరణించారు. మూడు రోజుల తరువాత ఆమె పరిమళాన్ని తెప్పించి పూసుకున్నారు. తరువాత ఇలా ప్రవచించారు: **‘నాకు పరిమళం అవసరమేమి లేదు’** కాని నేను ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రవచించిగా ఇలా విన్నాను: ‘‘ఏ మహిళ అయితే అల్లాహ్‌ను, పరలోక దినాన్ని విశ్వసిస్తుందో, **ఆమె మూడు రోజులకంటే ఎక్కువగా శోకంలో ఉండటం నిషిద్ధం.** కాని తన భర్త శోకం గడువు నాలుగు నెలల పది రోజుల వరకు ఉంది’’ (బుఖారీ).

వితంతువులు గర్భవతులై ఉంటే, వారి ఇద్దత్ (గడువు) ప్రసవం వరకు ఉంటుంది. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ‘‘గర్భిణీ స్త్రీల ఇద్దత్ వారి కాన్పు అయ్యే వరకు ఉంటుంది’’ (సూరతు తలాఖ్:4)

గర్భిణీ స్త్రీలు ఎనిమిది నెలలు లేక ఎనిమిది రోజుల తరువాత కాన్పు జరిగినా, వారి ఇద్దత్ (గడవు) ప్రసవించిన వెంటనే పూర్తి అవుతుంది.

ఈ గడువు కాలంలో వితంతువు తన భర్త ఇంట్లోనే ఉండాలి. గడువు పూర్తి అయ్యేవరకు సింగారించుకోవటం,తలలో పూలు పెట్టుకోవటం, పరిమళాన్ని రాసుకోవటం, సుర్మా లేక కాటుక పెట్టుకోవటం వంటివి చేయకూడదు. అలాగే రంగురంగుల గాజులు చేతులలో ఉంటే వాటిని కూడా తొలగించాలి.

https://teluguislam.net


వితంతువు తన ఇద్దత్ పూర్తిగా గడిపిన తరువాత అలంకరించుకోవచ్చు. పెద్దలను సంప్రతించి పునర్వివాహం చేసుకోదలిస్తే లేక పెద్దలు వారి వివాహం చేయాలనుకుంటే వితంతువుల అంగీకారం తరువాత చేయడం గొప్పకార్యం.

కొంత మంది స్త్రీలు వితంతువు మెడలో ఉన్న నల్లపూసలను, చేతి గాజులను, కాళ్ళ మెట్టలను తెంపటం లేక తీయడం ఆచారంగా భావిస్తారు. పైగా నికాహ్ రోజు నల్లపూసల దండా స్త్రీ మెడలో వేయడం, కాలి వ్రేళ్ళలో మెట్టలు తొడగడం స్త్రీకి సుమంగళిగా కూడా భావిస్తారు. అందుకనే భర్త చనిపోగానే వాటిని తొలగిస్తారు. మరియు భర్త లేనివారు లేక పెళ్ళి కానివారు వాటిని ధరించరు. అటువంటి ఆచారాలకు ఇస్లాం ధర్మంలో ఎలాంటి ఆధారాలు లేవు, పైగా ఇది ఇతర ధర్మేతరుల ఆచారం.

ధర్మం తెలియని కొంత మంది ప్రజలు వారి బంధుమిత్రులలో ఎవరైనా మరణిస్తే ప్రతి ఒక్కరు నలబై రోజుల పాటు శోకాన్ని పాటిస్తారు. వారు సాధారణమైన (శాఖాహారం) భోజనం తింటారు. మాంసము మరియు బిరియాని వంటి భోజనం తమపై నిషేధించుకుంటారు. నలభై రోజుల వరకు తల వెంట్రుకలు మరియు గడ్డాలను పెంచుకుంటారు. క్రొత్త దుస్తులు ధరించరు. వారిలో వివాహం చేయవలసిన తేదీలు దగ్గరలో ఉన్నా నలభై రోజుల తరువాతే చేస్తామని వాయిదాలు వేస్తారు. ఇలా అనేక రకాలుగా ఇస్లాం ధర్మంలో లేని **ఆచారాలను జొప్పించి విధిగా** పాటిస్తారు. అలా చేయడం ఎంత మాత్రం ధర్మ సమ్మతం కాదు.

# మరణించిన తరువాత కూడా మనిషికి లభించే పుణ్యాలు

హజ్రత్ అబూ హురైరా రజి కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''మానవుడు చనిపోగానే అతని కర్మల పరంపర నిలిచిపోతుంది. కాని మూడు సత్కర్మలు మాత్రం ఎడతెగకుండా అతనికి చేరుతూ ఉంటాయి'' 1, మృతుని తరువాత కూడా ప్రజలకు ఉపయోగ పడుతూ ఉండే అతని దానధర్మాలు. 2, జనులకు లాభం చేకూర్చే అతని విద్య. 3, మృతుని కోసం ప్రార్థించే అతని సజ్జన సంతానం. (ముస్లిం)

పైన పేర్కొనబడిన మూడు విధానాల వలన మానవుడు మరణించిన తరువాత కూడా పుణ్యం లభిస్తూనే ఉంటుంది. వీటిని **'సదఖయే జారియా'** (శాశ్వత పుణ్యకార్యాలు) అని అంటారు. ఉదాహరణకు:

1, మృతుడు గనక తన జీవితంలో మస్జిద్‌లు, సత్రాలు, వైద్యశాలలు, పాఠశాలలు (వగైరా) నిర్మించి ఉంటే అవి నడుస్తున్నకాలం, ప్రజలు వాటి ద్వారా ప్రయోజనం పొందుతూ ఉన్నంత కాలం, మృతునికి దానివల్ల పుణ్యం లభిస్తూనే ఉంటుంది. కనుక మనిషికి మరణానంతరం పుణ్యప్రాప్తి జరగటానికి ఇదొక మార్గం.

2, ప్రజలకు ఉపయోగకరమైన విద్యను బోధించి చనిపోవటం, ఉదాహరణకు ఖుర్‌ఆన్ హదీసుల గ్రంథాలను క్రోడీకరించటం, మంచి పుస్తకాలు రచించటం, కూడా మనిషికి మరణానంతరం పుణ్యం లభిస్తుంది.

https://teluguislam.net



3, కన్నవారి శ్రేయస్సు కోసం ప్రార్థించే పుణ్యసంతానం మరణానంతరం మృతునికి లభించే పుణ్యానికి మూడో మార్గం. (హదీసు కిరణాలు:949)

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''విశ్వాసి మరణించిన తరువాత అతను చేసిన కర్మలకు పుణ్యాలు ప్రాప్తమవుతానే ఉంటాయి. అవి; అతను విద్యను బోధించి మరియు దాన్ని విస్తృతం చేసింది. అతను వదలిపెట్టి పోయిన సజ్జన సంతానం. లేక వారసత్వంగా వదలిన ఖుర్ఆన్. లేక మస్జిద్ నిర్మాణం. లేక (బాటసారుల కొరకై) సత్రం నిర్మాణం. లేక అతను తన జీవితంలో ఆరోగ్యంగా ఉంటు తన ధనంలో నుండి చేసిన దానం. దాని పుణ్యం అతను చనిపోయిన తరువాత కూడా పొందుతూ ఉంటాడు''

(ఇబ్నుమాజా: 242, అహ్కాముల్ జనాయిజ్: 1/176).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఏ ముస్లిమయితే మొక్కలను నాటితే, లేక వ్యవసాయం చేస్తే, దాని (ఆ పండిన పంటలో) నుండి పక్షులు లేక మనుషులు, లేక జంతువులు తినడం వలన అతనికి దానం చేసినట్లు పుణ్యం లభిస్తుంది''

(బుఖారీ, ముస్లిం).

4, మృతునిపై ఇతరుల ఋణం చెల్లించవలసి ఉంటే, అతని తరుఫున దాన్ని చెల్లిస్తే మృతునికి ప్రయోజనం కలుగుతుంది.

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం ప్రాకారం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''విశ్వాసి ఆత్మ అతను చేసిన అప్పును తీర్చేవరకు (ఆకాశానికి భూమికి మధ్య) ఊగిసలాడుతూ ఉంటుంది'' (సుఖాన్ని

https://teluguislam.net


పొందదు) (తిర్మిజీ, సహీహ్ ఇబ్నుమాజ: 1957,హాకిమ్, మజ్మఅల్ ఫతావా:24/311).

హజ్రత్ అబూ ఖతాదా ؓ ఒక వ్యక్తి ఋణాన్ని తీర్చేసాననీ చెప్పగా, ప్రవక్త ముహమ్మద్ ﷺ 'అతని చర్మము (సమాధిలో అగ్ని వేడి నుండి) ఇప్పుడు చల్లారిపోయిందనీ' తెలియజేసారు.'' (అహ్మద్, సహీహ్ అల్ జామి: 2753)

5,మృతునిపై మొక్కుబడి చెల్లించవలసిఉంటే,అతనికి సంభందించినవారు ఆ మొక్కుబడిని చెల్లించడం వలన ప్రయోజనం కలుగుతుంది.

హజ్రత్ సఅద్ బిన్ ఉబాదా ؓ ప్రవక్త ముహమ్మద్ ﷺ గారితో ఇలా విచారించారు: ''మా అమ్మ బ్రతికుండగా ఒక మొక్కుబడి చేసింది. కాని ఆ మొక్కుబడిని తీర్చక ముందే చనిపోయింది. ఇప్పుడు నేను ఆమె తరఫున ఆ మొక్కుబడిని తీర్చవచ్చునా? దానికి ప్రవక్త ముహమ్మద్ ﷺ ''నీవు ఆమె తరఫున మొక్కుబడిని తీర్చు'' అని అన్నారు. (బుఖారీ, ముస్లిం)

6, మరణించిన వ్యక్తి ఉపవాసాలు పాటిస్తాననీ మొక్కుకొని ఉంటే, అతనికి సంబంధించినవారు ఆ ఉపవాసాలను పాటించడం వలన ప్రయోజనం కలుగుతుంది.

ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా సెలవిచ్చారు: ''ఏ వ్యక్తిపై (మొక్కుబడి వలన) అయితే ఉపవాసాలను పాటించవలసి ఉండగా చనిపోతే, ఆ ఉపవాసాలను అతని వలీ (బంధువులు) పాటించాలి'' (బుఖారీ, ముస్లిం).

**ఇమామ్ ఇబ్ను ఖయ్యూమ్ (رحمه الله عليه) గారు ఇలా తెలియజేసారు:**

''విధి గావించబడిన ఉపవాసాలు విధి గావించబడిన నమాజుతో సమానమైనవి. మృతుని తరఫున ఎలాగైతే విధిగాఉన్న నమాజును

https://teluguislam.net



ఇతరులు పాటించకూడదో, అలాగే విధిగాఉన్న ఉపవాసాలను కూడా ఇతరులు పాటించకూడదు.

మరణించిన వ్యక్తి తరఫున ఋణ భారాన్ని ఇతరులు చెల్లించడం ఆమోదకరమైన ఆచారం. అలాగే మొక్కుబడివలన పాటించవలసిన ఉపవాసాలను ఇతరులు పాటించడం కూడా ఆమోదకరమైన ఆచారమే.

(తహ్జీబుస్ సునన్:3/276)

7, మృతుడు తనపై విధిగావించబడిన హజ్ విధిని నెరవేర్చని పక్షంలో, లేక హజ్ నెరవేర్చమనీ వసీఅత్ (హితవచనం) చేసి ఉంటే, లేక మృతుడు తన జీవితంలో మొక్కుకున్న హజ్ నెరవేర్చని పక్షంలో, ఇతరులు ఆ హజ్‌ను నెరవేర్చితే అతనికి ప్రయోజనం కలుగుతుంది.

హజ్రత్ బురైదా(రజి) కథనం; ఒక మహిళ ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు వచ్చి ఇలా విన్నవించుకున్నది. ''మా అమ్మ చనిపోయింది. ఆమె హజ్ విధిని నెరవేర్చలేదు. నేనామె తరఫున హజ్ చేయగలనా?'' దానికి ఆయనﷺ 'అవును' అని అన్నారు. (ముస్లిం).

ఒక మహిళ ప్రవక్త ముహమ్మద్ﷺవద్దకు వచ్చి, ''మా అమ్మ హజ్ చేస్తానని మొక్కుకుంది.❁ కాని ఆమె హజ్ చేయకుండానే చనిపోయింది. నేనామె

---

❁ మొక్కుబడిని అరబీ భాషలో 'నజ్ర్' అంటారు. ఎవరైన అనుకున్న ఫలానా పని గనక అయిపోతే లేక నేను ఎదుర్కొంటున్న ఫలానా కఠిన పరీక్ష నుండి నాకు ముక్తి లభిస్తే అల్లాహ్ మార్గంలో ఇంత మొత్తం దానం చేస్తాను అని అనుకుంటే అది 'నజ్ర్' అవుతుంది. దాన్నే తెలుగులో మొక్కుకోవటం అని అంటారు. ఈ మొక్కుబడి ధర్మసమ్మతం గనక దాన్ని చెల్లించటం

https://teluguislam.net


తరఫున హజ్ చేయగలనా?'' అని విన్నవించుకున్నది. దానికి ఆయనﷺ ఇలా బదులిచ్చారు: 'అవును. ఆమె తరఫున హజ్ చేయి. నీ తల్లిపై ఋణ భారం ఉంటే నువ్వు దాన్ని తీర్చేదానివి కదా? అలాగే అల్లాహ్ హక్కును కూడా తీర్చాలి. దాన్ని (మొక్కుబడి) తీర్చగలందులకు అల్లాహ్‌యే ఎక్కువ అర్హుడు' (బుఖారీ).

8, మృతుని చుట్టాలు అతని శ్రేయస్సు కొరకై అల్లాహ్ మార్గంలో దానధర్మాలు చేస్తే, అతనికి ప్రయోజనం కలుగుతుంది.

హజ్రత్ ఆయిషా ؓ ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు ఒక వ్యక్తి వచ్చి: ''మా అమ్మ హఠాత్తుగా మరణించింది. ఆమె తన **వసీయత్**

---

తప్పనిసరి. ఒక వేళ అధర్మమైన, దైవధిక్కారంతో కూడుకున్న మొక్కుబడి చేసుకుంటే దాన్ని తీర్చటం తప్పనిసరికాదు. మొక్కుబడి కూడా నమాజ్, ఉపవాసాల మాదిరిగా ఆరాధనే. కాబట్టి అల్లాహ్ మినహా ఇంకొకరి ఎవరి పేరున మొక్కుకున్నా అది ''ఆరాధనలో షిర్క్‌కు తావు కల్పించటం''తో సమానమే.

కనుక ప్రవక్త ముహమ్మద్ ఇలా ప్రవచించారు: ''ఎవరయితే అల్లాహ్‌కు విధేయత చూపుతానని మొక్కుకన్నాడో అతను ఆ మొక్కును నెరవేర్చాలి. మరెవరయితే అల్లాహ్‌కు అవిధేయత కనబరుస్తానని మొక్కుకున్నాడో అతను దాన్ని నెరవేర్చకూడదు'' (బుఖారీ).

నేడు మన ముస్లిం సోదరులు దర్గాల దగ్గర, సమాధుల వద్ద తీర్చే మొక్కుబడులు కూడా ఈ షిర్క్ కోవకే చెందుతాయి. అల్లాహ్ మనల్ని షిర్కు నుంచి కాపాడుగాక!

https://teluguislam.net



(హిత వచనం) కూడా చేయలేదు. నిశ్చయంగా ఆమెకు సమయం ప్రాప్తమయి ఉంటే దానధర్మం చెయ్యమనీ తప్పక నాతో అనేది. ఆమె కొరకు దానం చేస్తే నాకు మరియు మా అమ్మకు దాని పుణ్యం లభిస్తుందా? అని అడిగాను. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ 'అవును' అని అన్నారు. తరువాత ఆ వ్యక్తి తమ అమ్మ తరఫున దానం చేసాడు'' (బుఖారీ, ముస్లిం).

9, మరణించిన వ్యక్తికి మొక్కల పెంపకం వలన పుణ్యం లభిస్తుంటుంది.

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఏ ముస్లిమయితే చెట్ల మొక్కలను నాటితే, లేక వ్యవసాయం చేస్తే, దాని (ఆ పండిన పంటలో) నుండి పక్షులు లేక మనుషులు, లేక జంతువులు తినడం వలన అతనికి దానం చేసినట్లు పుణ్యం లభిస్తుంది''

(బుఖారీ, ముస్లిం).

# మృతుని ఫర్జ్ నమాజుల కొరత

మృతునిపై విధి గావించబడిన నమాజులను, ఉపవాసాలను మృతుడు సోమరితనంవల్ల లేక ఇతర కారాణాలవల్ల నెరవేర్చని పక్షంలో అతని తరఫున ప్రతి విధి నమాజుకు, లేక ప్రతి ఉపవాసానికి బదులు **ఒక నిర్ణీత వెలను చెల్లిస్తే పరిహారమవుతుందనీ కొంత మంది ప్రజల అభిప్రాయం.** అలా చెల్లించడం ధర్మ సమ్మతము కాదు. అలా పరిహారం చెల్లించాలనీ ఒక్క హదీసు కూడా నిజమైనది లేదు. కానీ ప్రళయ దినాన ఏ వ్యక్తి ఫర్జ్ నమాజ్ కొరతగా ఉంటుందో, ఆ కొరతకు బదులుగా అతని నఫిల్ నమాజులను ఫర్జ్ నమాజులకు సరిసమానం చేస్తారనీ ముహమ్మద్ﷺ తెలియజేసారు.

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా రజియల్లాహు అన్హు కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయ దినాన మనిషి అన్నిటికంటే ముందు ప్రశ్నించబడేది అతను విధిగా చేయవలసిన నమాజు గురించి. అతను నమాజు సవ్యంగా ఆచరించి ఉంటే, సాఫల్యాన్ని విజయాన్ని పొందుతాడు. ఒకవేళ నమాజు సవ్యంగా లేదంటే, అవమానపాలవుతాడు, నష్టపోతాడు. కొందరు (సోమరితనం వల్ల) నమాజులను (చదవని కారణంగా) కొరత చేసిఉంటే, ప్రళయ దినాన అల్లాహ్ ఇలా అంటాడు: ''నా దాసుడు నఫిల్ (ఆదనపు) నమాజు ఏమైనా నెరవేర్చి ఉంటే వాటి ద్వారా విధి గావించబడిన నమాజుల కొరతను పూర్తి చేయండి'' అని ఆజ్ఞాపిస్తాడు. అలా (విశ్వాసులుగా ఉన్న) వారి (ఇతర) కర్మల పట్ల ఇదే విధంగా లెక్క తీసుకోవడం జరుగుతుంది''

(తిర్మిజీ, నసాయి, అబూదావూద్, సహీహుల్ జామీ: 2016).

**ముఖ్య గమనిక:** మరణించిన బంధుమిత్రులకు పుణ్యాలు లభించుటకై కొంత ముంది ముస్లిం ప్రజలు ఇతరులను పిలిపించి, లేక ఇతరులను డబ్బులు ఇచ్చి, లేక అన్నం పెట్టి ఖుర్ఆన్ పారాయణ సభలు నిర్వహిస్తారు. కాని ఇలాంటి ఆచారానికి ఖుర్ఆన్, హదీసుల ద్వారా ఎలాంటి ఆధారం లేదు. మరియు ఇది ధర్మపద్ధతి కూడా కాదు. **ఇది ఒక బిద్అత్ ఆచారంగా** ప్రజల్లోకి చేరినట్లు అనేక ధర్మ గురువుల అభిప్రాయం.

ఒకవేళ పుణ్యకార్యాల కారణంగా మరణించిన బంధుమిత్రులకు పుణ్యం చేరాలనుకుంటే మదరసాలలో ఖుర్ఆన్ మరియు హదీసు చదివే విద్యార్థుల కొరకు దానంగా ఇస్తే, పుణ్యం చేరుతుంది. లేక వాటి కట్టడాల కొరకు దానం చేస్తే, పుణ్యం చేరుతుంది.

https://teluguislam.net


# శ్రాద్ధకర్మ (దివిసం)

శ్రాద్ధకర్మ అంటే హైందవులు చనిపోయినప్పుడు 10వరోజు మరియు 20వ రోజు లేక40వ రోజు, మరియు సంవత్సరానికి ఒక సారి మరణించిన వారి శ్రేయస్సు కొరకు పూజారులను ఆహ్వానించి చదివింపులు జరుపుతారు. రాత్రంతా భక్తి కథల సభలను ఏర్పాటు చేస్తారు. మరియు భోజనాల ఏర్పాటు చేస్తారు. తరువాత పూజారులకు కొంత ధనాన్ని విరాళంగా కూడా ప్రసాదిస్తారు. ఇలా నిర్వహించే కార్యాలను శ్రాద్ధకర్మ లేక దివిసం అంటారు.

అదే విధంగా కొంత మంది అమాయకమైన ముస్లిం ప్రజలు దస్మా, బీస్మా, చాలిస్మా, మరియు బర్సీ అంటూ ఖుర్‌ఆన్ పారాయణం చేసేవారిని పిలిపించి ఖుర్‌ఆన్ చదవింపులు జరుపుతారు. మరియు కొందరు రాత్రంతా సియర్ పేరున కొన్ని భక్తి పుస్తకాలను, భక్తి పాటలను పాడుతారు. మరియు భోజనాల ఏర్పాటు చేస్తారు. తరువాత పారాయణం చేసేవారికి కొంత ధనాన్ని విరాళంగా కూడా ప్రసాదిస్తారు. మరియు మృతునికై ప్రార్థనలు, ఫాతిహాలు చేస్తారు. గురువులు మరియు గ్రంథాలు వేరయినప్పటికి ఆచార విధానాలు ఒక్కటే కదా.

కొంత మంది ప్రజలు **పెద్దల పండుగ** (బడోంకి ఈద్ లేక ముర్దోంకి ఈద్) పేరున **షబేబరాత్** రోజు మరియు **బక్రీద్** పండుగ రోజు అనేక రకాల పండ్లు, ఫలాలు, అన్నపానియాలు మరియు ఇతర వస్తువులు ఒక గదిలో పెట్టి సాంబ్రాణి పొగలు రేకెత్తించి ఫాతిహాలు చేస్తారు. ఖుర్‌ఆన్ నుండి ప్రత్యేకమైన సూరాలను వందల సార్లుగా పఠించి, వారి కొరకు ఆ పుణ్యాన్ని సమర్పించినట్లు భావిస్తారు. మరియు ఆ రోజులను పెద్దల శ్రేయస్సు కొరకై చేసే పండుగలుగా భావిస్తారు.

https://teluguislam.net


కొంత మంది ప్రజలు ఆ దినాలలో పెద్దల శ్రేయస్సు కొరకు తమ బంధుమిత్రుల సమాధులను ప్రత్యేకంగా సందర్శిస్తారు. మరియు వారి పేరున ఫాతిహాలు చేస్తారు. ఆ సమాధులపై దీపాలు, అగర బత్తీలు వెలగిస్తారు, మరియు తీపు వస్తువులు కూడా పంచిపెట్టారు. అలా ఇస్లాం ధర్మంలో లేనటువంటి అనేక విధాల ఆచారాలు పాటించి మరణించిన బంధు మిత్రులకు మేలు చేస్తున్నామనీ విశ్వసిస్తారు.

ప్రవక్త ముహమ్మద్ﷺ అలాంటి ఆచారాల గురించి మనకేమైన ఆదేశాలు జారిచేసారా? లేక ప్రవక్త ముహమ్మద్ﷺ అనుచరులు అలాంటి కార్యాలు పాటించారా? మీరే ఆలోచించండి! ముమ్మాటికి వారు ఎన్నటికి అలా చేయనే లేదు. అలా చేసిఉంటే హదీసు గ్రంథాలలో వాటి ప్రస్తావన తప్పక వచ్చి ఉండేది. అలా హదీసు గ్రంథాలలో వాటి గురించి ఎలాంటి ప్రస్తావన లేదంటే, ఆ కార్యాలను పాటించడం ముస్లిం సమాజానికి ధర్మమేనా?

అటువంటి కార్యాలు పాటించడం ధర్మ విరుద్ధం అనుకుంటే, ఈ రోజు నుండే దస్మా, బీస్మా, చాలిస్మా, మరియు బర్సీ, పెద్దల పండుగలు అనే ఆచారాలను విడిచి ధర్మ పరంగా ధర్మ విధానంలో ఉన్న కార్యాలను మాత్రమే పాటించండి. దాని వల్ల మీరు అల్లాహ్ ప్రేమను పొందుతారు.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు: ''(ఓ ప్రవక్తా!) వారికి ఇలా చెప్పు: మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే మీరు నన్ను అనుసరించండి. (తత్ఫలితంగా) అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు. ఆయన అమితంగా క్షమించేవాడు. అపారంగా కనికరించేవాడు''.-ఇంకా వారికి ఇలా చెప్పు: ''మీరు అల్లాహ్‌కు ఆయన ప్రవక్తకు విధేయులై

https://teluguislam.net



ఉండండి. ఒక వేళ వారు విముఖత చూపితే అల్లాహ్ తిరస్కారులను ఏ మాత్రం ఇష్టపడడు'' (ఆలి ఇమ్రాన్: 31-32).

మరోచోట అల్లాహ్ ఇలా హెచ్చరించాడు: ''ప్రవక్త (ముహమ్మద్) మీకు ఇచ్చిన దానిని తీసుకోండి. ఆయన మిమ్మల్ని నిషేధించిన దాని జోలికి పోకండి'' (సూరతుల్ హష్ర్:7).

అల్లాహ్ లేక ప్రవక్త ముహమ్మద్ﷺ ద్వారా ప్రచురించని కార్యాలను ఇతరుల ద్వారా ప్రచురించబడిన లేక ఆచరించబడిన కార్యాలను పుణ్యంగా భావించి ఆచరించే కార్యాలనే **'బిద్అత్'** అంటారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''వాక్యాలలో అన్నిటికంటే సత్యమైన వాక్యం అల్లాహ్ గ్రంథం (ఖుర్ఆన్). మరియు మార్గాలన్నిటిలోకి అతి ఉత్తమమైన మార్గం ముహమ్మద్ﷺ మార్గం. మరియు ఆచారాలలో అతి చెడు ఆచారం క్రొత్త ఆచారాలు, మరియు ప్రతి క్రొత్త ఆచారం **బిద్అత్,** ప్రతి **బిద్అత్ మార్గ విహీనమైనది.** మరియు **ప్రతి మార్గ విహీనం నరకానికి తీసుకు వెళ్ళుతుంది**..............(ఇబ్ను ఖుజైమా, సహీహుల్ జామే:1353)

అల్లాహ్ మనందరికి సద్బుద్ధిని ప్రసాదించి, అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ వారి విధేయతను పాటించేవారిలో చేర్చు. ఓ అల్లాహ్! మా కంటే ముందు చనిపోయినవారందరనీ క్షమించు, వారందరికీ స్వర్గాన్ని ప్రసాదించు. మా కార్యాలను స్వీకరించి, మాకు పుణ్యాలను ప్రసాదించు. మా పాపాలను క్షమించి, స్వర్గాన్ని ప్రసాదించు. ఆమీన్.

https://teluguislam.net


# ఉదయం, సాయంత్రం పఠించవలసిన ప్రార్థనలు

## 1, ఆయతుల్ కుర్సీ

‘‘అల్లాహు లాఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూమ్, లా తఅ్ఖుజుహూ సినతువ్ వలా నౌముల్ లహూ మా ఫిస్ సమావాతి వ మా ఫిల్ అర్జి, మన్ జల్లజీ యష్ఫవు ఇందహు ఇల్లా బి ఇజ్నిహి యఅ్ లము మా బైన అయ్దీహిం వమా ఖల్ఫహుం వలా యుహీతూన బి షైయిమ్ మిన్ ఇల్మిహి ఇల్లా బిమా షాఅ వసిఅ కుర్సియ్యుహుస్ సమావాతి వల్ అర్జ, వలా యవూదుహు హిఫ్జుహుమా వహువల్ అలియ్యుల్ అజీమ్’’

(ఉదయం, సాయంత్రం మరియు ప్రతి నమాజు తరువాత ఒక సారి చదవాలి. ఆయతుల్ కుర్సి పఠించటంవల్ల షైతాన్ అతని దగ్గరకు రాడు. మరియు అతను స్వర్గానికి ప్రవేశిస్తాడు.)

‘‘ఆమనర్ రసూలు బిమా ఉన్జిల ఇలైహి మిర్ రబ్బిహి వల్ ముఅ్ మినూన, కుల్లున్ ఆమన బిల్లాహి వ మలాయికతిహి, వ కుతుబిహి వ రుసులిహి, లా నుఫర్రిఖు బైన అహదిమ్ మిర్ రుసులిహి, వఖాలూ సమిఅ్ నా వ అతఅ్ నా, గుఫ్రానక రబ్బనా వ ఇలైకల్ మసీర్, లా యుకల్లిఫుల్లాహు నఫ్సన్ ఇల్లా ఉస్అహా లహా మా కసబత్, వ అలైహా మక్తసబత్. రబ్బనా లా తుఆఖిజ్నా ఇన్న సీనా, అవ్ అఖ్తఅ్నా, రబ్బనా వలా తహ్మిల్ అలైనా ఇస్రన్ కమా హమల్తహు అలల్లజీన మిన్ ఖబ్లినా రబ్బనా వలా తుహమ్మిల్నా మాలా తాఖతలనా బిహి, వఅ్ఫు అన్నా, వగ్ఫిర్ లనా వర్ హమ్నా, అన్త మౌలానా, ఫన్సుర్నా అలల్ ఖవ్మిల్ కాఫిరీన్’’ (సూరతుల్ బఖరా: 285-286)

https://teluguislam.net


ఉదయం ఒక సారి, సాయంత్రం ఒక సారి మరియు నిద్రపోక ముందు ఒకసారి పఠించటం వల్ల ప్రతి చెడు ప్రభావం నుండి రక్షణ పొందుతారు).

**తరువాత సూరతుల్ ఇఖ్లాస్ మరియు ముఅవ్వజతైన్ (సూరతుల్ ఫలఖ్ మరియు సూరతున్ నాస్) (79మరియు80వ పేజిలో చూడండి).**

(ప్రతి సూరా మూడు సార్లు పఠించాలి. ప్రతి దాని(కీడు) నుండి రక్షణ ప్రాప్తమవుతుంది).

**1,బస్మిల్లాహిల్లజీ లా యజుర్రు మఅ ఇస్మిహి షైవున్ ఫిల్ అర్జి వలా ఫిస్ సమాయి వహువస్ సమీవుల్ అలీమ్.** (ఉదయం మూడు సార్లు, సాయంత్రం మూడు సార్లు పఠించాలి. దీనివల్లా అతనికి ఎలాంటి బాధ లేక కష్టం చేరదు. మరియు ఎలాంటి వస్తువు నష్టం చేకూర్చదు).

**2,అవూజు బికలిమాతిల్లాహిత్ తామ్మతి మిన్ షర్రిమ్ మాఖలఖ్.**

(ఉదయం మూడు సార్లు, సాయంత్రం మూడు సార్లు పఠించాలి. దీని కారణంగా ప్రతి కష్టం నుండి రక్షించబడుతారు).

**3,హస్బియల్లాహు లా ఇలాహ ఇల్లాహువ అలైహి తవక్కల్తు వహువ రబ్బుల్ అర్షిల్ అజీమ్.** (దీనిని పఠించడం వల్లా ఇహపరాల దుఃఖాల నుండి రక్షణకై అల్లాహ్ మాత్రమే చాలు).

**4,రజీతు బిల్లాహి రబ్బన్, వ బిల్ ఇస్లామి దీనన్, వ బిముహమ్మదిన్ సల్లల్లాహు అలైహి వసల్లమ నబియ్యన్.** (ఉదయం మూడు సార్లు, సాయంత్రం మూడు సార్లు పఠించాలి. దీని కారణంగా అల్లాహ్ ప్రేమ నిశ్చితంగా పొందుతారు).

**5,అల్లాహుమ్మ బిక అస్బహ్నా,వ బిక అమ్సైనా, వ బిక నమూతు వఇలైకన్ నుషూర్.** (ఉదయం, మూడు సార్లు పఠించాలి).

**6,అల్లాహుమ్మ బిక అమ్సైనా,వ బిక అస్బహ్నా, వ బిక నమూతు వ ఇలైకల్ మసీర్.** (సాయంత్రం మూడు సార్లు పఠించాలి).

7,అస్బహ్నా అలా ఫిత్‌రతిల్ ఇస్లామి, వ కలిమతిల్ ఇఖ్లాసి, వ దీని నబియ్యినా ముహమ్మదిన్ సల్లల్లాహు అలైహి వసల్లమ వ మిల్లతి అబీనా ఇబ్రాహీమ సల్లల్లాహు అలైహి వ సల్లమ హనీఫన్ ముస్లిమన్ వమా కానా మినల్ ముష్‌రికీన్. (ఉదయం ఒకసారి పఠించాలి).

8,అల్లాహుమ్మ అస్బహ బీ మిన్ నిఅ్‌మతిన్, అవ్ బిఅహదిన్ మిన్ ఖల్‌ఖిక, ఫమిన్క వహ్‌దక, లా షరీక లక ఫలకల్ హందు, వ లకష్ షుక్రు.
(ఉదయం ఒకసారి పఠించాలి. దీని వల్లా అతను ఉదయం అల్లాహ్‌కు కృతజ్ఞతలు చెల్లించినట్లు).

9,అల్లాహుమ్మ మా అంసీ బీ మిన్ నిఅ్ మతిన్, అవ్ బిఅహదిన్ మిన్ ఖల్‌ఖిక, ఫమిన్క వహ్‌దక, లా షరీక లక ఫలకల్ హందు, వలకష్ షుక్రు.
(సాయంత్రం ఒకసారి పఠించాలి. దీని వల్లా అతను సాయంత్రం అల్లాహ్‌కు కృతజ్ఞతలు చెల్లించినట్లు).

10,అల్లాహుమ్మ ఇన్నీ అస్‌బహ్‌తు ఉష్‌హిదుక వ ఉష్‌హిదు హమ్‌లత అర్షిక వ మలాయికతిక, వ అమ్‌బియాయిక వ జమీఅ ఖల్‌ఖిక, బి అన్నక అన్‌తల్లాహు, లా ఇలాహ ఇల్లా అన్‌త, వ అన్న ముహమ్మదన్ అబ్దుక వ రసూలుక. (ఉదయం, నాలుగు సార్లు పఠించాలి. అల్లాహ్ నరకం నుండి వారికి విముక్తిని కలిగిస్తాడు).

11,అల్లాహుమ్మ ఇన్నీ అమ్‌సైతు ఉష్‌హిదుక వ ఉష్‌హిదు హమ్‌లత అర్‌షిక వ మలాయికతిక, వ అమ్‌బియాయిక వ జమీఅ ఖల్‌ఖిక, బి అన్నక అన్‌తల్లాహు, లా ఇలాహ ఇల్లా అన్‌త, వ అన్న ముహమ్మదన్ అబ్దుక వ రసూలుక. (సాయంత్రం నాలుగు సార్లు పఠించాలి. అల్లాహ్ నరకం నుండి వారిని విముక్తిని కలిగిస్తాడు).

12,అల్లాహుమ్మ ఫాతిరిస్ సమావాతి, వల్ అర్‌జి, ఆలిమిల్ గైబి, వష్‌షహాదతి, రబ్బ కుల్ల షైయిన్ వ మలీకహు, అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లా అన్‌త, అవూజు

https://teluguislam.net



**బిక మిన్ షర్రి నఫ్సీ వ మిన్ షర్రిష్ షైతాని, వ షిర్కిహి వ అన్ అఖ్తరిఫ అలా నఫ్సీ సూఅన్ అవ్ అజుర్రహు ఇలా ముస్లిమిన్.**

(ఉదయం, సాయంత్రం మరియు నిద్రపోయేటప్పుడు చదివితే; షైతాన్ పోకడల నుండి అల్లాహ్ కాపాడుతాడు).

**13,అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినల్ హమ్మి వల్ హుజ్ని, వ అవూజు బిక మినల్ ఇజ్జి వల్ కస్లి, వ అవూజు బిక మినల్ జుబ్ని వల్ బుఖ్లి, వ అవూజు బిక మిన్ గలబతిత్ ధైని, వ ఖహ్‌రిర్ రిజాలి.**

(ఉదయం, సాయంత్రం చదివితే; కష్టాల నుండి మరియు దుఃఖం నుండి అల్లాహ్ కాపాడుతాడు. మరియు వారి రుణాన్ని (అప్పును) తీర్చేస్తాడు).

**14,అల్లాహుమ్మ అన్‌త రబ్బీ, లా ఇలాహ ఇల్లా అన్‌త ఖలఖ్‌తనీ, వ అనా అబ్దుక, వఅనా అలా అహ్‌దిక, వ వఅ్‌దిక మస్‌తఅ్‌తు. వ అవూజు బిక మిన్ షర్రి మా సనఅ్‌తు, అబూవు లక బినిఅ్‌మతిక అలయ్య, వ అబూవు లక బిజంబీ, ఫగ్‌ఫిర్లీ ఫ ఇన్నహు లా యగ్‌ఫిరుజ్ జునూబ ఇల్లా అన్‌త.**

(ఎవరైతే దీనిపై ధృడమైన నమ్మకం ఉంచి ఉదయం ఒక సారి పఠించి, అదే రోజు మరణించినట్లయితే స్వర్గాన్ని పొందుతాడు. మరియు ఎవరైతే దీనిపై ధృడమైన నమ్మకం ఉంచి సాయంత్రం ఒక సారి పఠించి, అదే రోజు మరణించినట్లయితే స్వర్గాన్ని పొందుతాడు).

**15,యా హయ్యు యా ఖయ్యూమ్ బిరహ్మతిక అస్తగీస్, అస్‌లిహ్ లీ షఅ్‌నీ కుల్లహు, వలా తకిల్నీ ఇలా నఫ్సీ తర్‌ఫత ఐనిన్.**

(ప్రతి రోజు ఉదయం, సాయంత్రం చదవాలని ప్రవక్త ముహమ్మద్ ﷺ హజ్రత్ ఫాతిమా గారికి వసీయత్ చేసారు).

https://teluguislam.net



**16, అల్లాహుమ్మ ఆఫినీ ఫీ బద్నీ, అల్లాహుమ్మ ఆఫినీ ఫి సంయీా, అల్లాహుమ్మ ఆఫినీ ఫీ బసరీ, అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినల్ కుఫ్‌రి వల్ ఫఖ్‌రి, అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ అజాబిల్ ఖబ్రి, లా ఇలాహ ఇల్లా అన్‌త.**

(ప్రతి రోజు ఉదయం మూడు సార్లు, సాయంత్రం మూడు సార్లు చదవాలి).

**17,అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుకల్ ఆఫియత ఫీ దీనీ వ దున్‌యాయ వ అహ్‌లీ, వ మాలీ. అల్లాహుమ్మ ఇస్‌తర్ అవ్‌రాతీ, వ ఆమిన్ రవ్‌ఆతీ. అల్లాహుమ్మహ్‌ ఫజ్‌నీ, మిమ్ బైని యద్దైయ్య, వ మిన్ ఖల్ఫీ, వ అన్ యమీనీ వ అన్ షిమాలీ, వ మిన్ ఫవ్‌ఖీ, వ అవూజు బి అజమతిక అన్ ఉగ్‌తాల మిన్ తహ్‌తీ.**

(ప్రతి రోజు ఉదయం మూడు సార్లు, సాయంత్రం మూడు సార్లు చదవాలి. ప్రవక్త ముహమ్మద్ﷺప్రతి రోజు ఈ పదాలను నిరంతరాయంగా పఠించేవారు).

**18, సుబ్‌హానల్లాహి వ బిహమ్‌దిహి అదద ఖల్‌ఖిహి, వ రిజా నఫ్‌సిహి, వ జినత అర్‌షిహి, వ మిదాద కలిమాతిహి.**

(ప్రతి రోజు ఉదయం మూడు సార్లు చదవాలి. అది ఫజర్ నమాజు నుండి చాష్త్ సమయం (సూర్యోదయం) వరకు జిక్ర్ చేయడం కంటే మేలైనది).

*వీటి ఆధారాల కొరకు మరియు అర్థాలను తెలుసుకొనుటకు మరియు ఇతర మస్‌నూన్ దుఆల కొరకు '**హిస్నుల్ ముస్లిం**'' అనే దుఆల పుస్తకాన్ని చూడండి.*

https://teluguislam.net



# నమాజులో పఠించుటకై ఖుర్ఆన్ నుండి కొన్ని సూరాలు

## సూరతుల్ ఆలా

బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్

1, సబ్బిహిస్మ రబ్బికల్ ఆలా- 2, అల్లజీ ఖలఖ ఫసవ్వా-3, వల్లజీ ఖద్దర ఫహదా- 4, వల్లజీ అఖ్రజల్ మర్ఆ- 5, ఫజఅలహు గుసాఅన్ అహ్వా- 6, సనుఖ్రివుక ఫలా తన్సా- 7, ఇల్లా మాషాఅల్లాహ్, ఇన్నహు యఅ్లముల్ జహ్రా వమా యఖ్ఫా- 8, వ నుయస్సిరుక లిల్ యుస్రా- 9, ఫజక్కిర్ ఇన్న ఫఅతిజ్ జిక్రా- 10, సయజ్ జక్కరు మయ్ యఖ్షా- 11, వ యతజన్న బుహల్ అష్ఖా- 12, అల్లజీ యస్లన్ నారల్ కుబ్రా- 13, సుమ్మ లాయమూతు ఫీహా వలా యహ్యా- 14, ఖద్ అఫ్లహ మన్ తజక్కా- 15, వ జకరస్మా రబ్బిహి ఫసల్లా- 16, బల్ తుఅ్సిరూనల్ హయాతద్ దున్యా- 17, వల్ ఆఖిరతు ఖైరున్ వ అబ్ఖా- 18, ఇన్న హాజా లఫిస్ సుహుఫిల్ ఊలా- 19, సుహుఫి ఇబ్రాహీమ వ మూసా.

## సూరతుల్ గాషియహ్

బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్

1, హల్ అతాక హదీసుల్ గాషియహ్- 2, వుజూహుయ్ యౌమయిజిన్ ఖాషిఅహ్- 3, ఆమిలతున్ నాసిబహ్- 4, తస్లా నారన్ హామియహ్-
5, తుస్ఖా మిన్ అయ్నిన్ ఆనియహ్- 6, లైస లహుమ్ తఆమున్ ఇల్లా మిన్ జరీఅ్ - 7, లాయుస్మిను వలా యుగ్నీ మిన్ జూఅ్-
8, వుజూహుయ్ యౌమయిజిన్ నాయిమహ్- 9, లిసఅ్యిహా రాజియహ్- 10, ఫీ జన్నతిన్ ఆలియహ్- 11, లా తస్మవు ఫీహా లాగియహ్- 12, ఫీహా అయ్నున్ జారియహ్- 13, ఫీహా సురురుమ్

https://teluguislam.net


మర్ఫూఅహ్– 14, వ అక్వాబుమ్ మౌజూఅహ్– 15, వ నమారిఖు మస్ఫూఫహ్– 16, వ జరాబియ్యు మబ్సూసహ్– 17, అఫాలా యన్జురూన ఇలల్ ఇబిలి కైఫ ఖులిఖత్– 18, వ ఇలస్ సమాయి కైఫ రుఫిఅత్– 19, వ ఇలల్ జిబాలి కైఫ నుసిబత్– 20, వ ఇలల్ అర్జి కైఫ సుతిహత్– 21, ఫ జక్కిర్ ఇన్నమా అన్త ముజక్కిర్– 22, లస్త అలైహిం బిముసైతిర్– 23, ఇల్లా మన్ తవల్లా వకఫర్– 24, ఫ యుఅజ్జి బుహుల్లాహుల్ అజాబల్ అక్బర్– 25, ఇన్నా ఇలైనా ఇయాబహుం– 26, సుమ్మ ఇన్నా అలైనా హిసాబహుం.

## సూరతుష్ షర్హ్

బిస్మిల్లాహ హిర్రహ్మా నిర్రహీమ్

1, అలమ్ నష్రహ్లక సద్రక్–2, వ వ జఅ్నా అన్క విజ్రక్–3, అల్లజీ అన్ఖజ జహ్రక్–4, వ రఫఅ్నా లక జిక్రక్–5, ఫ ఇన్నమఅల్ ఉస్రి యుస్రా– 6, ఇన్న మఅల్ ఉస్రి యుస్రా–7, ఫ ఇజా ఫరగ్త ఫన్సబ్– 8, వ ఇలా రబ్బిక ఫర్గబ్.

## సూరతుత్ తీన్

బిస్మిల్లాహ హిర్రహ్మా నిర్రహీమ్

1, వత్తీని వజ్ జైతూన్– 2, వ తూరి సీనీన్– 3, వ హాజల్ బలదిల్ అమీన్– 4, లఖద్ ఖలఖనల్ ఇన్సాన ఫీ అహ్సని తఖ్ వీమ్– 5, సుమ్మ రదద్నాహు అస్ఫల సాఫిలీన్– 6, ఇల్లల్లజీన ఆమనూ వ అమిలుస్ సాలిహాతి ఫలహుమ్ అజ్రున్ గైరు మమ్నూన్– 7, ఫమా యుకజ్జిబుక బఅ్దు బిద్దీన్– 8, అలైసల్లాహు బి అహ్కమిల్ హాకిమీన్.

https://teluguislam.net



## సూరతుల్ ఖద్ర్

బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్

1, ఇన్నా అన్‌జల్నాహు ఫీ లైలతిల్ ఖద్ర్– 2, వమా అద్‌రాక మా లైలతుల్ ఖద్ర్–3, లైలతుల్ ఖద్రి ఖైరుమ్ మిన్ అల్ఫి షహ్ర్– 4, తనజ్జలుల్ మలాయికతు వర్‌రూహు ఫీహా బిఇజ్ని రబ్బిహిం మిన్ కుల్లి అమ్ర్–
5, సలామున్ హియ హత్తా మత్‌లయిల్ ఫజ్ర్.

## సూరతుల్ అస్ర్

బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్

1, వల్ అస్ర్ – 2, ఇన్నల్ ఇన్‌సాన లఫీ ఖుస్ర్– 3, ఇల్లల్లజీన ఆమనూ వ అమిలుస్ సాలిహాతి వత వాసవ్ బిల్ హఖ్ఖి వత వాసవ్ బిస్ సబ్ర్.

## సూరతుల్ హుమజా

బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్

1, వైలుల్లి కుల్లి హుమజతిల్ లుమజహ్– 2, అల్లజీ జమఅ మాలవ్ వ అద్ద’దహ్– 3, యహ్‌సబు అన్న మాలహు అఖ్‌లదహ్– 4, కల్లా లయుం బజన్న ఫిల్ హుతమహ్– 5, వమా అద్‌రాక మల్ హుతమహ్–
6, నారుల్లాహిల్ మూఖదహ్– 7, అల్లతి తత్తలివు అలల్ అఫ్‌యిదహ్–
8, ఇన్నహా అలైహిం ముఅ్‌సదహ్– ఫీ అమదిమ్ ముమద్ద’దహ్.

## సూరతుల్ ఫీల్

బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్

1, అలమ్ తర కైఫ ఫఅల రబ్బుక బిఅస్ హాబిల్ ఫీల్– 2, అలమ్ యజ్‌అల్ కైదహుం ఫీ తజ్‌లీల్–3,వ అర్‌సల అలైహిం తైరన్ అబాబీల్–4,తర్‌మీహిం బిహిజారతిమ్ మిన్ సిజ్జీల్– 5, ఫజఅలహుం కఅస్ఫిః మఅ్‌కూల్.

https://teluguislam.net


# సూరతు ఖురైష్

బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్

1, లి ఈలాఫి ఖురైష్– 2, ఈలాఫిహిం రిహ్లతష్ షితాయి వస్సైఫ్– 3, ఫల్ యఅ్బుదు రబ్బ హాజల్ బైత్– 4, అల్లజీ అత్ అమహుమ్ మిన్ జూయిన్ వ ఆమనహుమ్ మిన్ ఖౌఫ్.

# సూరతుల్ మావూన్

బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్

1, అరఅయ్ తల్లజీ యుకజ్జిబు బిద్దీన్– 2, ఫజాలికల్లజీ యదువ్వుల్ యతీమ్– 3, వలా యహుజ్జు అలా తఆమిల్ మిస్కీన్– 4, ఫవైలుల్ లిల్ ముసల్లీన్– 5, అల్లజీన హుమ్ అన్ సలాతిహిం సాహూన్– 6, అల్లజీన హుమ్ యురావూన్– 7, వ యమ్న ఊనల్ మావూన్.

# సూరతుల్ కాఫిరూన్

బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్

1, ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్– 2,లా అఅ్బుదు మా తఅ్బుదూన్ 3, వలా అన్తుమ్ ఆబిదూన మా అఅ్బుద్– 4, వలా అనా ఆబిదుమ్ మా అబత్తుమ్– 5, వలా అన్తుమ్ ఆబిదూన మా అఅ్బుద్– 6, లకుమ్ దీనుకుమ్ వలియ దీన్.

# సూరతు న్ నస్ర్

బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్

1, ఇజా జాఅ నస్రుల్లాహి వల్ ఫత్హ్– 2, వ రఅయ్ తన్నాస యద్ఖులూన ఫీదీనిల్లాహి అఫ్వాజా– 3, ఫసబ్ బిహ్ బిహమ్ది రబ్బిక వస్తగ్ ఫిర్హు ఇన్నహు కాన తవ్వాబా.

https://teluguislam.net



# సులభమైన నమాజు విధానము

# مختصر صفة الصلاة

శుచి శుభ్రత పాటించి వుజూ చేసుకోవాలి.

తరువాత పూర్తి శరీరం ఖిబ్లా(కాబతుల్లాహ్)దిశకు ఉన్నట్లు నిలబడాలి.

## సంకల్పం:





ఏ నమాజు చదువుతారో ఆ నమాజు కొరకై **నియ్యత్** మనసులో అనుకోవాలి.

తమ చూపులను సజ్దా స్థలంపై ఉంచాలి. తరువాత **తక్బీరేతహ్రీమా** అంటే; **''అల్లాహు అక్బర్''** అని చేతులను భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తాలి.

తరువాత కుడి చేతితో ఎడమ చెయ్యి మణికట్టుని పట్టుకొని రెండు చేతులను రొమ్ముపై (ఛాతిపై) ఉంచాలి. లేక కుడి అరచేతిని ఎడమ చెయ్యి మణికట్టుపై ఉంచి రెండు చేతులను రొమ్ముపై ఉంచాలి.

తరువాత నమాజు ఆరంభానికై **'సనా' ''సుబ్హాన కల్లాహుమ్మ వబిహమ్దిక వతబారక స్ముక, వతఆలా జద్దుక వలా ఇలాహ గైరుక''** అని చదవాలి. తరువాత **''అవూజుబిల్లాహి మినష్ షైతాన్ నిర్రజీమ్-** అని **'సూరతుల్ ఫాతిహా'** చదవాలి.

**1-బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్. 2-అల్ హమ్దు లిల్లాహి రబ్ బిల్ ఆలమీన్. 3-అర్రహ్మా నిర్రహీమ్. 4-మాలికి యౌమిద్ దీన్. 5-ఇయ్యాక నాబుదు వ ఇయ్యాక నస్తయీన్. 6-ఇహ్ దినస్ సిరాతల్**

https://teluguislam.net



**ముస్‌తఖీమ్. 7–సిరా తల్లజీన అన్ అమ్‌త అలైహిం, గైరిల్ మగ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్.** (ఆమీన్)

సూరతుల్ ఫాతిహా పఠించిన తరువాత **మరొక సూరా** చదవాలి:

**బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్.**

**1, ఇన్నా ఆతైనా కల్ కౌసర్– 2, ఫ సల్లి లి రబ్బిక వన్‌హర్– 3, ఇన్న షానిఅక హువల్ అబ్‌తర్.**



తరువాత రుకూ కొరకై **''అల్లాహు అక్బర్''** అని పలుకుతూ రెండు చేతులను భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి రుకూ చేయాలి. ఆ రుకూ సక్రమంగా చేయాలి. అంటే; తల మరియు వీపు సరిసమానంగా ఉండినట్లు వంచాలి.

రెండు చేతుల వ్రేళ్ళను విప్పి (మోకాళ్ళపై) ఉంచి, **''సుబ్‌హాన రబ్బియల్ అజీమ్''** అని మూడు సార్లు చదవాలి.

తరువాత తలను ఎత్తుతూ **''సమిఅల్లాహు లిమన్ హమిదహ్''** అని పలుకుతూ చేతులను భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి నిటారుగా నిలబడాలి. తరువాత **'రబ్బనా వలకల్ హమ్ద్'** అని చెప్పాలి.

తరువాత **''అల్లాహు అక్బర్''** అని పలుకుతూ వంగి రెండు చేతులు భూమిపై ఉంచి, తరువాత మోకాళ్ళను భూమిపై ఆన్చి, నుదుటిని మరియు ముక్కును భూమిపై ఆన్చి సజ్దా చేయవలెను.

**''సుబ్‌హాన రబ్బియల్ ఆలా''** లేక **''సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్ రూహ్''** అని మూడు సార్లు ఆ సజ్దాలో చదవాలి.

https://teluguislam.net





1, నొసట (నుదురు) 2, ముక్కు 3, రెండు హస్తములు, 4,5 రెండు మోకాళ్ళు, 6,7 రెండు కాలి వ్రేళ్ళు భూమిపై అంటినప్పుడు సజ్దా నెరవేరుతుంది. సజ్దా చేసేటప్పుడు ఏ ఒక్క అంగమును భూమిపై నుండి పైకెత్తరాదు.

ఆ తరువాత సజ్దా నుండి తల పైకెత్తుతూ **''అల్లాహు అక్బర్''** అంటూ నిటారుగా కూర్చోవాలి. ఆ కూర్చునే విధానం- **కుడి పాదాన్ని వ్రేళ్ళపై నిలబెట్టి ఎడమ పాదాన్ని పరిచి** దానిపై కూర్చోవాలి.

కూర్చొనీ చేతులను తొడలపై ఉంచి చేతుల వ్రేళ్ళు మోకాళ్ళకు అందినట్లు ఉంచాలి. కుడి చెయ్యిని కుడి కాలుపై ఎడమ చెయ్యిని ఎడమ కాలుపై మోకాళ్ళను పట్టేటట్టు ఉంచాలి. ఆ తరువాత **''రబ్బిగ్ ఫిర్‌లీ, రబ్బిగ్ ఫిర్‌లీ''** అని పఠించి, **''అల్లాహు అక్బర్''** అంటూ రెండవ సజ్దా చేయాలి. **''సుబ్‌హాన రబ్బియల్ ఆలా''** లేక **''సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్ రూహ్''** అని మూడు సార్లు సజ్దాలో చదవాలి.



రెండవ సజ్దా నుండి **''అల్లాహు అక్బర్''** అంటూ పైకిలేచి మొదటి సజ్దాలో కూర్చున్న విధంగానే ఒక్క క్షణం కూర్చొనీ తరువాత చేతులు భూమిపై బలంగా ఆన్చి, రెండవ రకాతుకై నిలబడాలి. ఆ తరువాత **'సూరతుల్ ఫాతిహా'** చదవాలి.

**1-బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్. 2-అల్ హమ్‌దు లిల్‌లాహి రబ్‌బిల్ ఆలమీన్. 3-అర్‌రహ్మా నిర్రహీమ్. 4-మాలికి యౌమిద్ దీన్. 5-ఇయ్యాక నాబుదు వ ఇయ్యాక నస్‌తయీన్. 6-ఇహ్ దినస్ సిరాతల్**

https://teluguislam.net



**ముస్‌త ఖీమ్. 7–సిరా తల్ల జీన అన్ అమ్‌త అలైహిం, గైరిల్ మగ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

సూరతుల్ ఫాతిహా పఠించిన తరువాత **మరొక సూరా** చదవాలి:

**బిస్మిల్లాహ్ హిర్రహ్మా నిర్రహీమ్.**

**1,ఖుల్ హు వల్లాహు అహద్. 2,అల్లాహుస్ సమద్. 3,లమ్ యలిద్ వ లమ్ యూలద్. 4,వలమ్ యకుల్లహు కుఫువన్ అహద్.**

తరువాత రుకూ కొరకై **''అల్లాహు అక్బర్''** అని పలుకుతూ రెండు చేతులను భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి రుకూ చేయాలి.

రెండు చేతుల వ్రేళ్ళను విప్పి (మోకాళ్ళపై) ఉంచాలి. **''సుబ్‌హాన రబ్బియల్ అజీమ్''** అని మూడు సార్లు చదవాలి.

తరువాత తలను ఎత్తుతూ **''సమిఅల్లాహు లిమన్ హమిదహ్''** అని పలుకుతూ చేతులను భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి నిటారుగా నిలబడాలి. తరువాత **'రబ్బనా వలకల్ హమ్ద్'** అని చెప్పాలి.

తరువాత **''అల్లాహు అక్బర్''** అని పలుకుతూ వంగి రెండు చేతులు భూమిపై ఉంచి, తరువాత మోకాళ్ళను భూమిపై ఆన్చి, నుదుటిని మరియు ముక్కును భూమిపై ఆన్చి సజ్దా చేయవలెను.

ఆ తరువాత **''సుబ్‌హాన రబ్బియల్ ఆలా''** లేక **''సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్ రూహ్''** అని మూడు సార్లు చదవాలి. తరువాత సజ్దా నుండి తల పైకెత్తుతూ **''అల్లాహు అక్బర్''** అంటూ నిటారుగా కూర్చోవాలి.

ఆ తరువాత **''రబ్బిగ్ ఫిర్‌లీ, రబ్బిగ్ ఫిర్‌లీ''** అని పఠించి, **''అల్లాహు అక్బర్''** అంటూ రెండవ సజ్దా చేయాలి. **''సుబ్‌హాన రబ్బియల్ ఆలా''**

https://teluguislam.net



లేక **''సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్ రూహ్''** అని మూడు సార్లు సజ్దాలో చదవాలి.


రెండవ సజ్దా నుండి **''అల్లాహు అక్బర్''** అంటూ పైకిలేచి **'తష్షహుద్'** లో కూర్చోవాలి.

## తష్షహుద్ విధానం



కుడి పాదాన్ని వ్రేళ్ళపై నిలబెట్టి ఎడమ పాదాన్ని పరిచి దానిపై కూర్చోవాలి. కూర్చొనీ చేతులను తొడలపై ఉంచి చేతుల వ్రేళ్ళు మోకాళ్ళకు అందినట్లు ఉంచాలి. కుడి చెయ్యిని కుడి కాలుపై ఎడమ చెయ్యిని ఎడమ కాలుపై మోకాళ్ళను పట్టేటట్టు ఉంచాలి.





**కుడి చెయ్యి చివరి రెండు వ్రేళ్ళు ముడుచుకొని పెద్ద వ్రేలును గుండ్రంగా చేసి బొటన వ్రేలు చివరి రేఖపై ఉంచి** చూపుడు వ్రేలును కదలిస్తూ **'తష్షహుద్'** దుఆలు పఠించాలి. లేక **నాలుగు వ్రేళ్ళను ముడుచుకొని చూపుడు వ్రేలును పైకెత్తి కదిలిస్తూ,** దానిని చూస్తూ **'తష్షహుద్' దుఆలు** పఠించాలి.

తరువాత ఈ క్రింది దుఆలను చదవాలి.

**అత్తహియాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యి బాతు, అస్సలాము అలైక అయ్యుహన్ నబియ్యు వ రహ్మతుల్లాహి వబరకాతుహు. అస్సలాము**

https://teluguislam.net


**అలైనా వఅలా ఇబాదిల్లాహిస్ సాలిహీన, అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు, వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు.** అని చదివిన తరువాత **'దరూద్ దుఆ'** చదవాలి.

**అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్, వ అలా ఆలి ముహమ్మదిన్, కమా సల్లైతా అలా ఇబ్రాహీమ, వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్, కమా బారక్తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.** అని చదివిన తరువాత ఈ క్రింది దుఆను చదవాలి.

**అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ అజాబిల్ జహన్నమి, వ అజాబిల్ ఖబ్రి, వ మిన్ ఫిత్నతిల్ మహ్యా వల్ మమాతి, వ మిన్ ఫిత్నతిల్ మసీహిద్ దజ్జాలి.**



ఆ తరువాత మీ ఇష్ట ప్రకారం మస్నూన్ దుఆలు చదువుకోవచ్చును. తరువాత **'అస్సలాము అలైకుం వరహమతుల్లాహ్'** అని పలుకుతూ తలను కుడివైపు త్రిప్పవలెను.



అలాగే **''అస్సలాము అలైకుం వ రహమతుల్లాహ్''** అని పలుకుతూ తలను ఎడమ వైపు త్రిప్పవలెను.

**★ఇక్కడికి రెండు రకాతుల నమాజు పూర్తి అయినట్లు.**

https://teluguislam.net



# నమాజులో రెండవ ఖాయిదా కూర్చొనే విధానము

**జుహ్ర్, అస్ర్, మగ్‌రిబ్, ఇషా** నమాజులలో రెండు రకాతుల నమాజు చేసి **'తషహ్హుద్'లో** పై చెప్పబడిన విధంగానే కూర్చొనీ దుఆ పఠించిన తరువాత మూడవ రకాతు కొరకు **''అల్లాహు అక్బర్''** అంటూ రెండు చేతులు భుజాల వరకు లేక చెవుల వరకు ఎత్తి కట్టుకొని నిలబడాలి. మూడవ రకాతు, నాల్గవ రకాతులో **'సూరతుల్ ఫాతిహా'** మాత్రమే పఠించి మొదటి రెండు రకాతులవలే పూర్తి చేసుకొని రెండువ **'తషహ్హుద్'లో** కూర్చోవాలి. దీనిని **''తషహ్హుదే తవర్రుక్'** అంటారు.



ఈ **'తషహ్హుద్'లో** కూడా పై చెప్పబడిన విధంగానే కూర్చోవాలి.కాని **''కుడి కాలిని నిలబెట్టి ఎడమ కాలిని కుడికాలు క్రింది నుండి బయటకు తీసి పిరుదలను నేలపై ఉంచి కూర్చోవాలి''**



తరువాత తషహ్హుద్ దుఆలు పఠించి, **'అస్సలాము అలైకుం వరహమతుల్లాహ్'** అని పలుకుతూ తలను కుడివైపు త్రిప్పవలెను. అలాగే **'అస్సలాము అలైకుం వ రహమతుల్లాహ్'** అని పలుకుతూ తలను ఎడమ వైపు త్రిప్పవలెను.

https://teluguislam.net


# షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్ (ర.హ)

# ముఫ్తీ 'సవూదియా అరబియా'

## నమాజు గురించి జారి చేసిన కొన్ని తీర్పులను (ఫత్వాలను) సంక్షిప్తంగా తెలుసుకోండి.

1) సీతాకాలంలో మరియు వేసవికాలంలో మేజోళ్ళపై మసహ్ విధానాన్ని పాటించవచ్చును.
2) వుజూ చేయకుండా తొడిగిన మేజోళ్ళపై మసహ్ పద్ధతి చెల్లదు. ఒక వేళ నమాజు నెరవేర్చి వుంటే ఆ నమాజు తిరిగి చదవాలి.
3) మేజోళ్లను తొడిగిన తరువాత వీర్యస్ఖలనం జరిగితే మేజోళ్లను తొలగించి స్నానం చేయాలి.
4) బహిష్టులు ఋతుస్రావమయినవారు తమ చేతులతో ఖుర్ఆన్ తాకకూడదు. కాని ఖుర్ఆన్ ఆయతులను లేక దుఆలను చదవవచ్చును. ఒకవేళ ఖుర్ఆన్ తాకాలంటే శుభ్రమైన వస్త్రంతో పట్టుకోవచ్చును.
5) వీర్యస్ఖలనం జరిగితే, స్నానం చేయక ముందు ఖుర్ఆన్ పారాయణం లేక దానిని తాకడం నిషిద్ధం.
6) ఆరుబయట మైదానంలో లేక ప్రయాణ వాహనంలో **ఖిబ్లా దిశను పరిశీలించి** పూర్తిగా నమ్మకం కుదిరిన తరువాత నమాజు చేయాలి. ఒకవేళ నమాజు చేసుకున్న తరువాత **ఖిబ్లాదిశ సరికాదని తెలిస్తే,** చేసిన నమాజు తిరిగి చదవనక్కర లేదు.

https://teluguislam.net



7) శరీరం కనపడేటట్టు పల్చటి వస్త్రాలు ధరించి నమాజు చేస్తే నమాజు నెరవేరదు.

8) **తహ్యతుల్ మస్జిద్ నమాజు వాజిబ్.** మస్జిద్‌లో ఏ సమయాన్న వెళ్ళినా ముందు రెండు రకాతులు నెరవేర్చి తరువాత కూర్చోవాలి.

9) నమాజు నెరవేర్చడం నిషేధమైన సమయాలలో మస్జిద్‌లోనికి వెళ్ళితే, అప్పుడు కూడా **తహ్యతుల్ మస్జిద్ నమాజు రెండు రకాతులు నెరవేర్చవలసిందే.**

10) శుక్రవారము ఇమామ్ గారు వేదికపై నిలబడి జుమా ఖుత్బా ప్రసంగిస్తున్నప్పుడు మస్జిద్‌లోనికి వేళ్ళితే, రెండు రకాతులు **తహ్యతుల్ మస్జిద్** నమాజు నెరవేర్చిన తరువాత కూర్చోవాలి.

11) ఇమామ్ గారు సామూహికమైన నమాజు చేస్తుండగా ఎవరైనా రుకూలో కలుసుకుంటే అతనికి ఆ రకాతు పూర్తిగా పొందినట్లే, ఆ రకాతును తిరిగి చదవనక్కరలేదు. (అతనికి జమాతుగా చదివే పూర్తి పుణ్యం కూడా లభిస్తుంది).

12) ఫజర్ నమాజు సున్నతులు ఫర్జ్ నమాజుకు ముందు చదవని స్థితిలో సూర్యోదయం తరువాత చదవడం ఉత్తమం. అలాగే ఫర్జ్ నమాజు చదువుకున్న వెంటనే సూర్యోదయానికి ముందు కూడా చదువుకోవచ్చును.

13) ఫర్జ్ నమాజు లేక నఫిల్ నమాజు సజ్దాలో మరియు రెండు సజ్దాల మధ్య, అలాగే చివరి తషహ్హుద్‌లో **దరూద్ దుఆ** చదివిన తరువాత **మస్నూన్ దుఆలు** చదవటం ధర్మ సమ్మతమే.

https://teluguislam.net



14) ఫర్జ్ నమాజుల తరువాత సామూహికంగా చేతులు ఎత్తి దుఆ చేయడం ప్రవక్తﷺ, లేక సహాబాల ఆచారం కాదు. అలా సమూహికంగా చేతులు ఎత్తి దుఆ చేయడం **బిద్అత్** కార్యం.

15) నమాజు తరువాత తస్బీహ్ పదాలు తమ కుడిచేతిపై ఎంచడం ప్రవక్త ముహమ్మద్ﷺ సాంప్రదాయం. తస్బీహ్ పూసలపై లేక (ఇతర వస్తూవుల ఆధారంగా) ఎంచడం మానుకోవడమే మంచిది.

16) ప్రవక్త ముహమ్మద్ﷺ కుడిచేతిపైనే తస్బీహ్ పదాలు ఎంచేవారు.

17) ఎవరైనా నమాజు మరిచిపోతే జ్ఞాపకం వచ్చినప్పుడు చదువుకోవాలి. ఒకవేళ నమాజు నెరవేర్చానా! లేదా! అనే అనుమానంలో పడిపోతే, ఆ నమాజును కూడా నెరవేర్చాలి.

18) నమాజు చేస్తుండగా ముక్కులో నుంచి రక్తం వస్తే, దానిని చేతి గుడ్డతో శుభ్రం చేసుకొని, నమాజు పూర్తి చేయాలి. ఒకవేళ రక్తం నిలబడకుండా ఎక్కువ వస్తుంటే, నమాజు వదలేసి రక్తాన్ని ఆపే ప్రయత్నం చేసి తరువాత నమాజు తిరిగి పూర్తిగా చేయాలి.

19) ఎవరైనా మసీదులో రమజాన్ నెలలో తరావీహ్ నమాజు జరుగుతుండగా వస్తే, వారు ఇషా నమాజు సంకల్పం చేసి, ఆ నమాజులో కలుసుకోవాలి. ఇమామ్ గారు సలామ్ చేసిన తరువాత మిగిలిన రెండు రకాతులు పూర్తి చేసుకోవాలి.

20) శుక్రవారం జుమా నమాజు నెరవేర్చుటకు నలభై మంది ఉంటేనే నెరవేర్చాలి,అని అనేక ధర్మగురువుల అభిప్రాయం. కాని ఆ అభిప్రాయానికి తగ్గట్టుగా నిజమైన ఆధారం లేదు.కావున ముగ్గురు వ్యక్తులున్నా జుమా నమాజు నెరవేర్చడం ధర్మ సమ్మతమే.

**(మఖాలాత్ వ ఫతావా అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్, ఉర్దు పుస్తకం: పేజి203-250)**

https://teluguislam.net

